తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

epaper.vaartha.com

WWW.VAARTHA.COM హైదరాబాద్ సిటీ : fb.com/vaartha

PUBLISHED FROM HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM, SRIKAKULAM

6-2-2018 మంగళవారం సంపుటి :24 సంచిక : 6 పేజీలు :16 వెల : 5.00



సోమవారం రాజ్‌భవన్‌లో గవర్నర్ నరసింహన్‌తో భేటీ అయిన మంత్రి కెటిఆర్

గవర్నర్‌తో కెటిఆర్ భేటీ

ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఫిబ్రవరి5: సోమవారం సాయంత్రం రాజ్‌భవన్‌లో తెలుగు రాష్ట్రాల ఉమ్మడి గవర్నర్ నరసింహన్‌ను ఐటీ,పరిశ్రమల మంత్రి కల్వకుంట్ల తారక రామారావు కలిశారు. రాష్ట్ర పరిస్థితులపై ఆయన చర్చించారు. అంతకు ముందు సచివాలయంలో ఆయన మున్సిపాలిటీ,పంచాయితీరాజ్ అధికారులతో సమావేశమైన సందర్భంగా ప్రస్తుతం ఔటర్ రింగ్ రోడ్డు లోపల ఉన్న గ్రామాలను మున్సిపాలిటీలుగా మారేందుకు ఉన్న అవకాశాలను సమీక్షించారు. 15వేలకు మించి జనాభా ఉన్న పంచాయతీలను ఖచ్చితంగా నగర పంచాయతీలు, మున్సిపాలిటీలుగా మార్చాలని రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్నని తెలిపారు. వాటి ఏర్పాటు కోసం పరిసర ప్రాంతాలను కలపడంపైన ప్రధానంగా ఈ సమావేశంలో చర్చించారు. కాగా, ఇటీవలే విదేశీ పర్యటన ముగించుకుని వచ్చి గవర్నర్‌ను కలిసిన విషయం తెలిసిందే. గవర్నర్‌ను కలిసి రెండు,మూడు రోజులుగా కూడా గడవక ముందే మళ్లీ కలవడం చర్చనీయాంశంగా మారింది. టిఆర్ఎస్ వర్గీయులు మాత్రం మర్యాద పూర్వకంగానే గవర్నర్‌ను కలిశారని చెబుతున్నారు.

సబ్సిడీ గొర్రెలు మాయం!



- కనిపించని 50 వేల జీవాలు
- వాటి విలువ రూ.30 కోట్లు
- పక్క రాష్ట్రాలకు అక్రమ రవాణా
- బ్రోకర్లతో అధికారుల కుమ్మక్కు
- అక్రమార్కుల జేబులు నింపుతున్న పథకం

గొర్రెలకు ట్యాగ్‌లు వేస్తున్నా, వాటి అక్రమ అమ్మకాలు యథేచ్ఛగా సాగుతున్నాయి. అక్రమ రవాణా చేస్తున్న సందర్భంలో అడపాదడపా కొన్నింటిని పట్టుకున్నా, ఇతర రాష్ట్రాలకు తరలిపోయిన వాటిలో అవి ఒక వంతు కూడా కాదని పశు సంవర్ధక శాఖకు చెందిన అధికారి ఒకరు వెల్లడించారు.

హైదరాబాద్, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త: తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పంపిణీ చేస్తున్న సబ్సిడీ గొర్రెలు మాయం అవుతున్నాయి. రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 50 వేల గొర్రెలు కనిపించడం లేదని తెలియవచ్చింది. వీటి విలువ దాదాపు 30 కోట్ల రూపాయలు ఉండవచ్చని అంచనా. ఇతర రాష్ట్రాలకు వీటిని అక్రమంగా తరలించడం, మళ్లీ వీటిని రీసైక్లింగ్ చేయడం వంటి వాటికి పాల్పడినట్లు సమాచారం. గొర్రెలకు ట్యాగ్‌లు వేస్తున్నా, వాటి అక్రమ అమ్మకాలు యథేచ్ఛగా సాగుతున్నాయి. అక్రమ రవాణా చేస్తున్న సందర్భంలో అడపాదడపా కొన్నింటిని పట్టుకున్నా, ఇతర రాష్ట్రాలకు తరలిపోయిన వాటిలో అవి ఒక వంతు కూడా కాదని పశు సంవర్ధక శాఖకు చెందిన అధికారి ఒకరు వెల్లడించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న ఈ గొర్రెల పంపిణీ పథకం అక్రమార్కులకు వరంగా మారింది. బ్రోకర్లు, కొందరు అధికారులు కుమ్మక్కై అక్రమాలకు తెరతీస్తున్నట్లు ఆరోపణలు చోటుచేసుకుంటున్నాయి. ఒక పక్క పంపిణీ చేసిన గొర్రెలు అమ్మివేస్తుండగా, మరోపక్క రీసైక్లింగ్‌కు పాల్పడి జెబులు నింపుకుంటున్నారు. ఇతర రాష్ట్రాల నుండి కొనుగోలు చేసిన గొర్రెలను రాష్ట్రంలో పంపిణీ చేయడం, ఆ వెంటనే వాటిని అమ్మివేయడం, మళ్లీ వాటినే తిరిగి లబ్ధిదారులకు మంజూరు చేయడం, మళ్లీ వాటిని అమ్మడం ఇలా ఈ ప్రక్రియ అంతా రీ సైక్లింగ్ రూపంలో జరుగుతూనే ఉంది. కొన్ని గ్రామాల్లో పంపిణీ చేసిన జీవాల్లో ఒకటి రెండు యూనిట్లు మాత్రమే పోషించుకుంటుండగా, మరి కొన్ని గ్రామాల్లో మొత్తం యూనిట్లను కొన్న చోటు నుండి పక్కకు రాగానే ≫2



స్టాక్ మార్కెట్లలో రూ.5 లక్షలకోట్లు ఆవిరి!

రెండు రోజుల ట్రేడింగ్‌లో భారీ నష్టాలు

ముంబయి, ఫిబ్రవరి 5: స్టాక్ మార్కెట్లలో కేవలం రెండురోజుల ట్రేడింగ్‌లోనే ఇన్వెస్టర్ల సంపద ఐదులక్షల కోట్లు ఆవిరి అయింది. అంతకుముందు శుక్రవారం ఒక్కరోజు నష్టాల్లో స్టాక్ మార్కెట్లలో ఇన్వెస్టర్ల సంపద 15లక్షలకోట్లు ఆవిరి అయినసంగతి తెలిసిందే. ఈ నష్టాలు వరుసవెంబడి కొనసాగుతూనే ఉన్నాయి. కేవలం బడ్జెట్ ప్రతిపాదనలపైనే ఇన్వెస్టర్లు, ట్రేడర్లనుంచి పెద్ద ఎత్తున నిరసన ≫2





ఇష్టపడే పెళ్లికి అనుమతి అక్కర్లేదు..

మూడో వ్యక్తి జోక్యం పనికిరాదన్న సుప్రీం కోర్టు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 5: ఇద్దరు వయోజనులు ఇష్టపడి పెళ్లిచేసుకుంటే మూడోవ్యక్తికి ఎలాంటి సంబంధం లేదని, వారి తల్లితండ్రులైనా, లేక సమాజం లేదా ఖాప్ పంచాయితీలకు సైతం వారికి హానిచేసేందుకుగాని, వేధించేందుకుగానీ ఎలాంటి హక్కులులేవని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి దీపక్‌మిశ్రా పేర్కొన్నారు. పరువుహత్యలపై దాఖలైన పిటిషన్‌ను విచారిస్తూ చీఫ్‌జస్టిస్ ఈ వ్యాఖ్యలుచేసారు. ≫2



భార్యాపిల్లలతో నిందితుడు హారేందర్‌గౌడ్ (ఫైల్)

హైదరాబాద్ శివార్లలో దారుణం

భార్య, ఇద్దరు పిల్లలను గొంతు నులిమి కడతేర్చిన కసాయి

హైదరాబాద్ (సరూర్‌నగర్), ఫిబ్రవరి 5 ప్రభాతవార్త: హైదరాబాద్ నగర శివార్లలో దారుణం జరిగింది. కట్టుకున్న భార్యను, అభం శుభం తెలియని ముక్కుపచ్చలారని కన్నకొడుకు, కూతురును ఓ కసాయి కడతేర్చాడు. ఏకంగా ముగ్గురిని గొంతు నులిపి చంపడంతో ఆ అభాగ్యుల ప్రాణాలు గాలిలో కలిసిపోయాయి. ఏ కారణం వల్లనో గానీ కుటుంబ బాంధవ్యాలను కాలరాసి ఇంతటి ఘోరానికి పాల్పడిన ఆ కసాయి నేరుగా పోలీస స్టేషన్‌కెళ్ళి అక్కడి పోలీసులకు లొంగిపోయాడు. తీవ్ర కలకలం రేపిన ఈ దారుణ ఉదంతానికి సంబంధించిన పూర్తి వివరాలిలా ఉన్నాయి. మహబూబ్‌నగర్‌కు చెందిన ఎ.సత్యనారాయణగౌడ్, వజ్రమ్మల పెద్ద కుమార్తె జ్యోతి (32) వివాహం ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలోని కులకచర్ల మండలం కులకచర్ల గ్రామానికి చెందిన మాలె నారాయణగౌడ్ కుమారుడు మాలె హారేందర్‌గౌడ్ (36)తో 2009వ సంవత్సరంలో జరిగింది. వీరికి కొడుకు రవితేజ (7), కుమారుడు సహస్ర (4) ఉన్నారు. వీరు ≫2

తెలంగాణ కాంగ్రెస్‌లో పెరిగిన దూకుడు

నల్లగొండ వేదికగా మరింత ముందుకు

కలిసి ఉంటేనే కలదు సుఖమనే భావన



కోనేటి రంగయ్య / హైదరాబాద్

తెలంగాణ కాంగ్రెస్‌లో ఇప్పటివరకున్న విభేదాలు సమిసిపోయినట్లేనా? నల్లగొండలో జరిగిన సమావేశానికి తెలంగాణలోని అధిక జిల్లాల నుంచి 30 మందికిపైగా సీనియర్ నేతలు హాజరైన ఈ సభలో అంతా టిఆర్ఎస్ ప్రభుత్వంపై దాడి విమర్శల దాడి చేశారు. పార్టీ కీలక నేతలందరూ ఈ సభకు వచ్చిన నేపథ్యంతోపాటు వనపర్తిలోసోమవారం జరిగిన సభ కూడా ఆ పార్టీలో కొంత ఉత్సాహం కనిపిస్తున్నది. ఈ మేరకు నల్లగొండ వేదికగా ఈ నెల 5న జరిగిన సమావేశంలో అందరం ఒక్కటే అని వెల్లడించి, టిఆర్ఎస్ ప్రభుత్వంపై దాడిని పెంచాలనే అభిప్రాయం సీనియర్ నేతల్లో పెరుగుతున్నది. నల్లగొండ మున్సిపల్ చైర్మన్ భర్త బొడ్డుపల్లి శ్రీనివాసు హత్య ఉదంతాన్ని మరింతగా ముందుకుతీసుకువెళ్లి ప్రభుత్వం వైఖరిని పోలీసులను వినియోగించుకుంటున్న వ్యవహారాన్ని ప్రజలకు వివరించేందుకు ఆదివారం నాడు ఈ వేదికను వినియోగించున్నారు. పోలీసు యంత్రాంగం మొత్తం ప్రభుత్వ పెద్దల చెప్పుచేతల్లో ఉండి, ఇతర పార్టీ నేతలకు ఎలా అన్యాయం చేస్తున్నదో వివరించడంతోపాటు రాజకీయ హత్యనుకూడా మసిపూసి మారేడు కాయ చేసేలా జరిగిన ప్రయత్నాన్ని ఎండగట్టగలిగారు. పార్టీ రాష్ట్రఇన్‌చార్జీ కుంతియా, పిసిసి అధక్షుడు ఉత్తం కుమార్ రెడ్డి, ప్రతిపక్ష నేత జానారెడ్డితోపాటు సీనియర్ నేతలందరూ కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఆధ్వర్యంలో జరుగిన ఈ సంతాప సభలో పాల్గొన్నారు. సంతాప సభ అయినప్పటికీ రాష్ట్ర పార్టీ నేతలందరూ పాలపంచుకునేలా ఈ వేదికను తీర్చిదిద్దారు. జాతీయ, రాష్ట్ర స్థాయిల్లో జరుగుతున్న పరిణామాలు నాయకుల్లో ఆత్మపరిశీలనకు దోహదం చేస్తున్నాయని, పార్టీ సీనియర్ నేత ఒకరు తెలిపారు. రాష్ట్ర పార్టీలో నేతలు కలిసి లేకుంటే పార్టీకి పుట్టగతులుండవని, 2019 లో వచ్చే ఎన్నికల్లో పార్టీకి మరో సారి ఓటమి దెబ్బ తగిలితే ఇక కష్టమనే తలంపు వారిలో కనిపిస్తున్నది. 2014లో పార్టీ ఓటమికి ప్రధాన కారణాల విశ్లేషణలో కాంగ్రెస్‌లోని కుమ్ములాటలు ప్రధాన ప్రస్తావనగా వస్తుండటంతో పార్టీ మనుగడకు తమ మధ్య ఇక విభేదాలు లేకుండా ఉన్నట్లుగా ప్రజలు గుర్తించేలా పనిచేయాలనే ఆలోచన ఆ పార్టీలో పెరుగుతున్నట్లుగా భావిస్తున్నారు. కోమటిరెడ్డి బ్రదర్స్ ఉన్నత పదవులు ఆశించి, ప్రత్యేక వర్గంగా ఉంటున్నారని, కాంగ్రెస్‌లో ఐక్యత ఎక్కడనే విమర్శలు అధికంగా ఉన్నాయి. అయితే కోమటి రెడ్డి స్వయంగా పిసిసి అధ్యక్షునితోపాటు ఇతరులను ఆహ్వానించి ఈ సంతాపసభను నిర్వహించడం వల్ల ఇక అందరూ ఏకమైనట్లేనని పార్టీ నేత ఒకరు ≫13

కాంగ్రెస్‌కు పవరొస్తే మహిళా గ్రూపులకు రూ.5లక్షల వడ్డీలేని రుణాలు

-పిసిసి చీఫ్ ఉత్తమ్ కుమార్‌రెడ్డి

2లో



సోమవారం జరిగిన సమావేశంలో ప్రసంగిస్తున్న పిసిసి చీఫ్ ఉత్తమ్

ఇక అన్ని సెట్లలో ఉర్దూ ప్రశ్నపత్రం!

ఆన్‌లైన్‌లోనే పిజి కోర్సుల ప్రవేశపరీక్షలు

సంస్కరణలకు ఉన్నత విద్యామండలి శ్రీకారం

హైదరాబాద్, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త: తెలంగాణలో ఇకనుంచి జరుగనున్న అన్ని రకాల ప్రవేశపరీక్షలు (సెట్ల)లో తెలుగు, ఇంగ్లీష్‌లతోపాటో.. ఉర్దూలో కూడా ప్రశ్నాపత్రం రూపొందించాలని రాష్ట్ర ఉన్నత విద్యామండలి నిర్ణయించింది. ఈమేరకు సోమవారం ఉత్తర్వులను కూడా విడుదల చేసింది. ఒక్క వ్యాయామ ఉపాధ్యాయుల ప్రవేశ పరీక్షను మినహాయించి.. ఎంసెట్, ఈసెట్.. లాంటి అన్ని సెట్లలో ఊర్దూలో ప్రశ్నాపత్రం ఇవ్వనున్నారు. కాగా తెలంగాణ విద్యా మండలి రాష్ట్ర ఉన్నత విద్యలో పలు సంస్కరణలకు శ్రీకారం చుట్టింది. వీటిని జూన్ నుంచి ప్రారంభమయ్యే కొత్త (2018-19) విద్యా సంవత్సరం నుంచి అమలు చేయడానికి రంగం సిద్ధం చేస్తున్నది.

ఇందులో ప్రధానంగా రాష్ట్రంలోని పదికి పైగా ఉన్న యూనివర్సిటీల్లో పోస్టు గ్రాడ్యుయేషన్ కోర్సుల్లో ప్రవేశాలకు ఇక నుంచి ఆన్‌లైన్‌లో ద్వారా ఎంట్రన్స్‌ను నిర్వహించడానికి సన్నహాలు చేస్తున్నారు. ఇప్పటికే డిగ్రీ కాలేజీలను తగ్గించిన మండలి..ఇక యూనివర్సిటీల్లో కూడా సంస్కరణలకు తెరలేపింది. అటు అడ్మిషన్లలో పారదర్శకత ఉండేందుకు సాధ్యమైనంత వరకు ఆన్‌లైన్ విధానాన్నే అమలు చేయాలని ఇటీవల జరిగిన ఉన్నత విద్యమండలి సమావేశంలో నిర్ణయించారు. రాష్ట్రంలోని అన్ని యూనివర్సిటీల విసిలు హాజరైన ఈసమావేశంలో చర్చించి ఈనిర్ణయాన్ని ప్రకటించారు.

కాగా రాష్ట్రంలోని ఇంజినీరింగ్ కాలేజీల్లో వచ్చే విద్యా సంవత్సరం నుంచి పకడ్బందీగా ఇంటర్న్‌షిప్‌ను అమలు చేయాలని మండలి యోచిస్తుంది. ప్రస్తుతం కూడా అమలులో ఉన్న ఈవిధానాన్ని అనేక కాలేజీలు అయలు చేయటం లేదు. అరకొర కాలేజీలు చేసినా..తూతు మంత్రంగానే చేస్తున్నాయి. వాస్తవంగా ఇంజినీరింగ్ కోర్సులు చదువతున్న మూడవ, నాల్గవ సంవత్సర విద్యార్థులు విధిగా వారివారి సబ్జెక్టులకు సంబంధించిన క్షేత్రస్థాయి పరిశీలనకు (ప్రాక్టికల్) ఆయా పరిశ్రమలను సందర్శించాల్సి ఉంటుంది. అక్కడి స్వయంగా నిర్దేశిత అంశాలను నెర్చుకొని..వాటిని రిపోర్టు రూపంలోదయారు చేసి కాలేజీలో సమర్పించాలి. అనంతరం వాటిని పరిశీలించిన నిపుణులు తగు మార్కులను ఇస్తారు. వాటిని ఉత్తీర్ణత సాధించే మార్కుల్లో పరిగణలోకి తీసుకుంటారు. ఈవిధానాన్ని కొత్త విద్య సంవత్సరం నుంచి రాష్ట్రంలోని 221 ఇంజినీరింగ్ కాలేజీల్లో 2.75 లక్షలకు పైగా ఉన్న విద్యార్థులకు అమలు చేయాలనే యోచనలో తెలంగాణ ఉన్నత విద్యా మండలి అధికారులు సన్నాహాలు చేస్తున్నారు.

స్టాక్ మార్కెట్లలో రూ.5 లక్షలకోట్లు ఆవిరి!

≫ వ్యక్తంఅవుతుండటం, వీటికితోడు ప్రపంచ మార్కెట్లలో సైతం నష్టాలు కొనసాగడంతో దేశీయ మార్కెట్లు సైతం ఉక్కిరిబిక్కిరయ్యాయి. కేంద్ర బడ్జెట్ తర్వాత 39షేర్ సెన్సెక్స్ సుమారు 1150 పాయింట్లు నష్టపోయింది. బిఎస్ఇ బెంచ్‌మార్క్ సెన్సెక్స్ సోమవారం 309.50 పాయింట్లు నష్టపోయింది. శుక్రవారం ఒక్కరోజే సెన్సెక్స్ 840 పాయింట్లునష్టపోయిన సంగతి తెలిసిందే. నిరంతరం అమ్మకాల వత్తిడి కొనసాగిన మార్కెట్లలో బిఎస్ఇ జాబితా అయిన కంపెనీల మార్కెట్ విలువలు రూ.5.04లక్షలకోట్లు దిగజారి 147.90 లక్షలకోట్లకు పడిపోయింది. దీర్ఘకాలిక మూలధన లబ్ధి లక్ష రూపాయలు దాటితే పదిశాతం పన్ను వసూలుచేస్తామన్న ప్రభుత్వ ప్రతిపాదనలు ఇన్వెస్టర్లను కలవరపరిచాయి. అంతేకాకుండా ఆర్థికలోటు 3.3 నుంచి 3.5శాతంవరకూ పెరుగుతుందని ప్రభుత్వమే ప్రకటించడంతో మార్కెట్లలో లాభాల స్వీకరణ పెరిగింది. షేర్ల అమ్మకాలు జోరందుకున్నాయి. ఆర్‌బిఐ ద్రవ్యవిధాన సమీక్ష కూడా మరో కీలక అంశంగా మారింది. ఆర్థికవిధానానికి సంబంధించిప్రభుత్వం మరే ఇతర ప్రకటన చేసినా రాబడుల్లో అనిశ్చితిపెరిగిపోతుందని జియోజిత్‌ఫైనాన్షియల్‌సేవలసంస్థ దళపతి వినోద్‌నాయర్ అన్నారు. వివిధ సూచీలపరంగా బిఎస్ఇలో కేపిటల్‌గూడ్స్‌సూచీ ఎక్కువ దిగజారింది. 2.65 శాతం క్షీణించింది. ఆ తర్వాత బ్యాంకింగ్‌రంగ సూచీ 1.11 శాతంగా నిలిచింది. స్మాల్‌క్యాప్‌సూచీ 0.37శాతం, మిడ్‌క్యాప్ సూచీ 0.09శాతం దిగజారాయి. మొత్తం బిఎస్ఇలో 1753 స్టాక్స్ క్షీణిస్తే 1027 కంపెనీల షేర్లు ముందుకు కదిలాయి. మరో 196 కంపెనీలషేర్లు స్థిరంగా కొనసాగాయి.

వారం - వర్జ్యం

6-2-2018 మంగళవారం
హేవళంబి నామ సంవత్సరం
ఉత్తరాయణం, మాఘమాసం కృష్ణపక్షం
షష్ఠి ఉ. 8-00
చిత్త ఉ. 10.54
వ.సా. 4.49-6.30వ
యమ. ఉ. 9.00-10.30
రా.కా మ 3.00-4.30



సోమవారం రాజ్‌భవన్‌లో జరిగిన కార్యక్రమంలో ఎన్‌సిసి కేడెట్లకు జ్ఞాపిక బహూకరిస్తున్న గవర్నర్ నరసింహన్

హైదరాద్ శివార్లలో దారుణం

≫ స్థానిక భాష్యం స్కూలోఉక్ష 2వ తరగతి, యుకెజి చదువుతున్నారు. ఈ కుటుంబం జిల్లెలగూడ స్వాగత్ గ్రాండ్ హోటల్ వెనుకనున్న సుమిత్ర ఎన్‌క్లేవ్‌లో స్వంత ఇంట్లో నివాసం ఉంటున్నది. హరేందర్‌గౌడ్ మలక్‌పేట్‌లో డెంటల్ టెక్నీషియన్‌గా పని చేస్తుండేవాడు. అయితే కుటుంబంలో ఏం కలహాలు చెలరేగాయో గానీ సోమవారం తెల్లవారు జామున హరేందర్‌గౌడ్ ఉన్మాదిగా మారాడు. ఈ నేపథ్యంలో భార్య జ్యోతిని గొంతు నులిమి కడతేర్చాడు. ఆ తర్వాత మరో బెడ్ రూంలో నిదురపోతున్న కొడుకు, కూతురులను సైతం గొంతు పిసికి దారుణంగా హతమార్చాడు. కట్టుకున్న భార్య, కన్న పిల్లల ఉసురు తీసిన ఆ కసాయి ఉదయం బయటకు వచ్చి కాలనీకి చెందిన విఠల్‌రెడ్డి అనే వ్యక్తికి తాను చేసిన హత్యలను చెపా ్పడు. పోలీసుస్టేషన్‌కు వెళ్తున్నానంటూ చెప్పి అక్కడి నుండి వెళ్ళిపోయాడు.

కన్నీరు మున్నీరైన కుటుంబ సభ్యులు, బంధువులు

హత్యోదంతం తెలియడంతో మహబూబ్‌నగర్ నుండి జ్యోతి తల్లిదండ్రులు సత్యనారాయణగౌడ్, వజ్రమ్మ, సోదరి స్వాతిలతో పాటు బంధువులు జిల్లెలగూడకు వచ్చి భోరున విలపించారు. కని పెంచిన తమ కూతురుతో పాటు ఏ పాపం తెలియని చిన్నారులను అల్లుడు పొట్టన పెట్టుకోవడాన్ని వారు తట్టుకోలేకపోయారు. గత రెండు సంవత్సరాల నుండి అల్లుడు ఏ పనీ చేయడం లేదనీ తానే ఇంటి గ్రాసం పంపేవాడినని తండ్రి సత్యనారాయణగౌడ్ విలపిస్తూ చెప్పాడు, ఏ గొడవలు జరిగిందీ తన కూతురు తమకు చెప్పలేదనీ ఆదివారం సాయంత్రం కూడా ఫోన్‌లో మాట్లాడి బాగున్నామనే అన్నదని ఆయన తెలిపాడు. ఇంత ఘోరం జరుగుతుందని తెలిస్తే తన బిడ్డ, మనుమడు, కూతురును తామే పోషించుకునే వారమని ఆయన అన్నాడు. ఇంతటి దురా ్మర్గానికి పాల్పడిన హరేందర్‌ను కఠినంగా శిక్షించకుంటే తానే ఆ పని చేయాల్సి వస్తుందని ఆయన ఆవేదనతో అన్నాడు. కాగా నిందితుడి తండ్రి నారాయణగౌడ్, ఇతర బంధువులు కూడా సోమవారం ఉదయం జిల్లెలగూడకు వచ్చి విలపించారు. తన కొడుకు ఇంత ఘోరానికి పాల్పడి కోడలు, మనుమడు, మనుమరాలిని హతమార్చడాన్ని ఆయన తట్టుకోలేక రోదించాడు.

సంఘటనా స్థలాన్ని సందర్శించిన పోలీసు ఉన్నతాధికారులు

కాగా హత్యలు జరిగిన సుమిత్ర ఎన్‌క్లేవ్‌లోని ఇంటిని ఎల్‌బినగర్ డిసిపి వెంకటేశ్వరావు, వనస్థలిపురం ఎసిపి రవీందర్‌రెడ్డి, మీర్‌పేట్ ఇన్‌స్పెక్టర్ మన్‌మోహన్‌లు సందరి ్శంచారు. ఈ సందర్భంగా వారు హతుల మృతదేహాలను పరిశీలించారు. అనంతరం అక్కడి వారి నుండి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆధారాలను సేకరించడానికి క్లూస్ టీం, డాగ్ స్క్వాడ్‌లు కూడా రంగంలోకి దిగాయి. సంఘటనా స్థలంలో ఎసిపి రవీందర్‌రెడ్డి మీడియాతో మాట్లాడుతూ జరిగిన హత్యలకు గల కారణాలపై విచారణ జరిపిస్తున్నామని వెల్లడించారు. తగినన్ని ఆధారాలు సేకరించి హత్యలు చేసిన నిందితుడికి కఠిన శిక్ష పడే విధంగా చూస్తామని ఆయన పేర్కొన్నారు. నిందితుడు లొంగిపోయాడనే విలేకరుల ప్రశ్నను ఆయన దాటవేస్తూ త్వరలో పట్టుకుంటామని ఎసిపి స్పష్టం చేశారు.



సెల్‌ఫోన్ రేడియేషన్ వల్ల నో డేంజర్!

మనుషుల్లో రోగనిరోధక శక్తి ఎక్కువ

రకరకాల ఎలుకలపై పరిశోధనలు

వార్త, సైన్స్‌డెస్క్: ఈ రోజుల్లో సెల్‌ఫోన్ వాడని వారే లేరంటే అతిశయోక్తి కాదు. శక్తివంతమైన స్మార్ట్‌ఫోన్లలో ఎక్కువ సేపు మాట్లాడినపుడు వాటి నుండి అధిక రేడియోషన్ విడుదలై మెదడుకు హాని చేస్తాయని, కేన్సర్‌కు కారణం అవుతుందని ఇప్పటి వరకూ ఒక అంచనా. అందులో ఎలాంటి వాస్తవం లేదని ఇటీవల అమెరికా శాస్త్రవేత్తలు తేల్చారు. అయితే వారి పరిశోధనలోనే కొంచెం గిమ్మిక్కు ఉంది. వారు మనుషుల మీద పరిశోధనలు చేయలేదు. చిట్టి ఎలుకలు, కొంచెం పెద్ద చెవులు తోకలు ఉన్న రకరకాల ఎలుకలపై పరిశోధనలు చేసారు. వాటికి సగటున ప్రతి సెల్‌ఫోన్‌లో ఎంత రేడియేషన్ విడుదల అవుతందో అంతే రేడియేషన్‌కు గురిఅయ్యేలా చేసారు. అలా ఓ రెండేళ్లపాటు చేపారు. డేటాను పరిశీలిస్తే మగ ఎలుకల మెదడులో మాత్రమే కేన్సర్ కణాలు కనిపించాయట. మిగతా వాటిలో ఎలాంటి ప్రభావం కనపడలేదట. అయితే ఈపరిశోధనా ఫలితాలను మనుషులకు ఆపాదించలేమని శాస్త్రవేత్తలు అంటున్నారు. సెల్‌ఫోన్‌లో ఎక్కువసేపు మాట్లాడినపుడు వెలవడే రేడియేషన్ వల్ల మనుషులలో ఎలాంటి మార్పు ఉండదని ఒక అంచనాకు వచ్చారు. ఎందుకంటే మనుషుల రోగనిరోధక శక్తి ఎలుకల కన్నా కొన్ని వేలరెట్లు ఎక్కువట. అయినా సరే వీలైనంత జాగ్రత్తగాఉండమని, ఫోన్ వినియో గించిన తర్వాత దాన్ని దూరంగా ఉంచటమే ఇప్పటికి ఇప్పుడు మేలైన పద్ధతని శాస్త్రవేత్తలు చెబుతున్నారు.

సబ్సిడీ గొర్రెలు మాయం!

≫ విక్రయిస్తున్నారు. రాష్ట్రంలోని మహబూబాబాద్ జిల్లా దోర్నకల్ మండలం ఉయ్యాలవాడలో 19 మందికి 400 సబ్సిడీ గొర్రెలు మంజూరు అయ్యాయి. కృష్ణా చిల్లకల్లు గ్రామానికి చెందిన పాండు, తిరుపతి, నాగేశ్వరావులు దోర్నకల్‌కు చెందిన కొంగల మురళి, సకినాల కొమరయ్య అనే మధ్యవర్తులు కలిసి ఉయ్యాలవాడ లబ్ధిదారులతో చేసుకున్న ఒప్పందం ప్రకారం రెండు డీజీఎం వాహనాల్లో గొర్రెలను రెండు రోజుల క్రితం తరలిస్తుండగా పోలీసులు పట్టుకున్నారు. ఈ గొర్రెలవిలువ రూ.23.75 లక్షలు ఉంటుందని అధికారిక అంచనా. నిందితులను పోలీసులు అదుపులోకి తీసుకోవడంతో పశుసంవర్ధక శాఖ అధికారులు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. కాగా ఇటీవల సూర్యాపేట్ జిల్లా నుండి సబ్సిడీ గొర్రెలను దళారులు అక్రమంగా తరలిస్తుండగా వాటిని కూడా పోలీసులు పట్టుకున్నారు. వాడపల్లి చెక్‌పోస్టు వద్ద 210 గొర్రెలు, 4డీసీఎం వ్యాన్లు, రెండు బొలెరో వాహనాలను సీజ్ చేశారు. సబ్సిడీ గొర్రెలను విక్రయించిన వారితోపాటు, కొన్న వారిపైనా అప్పట్లో పోలీసులు చీటింగ్ కేసు పెట్టారు. అలాగే నల్లగొండ జిల్లా నుండి పొరుగు రాష్ట్రం ఎపిలోని గుంటూరుకు ఎనిమిది వాహనాల్లో అక్రమంగా తరలిపోతున్న 483 సబ్సిడీ గొర్రెలు సరిహద్దు చెక్‌పోస్టుల్లో పట్టుబడడం సబ్సిడీ గొర్రెల పథకం వెనుక సాగుతున్న భారీ కుంభకోణానికి అద్దంపట్టింది. సూర్యాపేట్ జిల్లా మోతే మండలం విభవాపురం గ్రామం, నల్లగొండ జిల్లా పరిధిలోని మాడ్గులపల్లి మండలం చెరుకుపల్లి గ్రామం,దామచర్ల మండలం ఇర్కిగూడెం, శాలిగౌరారం మండలం వంగమర్తి గ్రామాల లబ్ధిదారుల నుండి, నాగర్ కర్నూల్ జిల్లా లబ్ధిదారుల నుండి కొనుగోలు చేసిన 23 యూనిట్లకు చెందిన 483 సబ్సిడీ గొర్రెలను బ్రోకర్లు గుంటూరుకు తరలిస్తున్నారు. వీటిని ఆంధ్రా సరిహద్దులోని వాడపల్లి, నాగార్జునసాగర్ చెక్‌పోస్టుల వద్ద పట్టుకున్నారు. జిల్లా రెవెన్యూ, పశుసంవర్ధక శాఖ అధికారులు ఈ వ్యవహారంపై విచారణ చేపట్టి గొర్రెలు అమ్మిన లబ్ధిదారులపై కేసు నమోదు చేశారు. అదేవిధంగా అలంపూర్‌లో దళారులు గొర్రెలను పక్క రాష్ట్రాలకు తరలిస్తుండగా వ్యాన్ బోల్తాపడి 79గొర్రెలు మృత్యువాత పడ్డాయి. వాటి చెవులకు ఉన్న ట్యాగ్‌లను తొలగించినట్లు రంధ్రాలు ఉండడంతో రీ సైక్లింగ్ గొర్రెలుగా అధికారులు గుర్తించారు.

కాగా కమిషన్ల కోసం కక్కుర్తి పడుతున్న కొందరు అధికారులు చిన్న వయస్సు ఉన్న గొర్రెపిల్లలను కొనుగోలు చేస్తున్నట్లు సమాచారం. ఈవిధంగా ఎపిలోని కడప తదితర ప్రాంతాల నుండి చిన్న వయస్సు ఉన్న గొర్రె పిల్లలను కొనుగోలు చేసి పంపిణీ చేసినట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. దీంతో అధికారులు ఎక్కువ ధరలు పెట్టి దళారుల వద్ద కొనుగోలు చేయడం వివాదాస్పదమవుతోంది. దీంతోపాటు పెద్దపల్లి తదితర జిల్లాల్లో గొర్రెల కొనుగోలులో కొందరు అధికారులు అక్రమాలకు పాల్పడినట్లు ఆరోపణలు ఉన్నాయి. అలాగే పెద్దపల్లి జిల్లాలో పాత లబ్ధిదారులకు అప్పటికే ఉన్న గొర్రెలను కొత్తగా పంపిణీ చేసినట్లు చూపి వాటికి సంబంధించి దాదాపు మూడు కోట్ల రూపాయల మేర సబ్సిడీ నిధులను స్వాహా చేయడం చర్చనీయాంశమైంది. పెదపద్దపల్లి జిల్లాకు 320 యూనిట్లు మంజూరు కగా, 70 యూనిట్లు మాత్రమే ఇతర రాష్ట్రాల నుంచి కొనుగోలు చేశారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో లబ్ధిదారులకు పంపిణీ చేసిన గొర్రెలను కొత్తగా కొనుగోలు చేసినట్లు చూపిసబ్సిడీని పక్కదారిపట్టించారు. ఈ వ్యవహారం బయటికి పొక్కడంతో జిల్లా కలెక్టర్ ఏసీబీ విచారణకు ప్రభుత్వాన్ని కోరినట్లు తెలియవచ్చింది. ఈవిధంగా గొర్రె పిల్లల పంపిణీ సక్రమంగా లేకపోవడం వివాదాస్పదమవుతోంది. రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో ప్రభుత్వ మార్గదర్శకాలకు విరుద్ధంగా గొర్రె పిల్లల పంపిణీ చేస్తున్నట్లు సమాచారం. ఏడాదిన్నర వయసు కలిగిన గొర్రెలను లబ్దిదారులకు అందించాలని ప్రభుత్వం స్పష్టమైన ఆదేశాలు ఇచ్చినా, కొందరు అధికారులు మాత్రం వాటిని పట్టించుకోవడం లేదని అంటున్నారు. పలు ప్రాంతాల్లో ఒక్కొక్క యూనిట్‌లో ఐదు మాసాలు వయస్సు ఉన్న గొర్రె పిల్లలను పంపిణీ చేసినట్లు తెలియవచ్చింది. మొక్కుబడిగా గొర్రె పిల్లలను పంపిణీ చేసి అధికారులు చేతులు దులుపుకొంటున్నారని ఆరోపిస్తున్నారు. రాష్ట్రంలోని నిజామాబాద్, ఆదిలాబాద్. వరంగల్ తదితర జిల్లాల్లో పలు ప్రాంతాల్లో పంపిణీ చేసిన గొర్రెల పరిస్థితి ఇదేవిధంగా ఉందని అంటున్నారు. కాగా ప్రభుత్వం రూపొందించిన నిబంధన ప్రకారం పంపిణీ చేసిన యూనిట గొర్రెలు కనీసం ఒక ఏడాది వరకైనా పోషించాల్సి ఉంటుంది. వాటిని పునరుత్పత్తి చేసి వాటికి పుట్టిన పిల్లలను విక్రయిస్తే గొల్ల కురుమలు ఆర్థికంగా ఎదుగుతారని ప్రభుత్వ ఆశయం. కానీ ఇది నెరవేరడం లేదు. క్షేత్ర స్థాయిలో ఇది పూర్తి విరుద్ధంగా జరుగుతోంది. పంపిణీ చేస్తున్న గొర్రెలు కొన్ని చోట్ల ఇళ్లకు వచ్చిన వారం రోజుల లోపు చెవులకు కట్టిన ట్యాగ్‌లను కత్తిరించి విక్రయిస్తున్నట్లు తెలియవచ్చింది. మరికొన్ని చోట్ల ఇళ్లకు చేరకుండానే అక్కడికక్కడే విక్రయిస్తున్నారు. కొందరు కర్నాటకకు చెందిన ఏజెంట్లు ఈ వ్యవహారాన్ని నిర్వహిస్తున్నట్లు సమాచారం. వీరికి కొందరు పశు వైద్యులు వాటాలు తీసుకుని సహకరిస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఒకో ్క యూనిట్‌కు 1.10 లక్షల రూపాయలు ఖర్చు చేసి లబ్ధిదారులకు ప్రభుత్వం పంపిణీ చేస్తుండగా, ఏజెంట్ల అవతారం ఎత్తిన కొందరు ఆ గొర్రెలను వెంటనే 70 వేల రూపాయలు చెల్లించి తీసుకెళుతున్నట్లు వెల్లడవుతోంది. కొన్ని వెంటనే ఆ యూనిట్ గొర్రెల ధర 30 వేల రూపాయలు తగ్గించి ఏజెంట్లు వాటిని అమ్మివేస్తుండడం వివాదాస్పదమవుతోంది. మళ్లీ ఆ గొర్రెలకే ట్యాగ్‌లు తగిలించి లబ్ధిదారులకు విక్రయిస్తున్నారు. ఈవిధంగా గొర్రెల పంపిణీ అంతా రీ సైక్లింగ్‌గా జరుగుతోందని చెబుతున్నారు. ఈవిధంగా గొర్రెల కొనుగోళ్లు, అమ్మకాల విషయంలో అక్రమాలు జరుగుతున్నా వాటిని పశు సంవర్థక శాఖ అరికట్టలేకపోవడం వెనుక పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

ఉరివేసుకుని విద్యార్థి ఆత్మహత్య

జవహర్‌నగర్, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త: అనుమానాస్పద స్థితిలో విద్యార్థు ఉరి వేసుకుని అత్మహత్య చేసుకున్న సంఘటన జవహర్ నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. ఎస్సై సైదులు తెలిపిన వివరాల ప్రకారం...బిట్స్ ఫిలానీ క్యాంపస్‌లో ఎస్. రాఘవ(23) అనే విద్యార్థి హాస్టల్‌లో ఉంటూ ఇఇఇ 3వ సంవత్సరం చదువుతున్నాడు. రోజులాగే మద్యాహ్నం బోజనానికి పిలవడానికి హాస్టల్ సిబ్బంది, తోటి విద్యార్థులు శంకర్ భవన్‌లోని 217 రూంకి వెళ్లారు. ఎంత పిలిచినా రాఘవ స్పందిచలేదు. దీంతో అనేమానం వచ్చిన సిబ్బంది, విధ్యార్థులు జవహర్‌నగర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. గది తలుపులు పగుల గొట్టి చూడగా బెడ్‌షీట్‌తో ప్యానుకు ఉరివేసుకుని ఉన్నాడు. పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

ఇష్టపడే పెళ్లికి అనుమతి అక్కర్లేదు..

≫ ఇద్దరు యువతీయువకులు పెళ్లిచేసుకుంటే ఎవ్వరిజోక్యం అనవసరమని ఆయన అన్నారు. ఛీఫ్‌జస్టిస్ నేతృత్వంలోనిముగ్గురు న్యాయమూర్తుల బెంచ్ కొత్తఆ పెళ్లిచేసుక్ను యువతీయువకుల జీవితాల్లోనికి ప్రవేశించేందుకు ఎవ్వరికీ హక్కులేదని, వారిశాంతియుత జీవనానికి ఆటంకాలు సృష్టించే హక్కు ఎవ్వరికీ లేదని వ్యాఖ్యానించారు. ఎన్‌జిఒ ప్రతినిధి మదు కిష్వార్ సుప్రీంకోర్టుకు ఇటీవలి అంకిత్ సక్సేనా హత్యకేసును ప్రస్తావించారు. పెళ్లికూతురు తండ్రివైపువారు ప్రేమించి వివాహమాడారన్న కోపంతో సక్సేనాను హత్యచేసారని వివరించారు. అయితేమిశ్రా దీనిపై స్పందిస్తూ మేం ఆకేసు కజోలికి వెళ్లడంలేదని, ఆకేసు సుప్రీంముందు లేదని స్పష్టంచేసారు. యువజనులను ఇలాంటిఘాతుకాలకు బలిచేస్తున్న వాటిని పరువు హత్యలుగా పేర్కొనడం మరింత తక్కువ పదమని, వీటిని అత్యంత నీచమైన నేరాలుగా పేర్కొనాలని వెల్లడించారు. ప్రధానన్యాయమూర్తి మాత్రం ఏ ఒక్కరికి పెళ్లిచేసుకున్న యువజంటపై దాడిచేసే హక్కులేదని పదేపదే స్పష్టంచేసారు. ఖాప్ పంచాయితీల తరపున వాదించిన సీనియర్ కౌన్సెల్ తన వాదనను వినిపిస్తూ గ్రామాల్లోని ఖాప్‌పంచాయితీలను ఈ పరువు హత్యలకు ప్రేరేపిస్తున్నాయనడం వాస్తవం కాదన్నారు. ఇలాంటి పంచాయితీలు పాతకాలంనాటి సాంప్రదాయాలని ఈ పంచాయితీలు ఇపుడు వర్ణాంతర వివాహాలను సైతం ప్రోత్సహిస్తున్నాయన్నారు. 1995నాటి హిందూ వివాహచట్టంలోని సెక్షన్ 5 ప్రకారం ఒకే గోత్రానికి సంబంధించిన పెళ్ళిళ్లపై ఖాప్ పంచాయితీలు అభ్యంతరపెట్టడాన్ని ప్రస్తావించారు. అంతేకాకుండా గోత్రాలకు సంబంధించిన వివాహాల్లో కేవలం 3% మాత్రమే పరువు హత్యలున్నాయని, మిగిలిన 97శాతం పరువు హత్యలు మతం, కులం ఇతర అంశాలకు సంబంధించినవేనని పేర్కొన్నారు. గోత్రాలకు సంబంధించిన వివాహాలపరంగా ఆయన మాట్లాడుతూ చిన్నపిల్లల్లో మానసిక పరిపక్వత లేకపోవడమేనని లింగవివక్ష కూడా ఇందుకు నిదర్శనమని అందువల్లనే ఇతర రాష్ట్రాలనుంచి సైతం పెళ్లికూతుళ్లను తెచ్చుకుంటున్నామని వివరించారు. సుప్రీం ఛీఫ్‌జస్టిస్‌మాట్లాడుతూ తాము ఖాప్‌పంచాయితీలపై విచారించడంలేదని గుర్తుచేసారు. తామేమీ ఇక్కడ సాంప్రదాయాలపై వ్యాసాలు రాయడంలేదని, వాటిలోని లొసుగులను ప్రస్తావించడంలేదని, కేవలం ఇద్దరు వయోజనులు పెళ్లిచేసుకుంటే వారికి ఎలాంటి వేధింపులు ఎదురు కాకూడదని, దాడులు చేసే హక్కులు ఎవ్వరికీ లేవని మాత్రమే చెపుతున్నట్లు ఛీఫ్‌జస్టిస్ వెల్లడించారు.



సోమవారం న్యూఢిల్లీలోని రాష్ట్రపతిభవన్‌లో గల మొగల్ గార్డెన్స్‌లో ఉద్యానోత్సవ్‌ను ప్రారంభించిన అనంతరం విహరిస్తున్న రాష్ట్రపతి కోవింద్ దంపతులు

వార్తాఫలం

మేషం: వృత్తియందు సామాన్య ధనలాభాలను పొందుతారు. బంధుమిత్రులను కలిసి, ఆనందంగా గడుపుతారు.

వృషభం: మిత్రద్రోహం వల్ల కొన్ని నష్టాలకు అవకాశం. కావున వారితో జాగ్రత్తగా మెలగడం మంచిది.

మిథునం: మీ సమస్యలు పరిష్కారం అవుతాయి. వ్యాపారంలో లాభాలను పొందుతారు. పాత రుణాలను తీరుస్తారు.

కర్కాటకం: సంతాన ప్రాప్తి, ధనప్రాప్తి, వ్యాపారంలో రుణాలు పెరిగే అవకాశం. కోర్టు వ్యవహారాలు ఇబ్బంది.

సింహం: సకాలంలో భోజనసదుపాయాల్ని పొందుతారు. యత్నకార్యసిద్ధి. రుణాలు తీరుస్తారు. ఉద్యోగంలో ప్రమోషన్స్‌కు అవకాశం.

కన్య: విందువినోదాల్లో పాల్గొంటారు. చేస్తున్న పనుల్లో విజయాన్ని పొందుతారు. ఉద్యోగస్తులకు ప్రమోషన్స్‌కు అవకాశం.

తుల: బంధుమిత్రులను కలిసి ఆనందంగా ఉంటారు. కార్యవిజయం. కార్యపరిష్కారాలు అవుతాయి. సుఖసౌఖ్యాలను పొందుతారు.

వృశ్చికం: ఆరోగ్యం బాగుంటుంది. ఉద్యోగప్రాప్తికి అవకాశం. అధికారుల ఒత్తిడికి గురయ్యే అవకాశం.

ధనుస్సు: రాజదర్శనాలు చేస్తారు. వ్యాపారంలో వృద్ధి చెందుతారు. శుభకార్యప్రాప్తి, ధనప్రాప్తియోగం. సామాన్య ఫలాలను పొందుతారు.

మకరం: రుణాలు తీర్చక అధిక ఒత్తిడికి గురయ్యే అవకాశం. సమస్యలకు అవకాశం. అధికార ఒత్తిడిలకు, సమస్యలకు అవకాశం.

కుంభం: వృత్తియందు ధనలాభాలను పొందుతారు. యత్నకార్యసిద్ధి. సమస్యలకు అవకాశం.

మీనం: వృత్తివ్యాపారంలో ధనలాభాలను పొందుతారు. తలపెట్టిన పనుల్లో విజయవంతంగా రాణిస్తారు.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

కాంగ్రెస్‌కు పవరొస్తే మహిళా గ్రూపులకు రూ.5లక్షల వడ్డీలేని రుణాలు

పిసిసి చీఫ్ ఉత్తమ్‌కుమార్

హైదరాబాద్, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త: రెండు కోట్ల మంది మహిళలు ఉన్న తెలంగాణ రాష్ట్రంలో కనీసం మంత్రివర్గంలో మహిళలకు స్థానం కల్పించని దౌర్భాగ్య ప్రభుత్వం నేడు రాష్ట్రంలో కొనసాగుతోందని టిపిసిసి చీఫ్ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి విమర్శించారు. 2019 ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని, మహిళల సముచిత స్థానం కల్పించడంతో పాటు మహిళా స్వయం సహాయక సంఘాలకు స్వావలంభనకు మహిళా సాధికారతకు తగిన చర్యలు తీసుకుంటుందన్నారు. కాంగ్రెస్ రాగానే ప్రతి మహిళా సంఘానికి రూ. 5లక్షల వరకు వడ్డీలేని రుణాలు ఇస్తామని ఉత్తమ్ ప్రకటించారు. సోమవారం వనపర్తిలో జరిగిన కాంగ్రెస్ మహిళా గర్జన సభకు భారీ ఎత్తున మహిళలు తరలివచ్చారు. మహిళా గర్జనలో ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ మహిళలపై కాంగ్రెస్ పార్టీ తరపున వరాల జల్లు కురిపించారు. ఈ సందర్భంగా వనపర్తి డిక్లరేషన్‌ను ప్రకటించారు. పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో అన్ని వర్గాలతో పాటు మహిళలకు మేలు జరుగుతుందని ఆశించామన్నారు. కాంగ్రెస్ పార్టీ హయాంలో మహిళా సంఘాల కోసం వడ్డీలేని రుణాలు కల్పించిందని గుర్తుచేస్తూ టిఆర్‌ఎస్ అధికారంలోకి వచ్చాక ఇవేవి అమలు చేయడం లేదన్నారు. స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుంచి నేటి వరకు మహిళలకు మంత్రి వర్గంలో స్థానం కల్పించని ప్రభుత్వం టిఆర్‌ఎస్ ప్రభుత్వమేనని ఎద్దేవా చేశారు. తెలంగాణ రాష్ట్రంలోని గ్రామాల్లో నాలుగున్నర లక్షల సహకార సంఘాలు, పట్టణాల్లో లక్షన్నర డాక్వా సంఘాలున్నాయని తెలిపారు. 2019లో కాంగ్రెస్ పార్టీ ఖచ్చితంగా విజయం సాధిస్తుందని, మహిళలకు అభయ హస్తం కింద వెయ్యి రూపాయలు ఇస్తామని హామీ ఇచ్చారు. ఒకవేళ ఇప్పటికే పెన్షన్ పొందుతున్నా ఇవి అధనంగా ఇస్తామన్నారు. మహిళా సహకార సంఘంలో ఉన్న ప్రతి మహిళలకు పెన్షన్ ఇస్తామని తెలిపారు. సెర్ప్‌లో పని చేస్తున్న 4200మంది కాంట్రాక్టు ఉద్యోగులను పర్మినెంట్ చేస్తామని ప్రకటించారు. ప్రతి మహిళా సంఘానికి లక్ష రూపాయల రివాల్వింగ్ ఫండ్ ఇస్తామన్నారు. రాష్ట్రంలో 52లక్షల మంది మహిళలు గ్రామాల్లో 4.5లక్షల మహిళా గ్రూపులకు గ్రామీణ స్థాయిలో రూ.15లక్షలతో, 15లక్షల సభ్యులున్న పట్టణ స్థాయిలో లక్షన్నర గ్రూపులకు 30లక్షల నిధులతో భవనాలను నిర్మిస్తామని వెల్లడించారు. 70లక్షల మంది మహిళలకు అర్థిక సాధికారత సాధించేలా ప్రణాళికలు చేస్తామన్నారు. నెలకు రూ.3000వేతనంతో పని చేస్తున్న రాష్ట్రంలోని 15600 మహిళా సంఘాల ఆర్గనైజర్లకు నెలకు పదివేల రూపాయల వేతాన్ని ఇస్తామని హామీ ఇచ్చారు. పెండింగ్‌లో ఉన్న రుణాలు రూ.2000కోట్లు విడుదల చేస్తామని ప్రకటించారు. స్వయం సహాయక బృందాలకు ప్రభుత్వం వడ్డీ చెల్లించే బ్యాంకు రుణాల పరమితిని రూ.10లక్షల వరకు పెంచుతామన్నారు. స్వయం సహాయక బృందాలకు రెండున్నర లక్షల సాధారణ మృతి, 5లక్షలు ప్రమాద మృతికి వర్తించేలా ఉచిత బీమా సౌకర్యం కల్పిస్తామని ప్రకటించారు. జాతీయ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు, పార్లమెంట్ సభ్యురాలు సుస్మితాదేవ్ మాట్లాడుతూ 2019లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. కాంగ్రెస్ పార్టీ అఖల భారత అధ్యక్షులు రాహుల్‌గాంధీ ప్రధానమంత్రి కాబోతున్నారని జోష్యం చెప్పారు. మహిళల అభివృద్ధి కోసం స్వయం సహాయక బృందాలను బలోపేతం చేసింది కాంగ్రెస్ ప్రభుత్వమేనని స్పష్టం చేశారు. మహిళా స్వయం సహాయ బృందంలో ఎంత మంది మహిళలు ఉన్నారో తెలుసా అని సిఎం కెసిఆర్‌ను ఉద్దేశించి ప్రశ్నించారు. ఇలాంటి మహిళా గర్జనలు తెలంగాణ వ్యాప్తంగా ప్రతి జిల్లాలో నిర్వహిస్తామని తెలిపారు. సిఎం కెసిఆర్ ఎన్నికలకు ముందు ప్రతి ఇంటికి ఒక ఉద్యోగం ఇస్తానని అన్నాడని, ఇంటికి ఒక్కరికి ఉద్యోగం కాదు కదా కనీసం ఒక్క మహిళకు కూడా ఇంత వరకు ఉద్యోగం ఇవ్వలేదని విమర్శించారు.

SINGAM KUIL YELLOW MONDAY
Draw No:139 DrawDate on:05/02/18

SINGAM SERIES
1st Prize Rs.50,000/- 598904
2nd Prize Rs.7,000/- 15252
3rd Prize Rs.3,500/-
03689 17810 32935 43492 65010
67579 73068 74889 77738 91400
4th Prize Rs.200/-
0422 0922 1730 5440 5933 7718 8317
8905 8927 9765
5th Prize Rs.100/-
0605 0767 1932 2098 5351 6621 6846
6859 7894 9662
6th Prize Rs.50/-
0099 1923 3514 4459 5691 7408 9145
0157 1946 3629 4728 5807 7753 9226
0490 2063 3778 4831 5820 7940 9259
0627 2235 3836 4846 5832 8040 9321
0637 2305 3941 4874 5891 8082 9476
0801 2477 3952 4877 6065 8124 9541
0905 2592 3965 5170 6274 8161 9680
0966 2598 3980 5172 6388 8231 9753
1394 2651 4067 5242 6424 8466 9935
1432 2654 4098 5295 6459 8622 9994
1442 2867 4175 5302 6780 8719
1551 2998 4217 5361 7024 8741
1629 3271 4227 5392 7145 9042
1758 3302 4267 5412 7328 9076
1913 3455 4279 5433 7355 9094

KUIL SERIES
1st Prize Rs.50,000/- 866926
2nd Prize Rs.7,000/- 52115
3rd Prize Rs.3,500/-
06354 12966 35627 49317 66170
80783 81969 82397 94637 97178
4th Prize Rs.200/-
0234 0817 2389 4828 5017 5665 6181
6335 7261 7790
5th Prize Rs.100/-
0235 1144 2580 3014 3057 4005 4647
5001 6085 8579
6th Prize Rs.50/-
0050 1795 3245 4437 6213 7666 8766
0100 1956 3323 4691 6272 7871 8980
0445 2000 3363 4785 6421 7961 9100
0457 2030 3423 4811 6520 7982 9374
0548 2372 3754 5003 6609 8050 9614
0552 2392 3788 5406 6742 8077 9712
0631 2422 3839 5528 6896 8170 9894
0730 2437 3876 5551 6929 8261 9900
0912 2484 4008 5726 7064 8263 9915
0936 2561 4091 5761 7093 8336 9995
1050 2575 4230 5798 7224 8393
1125 2701 4270 6062 7303 8464
1225 2962 4297 6116 7357 8582
1345 2974 4385 6126 7446 8584
1483 3111 4390 6210 7458 8746

ROSA DEER ROYAL MONDAY
Draw No:139 DrawDate on:05/02/18

ROSA SERIES
1st Prize Rs.50,000/- 658652
2nd Prize Rs.7,000/- 57694
3rd Prize Rs.3,500/-
04694 06907 08669 19120 54131
59284 72857 82610 83536 98211
4th Prize Rs.200/-
0902 1904 2907 3107 5523 5534 6894
7943 8389 9855
5th Prize Rs.100/-
1684 2887 2958 4042 5258 5596 5667
7695 7799 8576
6th Prize Rs.50/-
0162 1968 3695 5298 6268 7906 9148
0367 2212 3721 5376 6460 7955 9191
0376 2288 3984 5383 6486 7959 9235
0425 2419 4025 5409 6559 8021 9260
0617 2490 4094 5586 6560 8081 9462
0739 2545 4112 5603 6685 8223 9474
0774 2564 4340 5642 6857 8424 9563
0778 2785 4460 5715 6891 8437 9634
0798 2952 4585 5735 7082 8449 9655
0927 2969 4664 5884 7220 8491 9728
1352 3252 4793 5936 7232 8690
1535 3253 4853 5965 7242 8903
1686 3381 4870 6054 7537 8975
1749 3422 4912 6166 7592 8985
1942 3533 5162 6212 7670 9127

DEER SERIES
1st Prize Rs.50,000/- 225158
2nd Prize Rs.7,000/- 78458
3rd Prize Rs.3,500/-
02391 07505 14205 26285 38116
41750 65313 67160 73354 90893
4th Prize Rs.200/-
2068 2467 3358 4487 7277 7278 8272
8776 8956 9814
5th Prize Rs.100/-
2259 2740 3626 3648 4398 7568 7606
9200 9564 9991
6th Prize Rs.50/-
0141 1527 3071 5107 6332 7924 9365
0189 1532 3201 5195 6366 8233 9405
0619 1575 3276 5371 6463 8308 9428
0701 1675 3293 5372 6550 8363 9445
0754 1856 3330 5465 6564 8380 9572
0766 1931 3368 5594 6674 8432 9629
0975 1938 3748 5768 6737 8529 9784
1114 1951 3838 5853 7066 8589 9786
1246 2241 3851 5902 7210 8594 9820
1318 2421 3906 5912 7730 8633 9873
1327 2436 4261 5987 7755 8724
1397 2508 4341 5993 7818 8859
1502 2604 4705 6049 7863 9015
1503 2685 4826 6052 7888 9209
1521 2986 4941 6070 7901 9299

THANGAM NALLANERAM LUCK MONDAY
Draw No:139 DrawDate on:05/02/18

THANGAM SERIES
1st Prize Rs.50,000/- 111110
2nd Prize Rs.7,000/- 67471
3rd Prize Rs.3,500/-
12959 20180 21469 36694 47386
58894 60762 64205 81581 93584
4th Prize Rs.200/-
1403 1616 1826 1897 2186 2215 4556
9609 9875 9971
5th Prize Rs.100/-
0227 1578 1845 4260 5122 5484 5500
5609 7345 8340
6th Prize Rs.50/-
0265 2003 3296 5184 6697 7992 9273
0320 2125 3301 5407 6822 8214 9347
0416 2174 3472 5415 6873 8294 9463
0472 2179 3558 5486 6877 8423 9537
0722 2308 3699 5666 6898 8685 9622
0988 2319 3732 5708 7038 8713 9663
0998 2335 4004 6031 7054 8769 9669
1329 2514 4150 6128 7071 8793 9692
1466 2570 4313 6175 7373 8799 9830
1530 2674 4372 6289 7576 8868 9870
1569 2828 4940 6368 7629 8896
1596 3026 4961 6392 7701 8928
1631 3102 5009 6430 7729 8964
1677 3195 5071 6535 7823 9233
1961 3231 5159 6625 7832 9249

NALLANERAM SERIES
1st Prize Rs.50,000/- 443283
2nd Prize Rs.7,000/- 35477
3rd Prize Rs.3,500/-
07101 21335 22695 39730 40159
49763 55844 70898 77585 91398
4th Prize Rs.200/-
0723 3144 4991 5129 6004 7045 7050
7546 9733 9925
5th Prize Rs.100/-
1040 1905 1941 2459 4741 5142 7413
7820 7886 7936
6th Prize Rs.50/-
0077 1621 2943 4536 6192 8154 9414
0083 1667 3116 4544 6565 8162 9514
0096 1699 3295 4575 6580 8220 9613
0184 1987 3580 4644 6727 8239 9646
0188 2023 3687 4888 6763 8373 9693
0279 2137 3769 4898 6789 8411 9760
0317 2434 3810 5179 7247 8489 9837
0509 2478 3823 5212 7283 8563 9845
0576 2538 3949 5224 7472 8720 9938
0695 2569 4139 5439 7493 8889 9984
0924 2763 4244 5441 7612 9078
1026 2862 4345 5663 7646 9156
1038 2863 4348 5728 7654 9185
1176 2875 4403 5840 7964 9304
1251 2885 4482 5935 8119 9395

KUMARAN VISHNU SUN MONDAY
Draw No:139 DrawDate on:05/02/18

KUMARAN SERIES
1st Prize Rs.50,000/- 831336
2nd Prize Rs.7,000/- 00840
3rd Prize Rs.3,500/-
25476 27868 32728 44814 45112
46194 55383 67911 74483 76239
4th Prize Rs.200/-
0419 0908 1196 2252 3097 4080 6996
7109 9570 9841
5th Prize Rs.100/-
0849 1848 2535 3818 3973 4126 4317
6200 7954 9352
6th Prize Rs.50/-
0061 1211 2686 3791 5164 6717 9109
0094 1230 2734 3874 5211 7037 9277
0095 1243 2813 3892 5240 7044 9335
0156 1279 2888 4156 5308 7172 9441
0215 1286 2946 4216 5368 7377 9455
0436 1292 3056 4226 5611 7707 9458
0437 1484 3089 4235 5650 7816 9521
0505 1491 3212 4481 5705 8201 9528
0592 1556 3229 4595 5999 8384 9603
0649 1828 3249 4761 6036 8386 9985
0803 1849 3250 4832 6217 8414
0868 1854 3680 4962 6300 8486
1137 2004 3684 5079 6378 8619
1185 2238 3703 5092 6534 8631
1202 2403 3726 5140 6640 8796

VISHNU SERIES
1st Prize Rs.50,000/- 557377
2nd Prize Rs.7,000/- 43718
3rd Prize Rs.3,500/-
16740 25474 41963 44749 56866
67113 85656 91401 95448 98646
4th Prize Rs.200/-
1518 3243 3460 3893 6155 7248 7916
8427 8970 9392
5th Prize Rs.100/-
0229 1716 2073 2890 3611 5117 5505
6094 7181 9632
6th Prize Rs.50/-
0282 1954 3038 4590 5731 7114 8198
0366 2080 3093 4692 5788 7198 8241
0451 2081 3160 4854 5925 7252 8324
0672 2194 3242 4949 5927 7267 8515
0845 2266 3331 5019 6015 7302 8650
0917 2295 3473 5135 6075 7322 8740
0985 2313 3508 5187 6308 7456 9341
1002 2338 3621 5209 6545 7521 9589
1134 2379 3918 5232 6608 7636 9645
1261 2460 3960 5290 6617 7749 9862
1475 2520 3971 5326 6735 7815
1576 2584 4054 5404 6819 7819
1852 2756 4119 5427 6821 7857
1892 2774 4151 5504 6917 7974
1914 3033 4546 5720 7062 8084

సిఎం నియోజకవర్గంలోనే ఆత్మహత్యలు అధికం

అవసరానికి మించిన సామర్థ్యంతో ప్రాజెక్టులవల్ల నిర్వాసితులకు ఎంతో నష్టం: టిజెఎసి ఛైర్మన్ కోదండరామ్



సోమవారం సిద్దిపేటలో జరిగిన సమావేశంలో మాట్లాడుతున్న టిజెఎసి ఛైర్మన్ కోదండరామ్

సిద్దిపేట, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త ప్రతినిధిసిద్దిపేట టౌన్: సిఎం కెసిఆర్ ప్రాతినిత్యం వహిస్తున్న నియోజకవర్గంలోనే ఆత్మహత్యలు ఎక్కువగా జరిగాయని టిజెఎసి ఛైర్మన్ కోదండరామ్ అన్నారు. సిద్దిపేట జిల్లా ఫోరం 6వ వార్షికోత్సవం సందర్భంగా పట్టణంలోని విఎఆర్ గార్డెన్‌లో జరిగిన సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా మాట్లాడారు. రాష్ట్రవ్యాప్తంగా ఆత్మహత్య చేసుకున్న రైతుల కుటుంబాలకు నష్టపరిహారం పూర్తిస్థాయిలో అందలేదన్నారు. ప్రాజెక్టులు అవసరానికిమించిన సామర్థ్యంతో కట్టడంవల్ల నిర్వాసితులకు ఎంతగానో అన్యాయం జరుగుతుందన్నారు. భూనిర్వాసితులను ప్రభుత్వం అన్నివిధాలా ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ప్రజలకు అన్నివిధాలా మేలుజరగడమే అసలైన అభివృద్ధి అని అన్నారు. వృత్తులపై బతికేవారి ఆదాయం పెంచే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. అభివృద్ధిపై ప్రత్యేకదృష్టి సారించి ప్రజలను చైతన్యవంతం చేస్తామన్నారు. సిద్దిపేట జిల్లా ఫోరం ప్రజా సమస్యలపై పోరాటాలు చేయడం అభిపందనీయమన్నారు. జిల్లా ఫోరంకు తన వంతు సంపూర్ణ సహకారాన్ని అందిస్తానన్నారు. భూనిర్వాసితులకు తక్కువ నష్టపరిహారంతో తీరని అన్యాయానికి గురవుతారన్నారు. సిద్దిపేట జిల్లా అక్షరాస్యతలో వెనకబడి ఉందన్నారు. విద్య, వ్యవసాయరంగ బలోపేతానికి దృష్టిసారించాలన్నారు. ఈ సందర్భంగా నిర్వాసితులు కోదండరామ్‌కు పలు సమస్యలపై వినతిపత్రాన్ని అందించారు. అంతకుముందు అంబేద్కర్, పూలే విగ్రహాలకు నివాళులు అర్పించి ర్యాలీగా బయలుదేరి విఎఆర్ గార్డెన్‌కు చేరుకుని జెఎసి జెండాను ఆవిష్కరించారు. జెఎసి, జిల్లా ఫోరం, వివిధ పార్టీల నాయకులు వంగ రామచంద్రారెడ్డి, తుమ్మలపల్లి శ్రీనివాస్, లక్కరసు ప్రభాకర్‌వర్మ, ఎ.బాపూరావు, బొమ్మల యాదగిరి, హయాత్ ఉద్దీన్, నరేష్‌బాబు, భాస్కర్ రెడ్డి, శంకర్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మొసర్ల మధుసూదన్‌రెడ్డి, బాపురెడ్డి, వెంకట్రాంరెడ్డి, రామచంద్రారెడ్డి, శివకుమార్, భాస్కర్, రమేష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

పోలీసు అకాడమీలో కానిస్టేబుళ్లకు సిస్టం అడ్మినిస్ట్రేటర్ కోర్సు



తెలంగాణ పోలీసు అకాడమీలో మొదలైన సిస్టం అడ్మినిస్ట్రేటర్ కోర్సులో మాట్లాడుతున్న టెక్నికల్ విభాగం అదనపు డిజి రవి గుప్తా

హైదరాబాద్, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త: తెలంగాణ పోలీసుశాఖ క్షేత్రస్థాయిలో పనిచేసే కానిస్టేబుళ్లకు కంప్యూటర్ల వాడకంపై మరింత నైపుణ్యం పెంపొందించేందుకు, టెక్నాలజిని విరివిగా వాడేందుకుగానూ పోలీసుఅకాడమీలో సోమవారం సిస్టం అడ్మినిస్ట్రేటర్‌పేరిట ఒక వినూత్న శిక్షణా కార్యక్రమం మొదలైంది. నెల రోజులపాటు జరగనున్న ఈ శిక్షణలో ఇటీవలే రాష్ట్రవ్యాప్తంగా వివిధపోలీసు కళాశాలల్లో శిక్షణ పూర్తిచేసుకున్న 229 మంది కానిస్టేబుళ్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న పోలీసు శాఖ టెక్నికల్ విభాగం అదనపు డిజి రవి గుప్తా మాటాడుతూ తెలంగాణ పోలీసు విభాగం దేశంలోనే అత్యుత్తమ పోలీసు విభాగంగా పేరుగాంచిందని తెలిపారు. ఈ ఏడాదిని పోలీసుశాఖలో టెక్నాలజీ వాడకం ఎక్కువ చేయాలని నిర్ణయించామని ఆయన తెలిపారు. ఇందుకుగానూ ఇప్పటికే చర్యలు చేబట్టడం జరిగిందని ఆయన వివరించారు. క్షేత్రస్థాయిలో పనిచేసే కానిస్టేబుళ్ల టెక్నాలజి గురించి మరింతగా తెలుసుకోవాలని, కంప్యూటర్లకు సంబంధించిన అన్ని అప్లికేషన్ల వివరాలపై పూర్తి అవగాహన కలిగివుండాలని ఆయన కోరారు. దీనివల్ల కేసుల విచారణతోపాటు ప్రజలతో మంచి సంబంధాలు నెరవేర్చేందుకు వీలుంటుందని ఆయన తెలిపారు. పోలీసు అకాడమీ డైరెక్టర్ జితేందర్ మాట్లాడుతూ యువ కానిస్టేబుళ్ల టెక్నాలజి గురించి ఎప్పటికప్పుడు అందుబాటులోవున్న అన్ని వివరాలను ఆకళింపు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అకాడమీ అధికారులు డాక్టర్ నవీన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

హెచ్‌ఎండిఏ అధికారి పురుషోత్తంరెడ్డిని వాంటెడ్ ముద్దాయిగా ప్రకటించిన ఎసిబి

- పురుషోత్తంరెడ్డికి ఆశ్రయం ఇచ్చిన వారిపై చర్యలుంటాయని హెచ్చరిక
- సెర్చ్ వారెంట్ జారీచేసిన ఎసిబి కోర్టు

హైదరాబాద్, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త: ఆదాయానికి మించి ఆస్తులు కలిగిన కేసులో అడ్డంగా దొరికిపోయి సస్పెండ్ అయిన హెచ్‌ఎండిఎ ప్లానింగ్ విభాగం అధికారి కట్టా పురుషోత్తంరెడ్డిని ఎసిబి అధికారులు వాంటెడ్ ముద్దాయిగా ప్రకటించారు. ఎసిబి దాడులకు ముందే కుటుంబ సభ్యులతో సహా అదృశ్యమైన పురుషోత్తంరెడ్డి గురించి ఐదు రోజులుగా అధికారులు గాలిస్తున్నా ఆచూకీ లేక పోవడం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఎసిబి చరిత్రలో ఇటీవల కాలంలో ఎన్నడూ జరగనట్లుగా పురుషోత్తం రెడ్డిని పరారీలోవున్న నిందితుడుగా ప్రకటించడంతోపాటు ఆయనకు ఎవరూ ఆశ్రయం ఇవ్వవద్దని అవినీతి నిరోధకశాఖ పేర్కొంది. ఈమేరకు ఎసిబి సిటీ విభాగం డిఎస్‌పి అశోక్‌కుమార్ సోమవారం మీడియాకు తెలిపారు. హెచ్‌ఎండిఎలో కీలక విభాగంలో విధులు నిర్వహించిన పురుషోత్తం రెడ్డిపై చాలా కాలంగా అవినీతి ఆరోపణలు రావడంతో దీనిపై విచారించిన ఎసిబి అధికారులు ఇందులో వాస్తవం వుందని నిర్ధారణకు వచ్చిన తరువాత ఐదు రోజుల క్రితం ఆయనపై ఆదాయానికి మించి ఆస్తులు కలిగిన నేరంపై కేసు నమోదు చేసి దాడులు చేయడం తెలిసిందే. ఈ సందర్భంగా పురుషోత్తం రెడ్డి వద్ద 25 కోట్ల రూపాయలకు పైగా అక్రమాస్తులను గుర్తిం చిన ఎసిబి అధికారులు వీటిని జప్తు చేయడం విదితమే. అయితే ఎసిబి దాడులపై ముందుగానే సమాచారం అందుకున్న పురుషోత్తం రెడ్డి కుటుంబ సభ్యులతో పాటు ఇంటికి తాళం వేసి అదృశ్యమయ్యారు. ఇదే సమయంలో పురుషోత్తం రెడ్డిపై సర్కారు వేటు వేసింది. ఓవైపు దాడులు చేస్తున్నా మరోవైపు పురుషోత్తం రెడ్డి ఆచూకీ తెలియక పోవడంతో ఎసిబి అధికారులు దీనిపై న్యాయ నిపుణుల సూచనల మేరకు పరారీలో వున్న నిందితుడుగా మీడియాకు తెలిపారు. ఎసిబి కేసులో ఇరుక్కుని కనిపించకుండా పోయిన ఓ సర్కారు అధికారిపై ఇలాంటి ప్రకటన రావడం ఇటీవల కాలంలో ఇదే మొదటిసారి కావడం గమనార్హం. పురుషోత్తంరెడ్డికోసం గాలిస్తున్న ఎసిబి అధికారులు ఆయన ఇంటితోపాటు ఇతర బంధువుల ఇళ్లలో తనిఖీలు చేసేందుకు ఎసిబి ప్రత్యేక కోర్టుల నుంచి సర్చ్ వారంట్ తీసుకున్నారు. ఈ వారంట్ సహాయంతో సోమవారం నాడు బంజారాహిల్స్‌లోని సాగర్ సొసైటీలో గల పురుసోత్తం రెడ్డి ఇంటికి వెళ్లిన ఎసిబి అధికారులు ఆ ఇల్లు తాళం వేసివుండడంతో ఇరుగు పొరుగు వారిని వాకబు చేశారు. పది రోజుల నుంచి పురుషోత్తం రెడ్డి ఇల్లు తాళం వుందని స్థానికులు చెప్పిన తరువాత ఎసిబి అధికారులు వెనుదిరిగారు. మరోవైపు పురుషోత్తం రెడ్డికి ఎవరూ ఆశ్రయం ఇవ్వవద్దని ఆయనపై నమోదైన ఆదాయానికి మించిన ఆస్తులు కలిగిన కేసును విచారిస్తున్న ఎసిబి డిఎస్‌పి అశోక్ కుమార్ కోరారు. ఆయనపై తీవ్రమైన కేసు నమోదై ఉన్నందున ఎవరైనా ఆశ్రయం ఇచ్చిన పక్షంలో ఐపిసి 212 సెక్షన్ కింద చట్టరీత్యా వారిపైనాచర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ఇదే సమయంలో పురుషోత్తం రెడ్డి గురించి ఎవరికి ఎలాంటి సమాచారం తెలిసినా 9440446109 నంబర్‌కు ఫోన్ చేసి తెలపాలని ఎసిబి డిఎస్‌పి కోరారు.

పురుషోత్తంరెడ్డికోసం కొనసాగుతున్న గాలింపు

ఇదిలావుండగా ఎసిబి కేసులో ఇరుక్కుని పారిపోయిన హెచ్‌ఎండిఎ ఉన్నతాధికారి పురుషోత్తం రెడ్డి కోసం ఎసిబి అధికారులు గాలింపు కొనసాగిస్తూనే ఉన్నారు. ఇ ప్పటి వరకు ఆయన ఆచూకీ కోసం హైదరాబాద్‌తోపాటు శివార్లలోని బంధువులు, స్నేహితుల ఇళ్లలో గాలించిన ఎసిబి అధికారులు తాజాగా పొరుగు రాష్ట్రం ఎపిలో నూ గాలించాలని నిర్ణయించారు. ఎపిలో పురుషోత్తం రెడ్డికి చాలా మంది స్నేహితులు వుండడంతో అక్కడ ఆయన తలదాచుకుని వుండవచ్చని ఎసిబి అధికారులు భావిస్తున్నారు.

ముందస్తు బెయిలుకోసం పురుషోత్తంరెడ్డి ప్రయత్నాలు

ఆదాయానికి మించి ఆస్తులు కలిగిన కేసులో నిందితుడుగా ఉన్న పురుషోత్తంరెడ్డి ముందస్తు బెయిలు కోసం ప్రయత్నాలు ప్రారంభించినట్లు సమాచారం. ఆయన తరపున హైకోర్టుకు చెందిన కొందరు సీనియర్ న్యాయవాదులు ముందస్తు బెయిలుకు ప్రయత్నిస్తున్నట్లు తెలిసింది. ముందస్తు బెయిలు వచ్చే వరకు బయటకు రాకూడదని పురుషోత్తంరెడ్డి నిర్ణయించుకున్నట్లు ఎసిబి అధికారులకు సమాచారం అందింది. ఆయనకు ముందస్తు బెయిలు రాకుండా ఎసిబి అధికారులు కూడా కోర్టులో కెవియట్ పిటిషన్ దాఖలు చేసేందుకు సిద్దమవుతున్నారు. దీనిపై రెండు మూడు రోజుల్లో స్పష్టత వచ్చే వీలుంది.

దిల్‌సుఖ్‌నగర్ జంట పేలుళ్ల కేసులో పరారీలో ఉన్న ఉగ్రవాది పట్టివేత

హైదరాబాద్, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త: దేశవ్యాప్తంగా సంచలనం రేపిన దిల్‌సుక్‌నగర్ జంట బాంబు పేలుళ్ల కేసులో ఐదేళ్లుగా పరారీలో వున్న పాకిస్తాన్ ప్రేరేపిత ల ష్కర్ ఏ తోయిబా ఉగ్రవాది షఫీక్ మునవర్ (40) ఎట్టకేలకు పట్టుబడ్డాడు. 2013 ఫిబ్రవరిలో జరిగిన ఈ పేలుళ్లలో 20 మంది మరణించగా వంద మంది వరకు గాయపడడం తెలిసిందే. లష్కర్ ఏ తోయిబాతో సంబంధాలున్న ఇండియన్ ముజహిదీన్ అనే ఉగ్రవాద సంస్థ ఈ పేలుళ్లకు పాల్పడగా దీనిపై అటు జాతీయ దర్యాప్తు సంస్థ (నియా) ఇటు రాష్ట్ర పోలీసులు విచారణ చేబట్టారు. ఈ కేసును ప్రతిష్టాత్మంగా తీసుకున్న పోలీసులు అసలు నిందితులను అరెస్టు చేసి జైళ్లకు తరలించగా దీనిపై ఛార్జి షీటు దాఖలు చేశారు. ఈ కేసు విచారణ కోర్టులో నడుస్తోంది. మరోవైపు ఈ కేసులో కీలక నిందితుడుగా ఎ11గా వున్న కోల్‌కతాకు చెందిన షఫీ మునవర్ పేలుళ్ల తరువాత గల్ఫ్ దేశాలకు పారిపోయాడు. ఇతని గురించి వాకబు చేయగా ఖతార్‌లో వున్నట్లు తేలింది. దీనిపై సిఐడి పోలీసులు ఇంటర్‌పోల్ అధికారులకు సమాచారం అందించగా వారు షఫీని ఆదివారం ఖతర్‌లో దేశంలోని ఓ చిన్న నగరంలో వుండగా పట్టుకుని భారత అధికారులకు అప్పగించారు. కాగా సోమవారం ఉదయం షఫీని సిఐడి అధికారులు కట్టుదిట్టమైన భద్రత మధ్య హైదరాబాద్‌కు తీసుకువచ్చి చంచల్‌గూడ జైలుకు తరలించారు. ఈ జైల్లో ఉగ్రవాదులు వుండే బ్యారక్‌లో అతన్ని నిర్భంధించారు. షఫీ పట్టుబడడంతో జంట బాంబు పేలుళ్ల కేసు విచారణలో పోలీసులు మరింత పురోగతి సాధించినట్లయ్యింది.

రూపే కార్డులపట్ల బ్యాంకుల నిర్లక్ష్యం

హైదరాబాద్, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త: రూపే కార్డులపట్ల బ్యాంకులు తీవ్ర నిం ర్లక్ష్యం చూపుతున్నాయి. ఖాతాల విషయం లో కాని, డిపాజిట్ల సొమ్ముకు సంబంధించి కాని తెలంగాణ రాష్ట్రం ముందున్నా, రూపే కార్డుల పంపిణీలో మాత్రం బ్యాంకులు ఉదాసీనవైఖరి అవలంబిస్తున్నాయి. తెలంగాణ రాష్ట్రంలో 89,40,830 జన్ ధన్ ఖాతాలు ఉండగా, వీటిలో 1,840. 40 కోట్ల రూపాయలమేర సొమ్ము డిజపాజిట్ అయ్యాయి. అయితే ఆయా ఖాతాలకుగాను అన్నిటికీ రూపేకార్డులు ఇవ్వాల్సి ఉన్నా ఇంకా 14,79,021 మం దికి ఇవ్వాల్సి ఉంది. కాగా దేశవ్యాప్తంగా జన్ ధన్ యోజనలో భాగంగా బ్యాంకులు ఇప్పటి వరకూ 31.04 కోట్ల ఖాతాలను తెరిచాయి. వాటిలో ఉన్న మొత్తం లబ్దిదారుల సొమ్ము విలువ 73,878.73 కోట్ల రూపాయలుగా ఉంది. బ్యాంకింగ్ సదుపాయాలు నేరుగా లేని చోట్ల 1.26 లక్షల మంది బ్యాంక్ మిత్రలు పనిచేస్తు న్నారు. దేశవ్యాప్తంగా ప్రజలందరిలో ఆర్థిక స్వావలంబన సాధించేందుకు కేంద్ర ప్ర భుత్వం ప్రతిష్టాత్మకంగా జన్ ధన్ యో జన పథకాన్ని ప్రవేశపెట్టింది. పథకం మొదలు పెట్టిన రెండేళ్ల కాలంలోనే డిపాజిట్లు విలువ రెండింతలు అయినప్పటికీ దాని ఫలితాలు అంతిమ వినియోగదారు లకు అందించడంలో మాత్రం ఆమడ దూరంలో ఉంది. జన్ ధన్ ఖాతాల్లో ఎక్కువగా ఖాతాలు తెరచిన వారిలో ఉత్తర భారతదేశానికి చెందిన రాష్ట్రాల ప్రజలు ఉన్నారు. డిజాజిట్ల విలువలోసైతం దక్షిణ భారతదేశం కంటే ఉత్తర భారత దేశమే ముందుంది. దక్షిణ భారతదేశంలో ప్రజలు ఎక్కువ ఆర్థిక అక్షరాస్యత కలిగి ఉన్నారు. ఏవిధంగానూ బ్యాంకు ఖాతాను నిర్వహించని వారు జన్ ధన్ యోజన పథకంలో భాగంగా కొత్తగా బ్యాంకు ఖాతాను తెరిపిస్తారు. ప్రజలకు ప్రభుత్వ పథకాల ద్వారా అందే లబ్ది పక్కదారి పట్టకుండా నేరుగా లబ్దిదారుల ఖాతాల్లో డబ్బు జమ చేయవచ్చనే లక్ష్యంతో ఈ పథకాన్ని కేంద్రం అమలు చేస్తోంది. అయితే అందుకోసం ప్రతీ ఖాతాదారుడి బా ్యంకు ఖాతాను ఆధార్ సంఖ్యతో అనుసంధా నించాలి. అంతేకాకుండా లబ్దిదారు తన సొ మ్ము తీసుకోవాలంటే డెబిట్ కార్డు ఉండాలి. జన్ ధన్ ఖాతాలన్నింటికీ కేంద్రం బ్యాంకుల ద్వారా రూపే డెబిట్ కార్డులను అందిస్తోంది. 2018 అగస్టు 15నాటికి కేవలం బ్యాం కింగ్ లావాదేవీలు కాకుండా, మైక్రో ఇన్సూరెన్స్ సదుపాయం కల్పించడం జన్ ధన్ యోజన పథకం ఉద్దేశ్యం. అయితే దేశవ్యాప్తంగా కోట్ల సంఖ్యలో జన్ ధన్ ఖాతాలను తెరచారు కాని వాటి సదుపాయాలను ఖాతాదారులకు అందించడం మాత్రం వెనుకబడిపోయారనే విమర్శలు ఉన్నాయి.

కేరళలో ఐసిస్ సానుభూతిపరుడి ఘాతుకం

- కట్టుకున్న భార్యను సెక్స్ బానిసగా విక్రయించేందుకు యత్నం
- చివరి నిమిషంలో బయటపడ్డ వివాహిత

న్యూఢిల్లీ: భారత్‌లో అడుగిడేందుకు అనేక ఎత్తుగడలు వేస్తున్న ఇస్లామిక్ స్టేట్స్ (ఐసిస్) ఉగ్రవాదులు అందుబాటులో వున్న ఏ అవకాశాలను కూడా వదులుకోవడం లేదు. ఓవైపు చదువుకున్న యువతను తమవైపు తిప్పుకోవడంలో కొంతమేర సఫలమైన ఐసిస్ ఉగ్రవాదులు ఇదే సమయంలో మహిళలను వివాహం పేరిట వంచిస్తూ సెక్స్ బానిసలుగా మార్చేందుకు ప్రయత్నాలు చేస్తూనేవున్నారు. కేరళకు చెందిన ఓ ఐసిస్ సానుభూతిపరుడు తనను నమ్మి మతం కూడా మార్చుకుని వివాహం చేసుకున్న యువతిని సిరియాలోని ఐసిస్ ఉగ్రవాదులకు సెక్స్ బానిసగా అమ్మేందుకు చేసిన యత్నం తాజాగా వెలుగు చూసింది. ఈ ఘటనలో బాధితురాలు తృటిలో తప్పించుకోగా ఆమె భర్తను పోలీసులు అరెస్టు చేశారు. కేరళ రాష్ట్రంలో జరిగిన ఈ ఘటన సంచలనం రేపగా దీనిపై విచారించేందుకు జాతీయ దర్యాప్తు సంస్థ (నియా) రంగంలో దిగింది. వివరాల్లోకి వెళితే గుజరాత్‌కు చెందిన ఓ కుటుంబం ఐదేళ్ల క్రితం కేరళకు వలస వచ్చింది. ఈ క్రమంలో ఆ కుటుంబానికి చెందిన 22 ఏళ్ల యువతి కేరళలోని తిరువనంతపురంలో ఓ కాలేజిలో చదువుకుంటున్న సమయంలో రియాజ్ మహమ్మద్ అనే వ్యక్తితో పరిచయం ఏర్పడింది. ఈ పరిచయం కాస్త ప్రేమగా మా రి ఇద్దరు చనువుగా వుండేందుకు దారితీసింది. అనంతరం ఇదే అదనుగా రియాజ్ తాను ప్రేమించిన యువ తితో సన్నిహితంగా వున్న సమయంలో రహస్యంగా కొన్ని ఫోటోలు తీసి, ఆ యువతిని బెదిరించి ఇసాంలోకి మారేలా చేయడంతో పాటు వివాహం చేసుకున్నాడు. 2017లో వీరి వివాహం జరగగా అనంతరం రియాజ్ తన భార్యను సౌదీ అరేబియాలోని జెడ్డాకు తీసుకువెళ్లాడు. జెడ్డాలో రియాజ్ తల్లిదండ్రులు వుంటారు. అయి తే జెడ్డాలో కొంత కాలం వీరిద్దరు బాగానే వున్నా రెండు నెల లుగా రియాజ్ ఐసిస్ ఉగ్రవాదులతో చాటింగ్ చేయడం అతని భార్య గమనించింది. ఇదే సమయంలో భార్యను ఐసిస్ ఉగ్రవాదులకు సెక్స్ బానిసగా అమ్మేందుకు వ్యూ హం రచించాడు. ఈ విషయాన్ని రియాజ్ సెల్‌ఫోన్‌లోని సంభాషణల ద్వారా పసిగట్టిన అతని భా ర్య వెంటనే గమనించి దీనిపై కేరళలోని తన తల్లిదండ్రులకు చెప్పింది. దీనిపై బాధితురాలి తల్లిదండ్రులు కొచ్చి పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా అక్కడ కేసు నమోదైంది. అనంతరం రియాజ్ భార్య జెడ్డా నుంచి హుటాహుటిన భర్తకు చెప్పాపెట్టకుండా తిరువనంతపురం వచ్చేయగా భార్యను వెతుక్కుంటూ అతను చెన్నై విమానాశ్రయానికి వచ్చాడు. విమానాశ్రయంలో రియాజ్‌ను కొచ్చి పోలీసులు అదుపులోకి తీసుకుని రహస్య ప్రాంతానికి తరలించి విచారణ చేబట్టారు. కాగా ఈ ఘటనపై నియా అధికారులు విచారణ చేబట్టారు. ఐసిస్ ఉగ్రవాదులకు భారత్ కు చెందిన యువతులను సెక్స్ బానిసలుగా మార్చేందుకు ఇంతకు ముందు ప్రయత్నాలు జరిగినట్లు వార్తలు వచ్చినా ఓ బాధిత యువతి పోలీసులకు నేరుగా ఫిర్యాదు చేయడం ఇదే తొలిసారి కావడం గమనార్హం.

జనాభాకు సరిపడా కూరగాయలకు కొరత లేకుండా చర్యలు



హైదరాబాద్, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త: తెలంగాణలోని అన్ని ప్రాంతాల్లో జనాభాకు సరిపడా కూరగాయలు స్థానికంగా సాగు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఇందుకోసం క్రాప్ కాలనీల పేరుతో ఉద్యానశాఖ ప్రత్యేకంగా ప్రణాళికలు రూపొందించే పనిలో నిమగ్నమైంది. ఒక్కో క్రాప్ కాలనీ కింద 15 నుండి 20 గ్రామాలను ఎంపిక చేసి ప్రణాళికను సిద్ధం చేయాలని ఉద్యాన శాఖ అధికారులను ఆదేశించింది. ఆ దిశగా అధికారులు కసరత్తు చేస్తున్నారు. రాష్ట్రంలోని జిల్లాల్లోని జనాభాకు సరిపడా కూరగాయలను పండించే లక్ష్యంగా ఈ క్రాప్ కాలనీలను ఏర్పాటు చేయనున్నారు. రాష్ట్రంలోని జయశంకర్ జిల్లాను పరిగణలోకి తీసుకుంటే జిల్లాలో 7,11,280 మంది జనాభా ఉండగా, వీరికి ప్రతీ రోజూ ఒక్కొక్కరికి దాదాపు 300 గ్రాములు కూరగాయలు అవసరం ఉంటుంది. ఈ లెక్కన జిల్లా ప్రజలకు సంవత్సరానికి 84,683 మెట్రిక్ టన్నుల కూరగాయలు, 1,093 మెట్రిక్ టన్నుల ఉల్లిపాయలు అవసరం అవుతాయి. జిల్లాలో గత ఖరీఫ్ సీజనులో అన్ని రకాల కూరగాయల పంటలు కలుపుకుని 2.474 హెక్టార్లలో జిల్లాలోని రైతులు సాగు చేశారు. దీంతో కేవలం 37,129 మెట్రిక్ టన్నుల కూరగాయలు మాత్రమే దిగుబడి వస్తోంది. ఇది పోను ఇంకా 47,551 మెట్రిక్ టన్నుల కూరగాయలు జిల్లా ప్రజలకు అవసరం అవుతాయి. ఇందులో టమోట ఆంధ్రప్రదేశ్‌లోని కర్నూలు, అనంతపురం జిల్లాల నుండి ప్రస్తుతం దిగుమతి చేసుకుంటున్నారు. ప్రతీరోజూ కూరగాయల వ్యాపారులు ఇతర ప్రాంతాల నుండి రవాణా చేసుకుంటున్నారు. అలాగే ఉల్లిగడ్డలను కూడా ఇతర ప్రాంతాల నుండి జిల్లా అవసరాలకు తగినట్లుగా దిగుమతి చేసుకుంటున్నారు. ఈవిధంగా ప్రతీ రోజూ ఇతర ప్రాంతాల నుండి కూరగాయలు, ఉల్లిపాయలను దిగుమతి చేసుకోకుండా ఉండాలనే ప్రధాన ధ్యేయంతో కూరగాయల ఉత్పత్తి కోసం క్రాప్ కాలనీలను ఏర్పాటుతో స్థానకంగా రైతులు కూరగాయలు పండించి జిల్లా ప్రజలకు అందించే విధంగా చర్యలు చేపట్టారు. ఇందులోభాగంగా జిల్లా పరిధిలోని భూపాలపల్లి, మహదేవపూర్, ములుగు, ఏటూరునాగారం ప్రాంతాల్లో క్రాప్ కాలనీలను ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ఈవిధంగా రాష్ట్రం మొత్తం మీద ఆయా జిల్లాల్లో కూరగాయలు, ఉల్లిపాయల అవసరాలకు తగినట్లుగా వాటిని సాగు చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు అధికారవర్గాలు వెల్లడిస్తున్నాయి.

రెవెన్యూశాఖద్వారానే సంక్షేమ పథకాలు: తెలంగాణ డిప్యూటీ సిఎం మహమూద్ అలీ

హైదరాబాద్, జనవరి 5, ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్రంలో రెవెన్యూ శాఖ ద్వారానే సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నామనీ, ఏడాదికి సుమారు రూ. 40 వేల కోట్లు తమ శాఖ ద్వారానే ఖర్చు చేస్తున్నట్లు రెవెన్యూ శాఖ మంత్రి మహమూద్ అలీ తెలిపారు. తెలంగాణ రెవెన్యూ శాఖ దేశంలోనే నెంబర్‌వన్‌గా నిలచిందని పేర్కొన్నారు. మార్చి 11 నుంచి తహశీల్దార్ కార్యాలయాల్లో కూడా రిజిస్ట్రేషన్లు చేయనున్న నేపథ్యంలో ఎంసీహెచ్‌ఆర్డీలో తహశీల్దార్లకు స్టాంప్స్, రిజిస్ట్రేషన్లపై ఓరియంటేషన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవిష్యత్తులో భూ కబ్జాలకు ఎలాంటి అవకాశం లేకుండా రికార్డుల ప్రక్షాళన, నమోదు జరుగుతుందన్నారు. 1930 తరువాత ఇప్పుడే రాష్ట్రంలో భూ రికార్డుల ప్రక్షాళన జరుగుతున్నదని చెప్పారు. భూముల రికార్డులు పక్కాగా ఉండాలన్న ఉద్దేశ్యంతోనే సీఎం కేసీఆర్ దేశంలో ఎక్కడా లేని విధంగా ఈ కార్యక్రమం చేపట్టారని పేర్కొన్నారు. ప్రజల కోసం, అభివృద్ధి కోసమే తెలంగాణ ప్రభుత్వం పనిచేస్తున్నదనీ, అధికారం కోసం కాదనీ, మంత్రి స్పష్టం చేశారు.

నాయీ బ్రాహ్మణుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది: మంత్రి రామన్న

హైదరాబాద్ : రాష్ట్రంలోని నాయీ బ్రాహ్మణుల సంక్షేమానికి తెలంంగాణ ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి జోగు రామన్న స్పష్టం చేశారు. ఇందులో భాగంగా గత ఆర్థిక సంవత్సరం బడ్జెట్‌లో రూ. 250 కోట్ల నిధులు కేటాయించినట్లు చెప్పారు. సోమవారం సచివాలయంలో బ్యూటీషియన్ కోర్సులు పూర్తి చేసిన 138 మంది విద్యార్థులకు మంత్రి ధృవీకరణ పత్రాలు అందజేశారు. నాయీ బ్రాహ్మణులకు కిట్లు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని 3.10 లక్షల మంది నాయీ బ్రాహ్మణులు ఉన్నారనీ, వారి అభివృద్ధికి వందల కోట్ల నిధులను మంజూరు చేశామన్నారు. కేవలం విద్యార్థులకు శిక్షణ కోసం రూ .20 కోట్ల నిధులు విడుదల చేసినట్లు వెల్లడించారు. బ్యూటీషియన్ కోర్సుల కోసం రాష్ట్రంలో 6 అకాడమీలను ఎంపిక చేశామన్నారు.

సిఎం నియోజకవర్గంలోనే ఆత్మహత్యలు అధికం

అవసరానికి మించిన సామర్థ్యంతో ప్రాజెక్టులవల్ల నిర్వాసితులకు ఎంతో నష్టం: టిజెఏసి ఛైర్మన్ కోదండరామ్

సిద్దిపేట, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త ప్రతినిధిసిద్దిపేట టౌన్: సిఎం కెసిఆర్ ప్రాతినిత్యం వహిస్తున్న నియోజకవర్గంలోనే ఆత్మహత్యలు ఎక్కువగా జరిగాయని టిజెఏసి ఛైర్మన్ కోదండరామ్ అన్నారు. సిద్దిపేట జిల్లా ఫోరం 6వ వార్షికోత్సవం సందర్భంగా పట్టణంలోని విఆర్ గార్డెన్‌లో జరిగిన సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా మాట్లాడారు. రాష్ట్రవ్యాప్తంగా ఆత్మహత్య చేసుకున్న రైతుల కుటుంబాలకు నష్టపరిహారం పూర్తిస్థాయిలో అందలేదన్నారు. ప్రాజెక్టులు అవసరానికిమించిన సామర్థ్యంతో కట్టడంవల్ల నిర్వాసితులకు ఎంతగానో అన్యాయం జరుగుతుందన్నారు. భూనిర్వాసితులను ప్రభుత్వం అన్నివిధాలా ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ప్రజలకు అన్నివిధాలా మేలుజరగడమే అసలైన అభివృద్ధి అని అన్నారు. వృత్తులపై బతికేవారి ఆదాయం పెంచే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. అభివృద్ధిపై ప్రత్యేకదృష్టి సారించి ప్రజలను చైతన్యవంతం చేస్తామన్నారు. సిద్దిపేట జిల్లా ఫోరం ప్రజా సమస్యలపై పోరాటాలు చేయడం అభినందనీయమన్నారు. జిల్లా ఫోరంకు తన వంతు సంపూర్ణ సహకారాన్ని అందిస్తానన్నారు. భూనిర్వాసితులకు తక్కువ నష్టపరిహారంతో తీరని అన్యాయానికి గురవుతారన్నారు. సిద్దిపేట జిల్లా అక్షరాస్యతలో వెనకబడి ఉందన్నారు. విద్య, వ్యవసాయరంగ బలోపేతానికి దృష్టిసారించాలన్నారు. ఈ సందర్భంగా నిర్వాసితులు కోదండరామ్‌కు పలు సమస్యలపై వినతిపత్రాన్ని అందించారు. అంతకుముందు అంబేద్కర్, పూలే విగ్రహాలకు నివాళులు అర్పించి ర్యాలీగా బయలుదేరి విఆర్ గార్డెన్‌కు చేరుకుని జెఏసి జెండాను ఆవిష్కరించారు. జెఏసి, జిల్లా ఫోరం, వివిధ పార్టీల నాయకులు వంగ రామచంద్రారెడ్డి, తుమ్మలపల్లి శ్రీనివాస్, లక్కరసు ప్రభాకరవర్మ, ఎ.బాపూరావు, బొమ్మల యాదగిరి, హయాత్ ఉద్దీన్, నరేష్‌బాబు, భాస్కర్ రెడ్డి, శంకర్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మొసర్ల మధుసూదన్‌రెడ్డి, బాపురెడ్డి, వెంకట్రాంరెడ్డి, రామచంద్రారెడ్డి, శివకుమార్, భాస్కర్, రమేష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



సోమవారం సిద్దిపేటలో జరిగిన సమావేశంలో మాట్లాడుతున్న టిజెఏసి ఛైర్మన్ కోదండరామ్

పోలీసు అకాడమీలో కానిస్టేబుళ్లకు సిస్టం అడ్మినిస్ట్రేటర్ కోర్సు



తెలంగాణ పోలీసు అకాడమీలో మొదలైన సిస్టం అడ్మినిస్ట్రేటర్ కోర్సులో మాట్లాడుతున్న టెక్నికల్ విభాగం అదనపు డిజి రవి గుప్తా

హైదరాబాద్, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త: తెలంగాణ పోలీసుశాఖ క్షేత్రస్థాయిలో పనిచేసే కానిస్టేబుళ్లకు కంప్యూటర్ల వాడకంపై మరింత నైపుణ్యం పెంపొందించేందుకు, టెక్నాలజీని విరివిగా వాడేందుకుగానూ పోలీసుఅకాడమీలో సోమవారం సిస్టం అడ్మినిస్ట్రేటర్‌పేరిట ఒక వినూత్న శిక్షణా కార్యక్రమం మొదలైంది. నెల రోజులపాటు జరగనున్న ఈ శిక్షణలో ఇటీవలే రాష్ట్రవ్యాప్తంగా వివిధపోలీసు కళాశాలల్లో శిక్షణ పూర్తిచేసుకున్న 229 మంది కానిస్టేబుళ్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న పోలీసు శాఖ టెక్నికల్ విభాగం అదనపు డిజి రవి గుప్తా మాటాడుతూ తెలంగాణ పోలీసు విభాగం దేశంలోనే అత్యుత్తమ పోలీసు విభాగంగా పేరుగాంచిందని తెలిపారు. ఈ ఏడాదిని పోలీసుశాఖలో టెక్నాలజీ వాడకం ఎక్కువ చేయాలని నిర్ణయించామని ఆయన తెలిపారు. ఇందుకుగానూ ఇప్పటికే చర్యలు చేబట్టడం జరిగిందని ఆయన వివరించారు. క్షేత్రస్థాయిలో పనిచేసే కానిస్టేబుళ్లు టెక్నాలజి గురించి మరింతగా తెలుసుకోవాలని, కంప్యూటర్లకు సంబంధించిన అన్ని అప్లికేషన్ల వివరాలపై పూర్తి అవగాహన కలిగివుండాలని ఆయన కోరారు. దీనివల్ల కేసుల విచారణతోపాటు ప్రజలతో మంచి సంబంధాలు నెరవేర్చేందుకు వీలుంటుందని ఆయన తెలిపారు. పోలీసు అకాడమీ డైరక్టర్ జితేందర్ మాట్లాడుతూ యువ కానిస్టేబుళ్లు టెక్నాలజి గురించి ఎప్పటికప్పుడు అందుబాటులోవున్న అన్ని వివరాలను ఆకళింపు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అకాడమీ అధికారులు డాక్టర్ నవీన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

హెచ్‌ఎండిఏ అధికారి పురుషోత్తంరెడ్డిని వాంటెడ్ ముద్దాయిగా ప్రకటించిన ఎసిబి

- పురుషోత్తంరెడ్డికి ఆశ్రయం ఇచ్చిన వారిపై చర్యలుంటాయని హెచ్చరిక
- సెర్చ్ వారెంట్ జారీచేసిన ఎసిబి కోర్టు

హైదరాబాద్, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త: ఆదాయానికి మించి ఆస్తులు కలిగిన కేసులో అడ్డంగా దొరికిపోయి సస్పెండ్ అయిన హెచ్‌ఎండిఏ ప్లానింగ్ విభాగం అధికారి కట్టా పురుషోత్తంరెడ్డిని ఎసిబి అధికారులు వాంటెడ్ ముద్దాయిగా ప్రకటించారు. ఎసిబి దాడులకు ముందే కుటుంబ సభ్యులతో సహా [illegible]మైన పురుషోత్తంరెడ్డి గురించి ఐదు రోజులుగా అధికారులు గాలిస్తున్నా ఆచూకీ లేక పోవడం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఎసిబి చరిత్రలో ఇటీవల కాలంలో ఎన్నడూ జరగనట్లుగా పురుషోత్తం రెడ్డిని పరారీలోవున్న నిందితుడుగా ప్రకటించడంతోపాటు ఆయనకు ఎవరూ ఆశ్రయం ఇవ్వవద్దని అవినీతి నిరోధకశాఖ పేర్కొంది. ఈమేరకు ఎసిబి సిటీ విభాగం డిఎస్‌పి అశోక్‌కుమార్ సోమవారం మీడియాకు తెలిపారు. హెచ్‌ఎండిఏలో కీలక విభాగంలో విధులు నిర్వహించిన పురుషోత్తం రెడ్డిపై చాలా కాలంగా అవినీతి ఆరోపణలు రావడంతో దీనిపై విచారించిన ఎసిబి అధికారులు ఇందులో వాస్తవం వుందని నిర్ధారణకు వచ్చిన తరువాత ఐదు రోజుల క్రితం ఆయనపై ఆదాయానికి మించి ఆస్తులు కలిగిన నేరంపై కేసు నమోదు చేసి దాడులు చేయడం తెలిసిందే. ఈ సందర్భంగా పురుషోత్తం రెడ్డి వద్ద 25 కోట్ల రూపాయలకు పైగా అక్రమాస్తులను గుర్తిం చిన ఎసిబి అధికారులు వీటిని జప్తు చేయడం విదితమే. అయితే ఎసిబి దాడులపై ముందుగానే సమాచారం అందుకున్న పురుషోత్తం రెడ్డి కుటుంబ సభ్యులతో పాటు ఇంటికి తాళం వేసి అదృశ్యమయ్యారు. ఇదే సమయంలో పురుషోత్తం రెడ్డిపై సర్కారు వేటు వేసింది. ఓవైపు దాడులు చేస్తున్నా మరోవైపు పురుషోత్తం రెడ్డి ఆచూకీ తెలియక పోవడంతో ఎసిబి అధికారులు దీనిపై న్యాయ నిపుణుల సూచనల మేరకు పరారీలో వున్న నిందితుడుగా మీడియాకు తెలిపారు. ఎసిబి కేసులో ఇరుక్కుని కనిపించకుండా పోయిన ఓ సర్కారు అధికారిపై ఇలాంటి ప్రకటన రావడం ఇటీవల కాలంలో ఇదే మొదటిసారి కావడం గమనార్హం. పురుషోత్తంరెడ్డికోసం గాలిస్తున్న ఎసిబి అధికారులు ఆయన ఇంటితోపాటు ఇతర బంధువుల ఇళ్లలో తనిఖీలు చేసేందుకు ఎసిబి ప్రత్యేక కోర్టుల నుంచి సర్చ్ వారంట్ తీసుకున్నారు. ఈ వారంట్ సహాయంతో సోమవారం నాడు బంజారాహిల్స్ లోని సాగర్ సొసైటీలో గల పురుసోత్తం రెడ్డి ఇంటికి వెళ్లిన ఎసిబి అధికారులు ఆ ఇల్లు తాళం వేసివుండడంతో ఇరుగు పొరుగు వారిని వాకబు చేశారు. పది రోజుల నుంచి పురుషోత్తం రెడ్డి ఇల్లు తాళం వుందని స్థానికులు చెప్పిన తరువాత ఎసిబి అధికారులు వెనుదిరిగారు. మరోవైపు పురుషోత్తం రెడ్డికి ఎవరూ ఆశ్రయం ఇవ్వవద్దని ఆయనపై నమోదైన ఆదాయానికి మించిన ఆస్తులు కలిగిన కేసును విచారిస్తున్న ఎసిబి డిఎస్‌పి అశోక్ కుమార్ కోరారు. ఆయనపై తీవ్రమైన కేసు నమోదై ఉన్నందున ఎవరైనా ఆశ్రయం ఇచ్చిన పక్షంలో ఐపిసి 212 సెక్షన్ కింద చట్టరీత్యా వారిపైనాచర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ఇదే సమయంలో పురుషోత్తం రెడ్డి గురించి ఎవరికి ఎలాంటి సమాచారం తెలిసినా 9440446109 నంబర్‌కు ఫోన్ చేసి తెలపాలని ఎసిబి డిఎస్‌పి కోరారు.

పురుషోత్తంరెడ్డికోసం కొనసాగుతున్న గాలింపు

ఇదిలావుండగా ఎసిబి కేసులో ఇరుక్కుని పారిపోయిన హెచ్‌ఎండిఏ ఉన్నతాధికారి పురుషోత్తం రెడ్డి కోసం ఎసిబి అధికారులు గాలింపు కొనసాగిస్తూనే ఉన్నారు. ఇప్పటి వరకు ఆయన ఆచూకీ కోసం హైదరాబాద్‌తోపాటు శివార్లలోని బంధువులు, స్నేహితుల ఇళ్లలో గాలించిన ఎసిబి అధికారులు తాజాగా పొరుగు రాష్ట్రం ఏపిలో నూ గాలించాలని నిర్ణయించారు. ఏపిలో పురుషోత్తం రెడ్డికి చాలా మంది స్నేహితులు వుండడంతో అక్కడ ఆయన తలదాచుకుని వుండవచ్చని ఎసిబి అధికారులు భావిస్తున్నారు.

ముందస్తు బెయిలుకోసం పురుషోత్తంరెడ్డి ప్రయత్నాలు

ఆదాయానికి మించి ఆస్తులు కలిగిన కేసులో నిందితుడుగా ఉన్న పురుషోత్తంరెడ్డి ముందస్తు బెయిలు కోసం ప్రయత్నాలు ప్రారంభించినట్లు సమాచారం. ఆయన తరపున హైకోర్టుకు చెందిన కొందరు సీనియర్ న్యాయవాదులు ముందస్తు బెయిలుకు ప్రయత్నిస్తున్నట్లు తెలిసింది. ముందస్తు బెయిలు వచ్చే వరకు బయటకు రాకూడదని పురుషోత్తంరెడ్డి నిర్ణయించుకున్నట్లు ఎసిబి అధికారులకు సమాచారం అందింది. ఆయనకు ముందస్తు బెయిలు రాకుండా ఎసిబి అధికారులు కూడా కోర్టులో కెవియట్ పిటిషన్ దాఖలు చేసేందుకు సిద్ధమవుతున్నారు. దీనిపై రెండు మూడు రోజుల్లో స్పష్టత వచ్చే వీలుంది.

దిల్‌సుఖ్‌నగర్ జంట పేలుళ్ల కేసులో పరారీలో ఉన్న ఉగ్రవాది పట్టివేత

హైదరాబాద్, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త: దేశవ్యాప్తంగా సంచలనం రేపిన దిల్‌సుక్‌నగర్ జంట బాంబు పేలుళ్ల కేసులో ఐదేళ్లుగా పరారీలో వున్న పాకిస్తాన్ ప్రేరేపిత ల ష్కర్ ఏ తోయిబా ఉగ్రవాది షఫీక్ మునవర్ (40) ఎట్టకేలకు పట్టుబడ్డాడు. 2013 ఫిబ్రవరిలో జరిగిన ఈ పేలుళ్లలో 20 మంది మరణించగా వంద మంది వరకు గాయపడడం తెలిసిందే. లష్కర్ ఏ తోయిబాతో సంబంధాలున్న ఇండియన్ ముజహిదీన్ అనే ఉగ్రవాద సంస్థ ఈ పేలుళ్లకు పాల్పడగా దీనిపై అటు జాతీయ దర్యాప్తు సంస్థ (నియా) ఇటు రాష్ట్ర పోలీసులు విచారణ చేబట్టారు. ఈ కేసును ప్రతిష్టాత్మంగా తీసుకున్న పోలీసులు అసలు నిందితులను అరెస్టు చేసి జైళ్లకు తరలించగా దీనిపై ఛార్జి షీటు దాఖలు చేశారు. ఈ కేసు విచారణ కోర్టులో నడుస్తోంది. మరోవైపు ఈ కేసులో కీలక నిందితుడుగా ఎ11గా వున్న కోల్‌కతాకు చెందిన షఫీ మునవర్ పేలుళ్ల తరువాత గల్ఫ్ దేశాలకు పారిపోయాడు. ఇతని గురించి వాకబు చేయగా ఖతార్‌లో వున్నట్లు తేలింది. దీనిపై సిఐడి పోలీసులు ఇంటర్‌పోల్ అధికారులకు సమాచారం అందించగా వారు షఫీని ఆదివారం ఖతర్‌లో దేశంలోని ఓ చిన్న నగరంలో వుండగా పట్టుకుని భారత అధికారులకు అప్పగించారు. కాగా సోమవారం ఉదయం షఫీని సిఐడి అధికారులు కట్టుదిట్టమైన భద్రత మధ్య హైదరాబాద్‌కు తీసుకువచ్చి చంచల్‌గూడ జైలుకు తరలించారు. ఈ జైల్లో ఉగ్రవాదులు వుండే బ్యారక్‌లో అతన్ని నిర్బంధించారు. షఫీ పట్టుబడడంతో జంట బాంబు పేలుళ్ల కేసు విచారణలో పోలీసులు మరింత పురోగతి సాధించినట్లయ్యింది.

కేరళలో ఐసిస్ సానుభూతిపరుడి ఘాతుకం

- కట్టుకున్న భార్యను సెక్స్ బానిసగా విక్రయించేందుకు యత్నం
- చివరి నిమిషంలో బయటపడ్డ వివాహిత

న్యూఢిల్లీ: భారత్‌లో అడుగిడేందుకు అనేక ఎత్తుగడలు వేస్తున్న ఇస్లామిక్ స్టేట్స్ (ఐసిస్) ఉగ్రవాదులు అందుబాటులో వున్న ఏ అవకాశాలను కూడా వదులుకోవడం లేదు. ఓవైపు చదువుకున్న యువతను తమవైపు తిప్పుకోవడంలో కొంతమేర సఫలమైన ఐసిస్ ఉగ్రవాదులు ఇదే సమయంలో మహిళలను వివాహం పేరిట వంచిస్తూ సెక్స్ బానిసలుగా మార్చేందుకు ప్రయత్నాలు చేస్తూనేవున్నారు. కేరళకు చెందిన ఓ ఐసిస్ సానుభూతిపరుడు తనను నమ్మి మతం కూడా మార్చుకుని వివాహం చేసుకున్న యువతిని సిరియాలోని ఐసిస్ ఉగ్రవాదులకు సెక్స్ బానిసగా అమ్మేందుకు చేసిన యత్నం తాజాగా వెలుగు చూసింది. ఈ ఘటనలో బాధితురాలు తృటిలో తప్పించుకోగా ఆమె భర్తను పోలీసులు అరెస్టు చేశారు. కేరళ రాష్ట్రంలో జరిగిన ఈ ఘటన సంచలనం రేపగా దీనిపై విచారించేందుకు జాతీయ దర్యాప్తు సంస్థ (నియా) రంగంలో దిగింది. వివరాల్లోకి వెళితే గుజరాత్‌కు చెందిన ఓ కుటుంబం ఐదేళ్ల క్రితం కేరళకు వలస వచ్చింది. ఈ క్రమంలో ఆ కుటుంబానికి చెందిన 22 ఏళ్ల యువతి కేరళలోని తిరువనంతపురంలో ఓ కాలేజిలో చదువుకుంటున్న సమయంలో రియాజ్ మహమ్మద్ అనే వ్యక్తితో పరిచయం ఏర్పడింది. ఈ పరిచయం కాస్త ప్రేమగా మా రి ఇద్దరు చనువుగా వుండేందుకు దారితీసింది. అనంతరం ఇదే అదనుగా రియాజ్ తాను ప్రేమించిన యువ తితో సన్నిహితంగా వున్న సమయంలో రహస్యంగా కొన్ని ఫోటోలు తీసి, ఆ యువతిని బెదిరించి ఇస్లాంలోకి మారేలా చేయడంతో పాటు వివాహం చేసుకున్నాడు. 2017లో వీరి వివాహం జరగగా అనంతరం రియాజ్ తన భార్యను సౌదీ అరేబియాలోని జెడ్డాకు తీసుకువెళ్లాడు. జెడ్డాలో రియాజ్ తల్లిదండ్రులు వుంటారు. అయితే జెడ్డాలో కొంత కాలం వీరిద్దరు బాగానే వున్నా రెండు నెల లుగా రియాజ్ ఐసిస్ ఉగ్రవాదులతో చాటింగ్ చేయడం అతని భార్య గమనించింది. ఇదే సమయంలో భార్యను ఐసిస్ ఉగ్రవాదులకు సెక్స్ బానిసగా అమ్మేందుకు వ్యూ హం రచించాడు. ఈ విషయాన్ని రియాజ్ సెల్‌ఫోన్‌లోని సంభాషణల ద్వారా పసిగట్టిన అతని భా ర్య వెంటనే గమనించి దీనిపై కేరళలోని తన తల్లిదండ్రులకు చెప్పింది. దీనిపై బాధితురాలి తల్లిదండ్రులు కొచ్చి పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా అక్కడ కేసు నమోదైంది. అనంతరం రియాజ్ భార్య జెడ్డా నుంచి హుటాహుటిన భర్తకు చెప్పాపెట్టకుండా తిరువనంతపురం వచ్చేయగా భార్యను వెతుక్కుంటూ అతను చెన్నై విమానాశ్రయానికి వచ్చాడు. విమానాశ్రయంలో రియాజ్‌ను కొచ్చి పోలీసులు అదుపులోకి తీసుకుని రహస్య ప్రాంతానికి తరలించి విచారణ చేబట్టారు. కాగా ఈ ఘటనపై నియా అధికారులు విచారణ చేబట్టారు. ఐసిస్ ఉగ్రవాదులకు భారత్ కు చెందిన యువతులను సెక్స్ బానిసలుగా మార్చేందుకు ఇంతకు ముందు ప్రయత్నాలు జరిగినట్లు వార్తలు వచ్చినా ఓ బాధిత యువతి పోలీసులకు నేరుగా ఫిర్యాదు చేయడం ఇదే తొలిసారి కావడం గమనార్హం.

రెవెన్యూశాఖద్వారానే సంక్షేమ పథకాలు: మహమూద్ అలీ

హైదరాబాద్, జనవరి 5, ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్రంలో రెవెన్యూ శాఖ ద్వారానే సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నామనీ, ఏడాదికి సుమారు రూ. 40 వేల కోట్లు తమ శాఖ ద్వారానే ఖర్చు చేస్తున్నట్లు రెవెన్యూ శాఖ మంత్రి మహమూద్ అలీ తెలిపారు. తెలంగాణ రెవెన్యూ శాఖ దేశంలోనే నెంబర్‌వన్‌గా నిలచిందని పేర్కొన్నారు. మార్చి 11 నుంచి తహశీల్దార్ కార్యాలయాల్లో కూడా రిజిస్ట్రేషన్లు చేయనున్న నేపథ్యంలో ఎంసీహెచ్ఆర్డీలో తహశీల్దార్లకు స్టాంప్స్, రిజిస్ట్రేషన్లపై ఓరియంటేషన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవిష్యత్తులో భూ కబ్జాలకు ఎలాంటి అవకాశం లేకుండా రికార్డుల ప్రక్షాళన, నమోదు జరుగుతుందన్నారు. 1930 తరువాత ఇప్పుడే రాష్ట్రంలో భూ రికార్డుల ప్రక్షాళన జరుగుతున్నదని చెప్పారు. భూముల రికార్డులు పక్కాగా ఉండాలన్న ఉద్దేశ్యంతోనే సీఎం కేసీఆర్ దేశంలో ఎక్కడా లేని విధంగా ఈ కార్యక్రమం చేపట్టారని పేర్కొన్నారు. ప్రజల కోసం, అభివృద్ధి కోసమే తెలంగాణ ప్రభుత్వం పనిచేస్తున్నదనీ, అధికారం కోసం కాదనీ, మంత్రి స్పష్టం చేశారు.

జనాభాకు సరిపడా కూరగాయలకు కొరత లేకుండా చర్యలు

హైదరాబాద్, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త: తెలంగాణలోని అన్ని ప్రాంతాల్లో జనాభాకు సరిపడా కూరగాయలు స్థానికంగా సాగు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఇందుకోసం క్రాప్ కాలనీల పేరుతో ఉద్యానశాఖ ప్రత్యేకంగా ప్రణాళికలు రూపొందించే పనిలో నిమగ్నమైంది. ఒక్కో క్రాప్ కాలనీ కింద 15 నుండి 20 గ్రామాలను ఎంపిక చేసి ప్రణాళికను సిద్ధం చేయాలని ఉద్యాన శాఖ అధికారులను ఆదేశించింది. ఆ దిశగా అధికారులు కసరత్తు చేస్తున్నారు. రాష్ట్రంలోని జిల్లాల్లోని జనాభాకు సరిపడా కూరగాయలను పండించే లక్ష్యంగా ఈ క్రాప్ కాలనీలను ఏర్పాటు చేయనున్నారు. రాష్ట్రంలోని జయశంకర్ జిల్లాను పరిగణలోకి తీసుకుంటే జిల్లాలో 7,11,280 మంది జనాభా ఉండగా, వీరికి ప్రతీ రోజూ ఒక్కొక్కరికి దాదాపు 300 గ్రాములు కూరగాయలు అవసరం ఉంటుంది. ఈ లెక్కన జిల్లా ప్రజలకు సంవత్సరానికి 84,683 మెట్రిక్ టన్నుల కూరగాయలు, 1,093 మెట్రిక్ టన్నుల ఉల్లిపాయలు అవసరం అవుతాయి. జిల్లాలో గత ఖరీఫ్ సీజనులో అన్ని రకాల కూరగాయల పంటలు కలుపుకుని 2.474 హెక్టార్లలో జిల్లాలోని రైతులు సాగు చేశారు. దీంతో కేవలం 37,129 మెట్రిక్ టన్నుల కూరగాయలు మాత్రమే దిగుబడి వస్తోంది. ఇది పోను ఇంకా 47,551 మెట్రిక్ టన్నుల కూరగాయలు జిల్లా ప్రజలకు అవసరం అవుతాయి. ఇందులో టమోట ఆంధ్రప్రదేశ్‌లోని కర్నూలు, అనంతపురం జిల్లాల నుండి ప్రస్తుతం దిగుమతి చేసుకుంటున్నారు. ప్రతీరోజూ కూరగాయల వ్యాపారులు ఇతర ప్రాంతాల నుండి రవాణా చేసుకుంటున్నారు. అలాగే ఉల్లిగడ్డలను కూడా ఇతర ప్రాంతాల నుండి జిల్లా అవసరాలకు తగినట్లుగా దిగుమతి చేసుకుంటున్నారు. ఈవిధంగా ప్రతీ రోజూ ఇతర ప్రాంతాల నుండి కూరగాయలు, ఉల్లిపాయలను దిగుమతి చేసుకోకుండా ఉండాలనే ప్రధాన ధ్యేయంతో కూరగాయల ఉత్పత్తి కోసం క్రాప్ కాలనీలను ఏర్పాటుతో స్థానకంగా రైతులు కూరగాయలు పండించి జిల్లా ప్రజలకు అందించే విధంగా చర్యలు చేపట్టారు. ఇందులోభాగంగా జిల్లా పరిధిలోని భూపాలపల్లి, మహదేవపూర్, ములుగు, ఏటూరునాగారం ప్రాంతాల్లో క్రాప్ కాలనీలను ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ఈవిధంగా రాష్ట్రం మొత్తం మీద ఆయా జిల్లాల్లో కూరగాయలు, ఉల్లిపాయల అవసరాలకు తగినట్లుగా వాటిని సాగు చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు అధికారవర్గాలు వెల్లడిస్తున్నాయి.



రూపే కార్డులపట్ల బ్యాంకుల నిర్లక్ష్యం

హైదరాబాద్, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త: రూపే కార్డులపట్ల బ్యాంకులు తీవ్ర నిం ర్లక్ష్యం చూపుతున్నాయి. ఖాతాల విషయం లో కాని, డిపాజిట్ల సొమ్ముకు సంబంధించి కాని తెలంగాణ రాష్ట్రం ముందున్నా, రూపే కార్డుల పంపిణీలోమాత్రం బ్యాం కులు ఉదాసీనవైఖరి అవలంబిస్తున్నాయి. తెలంగాణ రాష్ట్రంలో 89,40,830 జన్ ధన్ ఖాతాలు ఉండగా, వీటిలో 1,840. 40 కోట్ల రూపాయలమేర సొమ్ము డిజపాజిట్ అయ్యాయి. అయితే ఆయా ఖాతాలకుగాను అన్నిటికీ రూపే కార్డులు ఇవ్వాల్సి ఉన్నా ఇంకా 14,79,021 మం దికి ఇవ్వాల్సి ఉంది. కాగా దేశవ్యాప్తంగా జన్ ధన్ యోజనలో భాగంగా బ్యాంకులు ఇప్పటి వరకూ 31.04 కోట్ల ఖాతాలను తెరిచాయి. వాటిలో ఉన్న మొత్తం లబ్దిదారుల సొమ్ము విలువ 73,878.73 కోట్ల రూపాయలుగా ఉంది. బ్యాంకింగ్ సదుపాయాలు నేరుగా లేని చోట్ల 1.26 లక్షల మంది బ్యాంక్ మిత్రలు పనిచేస్తు న్నారు. దేశవ్యాప్తంగా ప్రజలందరిలో ఆర్థిక స్వావలంబన సాధించేందుకు కేంద్ర ప్ర భుత్వం ప్రతిష్టాత్మకంగా జన్ ధన్ యో జన పథకాన్ని ప్రవేశపెట్టింది. పథకం మొదలు పెట్టిన రెండేళ్ల కాలంలోనే డిపా జిట్లు విలువ రెండింతలు అయినప్పటికీ దాని ఫలితాలు అంతిమ వినియోగదారులకు అందించడంలో మాత్రం ఆమడ దూరంలో ఉంది. జన్ ధన్ ఖాతాల్లో ఎక్కువగా ఖాతాలు తెరచిన వారిలో ఉత్తర భారతదేశానికి చెందిన రాష్ట్రాల ప్రజలు ఉన్నారు. డిజాజిట్ల విలువలోసైతం దక్షిణ భారతదేశం కంటే ఉత్తర భారత దేశమే ముందుంది. దక్షిణ భారతదేశంలో ప్రజలు ఎక్కువ ఆర్థిక అక్షరాస్యత కలిగి ఉన్నారు. ఏవిధంగానూ బ్యాంకు ఖాతాను నిర్వహించని వారు జన్ ధన్ యోజన పథకంలో భాగంగా కొత్తగా బ్యాంకు ఖాతాను తెరిపిస్తారు. ప్రజలకు ప్రభుత్వ పథకాల ద్వారా అందే లబ్ది పక్కదారి పట్టకుండా నేరుగా లబ్దిదారుల ఖాతాల్లో డబ్బు జమ చేయవచ్చనే లక్ష్యంతో ఈ పథకాన్ని కేంద్రం అమలు చేస్తోంది. అయితే అందుకోసం ప్రతీ ఖాతాదారుడి బా ్యంకు ఖాతాను ఆధార్ సంఖ్యతో అనుసంధానించాలి. అంతేకాకుండా లబ్దిదారు తన సొమ్ము తీసుకోవాలంటే డెబిట్ కార్డు ఉండాలి. జన్ ధన్ ఖాతాలన్నింటికీ కేంద్రం బ్యాంకుల ద్వారా రూపే డెబిట్ కార్డులను అందిస్తోంది. 2018 అగస్టు 15నాటికి కేవలం బ్యాం కింగ్ లావాదేవీలు కాకుండా, మైక్రో ఇన్స్యూరెన్స్ సదుపాయం కల్పించడం జన్ ధన్ యోజన పథకం ఉద్దేశ్యం. అయితే దేశవ్యాప్తంగా కోట్ల సంఖ్యలో జన్ ధన్ ఖాతాలను తెరచారు కాని వాటి సదుపాయాలను ఖాతాదారులకు అందించడం మాత్రం వెనుకబడిపోయారనే విమర్శలు ఉన్నాయి.

వార్త

ధనవంతులు యుద్ధానికి దిగితే అసువులు బాసేది పేదలే!
-జీన్‌పాల్ సార్త్రె

విశ్వాసం కోల్పోతున్న బ్యాంకింగ్ వ్యవస్థ

బ్యాంకులపై ప్రజల్లో నమ్మకాలు సన్నగిల్లుతున్నాయి.గతంలో లాగా డబ్బును బ్యాంకుల్లో దాచుకునేందుకు ప్రజలు ముందుకు రావడంలేదు. సామాన్య, మధ్యతరగతి ప్రజలు బ్యాంకుల పనితీరుపై పెదవివిరుస్తున్నారు. అందుకే డబ్బు తీసుకుంటున్నారే తప్ప తిరిగి జమచేయడం లేదు. బ్యాంకుల్లో నిల్వలు తగ్గిపోతున్నాయి. గతవారం రోజులుగా అనేక ఎటియంలు పనిచేయడం లేదు. నోక్యాష్ బోర్డులు పెడు తున్నారు. బ్యాంకుకు వచ్చిన ఖాతాదారులకు డబ్బు లేని విషయం సర్దిచెప్పలేక స్థానిక సిబ్బంది పడుతున్న ఇబ్బం దులు అన్నీ ఇన్నీ కావు. గతంలో బ్యాంకుల్లో దాచుకుంటే తమతమ అవసరాలకు ఎప్పుడు కావాలనుకుంటే అప్పుడు ఆ డబ్బు డ్రా చేసుకునేవారు. ఆపదలు, శుభకార్యాలు వచ్చినా బ్యాంకుల్లో నిధులు సకాలంలో తీసుకోవచ్చనే అపారమైన నమ్మకం ఉండేది. బ్యాంకులు కూడా అందుకు తగినట్టుగానే సహకారం అందించాయి. కానీ ఇప్పుడు పరిస్థితులు మారిపోయాయి. అవసరానికి తమ డబ్బు చేతికి అందుతుందనే నమ్మకాలు పోతున్నాయి. బ్యాంకులో అప్పులుతీసుకోడానికి ఇతర అవసరాలకు బ్యాంకుల నుంచి డబ్బు తీసుకుంటున్నారే తప్ప వాటిలో దాచుకునేందుకు ఏ మాత్రం ఇష్టపడడం లేదు. పెద్దనోట్లరద్దు సమయంలో ప్రజలు పడిన ఇబ్బందులు అన్నీ ఇన్నీ కావు. దాచుకున్న సొమ్ము అందుబాటులోకి రాక ఎటియంల ముందు గంటల తరబడి కాళ్లువాచేలా నిలబడాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి. కొన్నిసార్లు పోలీసులు లాఠీచార్జి చేసిన సందర్భాలు కూడా ఉన్నాయి. అయితే ఆ తర్వాత పరిస్థితి మామూలు అవుతుందని భావించినా ఎప్పటికప్పుడు ఈ డబ్బుకొరత బయటపడుతూనే ఉంది.బ్యాంకులకు నగదు సమస్య తలెత్తుతుంది. చివరకు పది, ఇరవై వేలు కావాలన్నా కూడా సిబ్బంది సకల ఇబ్బందులు పడుతున్నారు. పెద్ద నోట్ల రద్దు తర్వాత పరిస్థితుల్లో విప్లవాత్మకమైన మార్పులు వస్తాయని కేంద్ర నిపుణులు ప్రకటించారు. నల్లధనం అంతా బయటకువస్తుందని, ముఖ్యంగా ఎన్నికల్లో నీళ్లలా పారించే నల్లధనానికి అడ్డుకట్టవేస్తామని కూడా ప్రకటించారు. కానీ ఆశించిన ఫలితాలు కన్పడకపోగా సాధారణ ప్రజలకు కష్టాలు ఎక్కువయ్యాయి.మరొకపక్క సాధారణప్రజలను ఇబ్బంది పెట్టే బ్యాంకింగ్ వ్యవస్థ పెద్దల సేవలో తరిస్తున్నదనే అపవాదు మూటకట్టుకుంటుందనే ఆరోపణలకు జరుగుతున్న సంఘటనలు బలం చేకూరుస్తున్నాయి. ఇప్పుడు మామూలు ప్రజల్లో ఈ భయాందోళనలు మరింత పెరిగిపోతున్నాయి. తాము ఏళ్లతరబడి కష్టపడి పొదుపు చేసుకుంటున్న డబ్బు బ్యాంకుల్లో దాచుకుంటే అవసరానికి ఉపయోగపడవన్న భావన అంతకంతకు పెరిగిపోతున్నది. అందుకే చిన్న చిన్న మొత్తాలు తీసుకున్న సామాన్యులు కూడా మళ్లీ బ్యాంకుల్లో జమచేయడానికి ఇష్టపడడం లేదు. ముఖ్యంగా రైతులుకూడాబ్యాంకుల్లో జమచేయడానికి విముఖత చూపుతున్నారు. వ్యవసాయానికి సకాలంలో పెట్టుబడి అందకపోతే దిగుబడులు తీవ్రంగా తగ్గిపోతాయే ఆందోళన వారిలోఉంది.


పెట్టుబడికి కావలసిననగదు అవసరం మేర కు రైతులకు అందడం లేదు. చివరకు పంట రుణాల విష యంలో కూడా రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. బ్యాంకులు రైతుల ఖాతాల్లోకి జమచేసిన ఆ డబ్బును వారికి ఇచ్చేందుకు నగదు లేకపోవడంతో రోజులతరబడి తిరగాల్సి వస్తున్నది. కూలీలు, కిరాయిలు తదితర వ్యవసాయ ఖర్చులకు గ్రామాల్లో నేటికీ నగదు తప్పనిసరి. నగదు చేతిలో లేకపోతే రైతు ఒక్క అడుగు కూడా ముందుకు వేయలేడు. బ్యాంకులేమో నగదు కొరతతో రేపు,మాపు అంటూ తిప్పుతున్నారు. మరికొన్ని ప్రాంతాల్లో యాభైవేలు కావాలంటే పదివేలు ఇస్తాం, లేకపోతే ఇరవై వేలతో సర్దుకోండి మిగిలినది తర్వాత ఇస్తామంటున్నారు. ఇది రైతు లకు తీవ్ర ఇబ్బందులకు దారితీస్తున్నది. ఇప్పటికే కూలీల కొరతతో అల్లాడుతున్న రైతులు డబ్బు ఇస్తేకాని కూలీలురాని ఈ పరిస్థితుల్లో డబ్బులేకపోతే కూలీలు వచ్చే అవకాశమే లేకుండాపోయింది. మొన్నటి ఖరీఫ్‌లో కానీ, ఇప్పుడు జరుగుతున్న రబీలో కూడా ఈ నగదు కొరత రైతులను అనేకకష్టాల్లోపడేసింది.మరొకపక్క వ్యాపారవర్గాలు కూడా బ్యాంకుల పేరుచెబితేనే భయపడిపోతున్నాయి. రోజువారీ వ్యాపారానికి సంబంధించి చిన్నచిన్న వ్యాపారులు గతంలో లాగా డబ్బును బ్యాంకుల్లో నిల్వ చేయడం లేదు. తమవద్ద నే ఉంచుకుంటున్నారు. ఉద్యోగుల పరిస్థితి కూడా ఇందుకు భిన్నంగాలేదు.వచ్చిన డబ్బును వీలైనంత తర్వాతగా బ్యాం కుల నుంచి డ్రా చేసుకొని ప్రైవేట్‌గా నిల్వ చేసుకుంటున్నారు. అందుకే పెద్దఎత్తున నగదు ప్రజల వద్దనే నిల్వ ఉంటున్నది. బ్యాంకింగ్ కార్యక్రమాలు తగ్గిపోతున్నాయని చెప్పవచ్చు. డిజిటల్ లావాదేవీలు జరుగుతాయని చెప్పుకుంటున్నానల్లవ్యాపారానికి అడ్డుకట్టవేయడంలో ఏమాత్రం ఈ చర్యలు ఉపయోగపడడం లేదు. పైగా డిజిటల్ లావాదేవీలతో ఖాతాదారులపై భారం పడుతున్నది. బ్యాంకులు కూడా రిజర్వుబ్యాంకు నుంచి వచ్చిన సొమ్మును ఖాతాదారులకు ఇవ్వడం తప్ప తిరిగి రాబట్టలేకపోతున్నాయి. జీతభత్యాల విషయంలో కానీ ఇతర సంపాదన విషయంలో కానీ ప్రజల్లోఅనేక అనుమానాలు పెరుగుతున్నాయి. బ్యాంకుల ద్వారా లావాదేవీలు చేస్తే అటు వాణిజ్యపన్నుల అధికారులు, ఇటు ఆదాయపు పన్ను అధికారుల నుండి వేధింపులు పెరుగుతాయనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.మొన్న కేంద్రబడ్జెట్ ప్రవేశపెడుతూ కూడా ఆర్థికమంత్రి అరుణ్‌జైట్లీ ఈ పెద్దనోట్ల రద్దు విషయంలో సాధించిన విజయాలను పెద్దగా చెప్పే సాహసం చేయలేదు. ఏదిఏమైనా బ్యాంకింగ్ వ్యవస్థపై ఈ పెద్దనోట్లరద్దు తీవ్ర ప్రభావం చూపింది. చూపుతున్నది. కేంద్రపెద్దలు ఈ విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి. లేకపోతే ఎంతో ప్రతిష్టాకరమైన సుదీర్ఘమైన చరిత్ర ఉన్న బ్యాంకింగ్ వ్యవస్థ ఉనికే ప్రశ్నార్థకంగా మారవచ్చు.అన్నింటికంటే ముందు దీనికంతటికి మూలకారకులైన కేంద్రపెద్దలు రాబోయే ఎన్నికల్లో భారీ మూల్యం చెల్లించక తప్పదు.

సమాజంలో ఇంకా అంటరానితనం, కులవివక్ష పెచ్చుమీరుతున్నాయి. వాటిని వీడితేనే స్వర్ణభారతం సాధ్యమవుతుంది.



ఎం.వెంకయ్యనాయుడు
ఉపరాష్ట్రపతి

భద్రమైన జాతి నిర్మాణం కావాలంటే ఆరోగ్యవంతమైన సమాజం అవసరం. అందుకోసం ప్రతీరోజు యోగా, ప్రాణాయామాలు చేస్తూ మంచి ఆరోగ్యాన్ని సొంతం చేసుకోవాలి.



బాబా రామ్‌దేవ్
యోగా గురు

ప్రజావాక్కు

అమలు కాని నిర్భయ తీర్పు

మనదేశం న్యాయస్థానాల తీర్పులు అమలు పరచలేని దుస్థితిలో ఉందా? ఫలానా అప్పుడు న్యాయస్థానం ఇచ్చిన తీర్పు ఇంతవరకు అమలు జరగలేదని, అమలు పరచండి బాబూ అంటూ మరలా బాధితులు, వారి కుటుంబీకులు సంబంధిత కమిషన్లను ప్రభుత్వాన్ని అభ్యర్థించుకోవలసి వచ్చిందంటే మన దేశంలో పరిపాలన, చట్టం ఎంత దిగజారుడు స్థితిలో ఉన్నాయో స్పష్టమవుతోంది. నిర్భయ కేసులో సర్వోన్నత న్యాయస్థానం నలుగురు దోషులకు ఉరిశిక్ష విధించి ఆరు నెలలు అయినప్పటికీ దాని ఊసు ఎత్తకుండా ప్రభుత్వం కోమాలో పడి ఉంటే ప్రజాసంఘాలు, రాజకీయ పార్టీలు, మహిళా సంఘాలు,మీడియా ఏంచేస్తున్నాయి? దీనివల్ల మహిళలపై అత్యాచారాలు పెరగడానికి అవకాశం ఎక్కువగా ఉంటుంది.

-బి.ఎన్.సత్యనారాయణ, హైదరాబాద్

ఉపశమనం లేని బడ్జెట్

శ్రీమంతుడైన కేంద్ర ఆర్థికమంత్రి అరుణ్‌జైట్లీ ప్రవేశపెట్టిన బడ్జెట్లలో సామాన్య ప్రజానీకానికి ప్రయోజనం లేదు.మంత్రి చెప్పిన దీర్ఘకాలిక ప్రయోజనాలేమో కాని దేశజనాభాలో అత్యధిక శాతంగా ఉన్న పేద,సామాన్య ప్రజానీకానికి మాత్రం తక్షణ ఉపశమనం కావాలి. గొంతెండిపోయిన వారికి గుక్కెడు నీళ్లు ఇస్తే ప్రాణంనిలుస్తుంది కాని ఎప్పుడో అమృతం ఇస్తానంటే కుదరదు. ఇప్పటికే సంస్కరణల పుణ్యమా అని ఆర్థిక అసమాతనలతో అల్పాదాయ వర్గాల ప్రజలు అవస్థలు పడుతున్నారు. ప్రభుత్వానికి పన్నుల ద్వారా విపరీత ఆదాయం పెరుగుతున్నా సామాన్య ప్రజానీకానికి ఒరిగిందేమీ లేదు.

-తిరుమలశెట్టి సాంబశివరావు, గుంటూరుజిల్లా

మార్పులు సహజం

మార్పులుఅన్నవి సహజంగా వచ్చేవి.సమాజం మారుతుంది. ఆచారాలు మారుతున్నాయి.విద్యా, మానవసంబంధాలు, వస్త్రధారణ వంటివి కూడా మారుతున్నాయి.ఈ మార్పులను ఆసరాగా చేసుకొని సినీ నిర్మాతలు చాలా నీచంగా సినిమాలు తీస్తున్నారు.అందరూ కుటుంబ సమేతంగా సిని మా చూడలేకపోతున్నారు. సినిమా తీస్తే అందులో ఒక మంచి సందేశం ఉండాలి కానీ మనిషి చెడిపోయే విధంగా ఉంటున్నాయి. ఇలాంటి సినిమాలు తీయడం కన్నా సినీ పరిశ్రమనే మూసివేస్తే బాగుంటుంది. అప్పుడన్న సమా జం బాగుపడుతుంది.

-కె.వి. కృష్ణమూర్తి, విశాఖపట్నం

రైతులను ఆదుకోవాలి

వాతావరణంలో కలిగేమార్పులను ముందుగానే కనిపెట్టి హెచ్చరించే అత్యాధునిక సాంకేతిక వ్యవస్థ ఎంతయినా అవసరం. ముఖ్యంగా వ్యవసాయం చేసే రైతులు కష్టపడి కూడా ఎంతో నష్టపోతున్నారు. అకాల వర్షాలు, వడగళ్ల వానలు తదితర బీభత్సాలురైతులకు అపారకష్టనష్టాలు కలిగిస్తుంటాయి. అటువంటి ఉపద్రవాలను సంబంధిత ప్రభుత్వ శాఖలు ముందుగానే తెలుసుకొని రైతాంగాన్ని అప్రమత్తం చేయాల్సి ఉంటుంది.

-జి.అశోక్, గోదూర్, జగిత్యాలజిల్లా

ఓం నమో బడ్జెట్

ఎన్నో దశాబ్దాలుగా సంవత్సరానికి ఒకసారి ప్రవేశపెట్టే ఈకేంద్ర బడ్జెట్ కోసం ఈసారిమాత్రం మన రాష్ట్రప్రజానీకం ఏదో అద్భుతాలు జరుగుతాయని ఆశించిపక్షుల్లా ఎదురుచూశారు. కేంద్రంలో ప్రధాని నరేంద్రమోడీ కాకున్నట్లయితే ఎవ్వరూ పెద్దగా ఆలోచించేవారు కాదు. మంచో చెడో ధైర్యంగా నిర్ణయాలు తీసుకుంటున్నందునజనం ఆశించడంలో తప్పులేదు. రాబోతున్న ఎనిమిది రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలు తర్వాత పార్లమెంటు ఎన్నికల పథకాల ప్రతిబింబాలు బడ్జెట్‌లో కనపడుతున్నాయి.

-జోస్యుల వేణుగోపాల్, హైదరాబాద్

మద్యపానానికి వ్యతిరేకంగా..

ఈ మధ్యసినిమాలలో ధూమపానం వల్ల పొగాకు వల్ల కలిగే అనర్థాలను సినిమా ప్రారంభం అయ్యే ముందుచూపిస్తున్నారు. అలాగే మద్యపానం వల్ల కలిగే అనర్థాలను చూపిస్తే బాగుంటుంది. మద్యపానం వల్ల ఆరోగ్యానికి హాని, అతిగా ప్రవర్తించి ఇతరులపై దాడి చేయడం, మద్యం మత్తులో స్త్రీలపై దాడులు, ప్రమాదాలు జరిపి అమాయకులను చంపడం, తదితర దృశ్యాలను చిత్రించి సినిమా మధ్యలో ప్రసారం చేస్తే బాగుటుంది.

-సరికొండ శ్రీనివాసరాజు, వనస్థలిపురం

సినీహీరో అయి ఉంటే చాలు

ఇంజినీర్ కావాలంటే ప్రవేశపరీక్ష రాయాలి. అందులో పాసయితే నాలుగేళ్లు కష్టపడి చదవాలి. మెడికల్ కాలేజీలో సీటు రావాలన్నా ప్రవేశపరీక్ష రాయవలసిందే. కాని ముఖ్యమంత్రి కావాలనుకునే వారు ఏమాత్రం కష్టపడనవసరం లేదు. సినీ హీరోలు అయి ఉండి పది ఫైట్లు పది పంచ్‌డైలాగులు చెప్పగలిగితే చాలు ముఖ్యమంత్రి అయిపోతారు. ఇప్పుడు కొందరు హీరోలు అదే పనిచేస్తున్నారు.

-ఎం.శ్రీనివాస్, హైదరాబాద్

ఎడిట్ పేజీకి..
ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

ఆర్థిక దుస్థితికి అద్దంపడుతున్న కేంద్ర బడ్జెట్

వి.జయరాముడు

కేంద్ర ఆర్థికమంత్రి అరుణ్‌జైట్లీ 2018-19 ఆర్థిక సంవత్సరానికి బడ్జెట్‌ను పార్లమెంటులో 2018 ఫిబ్రవరి ఒకటిన ప్రవేశపెట్టారు. బిజెపి నేతృత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఐదవ బడ్జెట్ చాలా నిరాశజనకంగా ఉంది. బడ్జెట్‌లో స్పష్టత లేదు,తికమకగా ఉంది. బడ్జెట్ అంచనాలు సూచికలు పాలకుల ప్రభుత్వ దివాళాకోరు తనాన్ని చాటుతున్నాయి. ప్రజల పాలిటశాపంగా ఉంది. రెవెన్యూ రాబడులు రూ. 17,25,738 కోట్లు, పెట్టుబడి రాబడులు (మూలధన రాబడులు) రూ.7,16,475 కోట్లువెరసి మొత్తం రాబడులను రూ. 24,42,213 కోట్లుగా అంచనా వేశారు. పోయిన బడ్జెట్‌లో దొర్లిన లోపాన్ని ఈసారి సరిదిద్దుకొని పన్ను రాబడిని (నికరంగా) రూ. 14,80,649 కోట్లుగా అంచనావేశారు. అయితే మొత్తం పన్ను రాబడిని బడ్జెట్‌లో చూపించలేదు! 14వ ఆర్థికసంఘం సిఫారసుల ప్రకారం మొత్తం కేంద్ర పన్నుల రాబడిలో 42 శాతం రాష్ట్రాలకు పంచాలి. 42 శాతంపై లెక్కకట్టి వచ్చిన మొత్తాన్ని, మొత్తం పన్నురాబడిగా పరిగణించాలి. దాన్ని వ్యయం కింద కూడా చూపించాలి. ఈ విషయం రాష్ట్ర ప్రభుత్వాలకు, ప్రజలకు తెలియాలి. బడ్జెట్ వ్యయం రూ. 24,42,213 కోట్లుగా అంచనా వేశారు. ఈ అవకతవకలకు పాల్పడడంతో బడ్జెట్‌ను కుదించారు. మొత్తం పన్ను రాబడిలో 42 శాతంసుమారు రూ.ఐదు లక్షల కోట్లు ఉంటుందని అంచనా. అప్పుడు మొత్తం రాబడులు, మొత్తం వ్యయం వేర్వేరుగా దాదాపు రూ. 29,42,213 కోట్లుగా ఉంటుంది. అలా చూపించాలి. కాని బడ్జెట్‌ను ఇలా కుదించడానికి బలమైన కారణమో, లేక ఏదైనా రహస్యమో తప్పక ఉండితీరాలి. ఈ బడ్జెట్‌లో పారదర్శకత లేదు. మూలధన (పెట్టుబడి) రాబడులలో ప్రభుత్వ సంస్థలలోని వాటాలను (ప్రజాధనాన్ని) అమ్ముకొని రూ.80,000 కోట్లను సమకూర్చుకోవాలని అంచనా వేసుకున్నారు.

2017-18 బడ్జెట్‌లో రూ.72,500కోట్లు విలువ చేసే ప్రభుత్వరంగ సంస్థలు, కార్పొరేషన్లలోని వాటా లను అమ్ముకోవాలని అంచనా వేసుకుంటే 2018 జనవరి నాటికే రూ. 92,500 కోట్ల వాటాలను అమ్ముకున్నారు. సవరించిన అంచనాల ప్రకారం రూ. 1,00,000 కోట్లను వాటాల అమ్మకం ద్వారా సమకూర్చుకుంటామని ఆర్థికమంత్రి పేర్కొన్నారు.పాలకులు ప్రవచి స్తున్న అభివృద్ధిని వాటాల అమ్మకంలో ఉన్న వేగాన్ని చూశారా! హిందూస్థాన్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ (హెచ్‌పిసిఎల్) లోని ప్రభుత్వ వాటాను, మరొక ప్రభుత్వ సంస్థ అయిన ఆయిల్ అండ్‌నాచురల్ గ్యాస్ లిమిటెడ్ (ఒఎన్‌జిసి) సుమారు రూ.36,915 కోట్లకు కొనుగోలు చేసి, ఆ డబ్బును ప్రభుత్వ ఖజానాకు 2018 జనవరి 31న జమచేసింది. అసలు అమ్మకందారుడు, కొనుగోలు దారుడు ఒక్కరే అయి ఉంటాడా? ఇక్కడ ప్రభుత్వమే అమ్మకందారు డు, ప్రభుత్వమే కొనుగోలుదారుడు. ఇలాంటి ఈ రకమైన లావాదేవీలు 1991 నుండి అప్పుడప్పుడు జరుగుతున్నాయి. ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం తన సంస్థలలోని వాటాలను రూ. నాలుగు లక్షల కోట్లకు పైగానే అమ్ముకొంది. ఆనాడువాటిని స్థాపించింది. నేడు అమ్ముకోవడానికా? ఇలా సమకూర్చుకున్న ధనం పన్నేతర ఆదాయంలో (రాబడులలో) ఒక భాగం. ఇలాంటి ప్రభుత్వరంగ సంస్థలు తిరిగి రుణాలను తీసుకుంటాయి. అవినీతి, అక్రమాల మూలంగా నష్టాలలో కూరుకొనిపోతాయి. చివరకు మొత్తం సంస్థలనే పాలకులు కారుచౌకగా అమ్ముకుంటారు. జేబులు నింపుకుంటారు. ఎయిర్ ఇండియా సంస్థ దుస్థితిని ప్రస్తుతం ప్రజలు చూస్తున్నారు. ప్రతిపక్షపార్టీల నాయకులు గుడ్లప్పగించి చూస్తున్నారు.

బడ్జెట్‌లో పెట్టుబడిరాబడులలో రూ.6,24,276 కోట్లను అప్పుగా రాబట్టుకుంటామని ఘనంగా చెప్పుకున్నారు. 2017-18 బడ్జెట్‌లో అంచనాలో అప్పును రూ. 5,46,531 కోట్లుగా పేర్కొనగా, సవరించిన అంచనాల ప్రకారం అది రూ. 5,94,849 కోట్లకు చేరింది. ఇదింకా పెరుగుతుంది. ప్రతిపాదించుకున్న రూ. 6,24,276 అప్పు 2018-19 అంతానికి దాదాపు రూ. ఎనిమిది లక్షల కోట్లకు చేరుకున్నా ఆశ్చర్యపడాల్సిన అవసరం ఉండదు. ఈ బడ్జెట్లో ద్రవ్యలోటు (ఆర్థికలోటు) రూ. 6,24,276 కోట్లుగా అంచనా వేశారు. అంటే ఇది కూడా దాదాపు రూ. ఎనిమిది లక్షల కోట్లకు చేరుకోనున్నది. ఈబడ్జెట్‌లో వడ్డీ చెల్లింపుల కింద రూ. 5,75,795 కోట్లుగా అంచనా వేశారు. ఇది తప్పకుండా రూ. ఏడు లక్షల కోట్లకు చేరుకుంటుంది. దివాళాకోరు ఆర్థిక విధానాలను 1991 నుండి చేపట్టిన దరిమిలా నేటి వరకు దాదాపు రూ. 56 లక్షల కోట్లకు పాలక ప్రభుత్వాలు వడ్డీల కింద చెల్లించారు. నేడు భారతదేశానికి దాదాపు రూ. 90 లక్షల కోట్ల రుణముంది. ఇందులో విదేశీ రుణం దాదాపు రూ. 40లక్షల కోట్లు కాగా, స్వదేశీ రుణం దాదాపు రూ. 50 లక్షల కోట్లు. ప్రతి భారతీయుని తలపైన రూ. 75,000 అప్పు ఉన్నట్లు లెక్క. అప్పుతో ముప్పు తప్పదని తెలిసినా, పాలకులు తెగించి అప్పుచేసి దానిని మింగుతున్నారు.ఈ అప్పును తిరిగి ప్రజలే చెల్లించాల్సి వస్తుంది. అప్పు చేసి ప్రజలకు పప్పుకూడు కూడా పెట్టడం లేదే. ఇంత భారీ అప్పు దేశానికి పెనుభారం. పేదరికాన్ని నిర్మూలించారా అంటే అదీ లేదు. పైపెచ్చు పేదలను నిర్మూలించుతున్నారు. మరుగుదొడ్ల నిర్మాణాలకు,చీపురు ఫ్లులకు స్వచ్ఛభారత్ కార్యక్రమం అమలుకు ప్రపంచ బ్యాంకు రూ. 10,000 కోట్లను రుణంగా ఇచ్చింది. 70 సంవత్సరాల స్వాతంత్య్రం తరువాత ఈ దుర్గతి ఏమిటి పాలకులారా? ఒడిశా రాష్ట్రం కలహండి జిల్లాలో మాఝీ అనే ఆదివాసీ రైతు తన భార్య అనారోగ్యంతో ప్రభుత్వ ఆస్పత్రిలో 2016 ఆగస్టు 28న చనిపోతే అంబులెన్స్‌ను కూడా సమకూర్చని అధికారుల నిర్లక్ష్యంవల్ల భార్యశవాన్ని భుజంపై వేసుకొని కూతురును వెంటపెట్టుకొని తన స్వగ్రామానికి వెళ్లడానికి 13 కిలోమీటర్లు నడిచి వెళ్లిన దృశ్యాన్ని దేశ, విదేశాల్లోని సోషల్ మీడియాలో రావడంతో ఆ దృశ్యాన్ని చూసి చలించిన బెహ్రాయిన్ రాజు 2016 సెప్టెంబర్ 16న మాఝీకి రూ.8.87 లక్షల చెక్కును న్యూఢిల్లీలోని వాళ్ల రాయబార కార్యాలయం ద్వారా అందచేశాడు. ఆ విధంగా ఒక విదేశీ నేత భారతదేశంలోని ఒక పేద కుటుంబాన్ని ఆదుకోవాల్సివచ్చింది. అయితే భారత పాలకులందరూ చోద్యం చూశారు తప్ప ఆ ఆదివాసీ రైతును ఆదుకోలేదు. ఇలాంటి దృశ్యాలను భారతదేశంలో ఎక్కడైనా చూడవచ్చు.

భారత ప్రభుత్వానికి పన్ను బకాయిలు దాదాపు రూ. 6 లక్షల కోట్లురావాలి. వాటిని రాబట్టుకోడానికి ఈ బడ్జెట్‌లో ఎలాంటి కార్యాచరణ ఆర్థిక మంత్రి జైట్లీ ప్రకటించలేదు. ఈ బకాయిలను మాఫీ చేశారా లేక కాలం చెల్లిన వాటిగా పరిగణించి నిమ్మకు నీరెత్తినట్లుగా ఉంటున్నారా? స్పష్టంగా చెప్పాలి. అలాగే బ్యాంకుల రుణ బకాయిలో దాదాపు రూ. 12 లక్షల కోట్లు ఉండగా, వాటిలో రూ. 2.50 లక్షల కోట్లను మాఫీ చేశారు! ఇంకనూ దాదాపు రూ. 9.50 లక్షల కోట్ల బకాయిలను వసూలు చేయవలసి ఉన్నది. మిగిలిన ఈ భారీ రుణం బకాయిలను ఎప్పుడు వసూలు చేస్తారు? లేక వాటిని కూడా మాఫీ చేస్తారా? ఈ విషయాలన్నింటినీ బడ్జెట్ ప్రసంగంలో అరుణ్‌జైట్లీ ప్రస్తావించలేదు. వ్యవసాయాభివృద్ధి కోసమని, రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేయాలనే అర్థం లేని ఆలోచనలతో కేంద్ర పాలకులు ఈ బడ్జెట్లో దాదాపు రూ.11 లక్షల కోట్లను వ్యవసాయ రుణాలుగా (పంటరుణాలుగా)రైతులకు జాతీయ బ్యాంకులు, గ్రామీణ బ్యాంకుల ద్వారా మంజూరు చేస్తామని పేర్కొన్నారు. ప్రస్తుతం 2017-18 బడ్జెట్‌లో రూ.10 లక్షలు మంజూరు చేశారు. 2004-2018 మధ్యకాలంలో (గత 14 సంవత్సరాలలో) రూ. 75 లక్షల కోట్ల వ్యవసాయ రుణాలను రైతుల పేరిట ఇచ్చారు. ఇది చిన్న మొత్తం కాదుకదా. మరీ వ్యవసాయం ఎందుకు అభివృద్ధి కాలేదు! ఆహారధాన్యాల ఉత్పత్తి ఎందుకు గొర్రెకు బెత్తెడే తోకలాగా ఉంది? రైతుల ఆత్మహత్యలు ఎందుకు నిత్యం జరుగుతున్నాయి? 2017లో ఆహార ధాన్యాల ఉత్పత్తి కేవలం 276 మిలియన్ టన్నులకు ఎందుకు పరిమితమైంది? అయినా రూ. 75 లక్షల కోట్ల వ్యయ వివరాలపై ఒక శ్వేతపత్రం ఈ పార్లమెంట్ సమావేశాలు ముగిసేలోపల సమర్పించండి. అలాగే రూ. 90 లక్షల కోట్ల భారతదేశ రుణంపై కూడా శ్వేతపత్రం ప్రకటించాలి. ఈ రెండు రుణాలు కలిసి రూ.165 లక్షల కోట్లయింది. (రూ.75 లక్షల కోట్లు+రూ.90 లక్షల కోట్లు) ప్రజల ఆరోగ్యం, విద్య, సామాజిక సంరక్షణకు 2017-18 సంవత్సరంలో రూ. 1.22 లక్షల కోట్ల ఖర్చును కేటాయించింది. కాని 2018-19 ఆర్థిక సంవత్సరానికి ఆ మూడు రంగాలకు రూ. 1.38 లక్షల కోట్లను ఖర్చు చేస్తామని కేటాయించారు. అయితే ఈ అరకొర కేటాయింపుల వల్ల ప్రజలకు ఫలితం దక్కలేదు. జాతీయ స్థూల ఉత్పత్తిలో (జిడిపిలో) ఈ కేటాయింపు చాలా స్వల్పం. కేటాయింపునకు కనీసం రూ. 2.5 లక్షల కోట్లకు పెంచాలి. గత ఐదు సంవత్సరాలలో జిడిపిలో విద్యకు సరాసరిన రూ. 2.6 శాతం, ఆరోగ్యరంగానికి 1.2శాతం,సామాజిక సంరక్షణకు2.3శాతం కేటాయింపులు చేయడం జరిగింది. 2016-17లో జిడిపి దాదాపు రూ. 150 లక్షల కోట్లు. 2017-18లో దాదాపు రూ.162 లక్షల కోట్లుగా నమోదైంది. కేటాయింపుల్లో చేసిననిధులు కూడా పూర్తిగా ఖర్చు కావు. సగం నిధులు అవినీతికి ఆహుతవుతాయి. దేశంలో అమలు చేస్తున్న పథకాల కేటాయింపుల్లో 10 శాతం కూడా ప్రజలకు చేరవు. అందువల్లనే దళారులసంఖ్య నానాటికీ దేశంలో పెరుగుతుంది. పెట్టుబడిదారులకు కార్పొరేట్ పన్నును 30శాతం నుండి 25 శాతానికి తగ్గించారు కాని, ఉద్యోగులకు ఉపాధ్యాయులకు కార్మికులకు ఇతర మధ్యతరగతి ప్రజలకు ఆ వ్యక్తిగత ఆదాయం పన్ను మినహాయింపు పరిమితిని పెంచకపోవడం శోచనీయం. జిఎస్‌టి వల్ల ప్రజలపై పరోక్ష పన్నుల భారం పెరిగింది. విద్యాసెస్‌ను ప్రస్తుతమున్నమూడు శాతం నుండి నాలుగు శాతానికి పెంచారు. కంపెనీలలో వాటాలద్వారా పెట్టుబడులు పెడుతూ లాభాలు ఆర్జించుకున్న వారిపై 10 శాతం పన్ను విధించారు. దీనిని 20 శాతానికి పెంచాలని ప్రజలు కోరుతున్నారు. అలాగే వాటాల ద్వారా మ్యూచువల్ ఫండ్స్‌లో పెట్టుబడులు పెడుతూ లాభాలు ఆర్జించుకున్న వారిపై 10 శాతం పన్ను విధించారు. దీనిని కూడా 20 శాతానికి పెంచాలి. కార్పొరేట్ పన్ను ప్రస్తుతం గరిష్టంగా 30 శాతమే ఉంది. దీన్ని 50 శాతానికి పెంచితీరాలి. పన్నులు ఎవరిపైన వేయాలి. ఏ మేరకు వేయాలి అనేవిషయం కూడా పాలకులకు తెలియకపోతే వీళ్లు పాలకులుగా ఉండడానికే అనర్హులు. జిడిపిలో పన్నులు 20 శాతం ఉండాలి.ధరల తగ్గింపునకు శాశ్వత చర్యలు బడ్జెట్‌లో ప్రస్తావించలేదు. అలాగే నిరుద్యోగసమస్యను శాశ్వతంగా పరిష్కరించడానికి ఎలాంటి ప్రణాళిక ఈబడ్జెట్‌లో లేదు. ఇది ప్రజావ్యతిరేక బడ్జెట్. ఆర్థిక దుస్థితికి ఈ బడ్జెట్ అద్దంపడుతోంది. ప్రజలు బడ్జెట్‌ను తిప్పికొట్టాలి.

(రచయిత: ప్రభుత్వ ఉపకార్యదర్శి(రిటైర్డ్)

అపనమ్మకాల్లో 'న్యాయం' ఊగిసలాట



తండ ప్రభాకర్‌గౌడ్


దేశంలోని న్యాయవ్యవస్థ అవినీతి కూపంలో కూరుకుపోయిందని, చెల్లింపు తీర్పులు వస్తున్నాయని, అక్రమార్కులకు,న్యాయమూర్తులకు మధ్య లాలూచీ జరుగుతున్నదన్న ప్రజల ఆలోచనలను బలపరిచే సందర్భం నలుగురు సుప్రీం జడ్జీల విలేకరుల సమావేశం. సబ్ కోర్టుల నుండి సుప్రీం కోర్టు వరకు న్యాయం అంగడి సరుకుగా మారిందని, దీని పరాకాష్టే ఈ న్యాయసంక్షోభమని చెప్పవచ్చు. ఏడు దశాబ్దాల భారత ప్రజాస్వామ్య పాలనలో దేశంలోని సర్వవ్యవస్థలు అవినీతికి ఆలవాలమయ్యాయి. అవినీతికి మాతృకగా మారిన రాజకీయవ్యవస్థ తన మనుగడ కోసం ఎంతటి వ్యవస్థలనైన భ్రష్టుపట్టిస్తుంది. కేంద్రంలో,రాష్ట్రాలలో కొలువుదీరుతున్న రాజకీయ పార్టీలు కొద్దికాలంగా అవినీతిఅడ్డాలుగా మారుతున్నాయి. అసమర్థపాలన, విదేశీ పెట్టుబడిదారులను సంతృప్తి పరచాల్సి రావడం, ఎన్నికల నిధుల సమీకరణ లక్ష్యం, పార్టీల నిర్వహణ వ్యయం, భాగస్వాములను సంతృప్తిపరచడం, కాంట్రాక్టర్లు, పెట్టుబడిదారులతో కుమ్మక్కై వేలకోట్లు వెనుకేసుకోవడం, మీడియాను మేనేజ్ చేయడం వంటి అనేక అక్రమ విధానాల వల్ల విలువైన ప్రజాధనం కొల్లగొట్టే స్కాంలు జరుగుతున్నాయి.

ఇదిగాక ఎలాగైన అధికారంలోకి రావాలని, వచ్చిన అధికారాన్ని నిలుపుకోవాలని, అధికారాన్ని మరింత విస్తరించాలనే కాంక్షతో కులతత్వం, మతత త్వం,ప్రాంతీయ తత్వాలను రెచ్చగొట్టడం, దేశ సరిహద్దుల్లో ఉద్రి క్తతలను పెంపొందించడం, ప్రత్యర్థి నాయకులు, మేధావులను హతమార్చడం, వంటిచర్యలకు పార్టీలు పాల్పడుతున్నాయి. 1990 ప్రపంచీకరణ తర్వాత,పాలనలో విదేశీ ప్రభావం తప్పని సరైంది. కార్యనిర్వహణ, శాసనశాఖలు మరింత అవినీతిలోకి జారిపోవడం వల్ల సహజంగానే న్యాయవ్యవస్థ మరింత క్రియాశీలకంగా పని చేయడం ప్రారంభించింది. అయితే తమపై న్యాయవ్యవస్థ అజ మాయిషీ ప్రభుత్వాలకు పార్టీలకు మింగుడు పడడం లేదు. విధా న నిర్ణయాలను న్యాయ సమీక్షకు గురి చేస్తుండడం, స్కాంలను విచారించి శిక్షించడం, కీలక నేతలకు శిక్షలు, రాజకీయ భ్రష్టత్వం తదితర కారణాల వల్ల న్యాయవ్యవస్థ స్వతంత్రతను దెబ్బతీసి తమ చేతుల్లోకి తీసుకోవాలని, లేదా న్యాయవ్యవస్థలోకి తమకను కూలురైన న్యాయమూర్తులను చొప్పించడం ద్వారా తమకు అను కూల తీర్పులను పొందడం నేడు సర్వసాధారణమైంది. ఫలితంగా తమకు సాయం చేసిన జడ్జీలకు డబ్బు, భూములు, పదోన్న తులు, పదవులు కట్టబెడుతున్నారు. ఇది 'క్విడ్‌ప్రోకో'గా చెప్పవచ్చు. ఈ వ్యవహారం కిందిస్థాయి కోర్టుల నుండి సర్వోన్నత న్యాయస్థానం వరకు వ్యాపించింది. దీనికి పరాకాష్టగా సుప్రీం కోర్టు న్యాయమూర్తులను 1998 నుండి అమలులో ఉన్న కొలీజి యం ద్వారా కాకుండా ఎన్‌జెఎసి జాతీయ న్యాయనియామకాల సంస్థ ద్వారా రాజకీయ నాయకులు, న్యాయమూర్తుల కమిటీ ద్వారా చేయాలన్న కేంద్రం ప్రయత్నాలను సుప్రీం అడ్డుకుంది. ఎన్‌జెఎసిద్వారా తమకు అనుకూలురైన న్యాయమూర్తులను నియ మించాలనే ఉద్దేశం ప్రభుత్వాలకు ఉంది.దీనివల్ల తమను దెబ్బతీసే కేసులను అనుకూల జడ్జీలుగల ధర్మాసనాలకు కేటాయించేలా చేసుకుంటారు. ఆ తర్వాత ఎలాగు అనుకూల తీర్పువస్తుంది. అంటే ఎన్‌జెఎసి ఏర్పాటు ద్వారా దీర్ఘకాలంలో న్యాయ వ్య వస్థ స్వతంత్రతను దెబ్బతీసే కుట్ర చేస్తున్నారు.

తాజా సంక్షోభం ద్వారా ఇప్పటికే సుప్రీంలో జడ్జీలలో విభజన ఉన్నదని స్పష్టమ వుతుంది. కీలక రాజకీయ కేసులు తమకు ఎందుకు కేటాయిం చడం లేదని వీరి వాదన. అంటే వీరిని చీఫ్ జస్టిస్ నమ్మడం లేదనీ, బహుశా వీరు ఆ రాజకీయ కేసులు గల వ్యక్తులకు అను కూలురని ఆయన అనుకుంటున్నారా? వీరికి అప్పగిస్తే వారికి క్లీన్ చీట్ ఇస్తారని ఆయన భావిస్తున్నారా? అదే సమయంలో ప్రధాన న్యాయమూర్తి మరే పార్టీ చేతనైన ప్రభావితమవుతున్నారా? అందువల్లనే ఆయన పైన కొలీజియం పైన కేంద్రం మార్గదర్శక సూత్రాలను వచ్చేవరకు ఆగడం లేదా? అనే అనుమానాలు రాక తప్పదు. ఇటీవల కాలంలో రాష్ట్రపతి ఎన్నికల సమయంలో బిజెపి అగ్రనేత అద్వాని పైన అయోధ్య తీర్పురావడం తమిళనాడులో శశికళ ముఖ్యమంత్రి కాబోయే తరుణంలోనే జైలు శిక్షపడడం వంటివి సహజంగానే న్యాయవ్యవస్థపై సందేహం రేకెత్తించాయి. ఈ తీర్పుల వెనుక ఏవో శక్తులున్నాయని వారే న్యాయమూర్తులను ప్రభావితం చేసి ఉండవచ్చని సందేహం కలుగుతుంది. 2జి స్కాం ఒట్టిదనే తీర్పు దేశ ప్రజలను దిగ్భ్రాంతిపరిచింది. కచ్చితంగా న్యాయవ్యవస్థ వెనుక ఏదో జరుగుందని దాని స్వతంత్ర భ్రమేననే చేదు నిజం ప్రజలకు స్పష్టంతా అర్థమవుతున్నది. ప్రస్తుత సుప్రీం సంక్షోభం వెనుక కూడా కొన్ని అదృశ్య శక్తులుండవచ్చు. ఆ శక్తుల మధ్య ఆధిపత్య పోరే న్యాయమూర్తుల మధ్యసంక్షోభంగా బహిర్గతమైందని చెప్పవచ్చు. దేశ, విదేశీ శక్తులు తమ ప్రయోజనాలను కాపాడే న్యాయవ్యవస్థను, ఇప్పటికీ సృష్టించారని దాని ఫలితాలు తీర్పుల రూపంలో వస్తున్నాయని చెప్పడానికి సంశయించనక్కరలేదు. న్యాయవ్యవస్థ స్వతంత్రత ప్రమాదంలో పడింది. సుప్రీం మరో సిబిఐ లాగా రూపాంతరం చెందబోతోంది. తక్షణమే ప్రక్షాళన చేయకపోతే జాతి భవిష్యత్తు ప్రమాదంలో పడుతుంది. కొలీజియంను కూడా విశ్వసించే పరిస్థితి కనబడడం లేదు. కిందిస్థాయిలో లాయర్లుగా చేరి అవినీతి కేసులు గెలిపించిన వారే సర్వోన్నత న్యాయమూర్తులుగా పదోన్నతి పొంది ఎలా తమ సహజగుణాన్ని వదులకుని తీర్పులిస్తారో ఊహించవచ్చు. అందువల్ల న్యాయమూర్తులనే నియమించే విధానం కావాలి.

జాతీయ జుడీషియల్ సర్వీస్ (ఎన్‌జెఎస్)ను ప్రారంభించి పోటీ పరీక్షల ద్వారానే న్యాయమూర్తులను ఎంపిక చేసే విధానం తేవాలి. వీరు జిల్లాస్థాయి న్యాయమూర్తులుగా మొదట నియామకం పొంది, తదుపరి హైకోర్టుకు, చివరగా సుప్రీంకోర్టుకు పదోన్నతి పొందే అవకాశం కల్పించాలి. ఈ విధానం అత్యంత పారదర్శకంగా జరగాలి. సుప్రీంకోర్టు, హైకోర్టులలో వాదనలు, తీర్పులను ప్రత్యక్ష ప్రసారం చేసే విధానం ప్రవేశపెట్టాలి. తీర్పు కాపీలు, సాక్ష్యాధార పత్రాలు, ఎఫ్ఐఆర్‌లు న్యాయంఆన్‌లైన్‌లో అందుబాటులో ఉంచాలి. తీర్పులివ్వడానికి నిర్ణీత కాలవ్యవధి నిర్ణయించాలి. సత్వర న్యాయం. పౌరుల హక్కుగా గుర్తించాలి. రహస్యం, గోప్యత సర్వఅనర్థాలకు కారణం. న్యాయవ్యవస్థ పారదర్శకత తీసుకు వస్తే ప్రజలకు వ్యవస్థ పట్ల గౌరవం పెరుగుతుంది. సాధారణ పౌరుడు కూడా పైసా ఖర్చులేకుండా ఏ న్యాయస్థానానికైనా వెళ్లేలా, నవీన పద్ధతులు ప్రవేశపెట్టాలి. తమ జీవితాలకు న్యాయవ్యవస్థ వల్లనే భద్రత సమకూరుతుందని ప్రజలు విశ్వసించేలా న్యాయమూర్తుల తీర్పులుండాలి.

మానసిక రోగులకు ఆసరా లేని చట్టం



డాక్టర్. బి.రామకృష్ణ

మనదేశంలో మానసిక రోగులు పదిమంది ఉంటే వారిలో ఒక్కరికి మాత్రమే చికిత్స లభిస్తున్నదని అంతర్జాతీయ వైద్య జనరల్ లాన్‌సెట్ వెల్లడించింది. దేశంలో దాదాపు పదిశాతం మంది వివిధరకాలైన మానసిక అస్వస్తతకు గురవుతున్నట్టు ఆ జనరల్ వెల్లడించింది. బ్రిటిష్‌పాలన కాలంలో 1912లో తొలిసారి ఉన్మాద రోగులచట్టం తీసుకు వచ్చారు. దానికి బదులు 1987లోమానసిక ఆరోగ్యచట్టం వచ్చింది. ఈ రెండు చట్టాల ఫలితంగా మానసిక రోగులకు చికిత్స వారిని ఆస్పత్రిలో చేర్చుకోవడం,డిశ్చార్జి చేయడంలో మానసిక చికిత్సాల యాల క్రమబద్ధీకరణ వంటి అంశాలు ప్రముఖంగా ప్రాధాన్యానికి వచ్చా యి. అయితే మానసిక రోగులపై వివక్ష ప్రదర్శించి వారి హక్కులకు భంగం కలిగించే సందర్భాలు ఏవైనా ఉంటే ఎలాంటి చర్యలు తీసుకోవాలన్న సూచనలు ఏవీకూడా ఈ రెండు చట్టాలు పేర్కొన లేదు. 1987నాటి చట్టం ఎన్నో ముఖ్య అంశాలను పరిగణ నలోకి తీసుకోవడంలేదని, అందువల్ల ఆ చట్టాన్ని సవరించాలని స్వచ్ఛంద సంస్థలు కోరుతున్నాయి. ఇన్నాళ్లకు ఈ చట్టంపై ప్రభుత్వంలో కొంత కదలిక వచ్చింది. రాజ్యసభ ఆమోదించిన బిల్లు దాదాపు మూడు దశాబ్దాల నాటి మానసిక ఆరోగ్య చట్టానికి 134 సవర ణలు తీసుకువచ్చింది. ముఖ్యంగా ఆత్మహత్యయత్నాన్ని నేరంగా పరిగణించకుండా మానసిక కుంగుబాటుగా ఇప్పటి బిల్లు పరిగణిస్తోంది. అయితే ఇప్పటివరకు గత కొన్నిసంవత్సరాలుగా ఆత్మ హత్యయత్నాన్ని నేరంగా పరిగణించడం కొనసాగుతుంది. ఆత్మహత్యయత్నానికి దారి తీసిన పరిస్థితులు ఏమిటో సరిగ్గా విశ్లేషిం చడం లేదు. మాన సిక అస్వస్థతకు గురైనవారిపట్ల ఇంట్లో వారే కాకుండా బయట సమాజం నిర్లక్ష్యం వహిస్తుంది. కొన్నిసార్లు అమానుషంగా ప్రవర్తించే సంఘటనలు కూడా జరుగుతున్నాయి. ఇవన్నీ దృష్టిలోపెట్టుకొని సవరణలతో కూడిన మానసిక ఆరోగ్య సంరక్షణ బిల్లును ఇటీవలనే రాజ్యసభ ఆమోదించింది.

ఈ బిల్లు ఆమోదించిన తర్వాత కొద్ది రోజుల్లోనే పశ్చిమ బెంగాల్‌లో ఒక దుర్ఘటన జరిగింది. దెహ్రాంపూర్ మానసిక రోగుల ఆస్పత్రిలో కొన్ని నెలలుగా 65మంది మానసికరోగులను దిగంబరంగా ఉంచు తున్నారని స్వచ్ఛందసంస్థ అంజలి బయటపెట్టింది. దీనికి సంబం ధించి ఛాయాచిత్రాలను కూడా ఆ సంస్థ విడుదల చేసింది. ఈ ఛాయాచిత్రాలను పరిశీలిస్తే మానసిక రోగులపట్ల ఎంత అమానుషంగా ప్రవర్తిస్తున్నారో స్పష్టమవుతుంది.దాదాపు మూడు దశాబ్దాలకాలంలో మానసిక ఆరోగ్య చట్టానికి 134 సవరణలు వచ్చాయి. అయితే అనేక అంశాల్లో తాజా బిల్లు మెరుగ్గానే ఉన్న ప్పటికీ ఇంకా కొన్ని లోపాలు కన్పిస్తున్నాయి. కొన్ని ముఖ్యమైన అంశాలను ఈ బిల్లు విస్మరించిందని చెప్పొచ్చు. మానసిక రోగులను పీడిస్తున్న దారిద్ర్యం వారి పరిసరాలు,వారితో ఉండే వారి నిర్లక్ష్యం, హాని కలిగించే పరిస్థితులు తదితర ముఖ్యమైన అంశాలపై ఈ బిల్లులో ఎక్కడా ప్రస్తావన జరగలేదు. మానసిక రోగులకు హాని కలిగించడానికి ప్రయత్నించేవారిపై ఎటువంటి కఠినచర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందో ఈ బిల్లులో ప్రస్తావించలేదు.ఒక ఇంట్లో మానసిక రోగులు ఉన్నప్పుడు అలాంటి వారితో ఏవిధంగా వ్యవహరించాలో ఆ కుటుంబంలోని వారికి వివరించడం అవసరం. మన సంస్కృతి, సామాజిక స్థితిగతులు ఏ విధంగా ఉన్నాయంటే కుటుంబంలో ఎవరైనా మానసికంగా సరిగ్గా లేనప్పుడు వారికి చికిత్స ఇప్పించడానికి శ్రద్ధ చూపించడానికి బదులు ఆరోగి పరిస్థితిని బయటికి తెలియకుండా గోప్యంగా ఉంచడం ఒకవేళ తెలిస్తే అనుమానపడడం, ఇవన్నీ మానసికరోగులకు రక్షణకల్పించడంలేదు.

(మదర్‌థెరిసా హెల్త్‌కేర్ సర్వీసెస్)

నెల్లూరులో 'నిప్పో' భూములపై రగడ

- కౌన్సిల్ ఆమోదంపై రేగిన వివాదం
- ఆందోళనకు దిగిన కార్పొరేటర్లు
- మంత్రి జోక్యంతో అజెండా నుంచి తొలగింపు

నెల్లూరు (కార్పొరేషన్), ఫిబ్రవరి 5, ప్రభాతవార్త: నెల్లూరు పారిశ్రామికవాడలో ఉన్న ఇండో నేషనల్ లిమిటెడ్ (నిప్పో) భూములపై వివాదం నెలకొంది. కార్పొరేషన్ కౌన్సిల్ ఆమోదంపై కార్పొరేటర్లు ఆందోళనకు దిగారు. తమకు తెలీకుండా కౌన్సిల్ అజెండాలో నిప్పో భూములకు సంబంధించి అజెండాలో పొందుపరచడం ఏమిటని కార్పొరేటర్లు నిప్పులు చెరుగుతున్నారు. దీనిలో భాగంగా సోమవారం కార్పొరేషన్ ఎదుట కార్పొరేటర్లు ధర్నాకు దిగారు. తక్షణం అజెండాలోంచి నిప్పో అంశాన్ని తొలగించాలని డిమాండ్ చేశారు. కౌన్సిల్ సభ్యులకు తెలియకుండా ఇలాంటి నిర్ణయం తీసుకోవడాన్ని తప్పుబట్టారు. తక్షణం ఈ అంశాన్ని అజెండాలోంచి తొలగించాలని కోరుతూ కమిషనర్ అలీంబాషాకు వినతిపత్రం సమర్పించారు. అనంతరం రాష్ట్ర మున్సిపల్ శాఖా మంత్రి పొంగూరు నారాయణను కలిసి నిప్పో భూముల కన్వర్షన్ విషయాన్ని తాము వ్యతిరేకిస్తున్నట్లు మంత్రికి స్పష్టం చేశారు. దీనితో స్పందించిన మంత్రి నారాయణ కమిషనర్‌తో మాట్లాడారు. అజెండా లోంచి నిప్పో అంశాన్ని తొలగించాలని ఆదేశించారు. దీనితో కార్పొరేటర్లు శాంతించారు.

మూడేళ్లుగా నలుగుతున్న వివాదం

1970లో ఇండోనేషనల్ లిమిటెడ్ సంస్థకు పరిశ్రమశాఖ 13.02 ఎకరాలను కేటాయించింది. ఈ భూముల్లో నిప్పో బ్యాటరీల పరిశ్రమ ఏర్పాటయింది. అయితే మూడేళ్లక్రితం ఈ పరిశ్రమను జిల్లాలోని తడ వద్దకు తరలించారు. దీనితో మూడేళ్ళుగా ఈ భూములు ఖాళీగా ఉన్నాయి. ఈ నేపథ్యంలో నిప్పో పరిశ్రమ యాజమాన్యం ఈ భూములను నివాస, వాణిజ్య అవసరాలకు వినియోగించేందుకు సిద్ధమైంది. ముందుగా కార్పొరేషన్ కౌన్సిల్ ఆమోదం కోసం ప్రయత్నాలు సాగించింది. మూడేళ్ళ క్రితం కార్పొరేషన్‌కు ఆసంస్థ యాజమాన్యం లేఖ రాసింది. ఈ లేఖలో తమ భూములకు కౌన్సిల్ ఆమోదం కావాలని కోరింది. అజెండాలో తమ అంశాన్ని పొందుపరిచి కౌన్సిల్ ఆమోదం ఇవ్వాలని లేఖలో పేర్కొన్నారు. అయితే ఈ భూములపై వివాదంచోటు చేసుకోవడంతో ఈ అంశం కౌన్సిల్ ముందుకు రాలేదు. అలాగే గత యేడాది సెప్టెంబర్‌లో మరోసారి ప్రయత్నాలు సాగించగా వారికి ఎదురుదెబ్బ తగిలింది. నిప్పో భూముల కన్వర్షన్‌పై కార్పొరేషన్ పెద్దగా స్పందించకపోవడంతో తిరిగి ఆ సంస్థ యాజమాన్యం ప్రభుత్వాన్ని ఆశ్రయించింది. రాష్ట్ర మున్సిపల్ శాఖ కార్యదర్శి కరికాల వలవన్‌ను కలిసి కన్వర్షన్‌పై వివరించి తమకు న్యాయం జరిగేలా చూడాలని విజ్ఞప్తి చేశారు. దీనిపై ప్రభుత్వం 921215/యం2-2017, 12-12-2017న లేఖ రాస్తూ నెల్లూరు నగర పాలక సంస్థ ఆ భూములను పరిశీలించి సమాచారం పంపాలని ఆదేశించడం జరిగింది. నుడా పరిధిలో ఆ భూములు ఉండడంతో గత మేడాది డిసెంబర్ 23న నుడా అధికారులకు కార్పొరేషన్ అధికారులు లేఖ రాశారు. ఈ లేఖలో ఈ భూముల మార్పిడిని పరిశీలించి చర్యలు తీసుకోవాలని కోరింది. దీనితో నుడా అధికారులు ఈ యేడాది జనవరి 26న ఓ లేక రాస్తూ ఈ భూమి మార్పిడిపై కార్పొరేషన్ సర్వసభ్యసమావేశంలో ఆమోదించి ప్రతిపాదనలను అందించాలని అధికారులను కోరారు. ఇండో నేషనల్ లిమిటెడ్ సంస్థకు చెందిన 13.02ఎకరాల భూమిలో 4.9ఎకరాలు నివాస యోగ్యానికి, 8.12ఎకరాల భూమి వాణిజ్య వినియోగానికి ఉపయోగించేందుకు ప్రతిపాదనలు పరిశీలించాలని కోరారు. ఈ క్రమంలో ఈ నెల 6న జరిగే కౌన్సిల్ ఎజెండాలోని 23వ అంశంగా చేర్చారు.



సోమవారం కార్పొరేషన్ కార్యాలయం వద్ద ధర్నా చేస్తున్న కార్పొరేటర్లు

పంపకాల తేడాతోనే వివాదం?

నిప్పో భూముల కన్వర్షన్ విషయం నెల్లూరులో హాట్ టాపిక్‌గా మారింది. దీని వెనుక అన్ని పార్టీలకు చెందిన నాయకులు ఉన్నట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. మొత్తం 20కోట్లకు బేరాలు కుదుర్చుకున్నట్లు సమాచారం. అయితే కార్పొరేటర్లకు కేవలం 50వేల రూపాయల నుంచి 2లక్షల వరకు ఇచ్చేందుకు ఎర చూపారు. అయితే పలు కార్పొరేటర్లు మాత్రం దీనికి ససేమీర అన్నారు. పెద్ద మొత్తంలో డిమాండ్ చేయడంతో దీనికి వారి నుంచి నిరాకరణ ఎదురైంది. ఈ నేపథ్యంలోనే పలువురు కార్పొరేటర్లు ఆందోళనకు దిగినట్లు విమర్శలు ఉన్నాయి. మొత్తం మీద నిప్పో భూముల వ్యవహారం జిల్లాలో హాల్‌చల్ చేస్తోంది.

అకమై సంస్థ సిఇఒలతో మంత్రి లోకేష్ భేటీ



అకమై సంస్థ సిఇవోలతో మంత్రి నారా లోకేష్

అమరావతి (విజయవాడ సిటీ), ఫిబ్రవరి 5, ప్రభాతవార్త: అమెరికా పర్యటనలో భాగంగా రాష్ట్ర ఐటి, పంచాయతీరాజ్ శాఖల మంత్రి బోస్టన్ నగరంలో సోమవారం కంటెంట్ డెలివరీ నెట్‌వర్క్ సర్వీసెస్ అందిస్తున్న అకమై కంపెనీ ప్రతినిధులతో భేటీ అయ్యారు. వారిని రాష్ట్రంలో సంస్థలు ప్రారంభించాలని ఆహ్వానించారు. మంత్రి నిర్ణయానికి వారు సానుకూలంగా స్పందిస్తూ ఫైబర్ గ్రిడ్ నెట్‌వర్క్ సమర్థంగా పనిచేయడానికి, సైబర్ సెక్యూరిటీ రంగాల్లో ఏపి ప్రభుత్వానికి తమ సంపూర్ణ సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. ఐఐడిటితో భాగస్వామ్యం అవుతామని, సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఫర్ సైబర్ సెక్యూరిటీ ని రాష్ట్రంలో ఏర్పాటు చేస్తామని నారా లోకేష్‌కు హామీ ఇచ్చారు. అనంతరం మంత్రి పలు ప్రముఖ కంపెనీలకు చెందిన పారిశ్రామిక వేత్తలను, సిఇఓలను కలిసి రాష్ట్రంలో అమలు చేస్తున్న సంస్కరణలను, తీసుకొన్న పాలసీల అమలును వివరించారు. 2019 నాటికి లక్ష ఐటి ఉద్యోగాల కల్పన లక్ష్యంగా కృషి చేస్తున్నామన్నారు. దీన్లో భాగంగా రాష్ట్రానికి పలు ప్రముఖ కంపెనీలు తరలివచ్చాయని వివరించారు. పాపులేషన్ హెల్త్ మేనేజ్‌మెంట్, క్లినికల్ సొల్యూషన్స్, ఎలక్ట్రానిక్స్ మెడికల్ రికార్డ్సు సేవలందిస్తున్న సెర్నర్ ఇన్నోవేషన్స్ ప్రతినిధులతో భేటీ అయ్యారు. ఆంధ్రప్రదేశ్‌లో త్వరలో డెవలెప్‌మెంట్ సెంటర్‌ను ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. సెర్నర్ ఇన్నోవేషన్స్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ బిల్ గ్రాఫ్, ఇండియా జనరల్ మేనేజర్ రామా నడింపల్లి, వైస్ ప్రెసిడెంట్ ర్యాన్ హామిల్టన్, ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ మైక్ నిల్ తదితరులు మంత్రితో జరిగిన భేటీలో పాల్గొన్నారు.

బడ్జెట్‌లో ఆశించిన కేటాయింపులు జరుగలేదు: మంత్రి కాలవ శ్రీనివాసులు



అమరావతి, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త:: కేంద్రం ప్రవేశపెట్టిన తాజా బడ్జెట్‌లో ఆంధ్రప్రదేశ్‌కు ఆశించిన కేటాయింపులు జరుగలేదని రాష్ట్ర సమాచారశాఖ మంత్రి కాలవ శ్రీనివాసులు అన్నారు. సచివాలయంలోని పబ్లిసిటీ సెల్‌లో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమయంలో మంత్రి మాట్లాడుతూ బడ్జెట్‌లో రాష్ట్ర రెవెన్యూలోటు, నూతన రాజధాని నిర్మాణం, పోలవరం ప్రాజెక్టు అంశాల ప్రస్తావన లేకపోవడంతో రాష్ట్రంలోనే కాకుండా ప్రపంచంలోని తెలుగువారందరూ అసహనానికి గురయ్యారని, కొందరు ఆగ్రహావేశాలు కూడా వ్యక్తం చేశారని చెప్పారు. బాధ్యతాయుతమైన ప్రభుత్వనేతగా ముఖ్యమంత్రి చంద్రబాబు తన అసంతృప్తిని వ్యక్తం చేశారని కేంద్రంపై ఒత్తిడి తెస్తున్నారని తెలిపారు. రాష్ట్ర ప్రజల ప్రయోజనాలే పరమావధిగా భవిష్యత్ కోసం ఆయన నిరంతరం శ్రమిస్తున్నారన్నారు. బిజేపీ మిత్రపక్షమైనా తమ అభిప్రాయాలను వెల్లడిస్తూ, కేంద్రంపై ఒత్తిడి తెస్తున్నామని రాష్ట్రాభివృద్ధి కోసం పోరాడతామని చెప్పారు. బడుగు, బలహీన వర్గాల వేదికగా తమ పార్టీ అవతరించిందని, ప్రభుత్వంలో భాగస్వాములుగా ఉన్నప్పటికీ తమ ఆలోచనలు, నిరసనలు తెలియజేస్తామన్నారు. రాజీలేని పోరాటం చేస్తామన్నారు. బడ్జెట్‌లో రాష్ట్రానికి అన్యాయం జరిగినప్పుడు అన్ని రాజకీయ పార్టీలు ముక్తకంఠంతో అడగవలసి ఉందని చెప్పారు. బడ్జెట్‌లోని అన్ని అంశాలను అధ్యయనం చేస్తున్నామని టీడీపీ ఎంపీలు కేంద్రాన్ని నిలదీస్తున్నారన్నారు. ఫలితాలు సాధించేవరకు పోరాడతామని చెప్పారు. విభజన హామీలు నెరవేర్చే విషయంలో అన్ని పార్టీలు బాధ్యత తీసుకోవాలన్నారు. ఎక్కడైతే విభజన జరిగిందో అక్కడే న్యాయం జరగాలన్నారు. పార్లమెంట్‌ని వేదిక చేసుకుని తమ పార్టీ ఎంపీలు తమ వాదన వినిపిస్తున్నారని చెప్పారు. విభజన చట్టంలో చెప్పింది. చేయమని అడుతున్నట్లు తెలిపారు. కొన్ని కార్యక్రమాలకు కేంద్రం సహాయం చేస్తుందని ఆ విషయం తాము చెబుతూనే ఉన్నామన్నారు. కేంద్రం సహకరిస్తే రాష్ట్రాన్ని ఇంకా అభివృద్ధి చేస్తామని మంత్రి కాలవ చెప్పారు.

బోసిపోయిన షిప్పింగ్ హార్బర్

- బంద్‌తో నిలిచిపోయిన మత్స్య లావాదేవీలు
- ఎస్టీ జాబితాలో చేర్చాలని కోరుతూ మత్స్యకారుల ఆందోళన మరింత ఉధృతం

విశాఖపట్నం, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త: విశాఖ ఫిషింగ్ హార్బర్ బోసిపోయింది. చేపలు కొనుగోలు, అమ్మకందారులతో నిత్య కిటకిటలాడే హార్బర్ బంద్‌తో వెలవెలబోయింది. తమను ఎస్టీ జాబితాలో చేర్చాలంటూ మత్స్యకారులు చేస్తున్న బంద్‌తో హార్బర్ అంతా నిర్మానుష్యంగా మారిపోయింది. బంద్ కారణంగా చేపల కొనుగోలు, అమ్మకం లావాదేవీలు నిలిచిపోయాయి. సుమారు ఐదు కోట్లకు పైగా లావాదేవీలు నిలిచిపోయాయి. మత్స్యకారులను ఎస్టీ జాబితాలో చేర్చాలంటూ మత్స్యకారుల ఎస్టీ సాధన సమితి ఆధ్వర్యంలో గత 40 రోజులుగా జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద రిలే నిరాహారదీక్షలు చేస్తున్న విషయం విదితమే. ఇప్పటికే వివిధ రూపాల్లో మత్స్యకారులు ఆందోళన చేస్తున్నా.. ప్రభుత్వం నుంచి ఎటువంటి స్పందన లేదు. దీంతో సోమవారం ఫిషింగ్ హార్బర్ మొత్తం బంద్ చేయాలని మత్స్యకారనేతలు పిలుపునిచ్చారు. ఈ మేరకు వేటకు వెళ్లే బోట్లను సైతం స్తంభింపజేశారు. హార్బర్‌లో చేపల కొనుగోళ్ళు, అమ్మకాలు, ఎగుమతులను నిలిపేశారు. మొత్తం అన్ని కార్యకలాపాలు నిలిపేశారు.



తీరంలో నిలిచిపోయిన బోట్లు

ఆందోళన చేస్తున్నా.. స్పందన లేదు

అన్నిరంగాల్లో వెనుకబడి వున్న తమను ఎస్టీ జాబితాలో చేర్చాలంటూ 41 రోజులుగా శాంతియుతంగా నిరాహారదీక్షలు చేస్తున్నా... ప్రభుత్వం నుంచి ఎంటువంటి స్పందన లేదని మత్స్యకార నేతలు ఆరోపించారు. ఆంధ్రప్రదేశ్ మరమడవల ఆపరేటర్ల సంఘం, డాల్ఫిన్ బోటు ఆపరేటర్ల సంఘం, విశాఖ కోస్టల్ మర పడవల ఆపరేటర్ల సంఘం సయుక్తంగా సోమవారం ఫిషింగ్‌హార్బర్‌లో నిర్వహించిన బంద్‌లో భాగంగా జరిగిన బహిరంగ సభలో పలువురు నేతలు రాష్ట్ర ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తంచేశారు. ఏపీ మరపడవల ఆపరేటర్ల సంఘం అధ్యక్షులు పీసీ అప్పారావు మాట్లాడుతూ, రాష్ట్రంలలో చేపలవేట జీవనాధారం చేసుకొని యుగాలుగా మత్స్యకారులు బతుకుతున్నారని, ఓట్లు దండుకుంటున్న రాజకీయ పార్టీలు అధికారంలోకి వచ్చిన తరువాత అణగదొక్కుతున్నాయని ఆయన విమర్శించారు. మత్స్యకారులు ఆర్థిక, సామాజిక, విద్య, ఉపాధి, ఉద్యోగ రంగాల్లో బాగా వెనుకబడి వున్నారన్నారు. ప్రభుత్వ అభివృద్ధి ఫలాలు మత్స్యకారులకు 99శాతం అందటం లేదన్నారు. గుజరాత్, గోవా, ఉత్తరప్రదేశ్, పశ్చిమబెంగాల్, ఢిల్లీ, మధ్యప్రదేశ్, ఒడిశా, మణిపూర్, నాగాలాండ్, త్రిపుర, అరుణాచల్ ప్రదేశ్, మేఘాలయ రాష్ట్రాలోల ఎస్సీలుగా, ఎస్టీలుగా జాబితాల్లో వున్నారన్నారు. మన రాష్ట్రంలో చాలా కాలంగా డిమాండ్ చేస్తున్న పాలక ప్రభుత్వాలు పట్టించుకోకపోవటం బాధాకరమన్నారు. విశాఖ కోస్టల్ బోటు ఆపరేటర్ల సంఘం అధ్యక్షులు బి.కొండబాబు మాట్లాడుతూ 41 రోజులుగా మత్స్యకార సంఘాలు నిరాహారదీక్షలు చేస్తున్నా సిఎం చంద్రబాబునాయుడు టీడీపీ ప్రభుత్వం నుంచి ఎటువంటి స్పందన లేదన్నారు. వినతిపత్రం ఇచ్చేందుకువెళ్లిన మత్స్యకారులపై సిఎం చంద్రబాబు అవమానపరుస్తూ, దురుసుగా మాట్లాడటం దురదృష్టకరమన్నారు. ఎన్నికల్లో మత్స్యకార ఓట్లుతో గెలుపొందిన టీడీపీ ప్రభుత్వం మత్స్యకారులు సమస్యల పట్ల పట్టించుకోకపోవటంతో రాష్ట్రంలో మత్స్యకారులు ఆగ్రహంగా వున్నారన్నారు. వచ్చే ఎన్నికల్లో మత్స్యకారులు ఐక్యంగా అధికార పార్టీకి తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. ప్రభుత్వ దిగివచ్చి తమకు న్యాయం చేసే వరకు ఆందోళనను మరింత తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ మత్స్యకార సంఘం ఛైర్మన్ కంటుముచ్చు తాతారావు మాట్లాడుతూ, పరిశ్రమలు, కోస్టల్ కారిడార్ పేరున తీర ప్రాంతాన్ని దోచుకొని సముద్రాన్ని కాలుష్యం చేస్తూ, ఇప్పటికే మత్స్యకారులకు ఉపాధి లేకుండా చేస్తున్నారని ఆందోళన వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో మత్స్యకార నేతలు నీలకంఠం, సిహెచ్.సత్యనారాయణమూర్తి, చింతపల్లి పోతురాజు, విజయచందర్, బర్రి కొండబాబు, గంటా పాపారావు, మూగి శ్రీరామ్మూర్తి, వైఎస్సార్‌సీపీ నాయకులు కోలా గురువులు, గరికిన గౌరి తదితరులు పాల్గొన్నారు.

ఎపి రెరా వెబ్‌సైట్ ప్రారంభం



ఎపి రెరా వెబ్‌సైట్ ప్రారంభిస్తున్న దృశ్యం

అమరావతి (విజయవాడ సిటీ), ఫిబ్రవరి 5, ప్రభాతవార్త: ఆంధ్రప్రదేశ్ స్థిరాస్తి నియంత్రణా ప్రాధికార సంస్థ (ఏపి రియల్ ఎస్టేట్ రెగ్యులేటర్ అథారిటీ) వెబ్‌సైట్‌ను పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ ప్రధాన కార్యదర్శి, ఏపి రియల్ ఎస్టేట్ రెగ్యులేటరీ అథారిటీ శ్రీ కరికాల్ వల్లవన్ సోమవారం ఉదయం లాంఛనంగా ప్రారంభించారు. రాష్ట్రంలోని రియల్‌ఎస్టేట్ ప్రమోటర్లు, తమ ప్రాజెక్టులను ఏపి రెరా వెబ్‌సైట్లో రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చున్నారు. విజయవాడ పండిట్ నెహ్రు బస్‌స్టేషన్, ఆర్టీసి హౌస్ ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన వెబ్‌సైట్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఏపి టిడ్కో ఎగ్జిక్యూటివ్ వైస్ చైర్మన్ వి రామనాథ్, పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ ఓఎస్‌డి సురేష్, ఏపి రెరా డైరెక్టర్లు ఆఫ్ ప్లానింగ్ సిహెచ్‌వి సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కరికాల్ వల్లవన్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అమల్లోకి తెచ్చిన రెరా చట్టం కింద అమ్మకానికి, లేదా లీజుకు ఉద్దేశించిన భవన సముదాయం, భూ సముదాయం అన్నీ తప్పనిసరిగా రేరా రిజిస్ట్రేషన్ పొందాలన్నారు. రాష్ట్రంలో నిర్మాణంలో వున్న, నిర్మించబోయే అపార్టుమెంట్లు, షాపింగ్ కాంప్లెక్సులు, గేటెడ్ కమ్యూనిటీలు ఏపి రెరా వద్ద రిజిస్టర్ చేసుకుని నెంబర్ పొందిన తర్వాత మాత్రమే ప్రకటనలు, బ్రోచర్లు తదితర మార్కెటింగ్ కార్యకలాపాలను ప్రారంభించాలని సూచించారు. రిజిస్ట్రేషన్ నెంబర్ లేకుండా స్థిరాస్తి ప్రాజెక్టుల అమ్మకాలు చేపట్టటడం నేరమన్నారు. ఏపి రెరా వెబ్‌సైట్లో చేసిన ఫిర్యాదులు, రిజిస్ట్రేషన్లు అన్నీ పారదర్శకంగా నిర్ణీత కాలవ్యవధిలో పరిష్కరించేందుకు తగిన వ్యవస్థీకృత ఏర్పాట్లు చేశామని వివరించారు.

పాదయాత్రకు అడుగడుగునా ఘనస్వాగతం

అధికారంలోకి రాగానే కోవూరు షుగర్ ఫ్యాక్టరీని తెరిపిస్తాం: జగన్

నెల్లూరు (బుచ్చి), ఫిబ్రవరి 5, ప్రభాతవార్త: మా ప్రభుత్వం రాగనే కోవూరు షుగర్ ఫ్యాక్టరీని తెరిపిస్తామని ప్రతిపక్షనేత జగన్ రైతులుకు హామీ ఇచ్చారు. శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా బుచ్చిరెడ్డిపాలెం బస్టాండ్‌లో జరిగిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతు కోవూరు షుగర్‌ఫ్యాక్టీరి చంద్రబాబు ప్రభుత్వంలో మూతపడిందని ఆయన విమర్శించారు. మరలా వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ముఖ్యమంత్రి అయిన తరువాత కోవూరు షుగర్ ఫ్యాక్టరీ తెరిపిస్తే చంద్రబాబునాయుడు ప్రభుత్వం రాగానే మరలా మూతపడిందని ఆయన విమర్శించారు. రైతులు కార్మికులు పూర్తి స్థాయిలో నష్టపోయారని అన్నారు. తాము అధికారంలోకి వచ్చిన వెంటనే కోవూరు షుగర్ ఫ్యాక్టరీకి పూర్వవైభవం తీసుకొని వస్తామని హామి ఇచ్చారు. నెల్లూరులో స్పిన్నింగ్ మిల్లు సిఎం రమేష్‌కి 12 కోట్లుకు అమ్మివేసి రియల్‌ఎస్టేట్ వ్యాపారం చేశారని ఆయన విమర్శించారు. నిప్పో ఫ్యాక్టరీని కూడా రేపోమాపో అమ్మివేస్తాడని అన్నారు. చంద్రబాబునాయుడు చెప్పేవన్ని పచ్చి అబద్దాలని విమర్శించారు. సంగం ,నెల్లూరు బ్యారేజిలు ఆనాడు దివంగతనేత రాజశేఖర్‌రెడ్డి మంజూరు చేశారు. 80 శాతం పూర్తిచేస్తే, చంద్రబాబునాయుడు నాలుగు సంవత్సరాలలో 20 శాతం నిధులు పెట్టలేకపోతున్నారని విమర్శించారు. చంద్రబాబు అధికారంలోకి వచ్చేందుకు కిలో బంగారం, బెంజికారు ఇస్తానని అయిన చెబుతాడని ఆ మాటలు నమ్మ వద్దని అన్నారు. చంద్రబాబు వస్తే జాబు వస్తుందని ప్రచారం చేసి ఉన్న ఉద్యోగాలన్నీ ఊడతీయించాడని విమర్శించారు. తమ పార్టీ అధికారంలోకి రాగనే ప్రజల సమస్యలు తీరిపోతాయని అన్నారు. ఇఫ్కో కిసాన్ సెజ్‌లో లంచాలు తీసుకొని కోకోకోలా కంపెనీకి ధారాదాత్తం చేశాడని రైతులకు సాగునీరు కోక్కోల్లాలా కంపెనీకి పంపిస్తున్నాడని విమర్శించారు. అనంతరం ఎంపి మేకపాటి రాజమోహన్‌రెడ్డి మాట్లాడుతు కనిగిరి రిజర్వాయర్ రైతాంగానికి ఎంతో ముఖ్యమైనదని అన్నారు. అనాడు రాజశేఖర్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో కాలువల ఈస్టన్‌ఛానల్ సధరన్‌చానల్‌కి, రిజర్వాయర్ అభివృద్ధికి 12 కోట్లు మంజూరు చేయించారని అన్నారు. కాని చంద్రబాబు ఆకాలువలను పట్టించుకోలేదని విమర్శించారు. రాష్ట్ర ప్రధానకార్యదర్శి నల్లపురెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి మాట్లాడుతు చంద్రబాబునాయుడు మాటాలు నమ్మి ప్రజలు మోస పోయారని అన్నారు. చంద్రబాబు పచ్చిమోసగాడని ఆయన విమర్శించారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, నెల్లూరు టౌన్ ఎమ్మెల్యే అనిల్‌కుమార్‌యాదవ్, కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌రెడ్డి, కోవూరు నియోజకవర్గం నాయకులు వవ్వేరు బ్యాంకు ఛైర్మన్ సూరా శ్రీనివాసులు రెడ్డి, టంగుటూరు మల్లికార్జునరెడ్డి, బాలశంకర్‌రెడ్డి, లాయర్ ఇన్నమూరి నరసింహారావు, మైనార్టీ నాయ కులు అల్లాబక్ష్, ఇస్కపాళెం నాయకులు కోడూరు మధుసూదన్‌రెడ్డి, చింతం చలపతి, పంచేడు నాయకులు పందిళ్లపల్లి సుబ్బారెడ్డి, పెనాక అమర్‌నాథరెడ్డి. యూత్ నాయకులు కత్తి మహేష్, సాల్మాన్‌పురం నాయకులు జయరామిరెడ్డి ఎంపిటిసి సభ్యులు కోండారెడ్డి, కట్టుబడిపాళెం ఎంపిటిసి బాబు, రెడ్డిపాళెం నాయకులు వన్నెపెంట మోహన్‌రెడ్డి, ఆర్యవైశ్యనాయకులు తన్నీరు నరసింహారవు,. మునగా మల్లికార్జునరెడ్డి, డాక్టర్ అల్లా బక్ష్, గుమ్మా సుధాకరయ్య, భీమతాటి సుధీర్, తుమ్మలప్రసాద్‌రెడ్డి, ఆర్‌కె రవి, యువత నాయకులు మహేష్, దగ్గులూరి ప్రకాష్, వైకాపా నాయకులు కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు పెద్దఎత్తున పాల్గొన్నారు.



బుచ్చిరెడ్డిపాలెంలో ప్రసంగిస్తున్న జగన్

రూ.50 వేలు లంచం తీసుకుంటూ ఎసిబికి పట్టుబడ్డ ఇరిగేషన్ ఎఇ ప్రకాష్

చోడవరం (విశాఖపట్నం), ఫిబ్రవరి 5, ప్రభాతవార్త: ఒక రైతు నుంచి రూ.50 వేల తమ ప్రైవేటు సహాయకుడు ద్వారా లంచం తీసుకుంటూ వడ్డాది నీటిపారుదల శాఖ ఎఈ ఆకుల ప్రకాష్ సోమవారం ఎసిబికి పట్టుబడ్డాడు. ఇందుకు సంబంధించి సోమవారం సాయంత్రం ఎసిబి డిఎస్పీ రామకృష్ణప్రసాద్ విలేకర్లకు వివరాలు అందించారు. వడ్డాది సెక్షన్ పరిధిలో గల కేజెపురం ఆయకట్టులో సీతారామసాగర్, రంగారావుసాగర్, శ్రీరామసాగర్ చెరువు పనులను ఆయకట్టు పరిధిలో గల కేజెపురం రైతు ఆళ్ల సంతోష్‌కుమార్ అభివృద్ధి పనులు చేపట్టారు. 2016మార్చి నెలలో నీరు-చెట్టు కార్యక్రమం కింద ఈ పనులు చేపట్టగా పనిపూర్తి చేసినప్పటికీ ఇంకా మదుములు నిర్మించాలని మూడు లక్షల రూపాయలతో నిర్మాణ పనులు చేపట్టారు. ఇందుకు సంబంధించి కొంత బిల్లు పెండింగ్ వుండగా రూ.50వేలు ఇస్తే గాని బిల్లు చెల్లించేది లేదని అంతేగాకుండా మరో రెండు బిల్లులుకూడా నిలుపు చేస్తానని రైతును ఎఈ బెదిరించారు. ఇప్పటికే ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నానని రూ.20వేల వరకు ఇచ్చుకోగలను అని చెప్పినా ఎఈ పట్టించుకోకుండా మొత్తం రూ.50వేలు ఇస్తే గాని బిల్లు చేసేది లేదని ఎఈ పట్టుబడ్డాడు. దీంతో దిక్కుతోచని స్థితిలో రైతు సంతోష్‌కుమార్ ఎసిబి అధికారులను ఆశ్రయించాడు. వారు సూచనల మేరకు సోమవారం మధ్యాహ్నం మూడు గంటల సమయంలో ఎసిబి డిఎస్పీ రామకృష్ణప్రసాద్ ఆధ్వర్యంలో ఇస్పెక్టర్లు రమణమూర్తి, గణేష్, రమేష్, మహేశ్వరరావు చోడవరంలో గల ఇరిగేషన్ కార్యాలయాన్ని ముట్టడించారు.



ప్రకాష్‌ను విచారిస్తున్న ఎసిబి అధికారులు

ఆధునిక తరహాలో కృష్ణలంక మోడల్ పోలీస్‌స్టేషన్



కృష్ణలంక పోలీస్‌స్టేషన్‌ను పరిశీలించి అధికారులతో చర్చిస్తున్న రాష్ట్ర డిజిపి మాలకొండయ్య

విజయవాడ క్రైం, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త: రాష్ట్ర పోలీస్ వ్యవస్థను ఆధునిక సాంకేతిక హంగులతో నేరస్థులపాలిట సింహస్వప్నంగా తీర్చిదిద్దాలనేది ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రధానోద్దేశ్యమని అందుకనుగుణంగా కృష్ణలంక పోలీస్ స్టేషన్‌ను ఆధునీకరించి మోడల్ పోలీస్‌స్టేషన్‌గా రూపొందించడానికి చర్యలు తీసుకున్నామని రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ నాగుల్‌మీరా, డిజిపి మాలకొండయ్య అన్నారు. సోమవారం వారు నగర జాయింట్ పోలీస్ కమీషనర్ బివి రమణకుమార్, డిసిపి క్రాంతిరాణా టాటాలతో కలిసి కృష్ణలంక పోలీస్‌స్టేషన్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో ఒక్కో పోలీస్‌స్టేషన్‌కు రు.15లక్షలు మాత్రమే కేటాయించేవారని, ఇప్పుడు రు.1కోటి 44 లక్షలను కేటాయిస్తున్నామన్నారు. మోడల్ పోలీస్ స్టేషన్‌కు ఫిర్యాదు చేయడానికి వచ్చే బాధితులు ప్రశాంత వాతావరణంలో ఉండేలా, కార్పొరేట్ కార్యాలయాలను తలదన్నేలా తీర్చిదిద్దుతున్నామన్నారు. రాష్ట్రంలో మొత్తం 30 పోలీస్ స్టేషన్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టామని అందులో గుంటూరుజిల్లాలో 3, కుప్పంలో ఒక్కటి పూర్తయ్యాయన్నారు. పోలీస్ స్టేషన్లో సిసి కెమేరాల పర్యవేక్షణ వుండేలా రూపొందిస్తామన్నారు. కృష్ణలంక పోలీస్ స్టేషన్ను 4వేల అడుగులలో నిర్మించడానికి అనువుగా నమూనా రూపొందించామన్నారు. మోడల్ పోలీస్ స్టేషన్లో క్వార్టర్లు కూడా వుండేలా రూపొందించామన్నారు. రు.10లక్షలతో 600 అడుగుల్లో నిర్మించే నివాసాల స్థానంలో రు.25లక్షలతో 1030 అడుగుల్లో రెండు పడక గదులతో ఆధునిక హంగులతో నిర్మిస్తున్నట్లు తెలిపారు.

ఆర్టీసీ ఎండి రమణారావుకు 'స్ఫూర్తి' పురస్కారం



ఆర్టీసీ ఎండి రమణారావుకు స్ఫూర్తి పురస్కారాన్ని అందజేస్తున్న సేవ్‌లైఫ్‌ఫౌండేషన్ సభ్యులు

హైదరాబాద్, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త: రోడ్డు భద్రతలో అతి తక్కువ ప్రమాదాల రేటును సాధించడం, ఇంధన పొదుపుతోపాటు వాయు కాలుష్య నివారణకు బయోడీజిల్ వాడకం వంటి చర్యలకుగాను సేవ్‌లైఫ్ ఫౌండేషన్ నిర్వాహకులు టిఎస్ ఆర్టీసీ ఎండి. జివి. రమణారావుకు స్ఫూర్తి పురస్కారాన్ని ఫౌండేషన్స్ వ్యవస్థాపక అధ్యక్షులు, సలహాదారులు కె.శ్రీధర్, కె.విజయ్‌లు ఈ అవార్డును అందజేసి ఎండిని సత్కరించారు. ఈ సందర్భంగా ఎండి రమణారావు మాట్లాడుతూ కార్మికులు సిబ్బంది అధికారుల కృషి తోనే ఈపురస్కారం లభించిందని... అంకితభావంతో పని చేయడం వల్లనే ఈ పురస్కారం దక్కిందని పేర్కొన్నారు. జి.వి. రమణారావు పేర్కొన్నారు.

'గాంధీ'లో జుడాల మెరుపు సమ్మె

నిందించిన డాక్టర్‌కి సూపరింటెండెంట్ క్షమాపణ చెప్పాలని విధుల బహిష్కరణ

మంగళవారం కూడా ఆందోళన కొనసాగుతుంది: జుడాలు





సోమవారం గాంధీ ఆసుపత్రిలో ఆందోళనకు దిగిన జుడాలు,వివరణ ఇస్తున్న డాక్టర్ శ్రవణ్‌కుమార్

హైదరాబాద్ (చిలకలగూడ), ఫిబ్రవరి 5, ప్రభాతవార్త: ఐదేళ్ల గాంధీ ఆస్పత్రిలో సూపరింటెండెంట్ డాక్టర్ శ్రవణ్‌కుమార్ రాత్రిపూట ఆకస్మిక తనిఖీలు చేసి గైనకాలజీ విభాగంలో ఒక మహిళా డాక్టర్‌ను నిందించినందుకు నిరసిస్తూ సోమవారం జూనియర్ డాక్టర్లు, పిజిలు ఆందోళనకు దిగారు. ... సూపరింటెండెంట్ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

నేడు బిసి సాధికారత కమిటీ సమావేశం

9న ఓబిసి స్కై సమావేశం

హైదరాబాద్, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త: తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ సాధికారత కమిటీ సమావేశాన్ని మంగళవారం గాంధీభవన్‌లో నిర్వహిస్తున్నట్లు కమిటీ చైర్మన్ టి.గంగయ్య వెల్లడించారు. ... ఓబిసి సెల్ చైర్మన్ చిత్తరంజన్ దాస్ వెల్లడించారు.

స్పెషల్ పోలీసు విభాగంలో ఎస్‌ఐ పోస్టులకు ఎంపికైన వారు 9 తేదీన రిపోర్టు చేయాలి

హైదరాబాద్, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త: తెలంగాణ పోలీసు శాఖలో స్పెషల్ పోలీసు విభాగం ఎస్‌ఐలుగా ఎంపికైన అభ్యర్థులు ఈ నెల తొమ్మిదవ తేదీన యూసుఫ్ గూడలోని స్పెషల్ పోలీసు విభాగం హెడ్ క్వార్టర్స్ శౌర్య భవనం వద్ద రిపోర్టు చేయాలి. ... ఆయన వెల్లడించారు.

తెలంగాణ స్టడీ సర్కిల్‌లో అవినీతిపై మండిపడ్డ వీహెచ్

హైదరాబాద్, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త: పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే దళిత, గిరిజన విద్యార్థులకు శిక్షణ కల్పించేతెలంగాణ స్టడీ సర్కిల్ అవినీతి భాగోతం జరుగుతోందని మాజీ ఎంపి, కాంగ్రెస్ సీనియర్ నేత వి.హనుమంతరావు మండిపడ్డారు. సోమవారం గాంధీభవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ విద్యార్థులకు కేటాయించిన 11కోట్ల రూపాయల నిధుల్లో కనీసం సగం కూడా ఖర్చు చేయకుండా ఆక్రమంగా దోచుకున్నారని ఆరోపించారు. ... స్టడీ సర్కిల్ విద్యార్థులు సాగిస్తున్న పోరాటానికి తమ మద్దతు ఉంటుందని వీహెచ్ పేర్కొన్నారు.

గొర్రెల పంపిణీకి రూ.1,877 కోట్ల వ్యయం: గొర్రెల అభివృద్ధి సమాఖ్య ఎండి లక్ష్మారెడ్డి

హైదరాబాద్ ఫిబ్రవరి 5, ప్రభాతవార్త: రాష్ట్రవ్యాప్తంగా గొర్రెల పంపిణీకి ఇప్పటి వరకూ 1,877 కోట్ల రూపాయలను వ్యయం చేసినట్లు తెలంగాణ రాష్ట్ర గొర్రెలు, మేకల అభివృద్ధి సహకార సంస్థ వెల్లడించింది. ... ఇంత వరకూ 2,502 కోట్ల రూపాయలను ఖర్చు చేయగా, ఇందులో ప్రభుత్వ వాటాగా 1,877 కోట్ల రూ పాయలు, లబ్ధిదారుని వాటాగా 625 కోట్ల రూ పాయలు ఉన్నాయని వివరించారు. గొర్రెల పం పిణీలో 94.85 శాతంతో కామారెడ్డి ముందం జలో ఉండగా,49.94 శాతంతో వికా రాబాద్ జి ల్లా చివరిస్థానంలో ఉందని పేర్కొన్నారు. ... గొర్రెల ఆరోగ్య పరిరక్షణకూ యూనిట్ 425 రూపాయలు చొప్పున జిల్లాలకు 6 కోట్ల రూపాయలను విడుదల చేసి మెడికల్ కిట్లుతో శిబిరాలను నిర్వహించినట్లు పేర్కొన్నారు. రాష్ట్రంలో 100 నియోజకవర్గాల్లో నియోజ కవర్గం ఒక్కొక్కటి చొప్పున 100 సంచార పశు వైద్యశాలల అంబులెన్స్‌లను అందుబాటులోకి తీసుకురావడమైందని వెల్లడించారు. ... నీటి తొట్ల నిర్మాణాలకు చర్యలు చేపట్టినట్లు చెప్పారు.

ప్రభుత్వ పరిపాలన వికేంద్రీకరణతో ప్రజలకు మేలు

మున్సిపల్ కమిషనర్ల డైరీని విడుదల చేసిన పురపాలక శాఖ మంత్రి కె.తారకరామారావు

హైదరాబాద్, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త: తెలంగాణ ప్రభుత్వం పరిపాలనలో వికేంద్రీకరణ సూత్రాన్ని బలంగా నమ్ముతుందని, పాలన వికేంద్రీకరణ ద్వారా ప్రజలకు ప్రభుత్వ పథకాలు మరింత వేగంగా చేరుతాయని మున్సిపల్‌శాఖ మంత్రి కె.తారక రామారావు అన్నారు. ... పట్టణాల్లో ఇప్పటికే అర్బన్ మిషన్ భగీరథ ద్వారా రూ.4500కోట్ల నిధులు ఖర్చు చేస్తున్నామని గుర్తుచేశారు. 15వేలకు పైగా జనాభా ఉన్న చాలా పట్టణాలను నగరపంచాయతీలుగా, మున్సిపాలిటీలుగా మార్చేందుకు ప్రభుత్వం ఇప్పటికే నిర్ణయం తీసుకున్నారు. ... కార్యక్రమంలో దేవాదాయ శాఖ మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్‌లు పాల్గొన్నారు.

డబుల్ బెడ్ ఇళ్ల పథకానికి ఉక్కు కంపెనీలు సహకరించాలి

సామాజిక బాధ్యతగా ఒక నిర్దిష్టమైన ధరకు విక్రయించండి

5.27లక్షల మెట్రిక్ టన్నుల ఉక్కు అవసరం

స్టీల్ కంపెనీల యాజమాన్యాలతో సమావేశమైన మంత్రులు ఇంద్రకరణ్, కెటిఆర్

మరోసారి భేటీ తరువాత బేస్ రేటు నిర్ణయించాలని

గృహ నిర్మాణ శాఖ స్పెషల్ సిఎస్‌కు సూచించిన మంత్రులు



సోమవారం సచివాలయంలో అధికారులతో సమావేశమైన మంత్రి కెటిఆర్

హైదరాబాద్, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త: తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన డబుల్ బెడ్ ఇండ్ల పథకానికి సామాజిక బాధ్యతగా ఉక్కు కంపెనీ యజమానులు తమ వంతు సహాయం చేయాలని గృహ నిర్మాణ శాఖ మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి, ఐటి శాఖ మంత్రి కె.తారకరామారావు కోరారు. ... నిర్మాణానికి గ్రామీణ ప్రాంతాల్లో లక్ష ఇండ్లకు 1.45లక్షల మెట్రిక్ టన్నులు, పట్టణ ప్రాంతాల్లో 60వేల ఇండ్లకు 1.04లక్షల మెట్రిక్ టన్నులు, జిహెచ్ ఎంసి పరిధిలో లక్ష ఇండ్లకు 2.78లక్షల మెట్రిక్ టన్నులు మొత్తం 5.27లక్షల మెట్రిక్ టన్నుల ఉక్కు అవసరం అవుతుందని తెలిపారు. ... స్టీల్ కంపెనీల ప్రతినిధులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలకు నిధుల నిలిపివేతపై

ప్రభుత్వం సమాధానం చెప్పాలి: రావుల

హైదరాబాద్, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త: సంపన్న రాష్ట్రం లో డబ్బులు ఇబ్బడిముబ్బడిగా వచ్చి పడుతున్న ధనిక రాష్ట్రంలో ఆసరా, ఆరోగ్యశ్రీ, ఫీజు రీయింబర్స్‌మెంట్ తదితర సంక్షేమ కార్యక్రమాలకు నిధులను నిలిపివేయాలని మౌఖిక ఆదేశాలు ఇచ్చారని టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు రావుల చంద్రశేఖర్‌రెడ్డి పేర్కొన్నారు. ... 1540 కోట్ల గ్రాంట్‌ను కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిందని ... తదితరులు పాల్గొన్నారు.

వేరుశెనగ కొనుగోలుకు కేంద్రం గ్రీన్ సిగ్నల్

హైదరాబాద్ ఫిబ్రవరి 5, ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రంలో వేరుశనగ పంటను కొనుగోలు చేసేందుకు కేంద్రప్రభుత్వం గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. దీనికి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వానికి కేంద్రం ఒక లేఖ రాసింది. తెలంగాణలో పండిన వేరుశనగను 96,000 మెట్రిక్ టన్నుల మేరకు సేకరిస్తామని అందులో తెలిపింది. రాష్ట్రంలో 1 లక్షా 28 వేల హెక్టార్లలో వేరుశనగ పంట వేశారని, తద్వారా 2 లక్షల 40 వేల మెట్రిక్ టన్నుల దిగుబడి వస్తుందని ... మహబూబాబాద్, కొత్తగూడెం జిల్లాల్లో వేరుశనగ పంటను అత్యధికంగా సాగు చేస్తున్నారు.

పేదలకు మెరుగైన వైద్య సేవలకు సంస్కరణలు: మంత్రి లక్ష్మారెడ్డి



సోమవారం ఎఎన్ఎం సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి లక్ష్మారెడ్డి

హైదరాబాద్, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రంలోని ప్రజలందరికీ మెరుగైన వైద్య సేవలు అందించడానికి సంస్కరణలు తీసుకువస్తున్నామని వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సి.లక్ష్మారెడ్డి అన్నారు. ... సమావేశానికి సంఘం నేతలు, రాష్ట్రవ్యాప్తంగా రెండో ఎఎన్ఎంలు వేలాదిగా తరలివచ్చారు.

సమస్యలకు వామపక్షాలే పరిష్కారమార్గం

సిపిఐ ప్రధానకార్యదర్శి సుధాకర్‌రెడ్డి

హైదరాబాద్ ఫిబ్రవరి 5, ప్రభాతవార్త: దేశంలోని సమస్యలకు వామపక్షాలే నిజమైన పరిష్కారాన్ని చూపగలవని వామపక్షాల సిపిఐ ప్రధానకార్యదర్శి ఎస్ సుధాకర్‌రెడ్డి చెప్పారు. ... అయితే సిపిఐ మాత్రం వేరుగా పోరాటాలు చేయాలని అంటోందని సుధాకర్‌రెడ్డి చెప్పారు.

ప్రొ.మిచెల్ ఎన్ హాల్‌కు బయో ఏసియా జీనోమ్ వ్యాలీ ఎక్స్‌లెన్సీ అవార్డు

హైదరాబాద్, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త: జీనోమ్ వ్యాలీ ఎక్స్‌లెన్సీ అవార్డును స్విట్జర్లాండ్ బయోజెంట్రమ్ యూనివర్సిటీకి చెందిన ప్రొఫెసర్ మిచెల్ ఎన్ హాల్‌కు దక్కింది. ఈ అవార్డును ఫిబ్రవరి 22వ తేదీన జరిగే బయో ఏసియా-2018 సదస్సులో ఇవ్వనున్నారు. ఈ సందర్భంగా అవార్డుపై పరిశ్రమల శాఖ మంత్రి కెటిఆర్ మాట్లాడుతూ ... బయోఏసియా-2018 ఒక ప్లాట్‌ఫాంగా ఉపయోగపడుతుందన్నారు.

నాయకత్వ లక్షణాలివే!



ఈమధ్య కాలంలో మహిళలు ఉద్యోగంలో రాణించడమే కాదు, టీమ్‌లీడర్లుగా కూడా విజయవంతంగా రాణిస్తు న్నారు. స్వల్పకాలంలో సాధారణ ఉద్యోగి నుంచి, టీమ్ లీడర్ వరకు ప్రమోషన్లతో తన సత్తా చాటుకుంటున్నది. మంచి నైపుణ్యాన్ని ప్రదర్శిస్తూ, సంస్థ లాభాలకు తోర్పడడం వల్ల అవకాశం ఇస్తే, మహిళలు కూడా ఉన్నతంగా ఎదుగుతారని నిరూపిస్తున్నారు. సంస్థ వీరిపై అపారమైన నమ్మకాన్ని ఉంచి, బాధ్యతలను అప్పగించినప్పుడు అంతే బాధ్యతగా సత్ఫలితాలను సాధిస్తున్నారు.



అయితే మీరు టీమ్‌లీడర్‌గా పనిచేస్తున్నారా? అందులో మరింత విజయాలను పొందాలంటే కొన్ని తెలుసుకోవాల్సిన అంశాలున్నాయి. ఎందుకంటే ఒక సంస్థ సత్ఫలితాలు సాధించాలంటే ఆ సంస్థలోని వారంతా చక్కని ప్రేరణతో పనిచేయాలి. పనివిషయంలో అందరూ కలిసి లక్ష్యసాధన కొరకు పరిశ్రమించేలా చేయడమే "టీమ్‌బిల్డింగ్". అసలు టీమ్ బిల్డింగ్ అంటే ఏమిటో, దానినెలా నిర్వహించాలో తెలుసుకుందాం.

పరిష్కారం కనుగొనటం కాదు. పరిష్కారాన్ని తయారుచేయాలి. ఆలోచనావిధానాల్లో మార్పు రావాలి. క్రమపద్ధతిలో వివేచనతో కూడిన ఆలోచన, బహుళ ప్రతి స్పందనలతో కూడిన ఆలోచనల ద్వారా పరిష్కారం లభ్యమౌతుంది.

టీమ్ లీడర్ సంస్థకు గార్డియన్‌లాగా వ్యవహరించాలి. సభ్యులందరిని కలిపి, సఖ్యతతో పనిచేసేటట్లు చేసే చాకచక్యం ఉండాలి. టీమ్‌లీడర్ అనుక్షణం తనను తాను ప్రేరేపించుకుంటూ తన టీమ్ సభ్యుల్ని ప్రేరేపిస్తూ ఉండాలి. సంస్థలో ఒకరినొకరు అర్థం చేసుకొనే విధంగా మీటింగులు, శిక్షణా కార్యక్రమాలు, సాంస్కృతిక కార్యక్రమాలు ఉండాలి.సభ్యులు ఒకరినొకరు సంప్రదించుకుంటూ ఒకరి భావాలను మరొకరు గౌరవించుకుంటూ టీమ్‌వర్క్‌ను సమర్థవంతంగా కొనసాగించవచ్చును. అందరినీ కలుపుకుని గమ్యాన్ని చేరడానికి టీమ్‌లీడర్ ప్రయత్నించాలి. ప్రతిసభ్యుడు స్వయం ప్రేరణతో పనిచేసే విధంగా ప్రోత్సహించాలి. సంస్థలోని వ్యక్తుల అవసరాలను గుర్తించి వాటిని సంతృప్తిపరచటానికి ప్రయత్నించాలి.

- టీమ్‌లీడర్ విశ్వాస పాత్రుడుగా ఉండాలి. సంస్థ లక్ష్యాలను, సాధించవలసిన విధానాలను, సంస్థ ఆశయాలను సమాచార పంపిణీ ద్వారా టీమ్‌లోని ప్రతి సభ్యునికి తెలియాలి. సంస్థలో పనిచేసే ఉద్యోగులకు కొన్ని సమయాల్లో స్వయం నిర్ణయాలు తీసుకొనే అవకాశమివ్వాలి. సంస్థపై నమ్మకం కలిగించేలా టీమ్ లీడర్ ఆత్మీయంగా ప్రవర్తించాలి. ఎప్పటికప్పుడు చర్చలు జరిపి సమస్యలను తెలుసుకోవడం, పరిష్కరించడం చేయాలి. టీమంతా కలిసి పనిచేస్తున్నప్పుడు వారిలో బాగా పనిచేసిన వారికి, సృజనాత్మకత చూపించిన వారికి తప్పనిసరిగా అభినందనలు అందించాలి.
- టీమ్‌లీడర్, టీమ్ లక్ష్యాలకు విధానాలకు ఇతర సభ్యులతో అనుగుణ్యత కలిగి ఉండాలి. అవసరమైన గుణాలను అభివృద్ధి పరచుకోవాలి.
- కొత్త సమస్యలు లేదా సవాళ్లు ఎదురైనప్పుడు అనేకవిధాలుగా ఆలోచన చేసి నూతన పరిష్కారాలను కనుగొనాలి. సమైక్యంగా పనిచేసి విజయసాధన చేయాలి. ప్రతి సభ్యుడు అకుంఠిత దీక్షతో నిబద్ధంగా పనిచేయాలి. సభ్యుల మధ్య స్వేచ్ఛగా భావప్రసారం జరగాలి. టీమ్‌లోని ప్రతి ఒక్కరితోనూ స్నేహపూరిత సంబంధము పెంచుకోవాలి. పూర్తిస్తాయిలో తన సామర్థ్యాలను ఉపయోగించి తనకు కేటాయించిన పనిని నిర్వహించాలి. ఎంత పని చేశావన్న దానికన్నా, ఎంత సమర్థతో పనిచేసావన్నదే ముఖ్యం. క్రమబద్ధమైన ఆలోచన చేయగలిగి ఉండాలి. కాలనిర్వహణ సమర్థత కలిగి ఉండటం సరైన సమయంలో సరైన నిర్ణయాలతో వృత్తి సామర్థ్యాన్ని పెంచే అలవాట్లు ఏర్పరుచుకోవడం, ఇతరుల సామర్థ్యాలను గుర్తించి గౌరవించాలి. అభినందించాలి. నేను తెలుసుకోవలసినది చాలా ఉంది అనుకున్నప్పుడే స్వీయ అభివృద్ధి జరుగుతుంది. నాకు అన్నీ తెలుసు అనే అహంకారం స్వీయ అభివృద్ధికి శత్రువు లాంటిది. ప్రతిరోజూ నేర్చుకుంటూ నిత్య అన్వేషకుడిగా ఉండాలి. స్వార్థంతో నీవే పొందాలనుకుంటే నీవు ఇతరులకు దూరమవుతావు. నీవు నిస్వార్థంగా ఇతరులకు ఇవ్వాలనుకుంటే నీవు ఇతరులకు దగ్గరవుతావు.
- పరిష్కారం కనుగొనటం కాదు. పరిష్కారాన్ని తయారుచేయాలి. ఆలోచనావిధానాల్లో మార్పు రావాలి. క్రమపద్ధతిలో వివేచనతో కూడిన ఆలోచన, బహుళ ప్రతిస్పందనలతో కూడిన ఆలోచనల ద్వారా పరిష్కారం లభ్యమౌతుంది. అందిన ప్రతి అవకాశంలో పూర్తిస్థాయిలో సామర్థ్యాలను ఉపయోగించాలి. తప్పనిసరిగా సాధించాలనే దృఢనిశ్చయం కలిగి ఉండాలి.
- ఇతరుల అభిప్రాయాలను వారి పనులను, వారి అవసరాలను విలువ నిచ్చి తన దృష్టితో కాక, ఇతరుల దృష్టితో కూడా సమస్యలను ఆలోచించి, పరిష్కరించగల తదనుభూతిని టీమ్ లీడర్ పెంచుకోవాలి.
- తనకు తాను స్వయం ప్రేరణ కలిగించుకుంటూ తన సమూహంలోని సభ్యులలో కూడా ప్రేరణ కలిగించి ఉత్పాదకతను పెంచాలి. సరైన ప్రణాళిక నిర్వహణ, నియంత్రణ, సరైన నిర్ణయం మొదలగు నైపుణ్యాలు ఏరంగంలోని నాయకునికైనా సత్ఫలితాలనిస్తుంది.
- ఇతరులతో సత్సంబంధాలు కలిగి, ఇతరులలో తన భావాలను నేర్పుతో వ్యక్తపరిచే సమాచార నైపుణ్యాలు సమర్థవంతుడైన నాయకునికి అవసరం. సంస్థలో అందరూ కలిసి పనిచేసే వైఖరి పెంపొందుతుంది.
- ప్రణాళికాబద్ధంగా సమయపాలనతో, క్రమశిక్షణతో సరైన మార్గదర్శకత్వంతో నాయకత్వం వహించటం వలన ప్రతి ఒక్కరూ ఉత్తేజితులై సంస్థ విజయానికి కారకులవుతారు. టీమ్‌వర్క్‌లో ప్రతి సభ్యుడూ ఎల్లప్పుడూ ఆశావాద దృక్పథం కలిగి ఉండాలి. ఆశావాదిగా ఉండాలి. నిరాశావాద భావనలతో ఇతర సభ్యులను నిరుత్సాహ పరచరాదు. అతని/ ఆమె ప్రవర్తన, వైరి, నడవడిక పద్ధతులు అలవాటుచేష్టలు అన్నీ కూడా తన సమూహ సభ్యులకు ఒక ఉదాహరణకు పాత్ర నమూనాగా ఉండేటట్లుండాలి. తన ఆలోచనలు, తన ప్రణాళికలు, పథకాలు అన్నీ ఇతరులకు ఆమోదయోగ్యంగా, ఆదర్శనీయంగా అంగీకారయోగ్యంగా ఉండేలా తగిన చర్యలు తీసుకోవాలి. ఆలోచనల్లో తార్కికత చోటు చేసుకుంటే ప్రతిదీ క్రమంలో సాగుతుంది. విల్‌పవర్, సంసిద్ధత, సందర్భశుద్ధి వంటి గుణాలు టీమ్‌లీడర్ అలవర్చుకొంటే టీమ్‌బిల్డింగ్ పటిష్టంగా ఏర్పడగలదు.

ఆడనిస్తేనే చురుకుదనం



పసితనం-పసందైన వయస్సు. మనం కొన్నేళ్ల క్రితంలోకి వెళ్లిపోతే చిన్నతనపు జ్ఞాపకాలెన్నెన్నో కళ్లముందు ప్రత్యక్షమవుతాయి. బడి నుండి రాగానే పుస్తకాల సంచిని పక్కన పెట్టేసి...చుట్టుపక్కల పిల్లలతో ఆటల్లో మునిగిపోయేవాళ్లం. అమ్మమ్మలో, బామ్మలో, మరి అమ్మలో ఇక చాలు ఇంటికెళ్లండి పిల్లలు అంటూ నేస్తాలను సాగనంపి మనల్ని ఇళ్లకి ఈడ్చుకెళ్లేవారు. తాడాట, ఉప్పలకుప్ప, తొక్కుడు బిళ్ల, ఏడుపెంకులాట ఇలా ఏ ఆటవస్తువులు అవసరం లేకుండా చుట్టూ ఉన్న పరిసరాలలో మనకు దొరికిన వాటితో ఆడుకునేవాళ్లం. ఉయ్యాలూగడం, దాగుడు మూతలు, బొమ్మలపెళ్లిళ్లు చేసి బుజబుజ రేకుల పిల్లుంది అంటూ ఆడపెళ్లివారమంటూ చిందులేసేవారం. ఇక నీడపట్టున కూర్చుని ఆడమంటే చింతగింజలు, వామనగుంటలు, అష్టాచెమ్మా ఇవన్నీ మధురాను భూతులు. ఇక ఇప్పటిరోజుల్లోకి వస్తే మన పిల్లలకు ఈ ఆటలాడే సమయం లేదు సరికదా. ఇలాంటి ఆటల ముచ్చట్లు చెప్పుదామన్నా వారికి వినే తీరిక కూడా లేదు. వ్యక్తిత్వ, మానసిక వికాసాలకు ఆటలు తోడ్పడతాయి అని చెపుతూనే విద్యాసంస్థలు కూడా ఈ పోటీకి దీటుగా పిల్లల్ని తీర్చిదిద్దే క్రమంలో ఆ భర్తీని పూరించలేకపోతున్నాయి. ఇది వరకు స్కూల్స్‌లో కనీసం ఒక గంట పి.టి అవర్ ఉండేది. ఆ సమయంలో ఎవరికి నచ్చిన ఆటలు వారు ఆడుకునేవారు. ఇప్పుడు ఆ ఛాన్స్ కూడా స్కూళ్లలో లేదు. సరి ఇంటికి వచ్చాక ఆడుకుందామంటే ట్యూషన్స్, డాన్స్ క్లాసులకు వెళ్లి వచ్చేసరికి అన్నం తినే సమయం అవుతుంది. ఆ సమయంలో ఆడుకునే ఆలోచన, శక్తి, ఉత్సాహం పిల్లలకు ఉన్నా ఆడించే మనసు పెద్దలకు ఉండటం లేదు. బయటకు పంపించరు కూడా. ఆడుకోవడానికి వచ్చిన పిల్లలను తిట్టే తల్లిదండ్రులు కూడా ఉన్నారు. కాని రోజులో కనీసం ఒక అరగంట అయినా వారు ఆడుకుంటుంటే వారి మానసిక వికాసం బాగా అభివృద్ధి చెందుతున్నదని మనోవికాసనిపుణులు అంటున్నారు. దీనిని నమ్మి కొన్ని అపార్టుమెంట్లో కొంతమంది తల్లిదండ్రులు తమ పిల్లలను రోజూ ఓ గంట ఖచ్చితంగా ఆటలకి పంపాలని నిర్ణయించామని చెప్పారు. ఇలా ప్రతి తల్లితండ్రులు ఆలోచిస్తే పిల్లల మానసిక వికాసం బాగుంటుంది. ఆటలు ఆడడం వల్ల టీమ్ మేనేజ్‌మెంట్, షేరింగ్, కలిసిమెలిసి ఉండటం లాంటివి వారికి చాలా విషయాలు తెలుస్తాయి. ఇప్పటి పిల్లల్లో చిన్నతనంలో వచ్చే ఊబకాయ శరీరాన్ని కూడా తగ్గిస్తుంది. కొద్దిగా సమయపాలన ఉండి, సానుకూలంగా ఆలోచించి, క్రమబద్ధీకరించుట ద్వారా ఎంత సిలబస్, ప్రాజెక్టులు ఉన్నా, ఓ గంట ఆటలకి కేటాయించి వారిని ఆ దిశగా ప్రోత్సహించాలి. చక్కగా తీరిక చిక్కితే మీరూ ఒక బ్యాటు పట్టుకునో, సైకిల్ తొక్కుతూనో వారితో కొంతసేపు గడిపి అలా బాల్యంలోకి తొంగి చూసి మురిసిపోండి.



ఆధ్యాత్మికం

సరిచేసి చూడటమా, సరిపడి ఉండటమా?

ఏదో చేయటం, మరేదేదో చేయటం, దీనివల్ల ఏదైనా రావచ్చునేమో గాని తృప్తిరాదు. ఇతరు లకు ఏదో మనం చేయటం వల్ల, లేదా ఇతరులు మనకేదో చేయటం వల్ల ఏదైనా రావచ్చు, ఏదైనా పోవచ్చు. కాని తృప్తి రాదు, అసంతృప్తి పోదు. తృప్తి అంటే ఏమిటో విచారించకనే, ఇతరు లను తృప్తిపరచేందుకు, మనం తృప్తి పడేందుకు ప్రయత్నిస్తూ ఉన్నాము. ఈ విషయంలో ప్రయత్నాలుంటున్నాయే గాని ఫలితాలు లేవు. కాని కాలమంతా, మన జీవితమంతా ఇతరులను తృప్తిపరచే ప్రయత్నంలోనే ఖర్చయిపోతూ ఉంది. ఇతరులు మనల్ని మెచ్చుకోవాలి. వారు మనల్ని మెచ్చుకోవాలంటే, మన విషయంలో వారు తృప్తిపడాలి. అలావారు తృప్తిపడే రీతిలో మనం ప్రవర్తిస్తాం. వేషభాషలు మొదలుకొని ఆహార విహారాదులు, చివరగా ఆలోచనా సరళి, అన్నీ ఆ కోణంలోనే సాగుతున్నాయి. అంతటితో ఆగటం లేదు. ఎదుటివారి అభి రుచుల సంగీతానికి అనుగుణంగా ఆచరణలో నృత్యాన్ని చేయటం జరుగుతోంది. మనం చాలా మంది మెప్పును కోరుతున్నాం. అందరి ఆలోచ నలు, అభిరుచులు ఒక విధంగా లేవు. మనం ఉత్తరాన్ని చూస్తే ఒకరికి సుఖం, దక్షిణాన్ని చూస్తే మరొకరికి సుఖం. ఏవైపు చూడాలో కూడా అర్థంగాని స్థితిలో మనమున్నాం. దిక్కులు చూస్తూ చిక్కుల్లో పడిపోతున్నాం. బిక్కుబిక్కుమని అలమటిస్తున్నాం. ఈ పరిస్థితికి అంతమెక్కడో అర్థం కావటం లేదు. బాహ్యంలో అపార్థాలు, ఆంతర్యంలో ఆవేదనలు. మనం చేయవలసింది మనం చేయాలి. అందులోనూ చేయగలిగింది చేస్తూ పోవాలి. ఒకరికి నచ్చటం, మరొకరికి మెచ్చటం అనేది వారి వారి మనోస్థితిపై, వారికున్న అనుభవజ్ఞానంపై ఆధారపడి ఉంటుంది. ఒక వ్యక్తి మనల్ని చులకనగా చూడటం వల్ల మనం చులకన పడం. అతడు నన్ను చులకనగా చూశాడే అనే ఆలోచన వల్లే మనం బలహీనులమవుతాము. ప్రతి విషయాన్ని విశ్లేషించుకొని మదింపు వేయాలి. ఒకరు మనల్ని బాధించటానికి, విమ ర్శించటానికి శత్రుత్వమే ఉండాల్సిన అవసరం లేదు. మురికిగుంటలకు మనకు శత్రుత్వ మేముంది? ముక్కు ఉన్నందుకు భరించక తప్పదు. దోమలకు మనకు దోస్తీ ఏముంది? అలాగని శత్రుత్వం మాత్రం ఏముంది? అదే పనిగా కుడుతున్నాయి. వాటిని మనం అర్థం చేసుకోవాలి. అంతే, కొందరు మనుషుల్ని ఇలాగే అర్థం చేసుకొంటూ పోవాలి. ఆలోచించకూడని వాటిని ఆలోచిస్తూ పోతే, ఒక దశలో మన ఆలోచనల్ని మనమే భరించలేని స్థితి వస్తుంది. విలువలేని వ్యక్తుల పలవరింతలకు, కలవరింతలకు విలువ కట్టడం ప్రయ త్నిస్తే, ఆ తరువాత మన జీవితమే విలువ లేనిదిగా మారిపోతుంది. వాన కురుస్తున్నా, ఇంట్లో ఉన్న నీవు తడవవు. నీలో నీవు నీవుగా ఉంటేనే తృప్తి. అంతేకాదు, అలా ఉండటంలో ఇతరుల్ని కూడా వాళ్లున్న స్థితిలో నీవు అర్థం చేసుకొని విశాలహృదయంతో అంగీకరించగలవు. అవసరమనిపిస్తే క్షమించగలవు. అంతవరకు నీవల్ల ఇతరులకు కూడా అసంతృప్తి కలగదు. ఒక విధంగా చెప్పాలంటే, ఇది పరులకు నీవు పంచే తృప్తి. మానవ ప్రపంచంలో ఉన్నదంతా వాసనా వైచిత్ర్యమే. వడపోత తెలిస్తేనే ఒడి నిండుతుంది.

కాకి పలుకు కఠోరంగానే ఉంటుంది. అలాగని దానిపై వ్యాఖ్యానం చేయకూడదు. అది కాకి, దాని పలుకు కఠోరంగానే ఉంటుంది. జలక్షీరన్యాయాన్ని అను సరించి జీవించటం క్షేమకరం. అక్కడ నుండే తృప్తి ప్రారంభమవుతుంది.

రొయ్య-గుడ్డు పులుసు

కావలసినవి

- గుడ్లు - 4 (ఉడికించాలి)
- రొయ్యలు - 500 గ్రాములు
- ఉల్లిగడ్డలు - 2 (తరగాలి)
- టమాటా - 1 (తరగాలి)
- చింతపండు - 2 నిమ్మకాయంత (నానబెట్టి చిక్కటి పులుసు తీసుకోవాలి)
- పసుపు - 1 చెంచా
- వేయించిన మెంతుల పొడి - 1 చెంచా
- కారం - 1 చెంచా
- ఉప్పు తగినంత



తయారుచేసే విధానం:

ఒక గిన్నెలోకి తగినంత నూనె తీసుకుని ఉల్లిగడ్డ ముక్కలు వేసి గోల్డెన్ బ్రౌన్ రంగుకు మారే వరకు వేయించాలి. తరువాత టమాటా ముక్కలు వేసి వేయించాలి. పసుపు వేసి 10 నిమిషాలు వేయించి కారం, ఉప్పు వేసి కలపాలి. ఇప్పుడు రొయ్యలు వేసి మరో 10 నిమిషాలు వేయించాలి. రొయ్యలు నూనెలో బాగా వేగిన తరువాత చింతపండు పులుసు వేసుకోవాలి. పులుసు మరుగుతున్నప్పుడు మెంతిపొడి వేసుకోవాలి. తక్కువ మంటమీద మూతపెట్టి ఉడకనివ్వాలి. పులుసులోంచి నూనె వేరుపడి చిటపటలాడుతున్నప్పుడు గుడ్లు చేర్చి ఇష్టమైతే కొత్తిమీర చల్లుకుని దించాలి. (మరీ పులుపు వద్దనుకుంటే ఒక చెంచా పంచదార వేసుకోవచ్చు) వేడి అన్నంలోకి రొయ్యల పులుసు రెడీ!

తులసి ప్రాధాన్యత



వేనవేల సంవత్సరాల నుండీ ఆయుర్వేదంలో దీనికి ప్రాముఖ్యత ఉంది. ఆకులు, గింజలు, కాండము అన్నీ ఔషధోపయోగాలే! అనగా మృత్యువు అని, "లసతి" అనగా ధిక్కరించేది అని అంటే ఇది అపమృత్యుదోష నివారణలో సాటిలేనిదని వివరణ ఇచ్చారు పండితులు. ప్రాచీన ఆయుర్వేద వైద్యులైన చరకుడు, శుశ్రుతుడు మొదలైన మహానుభావులెందరో, ఈ మొక్క గొప్పదనాన్ని, ఉపయోగాలను తెలియజేశారు. జాతకపరంగా గాని, గృహపరంగా గాని, ఏవైనా మొక్కుబడులు ఉండి తీర్చని పక్షంలోగాని, తులసి కోటలోని మొక్క ఎండిపోతుందట. మళ్లీ మళ్లీ వేస్తున్నా అదే సమస్య తల ఎత్తుతుంది. అలాగే, జ్ఞాపకం చేసుకుని, మొక్కులు తీర్చుకోవాలి. తులసినామాలు శాస్త్ర ప్రకారం జపిస్తూ, కార్తీకమాసంలో పూజించిన వారికి అశ్వమేధయాగం చేసినంతటి ఫలితం లభిస్తుందట. ఎవరైతే మంగళవా ద్యాలతో, వైదిక పద్ధతిలో తులసీ-నారాయణులకు కళ్యాణం జరిపిస్తారో, వారికి ఇహంలో సర్వసౌఖ్యాలూ లభించడమే కాక, అంత్యకాలంలో వైకుంఠప్రాప్తి కలుగుతుందట! తులసితో శ్రీమహా విష్ణువును పూజించితే, తిరిగి జన్మించవలసిన దుర్గతి ఉండదని, నిత్యమూ తులసిని పూజించాలని, శాస్త్రాలు ఘోషిస్తున్నాయి.



బాల గేయం

కోడిపెట్ట!



అందమైన కోడిపెట్టకి
అయిదు కోడిపిల్లలు
అందులో నొక కోడిపిల్ల
ఆరుబయట తిరుగుతూ
ఆటలాడుకుంటు తాను
ఆగమయి పోయెను
అమ్మకోసమరుచుకుంటు
అటూ ఇటూ తిరిగెను
అదే అదనుగా భావించి
ఆకలితో నున్న పిల్లి
ఆరగింప జూసెను
ఆచూకీ తెలుసుకుంటు
అమ్మ వచ్చెనక్కడికి
ఆలసించక కోడిపెట్ట
అరుస్తూ తన్నుతూ పిల్లిని
అచటి నుండి తరిమెను
అమ్మ మాట వినకుంటే
ఆపదలు తప్పవని
అమ్మ మాట నాచరిస్తే
అంతా మంచే జరుగునని
అక్కున తనని చేర్చుకుని
అచటి నుండి వెంట తీసుకెళ్లెను

- రాజ్‌కుమార్ బస్వ, సిద్ధిపేట

జోక్స్ బాక్స్

టీచర్: రాజూ దోమ గురించి నీకేం తెలుసో చెప్పరా?

రాజు: ఎంత వీరుడయినా, ధీరుడయినా, అరివీర భయంకరుని రక్తాన్ని పీల్చే గుణం కలది సార్.

సామెతలు

- తెలివిలేని పట్టుదల కళ్లెంలేని గుర్రం వంటిది
- దప్పిక గొన్నప్పుడు బావి త్రవ్వినట్లు

దారి తప్పిన మహారాజు!

నీతి కథ

కోసల దేశపు రాజు తన రాజ్యాన్ని ధర్మం తప్పకుండా పాలించేవాడు. ఆదర్శప్రాయుడైన రాజుగా ఆయనకు అంతులేని కీర్తి వచ్చింది. ఒకనాడు ఆ రాజు వేటకు వెళ్లాడు. వేట తమకంలో ఆయన తన పరివారానికి దూరమై, కీకారణ్యంలో చిక్కుకుని, దారి తప్పి చాలా సేపు తిరిగి ఆకలి దప్పులతో ఒక ముని ఆశ్రమాన్ని ఎలాగో చేరుకున్నాడు. ముని కళ్లు మూసుకుని ధ్యానంలో ఉన్నాడు. రాజు ఆయనకు నమస్కరించి, దారి తప్పి అరణ్యంలో చిక్కుకుని ఆకలి దప్పులతో అలసి ఉన్నాను. ఇక్కడ కొంచెం సేపు విశ్రాంతి తీసుకునే అనుమతిస్తారా? అని అడిగాడు. ముని ళ్లు తెరవకుండానే, అవశ్యం తీసుకోవచ్చు. ఇక్కడ ఆకలి దప్పుల భయం ఉండదు. ఆశ్రమంలో ఏ కాయ తిన్నా, ఏ ఆకు తిన్నా రుచిగానూ, పుష్టికరంగానూ ఉంటుంది. వాటితో నీ ఆకలి దప్పికా తీర్చుకో అన్నాడు. రాజు ఆశ్చర్యపడి సమీపంలో ఉన్న చెట్టు కాయ ఒకటి కోసి నోట వేసుకున్నాడు. తియ్యగానూ, రుచిగానూ ఉన్నది. పుల్లగానూ, చేదుగానూ ఉండవలసిన కాయ, ఆకులు తియ్యగా ఉండి రాజును బాధించిన ఆకలి దప్పులను క్షణంలో తొలగించాయి శరీరంతో బాటు మనసుకూ ఎంతో తృప్తి కలిగింది. రాజు అక్కడే కొంతసేపు విశ్రాంతి తీసుకుని తన రాజ్యానికి బయలుదేరాడు. రాజమందిరానికి వచ్చాక రాజుకు తన ధర్మ పరిపాలన మహత్తును లోకానికి తెలపాలని బుద్ధి పుట్టింది. ఆయన సామంతులనూ, పెద్ద ఉద్యోగులనూ, పుర ప్రముఖులనూ విందుకు పిలిచాడు. విందుకు గానూ వేపాకు పచ్చడి, కాకర కాయలు వేసి పాయసము లాంటివి తయారు చేయమని తన వంట వాళ్లకు ఆదేశించాడు. రాజుగారి ఉద్దేశం ఏదో ఉంటుందనుకున్న వంటవాళ్లు ఆయన ఆజ్ఞాపించిన ప్రకారమే వంటకాలు తయారు చేశారు. అందరితో బాటు రాజుగారు కూడా



భోజనానికి కూర్చున్నారు. అయితే ఆయనకు గొప్ప ఆశాభంగం కలిగింది. తాను చేయించినవన్నీ చేదు, విషం. నోట పెడితే వాంతి వచ్చేసింది. రాజుగారు విందు ఆపు చేయించి, మళ్లీ వేరే వంట చేయించి, అందరికి పెటించి, తన గౌరవాన్ని కాపాడుకున్నారు. కాని ఆనాడు ముని ఆశ్రమంలో ఏది తిన్నా రుచిగా ఎందుకున్నదో, ఈనాడు అలా ఎందుకు లేదో ఆయనకు అర్థం కాలేదు. వంటవాళ్లు విందు పాడుకావటానికి కారణమై ఉంటారనుకుని ఆయన వేపాకూ, కాకరకాయలూ తిని చూశాడు. అవి చేదుగానే ఉన్నాయి. అంటే వాళ్ల తప్పులేదన్నమాట. ఈ వ్యత్యాసానికి కారణం మునినే అడిగి తెలుసుకుందామనుకున్నాడు రాజు. ఆశ్రమానికి పయనమైనాడు. ముని వద్దకు వెళ్లి ఆయనతో జరిగిన సంగతంతా చెప్పి, ఆరోజు ఏది తిన్నా రుచిగా ఉంది. ఈ రోజు ప్రతి దానికి దాని మామూలు రుచే ఉండటానికి కారణం ఏమిటి స్వామీ? అని అడిగాడు. ఆ రోజు నువ్వే రాజువని తెలియక నీ ధర్మశీలతను పొగిడాను. దాని మూలంగా నీలో గర్వాతిశయం కలిగింది. నీ మహిమను నువ్వే పరీక్షకు పెట్టావు. మహిమలు ఆపద్ధర్మంగా కనబడతాయేగానీ పరీక్షకు నిలవవు అని ముని సెలవిచ్చాడు. అటు తర్వాత రాజు అణకువతో మెలగసాగాడు.

- ఉలాపుబాలకేశవులు, గిద్దలూరు, ప్రకాశం జిల్లా

క్విజ్...క్విజ్

- ❖ భారతదేశంలో జనాభా లెక్కల సేకరణ ప్రారంభించిన వైశ్రాయి ఎవరు? **- మేయో**
- ❖ రిప్పన్ కాలంలో ప్రవేశపెట్టిన ఇల్బర్ట్ బిల్లు దేనికి సంబంధించినది? **- బ్రిటిష్, భారత న్యాయమూర్తులకు సమాన అధికారాలు**

బంగారు మాట

గుణ గణాలన్నీ తయారు ఉండవు,
అంచెలంచెలుగా వీటిని నిర్మించుకోవాల్సి ఉంటుంది.

- ఎడార్రైఆల్

- సేకరణ: వడ్లమూడి పుష్పలత, పెద్ద ఉప్పరపల్లె

ఆడుకో సుడోకు-185

నిబంధనలు: ప్రతి వరుసలో 1 నుంచి 9 అంకెలు అడ్డంగా, నిలువుగా నింపాలి. ఒక వరుసలో ఒక అంకెను ఒకసారి మాత్రమే ఉపయోగించాలి.
ప్రతి చదరంలోను 1 నుంచి 9 అంకెలు రావాలి.

3	7						9	
		4		8	9			
1					5			3
				1		4	2	
7			2		8			5
	9	6		3				
6			7					1
			9	2		3		
	3						7	6

పజిల్ - 184 పరిష్కారం


3	1	7	4	6	9	2	8	5
9	4	8	5	3	2	7	1	6
6	2	5	7	8	1	9	4	3
5	6	3	2	1	7	8	9	4
8	7	4	3	9	5	1	6	2
2	9	1	6	4	8	3	5	7
1	5	2	8	7	4	6	3	9
7	3	9	1	5	6	4	2	8
4	8	6	9	2	3	5	7	1

పదనిసలు

1. భారతదేశంలో బ్రిటిష్ సామ్రాజ్య స్థాపకుడిగా పేరు పొందినది ....
2. 1773 రెగ్యులేటింగ్ చట్టం ప్రకారం మొదటి బెంగాల్ గవర్నర్ జనరల్ ....
3. పన్నుల వసూళ్లకు వారన్ హేస్టింగ్స్ ఏర్పాటు చేసిన పదవి ....
4. వారన్ హేస్టింగ్స్ పాలన సంస్కరణలకు సంబంధించిన వాస్తవం ....
5. సివిల్ సర్వీసులకు పితామహుడిగా గవర్నర్ జనరల్‌ను పేర్కొంటారు ....

జవాబులు:1. రాబర్ట్‌క్లైవ్
2. వారన్ హేస్టింగ్స్ 3. కలెక్టర్
4. బెంగాల్‌లో ద్వంద్వ ప్రభుత్వం రద్దు, కలకత్తాలో సుప్రీంకోర్టు ఏర్పాటు, హిందూ, ముస్లింలకు వేర్వేరుగా సివిల్ కోడ్
5. కారన్‌వాలీస్

రంగులు వేస్తారా?



తరిగిపోనిది అక్షర జ్ఞానం!


తెలుసుకో!


కరిగిపోనిది, తరిగిపోనిదీ, దోచుకోలేనిది ఏదంటే టక్కున గుర్తొచ్చేది అక్షర జ్ఞానం. ఎంతటి ఆయుధమైనా కూడా దీనికి సాటిరాదు. వ్యక్తి నుండి వ్యవస్థ దాకా ఏదో ఒక దశలో మార్పు తెచ్చేది అక్షరమే. టివీలు రాకముందు ప్రతి ఒక్కరికీ ఏదో ఒక సమయంలో పుస్తకాలు చదివే తీరికుండేది. ఈ ఇడియట్ బాక్సు వచ్చాక, అందునా జీడిపాకం సీరియళ్లు చూసే వారికి పుస్తకం తిరగేసే సమయమే దొరకడం లేదు. అయినప్పటికీ పుస్తక పఠనం ఇష్టపడే వారి సంఖ్య కూడా పెద్దగా తగ్గలేదనేది వాస్తవం. బుక్ ఫెయిర్లను చూస్తే ఆ మాట నిజమని ఒప్పుకోక తప్పదు. మంచి పుస్తకాన్ని మించిన స్నేహితుడు లేడనేది నానుడి.

వాస్తవం కూడా అదే మనసు బాలేనప్పుడు ఒక మంచి పుస్తకాన్ని చదివితే కలిగే ఆనందం మాటల్లో చెప్పలేం. మానసికానందంతో పాటు విజ్ఞానాన్నీ అందిస్తుంది. ఏదైనా విషయాన్ని గురించి తెలుసుకోవాలంటే పుస్తకాన్ని మించిన సాధనం లేదు. పుస్తక పఠనంతో వచ్చే విజ్ఞానం సమాజంలో గౌరవ మర్యాదల్ని పెంచుతుంది. ఆలోచనా పరిధి విస్తరిస్తుంది. ఒత్తిడి నుంచి తప్పించుకోవాలన్నా పుస్తకాన్ని మించిన మందు లేదు.




దారి చూపుతారా?






తేడాలు గుర్తించండి!



సమాధానాలు

కీళ్ల పటుత్వానికి వ్యాయామం



శ్రమ ఆదాయపు వనరు మాత్రమే కాదు, ఆరోగ్యానికి గొప్ప ఔషధం కూడా. శ్రమ లేకుండా ఉండడమే సుఖపడిపోవడం అనుకుంటే, శరీరంలోని వివిధ అవయవాలు రోగగ్రస్థం కావడం ఖాయం. కాకపోతే, శరీర శ్రమలో ఎక్కువ భారం పడేది కీళ్లపైనే కాబట్టి, శ్రమ ఒక పరిమితికి లోబడే ఉండాలి. కండరాలను, కీళ్లను, ఎముకలను ఎక్కువగా వాడినా, వాడాల్సిన దానికన్నా తక్కువగా ఆడినా, అసలు వాడకపోయినా కీళ్లు నష్టపోతాయి. శరీరానికి అధిక శ్రమకు లోను చేసే వారు తక్కువే గానీ, తక్కువ శ్రమ చేసేవారు అసలే శ్రమచేయని వారే ఈ రోజుల్లో ఎక్కువ. వంద గజాల దూరం వెళ్లాలన్నా వాహనాన్నే ఆశ్రయించే స్థితి ఇప్పుడుంది. దీని వల్ల ముందు కండరాలు, ఆ తర్వాత కీళ్లు బలహీనమవుతాయి. కీళ్లు బలంగా ఉండాలంటే, కండరాలు, లిగమెంట్లు, టెండాన్లు బలంగా ఉండాలి. వాటికి మాధ్యమికంగా శ్రమ కావాలి. ప్రకృతి ధర్మాన్నీ, శరీర ధర్మాన్ని అనుసరించి ఆ శ్రమనూ, లేదా వ్యాయామాల్ని కొనసాగించడం ఎంతో శ్రేయస్కరం. శరీర అవయవాలు ఆరోగ్యంగా ఉండాలంటే రక్తం ఆరోగ్యంగా ఉండాలి. రక్తం ఆరోగ్యంగా ఉండడం అంటే, అందులో యాసిడ్ , బేస్ సమతుల్యంగా ఉండాలి. క్షారతత్వంలో ఉన్నంత కాలం శరర అవయవాలన్నీ ఆరోగ్యంగా ఉంటాయి. రక్తంలో ఆమ్లతత్వం పెరిగితే ఎముకలు, కీళ్లు అరుగుతాయి. కండరాలు బలహీనపడతాయి. మూత్రపిండాల్లో, పిత్తాశయంలో రాళ్లు తయారవుతాయి. ప్రస్తుతం మనం తీసుకుంటున్న ఆహార పదార్థాల్లో ఎక్కువగా ఆమ్లాన్ని ఉత్పత్తి చేసేవే ఉంటున్నాయి. పాలు, పంచదార, పాలిష్ బియ్యం, పాలతో చేసిన స్వీట్లు, ఐస్‌క్రీంలు, మైదాపిండి, ఉప్పు వంటి ఆహార పదార్థాలన్నీ ఆమ్లాన్ని పెంచేవే. మాంసాహారం జీర్ణమయ్యాక కొన్ని రకాల అమినో యాసిడ్స్‌గా విడగొట్టబడుతుంది. అందులోంచి యూరియా, యూరిక్ ఆసిడ్ విడుదల అవుతుంది. యూరిక్ యాసిడ్ పెరిగితే గౌట్ అనే కీళ్ల వ్యాధి వస్తుంది. పిల్లలు అతిగా తింటున్న చాక్లెట్లు, బిస్కట్లు, ఐస్‌క్రీంలు, పిజ్జాలు, కూల్‌డ్రింక్స్, జాం, సాస్ ఇవి కూడా యాసిడ్స్‌ను పెంచేవే. కీళ్ల గట్టితనం వాటిని అంటిపెట్టుకుని ఉన్న కండరాలపైనే ఎక్కువగా ఆధారపడి ఉంటుంది. అందుకే కండరాల పటుత్వం కోసం రోజూ ఒక గంటపాటు వ్యాయామం చేయడం అవసరం. కీళ్ల నొప్పులు ఉన్న వారికి ఇతర వ్యాయామాల కన్నా యోగాసనాలు ఎక్కువ మేలు చేస్తాయి. కీళ్లనొప్పులు మొదలైన తొలి దశలోనే ప్రకృతి చికిత్స విధానాలను అనుసరిస్తే ఆ సమస్యలు అక్కడితోనే సమసిపోతాయి. అవేమీ లేకుండా కేవలం మందులకే పరిమితమైతే సమస్య నానాటికీ విషమించిపోతుంది. మౌలికంగా, కీళ్లు దెబ్బ తినడానికి అస్తవ్యస్తమైన మన జీవనశైలే అసలు కారణం. అందువల్ల జీవన శైలిని మార్చుకోకుండా, ఎన్ని మందులు వాడినా ఏ ప్రయోజనమూ ఉండదు. ఏ కారణంగా ఈ సమస్య తలెత్తిందో అర్థం చేసుకుని ఆ కారణమైన వాటికి దూరంగా ఉండాలి. ఆ తర్వాత చికిత్సలు తీసుకోవాలి. అయితే, ప్రకృతిలోంచి వచ్చిన మనిషికి ప్రకృతి చికిత్సలు అపారమైన మేలు చేస్తాయి. ప్రకృతి వైద్యంలో గాలి ద్వారా, నీటి ద్వారా, మలినాలను బయటికి పంపే మరెన్నో చికిత్సల ద్వారా రోగిని ఆరోగ్యవంతమైన పూర్వ స్థితికి తీసుకు వచ్చే ప్రయత్నం జరుగుతుంది. ముఖ్యంగా శరీర కణజాలంలోని మలినాలను బయటికి పంపించే ప్రక్రియ ప్రధానంగా ఉంటుంది. అందులో భాగంగా మూడు దశల్లో చికిత్సలు ఉంటాయి. కణంలో పేరుకున్న మలినాలను బయటికి పంపే చికిత్సా విధానం. కణాన్ని ఆరోగ్యంతంగా తయారు చేసే విధానం. కణానికి తిరిగి శక్తిని అందించే విధానం. ఈ చికిత్సల ద్వారా కీళ్లనొప్పుల నుంచి విముక్తిని పొంది, ఆరోగ్యవంతమైన జీవితాన్ని గడిపే అవకాశాలు మెండుగా ఉంటాయి.

చరిత్ర తిరగరాసేలా 'ఇంటెలిజెంట్'

సుప్రీమ్ హీరో సాయిధరమ్‌తేజ్ హీరోగా లావణ్య త్రిపాఠి హీరోయిన్‌గా సెన్సేషనల్ డైరెక్టర్ వివి వినాయక్ దర్శకత్వంలో సికె ఎంటర్‌టైన్‌మెంట్స్ ప్రై.లి. అధినేత సి.కళ్యాణ్ నిర్మించిన చిత్రం ఇంటిలిజెంట్.. యధార్ధ పవర్‌స్టార్ పవన్‌కల్యాణ్‌గారు,. సహజనటుడు నాగబాబుగారు తనకుగురువులని వారు లేకుండా ఈ స్టేజిపై నేను లేను అని అన్నారు.. దర్శకుడు వివి వినాయక్ మాట్లాడుతూ మెగా ఫ్యామిలీ అభిమానులకు సినిమాలో మేం రీమేక్ చేశామన్నారు. ఈ సాంగ్ ఫ్యాన్స్‌కు పండుగే అవుతుందన్నారు.. ఫిబ్రవరి 9న ఒక పండుగ ఉంటే, ఫిబ్రవరి 10 వరుణ్ నటించిన తొలిప్రేమ మరో పండుగ అవుతుందన్నారు.. తేజు



సంఘలనల ఆధారంగా రూపొందిన చిత్రం ఇది.. అన్ని కార్యక్రమాలు పూర్తిచేసుకుని ఫిబ్రవరి 9న ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుంది..ఈ సందర్భగా రాజమండ్రిలోచిత్రం ప్రీరిలీజ్ వేడుకను నిర్వహించారు.. హీరో సాయిదరమ్‌తేజ్ మాట్లాడుతూ, అత్తకి యముడు అమ్మాయికి మొగుడు సినిమా వంద రోజుల వేడుక తర్వాత ఆ రేంజ్‌లో గ్రాండ్‌గా జరుగుతున్న వేడుక ఇంటిలిజెంట్ . అన్నారు. మెగాస్టార్ చిరంజీవిగారు,. థ్యాంక్స్ అనిఅన్నారు.. తేజుతో చమక్ చమక్ సాంగ్ చేసేటపుడు నాకు చిరంజీవిగారే గుర్తుకు వచ్చారన్నారు.. అలాగే రెండు మూడు సన్నివేశాలు పవన్ కల్యాణ్‌లా తేజు కన్పించేలా షూట్ చేశానని అన్నారు..

నిర్మాత సి.కల్యాణ్ మాట్లాడుతూ, త్రివిక్రమరావుగారి నిర్మాణంలోఇళయరాజా సంగీతంలోసీతారామ శాస్త్రి రచించిన చమక్ చమక్ సాంగ్ ఎంత పెద్ద హిట్లో మనకు తెలిసిందే అన్నారు. .ఇపుడు ఇంటిలిజెంట్ ఎంతో సిన్సియర్‌గా ఈసినిమా కోసం పనిచేశారన్నారు.. ఫిబ్రవరి 9న ఈచిత్రం చరిత్ర తిరగరాస్తుందన్నారు.. ఎంపి మురళీ మోహన్,లావణ్య త్రిపాఠి తదితరులు మాట్లాడారు.

నా పేరు సూర్య..చిత్రంలో అల్లు అర్జున్, అనుఇమ్మాన్యుయేల్



రిలీజ్‌కు నితిన్ మూవీ రెడీ




నితిన్, మేఘా ఆకాష్ జంటగా శ్రేష్ఠ మూవీస్, పవన్ కల్యాణ్ క్రియేటివ్ వర్క్స్ సంయుక్తంగా నిర్మిస్తున్న చిత్రం ఒక్కపాట మినహా పూర్తయింది..మాటల మాంత్రికుడు , దర్శకుడు త్రివిక్రమ్ ఈచిత్రానికి కథను అందిస్తుండగా, శ్రీమతి నిఖితా రెడ్డి సమర్పణలో ప్రముఖ నిర్మాత ఎన్ .సుధాకర్‌రెడ్డి ఈచిత్రాన్ని కృష్ణచైతన్య దర్శకత్వంలో నిర్మిస్తున్నారు.. హైదరాబాద్, ఊటీ,, అమెరికాలోఇప్పటి వరకు షూటింగ్ జరుపుకుందీ ఈచిత్రం.. ఈ సందర్భంగా నిర్మాత సుధాకర్‌రెడ్డి మాట్లాడుతూ, ఈనెల 12న చిత్రం ఫస్ట్‌లుక్ మోష్ పోస్టర్ విడుదల చేయనున్నామని తెలిపారు.. అలాగే చిత్రం టీజర్‌ను ప్రేమికుల రోజు అయిన ఈనెల14న , చిత్రంను ఏప్రిల్5న విడుదల చేయనున్నట్టు తెలిపారు.

చిత్ర దర్శకుడు కృష్ణచైతన్య మాట్లాడుతూ,ప్రేమతో కూడిన కుటుంబ కథాచిత్రం అన్నారు. చాలాసరదాగా సాగుతుందని అన్నారు. కాగా ప్రస్తుతం ఈచిత్రం పోస్ట్‌ప్రొడక్షన్ వర్క్‌జరుపుకుంటోంది.



మే నుంచి మల్టీస్టారర్

అనిల్ రావిపూడి దర్శకత్వంలో దిల్‌రాజు నిర్మించబోతున్న మల్టీస్టారర్ సినిమా మేలో మొదలు కానుంది. వెంకటేష్ నటించనున్న ఈసినిమాలోమరో హీరోను ఒప్పించే పనిలోపడ్డాడు.. దర్శకుడు అనిల్‌రావిపూడి మొదటి సెకండ్ హీరోగా వరుణ్‌తేజ్ నటిస్తున్నట్టు వార్తలు వచ్చిన సంగతి తెలిసిందే.. కానీ వరుణ్ ఆ సినిమా చేయల్లేదని సమాచారం.. సినిమా స్రిప్టు వర్క్ దశలో ఉంది.. త్వరలో నటీనటుల ఎంపిక జరగనుంది.. ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కబోతున్న ఈసినిమాల ాకామెడీ మేజాత్ హైలెట్‌గా ఉండబోతుందని సమాచారం.. ఈనెలనుండి వెంకటేష్ తేజ సినిమా ప్రారంభం కానుంది.. ఈసినిమా తర్వాత అనిల్ రావిపూడి సినిమా ఉండబోతోంది.. ఈసినిమాతో పాటు త్రివిక్రమ్ దర్శకత్వంలో మరో సినిమా చేయబోతున్నారు ఈ సీనియర్ హీరో.



'స్టార్ హీరో' దర్శకత్వంలో



తమిళస్టార్ హీరో ధనుష్ ఒకవైపు హీరోగా మరోవైపు దర్శకుడిగా రాణిస్తున్న సంగతి తెలిసిందే.. ఇప్పటికే పా పాండి అనేసినిమా దర్శకుడిగా తననితాను నిరూపించుకున్న ధనుష్ ఇపుడు మరో సినిమాను డైరెక్టు చేయనున్నారు.. ప్రముఖ నిర్మాణ సంస్థ శ్రీ తేనండాల్ ఫిలిమ్స్ ఈ సినిమాను నిర్మించనుంది. తాజాగా ఈచిత్రంలో తెలుగు సీనియర్ స్టార్ హీరో అక్కినేని నాగార్జున నటిస్తున్నారనే సమాచారం తమిళ సినీ వర్గాల్లో హడావుడి చేస్తోంది.. ఈచిత్రం తమిళ, తెలుగు భాషల్లో రూపొందుతుందని, ఇందులో ధనుష్ ప్రధాన హీరోగా నటిస్తారని కూడ అంటున్నారు.. అయితే పూర్తి అధికారిక సమాచారం కోసం మరికొద్దిరోజులు వేచిచూడాల్సి ందే.

అల్లరి నరేష్ హీరోయిన్‌గా...

అల్లరి నరేష్ , భీమనేనిశ్రీనివాస్ కాంబినేషన్‌లో రెండోసినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతోంది.. శ్రీ వసంత్ సంగీతం అందిస్తున్న ఈసినిమాలో చిత్ర శుక్ల హీరోయిన్‌గా ఖారారైంది.. రంగుల రాట్నం సినిమాలో నటించిన ఈ హీరోయిన్ తర్వాత సినిమా ఇదే కావటం విశేషం,.. కమెడీ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కుతున్న ఈసినిమాలో సునీల్, నరేష్ ఫ్రెండ్స్‌గా కన్పించబోతున్నారు. వరుస విజయాల తర్వాత అల్లరి నరేష్ మంచి స్క్రిప్టు సెలక్ట్ చేసుకుని చేస్తున్న సినిమా ఇది.. తెలుగులో ఉండే ప్రముఖ హాస్యనటీనటులందరూ ఈసినిమాలో ప్రేక్షకులను అలరించ బోతున్నారు..హిట్ కాంబినేషన్‌లో వస్తున్న సినిమా కావటంతో ఈ మూవీపై పాజిటివ్ బజ్ ఏర్పడింది..ఈసినిమాతో పాటు అల్లరి నరేష్ ఎకె ఎంటర్‌టైన్‌మెంట్స్‌లో ఒక సినిమా చేయబోతున్నారు.. అలాగే మహేష్‌బాబు, వంశీ పైడిపల్లి కాంబినేషన్‌లో వస్తున్న సినిమాలో ఈ హీరో ముఖ్యపాత్రలో కన్పించబోతున్నారు.





ఇది నా లవ్‌స్టోరీ

లవర్‌బోయ్ తరుణ్ హీరోగా నటించిన లేటెస్ట్ మూవీ ఇది నా లవ్‌స్టోరీ ..కోలీవుడ్ క్రేజీ హీరోయిన్ ఒనియా తొలిసారి టాలీవుడ్ హీరోయిన్‌గా ఈచిత్రంతో పరిచయం అవుతోంది.. రమేష్ గోపి దర్శకుడు.. అభిరామ్ సమర్పణలో రామ్ ఎంటర్‌టైనర్స్ పతాకంపై ఎన్‌వి ప్రకాష్ ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు. ప్రేమికుల దినోత్సవం కానుంగా ఫిబ్రవరి 14న ఈసినిమా ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.. ఇప్పటికే ట్రైలర , సాంగ్ టీజర్‌తో సోషల్ మీడియా ట్రెండింగ్‌లో ఇది నా లవ్‌స్టోరీ నిలిచింది.. ఇటీవలే సెన్సార్ పూర్తిచేసుకున్న ఈచిత్రానికి యుబైఎ సర్టిఫకెట్ లభించింది.. చాలా రోజుల తర్వా పూర్తి లవ్ ఫీల్‌ని కల్గించే విధంగా ఈచిత్రం ఉందని సెన్సార్ సభ్యులు యూనిట్‌నుఅభినందించారు. కార్యక్రమంలో తరుణ్, దర్శకుడు రమేష్ గోపి, నిర్మాత ఎన్‌వి ప్రకాష్ తదితరులు మాట్లాడారు.. 2018లోది బెస్ట్ మూవీస్‌లో ఈచిత్రం ఒకటిగా నిలుస్తుందని ఫిబ్రవరి14న గ్రాండ్ రిలీజ్‌కు సన్నాహాలు చేస్తున్నామన్నారు.

సినిమా కోసం అడవుల్లో



భాషతో సంబంధం లేకుండా విభిన్నమైన కథలతో సినిమా చేస్తూ అన్ని పరిశ్రమల్లో మంచి గుర్తింపు తెచ్చుకున్న నటుడు రానా..ప్రస్తుతం హాతి మేరే సాతి అనేసినిమా కోసం సిద్ధమవుతున్నారు.. ఫిబ్రవరి మధ్య థాయిలాండ్‌లో సూటింగ్ మొదలు ఎట్టుకోనున్న ఈ చిత్రం కోసం ఇప్పటి నుండే హోంవర్క్ మొదల పెట్టారాయన. అందులో భాగంగా సినిమాలో తనతో పాటు నటించనున్న 15 ఏనుగులను మచ్చిక చేసుకోవాలని అనుకుంటున్నారు.. అందుకోసం ఒక 15 నుంచి 20 రోజుల పాటు వాటితో పాటే అడవుల్లో గడపాలని నిర్ణయించుకున్నారాయన.. ఇలా చేయటం వలన షూటింగ్ నాటికి ఏనుగులకు, తనకు మధ్య సయోధ్య కుదురుతుందని అపుడు సినిమా బాగా వస్తుందని రానా మీడియాతో తెలిపారు.

ఇలాంటి స్పెషల్‌తో జర్నీ ఆనందం



టాలీవుడ్ పెద్దసినిమాల హంగామాకు బ్రేక్ పడింది.. లో,. మీడియం బడ్జెట్ సినిమాలే వస్తున్నాయి.. పరీక్షల సీజన్ కూడ వచ్చేస్తుం డటం తో మరికొన్ని వారాల పాటు ఇదే తీరు కొనసాగటం ఖాయం అంటున్నారు. తెలుగుల రిలీజ్‌కానున్న మరుసటి భారీ చిత్రం రంగస్థలం. రామ్‌చరణ్ నటించిన ఈచిత్రం మార్చి30 విడు దల చేస్తామని టీం ప్రకటించిందికూడ. అయితే షూటింగ్‌లో గ్యాప్ రావటం పట్ల సినిమా ఎపుడు వస్తుందా అని అభిమానులు సందేహాలు వ్యక్తం చేస్తున్నారు.. వీటన్నిటికి ఇపుడు హీరోయిన్ సమంత చెక్ పెట్టింది.. అభిమానులకు గుడ్‌న్యూస్ విన్పించేసింది.. రంగస్థలం చిత్రానికి తన వంతు షూటింగ్ పూర్తయిపోయినట్టు చెప్పేసింది.. అంతేకాదు ఇలాంటి స్పెషల్‌తో జర్నీ చేసినందుకు బోలెడంత ఆనందంగా ఉందంటూపేర్కొంది..

ఆరుశాతం వద్దనే ఆర్‌బిఐ రెపోరేట్లు

ఆర్థికవేత్తల అంచనాలు



ముంబయి,ఫిబ్రవరి 5: రిజర్వుబ్యాంకు ఏడవ తేదీ నిర్వహించనున్న సమీక్షాసమావేశంలో రెపోరేట్ల జోలికి వెళ్లకపోవచ్చుని స్పష్టం అయింది. సుమారు 15 మంది ఆర్థికవేత్తల్లో 14 మంది వరకూ రిజర్వుబ్యాంకు రెపోరేట్లను ఆరుశాతం వద్దనే కొనసాగిస్తుందని, ఒక్కరుమాత్రమే 25 బేసిస్ పాయింట్లు పెంచే అవకాశం ఉందనివెల్లడించారు. ద్రవ్యోల్బణం ఆర్‌బిఐ అంచనాలకు మించి పెరుగుతున్నందున వడ్డీరేట్ల జోలికి వెళ్లకపోవచ్చుని అంచనా ఉంది. ఆర్‌బిఐ వడ్డీరేట్లపై ఎంపిసి నిర్ణయానుసారి నిఘా కళ్లతోనే ఉంటుందని, ద్రవ్యోల్బణం కారణంగా వచ్చే చిక్కులను ఎంపిసి ప్రస్తావిస్తుందని అంచనా. ముడిచమురుధరలు, కనీస మద్దతుధరలు పెరగడం వంటివి ఉంటాయని స్టాండర్డ్ ఛార్టర్డ్ బ్యాంకు ఆర్థికవేత్త అనుభూతి సహాయ్ వ్లెడించారు. ఎంపిసి పరంగా చూస్తే కొంత స్పష్టతకోసం వేచి ఉన్నదని ఆర్థికరికవరీ కూడా మందగమనంతో ఉందని పేర్కొన్నారు. బడ్జెట్‌ప్రసంగంలో అరున్‌జైట్లీ మాట్లాడుతూ ఎంఎస్‌పి 50శాతంకుపైగా ఉంటుందని, రబీ పంటల్లో ఉత్పత్తివ్యయం పెరిగిందని, అలాగే ఖరీఫ్ పంటలకు సైతం పెరిగిందని అన్నారు. ఎక్కువశాతం ఆర్థికవేత్తలు ఎంఎస్‌పి ప్రకటనలు ద్రవ్యోల్బణాన్ని పెంచుతాయన్నారు. ఆహార ఉత్పత్తులధరలపై ఈ ప్రభావాన్ని ముందుగా మదింపు చేయాల్సిన అవసరం ఉందన్నారు. సరఫరా వైపు చూస్తే వ్యవసాయ ఆర్థికవ్యవస్థ ఎంఎస్‌పి ధరల్లో స్వల్పంగాపెరుగుదల వంటివి రానున్న కాలంలో ద్రవ్యోల్బణ నియంత్రణకు కీలకం అవుతాయని ఇండస్ ఇండ్ బ్యాంక్ గౌరవ్ కపూర్ వ్లెడించారు. ఉత్పత్తివ్యయంపై ఒత్తిళ్లు ఆహార ఉత్పత్తులధరలపై ప్రభావం చూపిస్తాయని అన్నారు. వ్యవసాయ రంగంలో కొంత రైతులకు ఊరటనిచ్చినా ఉత్పత్తుల ధరలు మాత్రం పెరుగుతాయని, దీనివల్ల ఆహార ద్రవ్యోల్బణం పెరుగుదలకు దోహదంచేస్తుందని అన్నారు. కనీస మద్దతుధర ప్రకటన రాగానే ద్రవ్యోల్బణం వినియోగరంగ ధరలసూచి ఆధారితంగా చూస్తే నాలుగుశాతానికి పైబడింది. ఆర్‌బిఐ మధ్యకాలిక లక్ష్యంగా నాలుగుశాతం నిర్ణయించిన సంగతి తెలిసిందే. కేంద్ర అర్థగణాంకశాఖ అందించిన వివరాలను చూస్తే డిసెంబరులో 5.21శాతానికి పెరిగింది. గడచిన 17 నెలల్లో గరిష్టస్థాయిని నమోదుచేసింది. నవంబరులో 4.88శాతం, గత ఏడాది ఇదేనెలలో 3.41శాతం నమోదయింది. తక్కువబేస్ గణాంకాల ప్రభావమే పెరుగుదలకు కీలకమని అంచనావేసారు. ఆర్‌బిఐ రిటైల్‌ద్రవ్యోల్బణం వచ్చే ఆరునెలల్లో 4.3 నుంచి 4.7శాతంగా ఉంటుందని అంచనావేసింది. డిసెంబరునెలలో నిర్వహించిన వడ్డీరేట్ల సమీక్షలో అనేక అంశాలను ఆర్‌బిఐ పరిగణనలోకి తీసుకుంది. సమీపభవిష్యత్తులో ద్రవ్యోల్బణం పెరుగుతుందని ఊహించింది. ఆహారద్రవ్యోల్బణం, ముడిచమురు ధరలు మరింత పెరుగుతాయని ముందుగానే హెచ్చరించింది. ఇక ఉత్పత్తి వ్యయాలు, రైతు రుణమాఫీలు కూడా కొంత ప్రతిఘాతం కలిగిస్తాయి. ఇక పెట్రోలియం ఉత్పత్తులపై ఎక్సైజ్‌సుంకం తగ్గింపు కొంత ప్రభుత్వ రాబడుల్లో ప్రభావంచూపిస్తుంది. అంతేకాకుండా జిఎస్‌టి ఉత్పత్తుల్లో కొన్నింటిపై పన్నురేట్ల తగ్గించడం కూడా ఆర్థికలోటు పై ప్రభావం చూపిస్తుందని అంచనా. ఆర్థికపునరేకీకరణ రోడ్‌మ్యాప్‌పరంగాచూస్తే ప్రభుత్వం ఆర్థికలోటును 2018, 2019 సంవత్సరాలకుసైతం పెంచింది. 3.3శాతం, 3.5శాతంగా అంచనావేసింది. రాబో బ్యాంకు సీనియర్ ఆర్థికవేత్త హుగో ఎర్కెన్ మాట్లాడుతూ 2018 ఏప్రిల్-జూన్‌త్రైమాసికంలో మాత్రమే వడ్డీరేట్ల పెంపు ఉండవచ్చుని వెల్లడించారు. విభిన్న రంగాలపై పెరిగిన ద్రవ్యోల్బణ ప్రభావం వడ్డీరేట్లను పెంచకపోవచ్చుని అంచనావేసారు. బైటప్రాంతాల నుంచి కూడా సమస్యలు ఎక్కువ ఉన్నాయని, దేశీయంగా కూడా కొంత సమస్య ఉత్పన్నం అవుతుందని అంచనావేసారు. దేశీయ వినియోగం, పిఎంఐ సూచి, నిర్మాణరంగ కార్యకలాపాలు, రుణాల్లో వృద్ధి కూడా కొంత రికవరీ వంటివి ఉండవచ్చుని అంచనావేసింది. కొంతమంది ఆర్థికవేత్తలు ఆర్‌బిఐ తన వృద్ధి అంచనాలనుసైతం మందగమనంగా ఉంటాయని అంచనా. నోమురా ముఖ్య ఆర్థికవేత్త సోనాల్‌వర్మ మాట్లాడుతూ ఆర్‌బిఐ తన 2018 జివిఎ అంచనాలను 6.7 శాతం నుంచి 6.5శాతంగా నిర్ణయించిందని, అంటే ద్రవ్యోల్బణానికి ఆస్కారం పెరుగుతున్నదని అంచనావేసింది. వీటికితోడు స్టాక్ మార్కెట్లపరంగా కూడా భారీఎత్తున దిగజారాయి. ఇన్వెస్టర్లు ఎల్‌టిసిజిపై కినుక వహించి పెట్టుబడులు మొత్తం వెనక్కి తీసుకోవడంతో ఒక్కరోజే 15.21 లక్షల కోట్ల సంపద ఆవిరిఅయింది. ఆర్థికవనరుల పరంగా స్టాక్‌మార్కెట్లే కీలకం అవుతాయి. వీటికితోడు భౌగోళిక పరి స్థితులు, ప్రపంచ మార్కెట్ల తీరుతెన్నులు కూడా దేశఆర్థికవ్యవస్థకు ముఖ్యప్రామాణికంగా నిలవడంతోఉత్పత్తిరంగం, సేవల రంగం, పారిశ్రామికరంగాలతో పాటు వ్యవసాయరంగ తీరుతెన్నులను రిజర్వుబ్యాంకు మానిటరీ పాలసీ కమిటీ పరిగణనలోకి తీసుకుని వడ్డీ రేట్ల జోలికి వెళ్లకపోవచ్చని ఆర్థికవేత్తలు అంచనాలు వేస్తున్నారు.

లాభాలు / నష్టాలు

రూ.లలో రూ.లలో

కంపెనీ పేరు	ప్రస్తుత ధర రూ.లలో	మార్పు శాతం
డిఎల్‌ఎఫ్	228.00	2.17
ఇన్‌ఫ్రాటెల్	350.60	2.04
టెక్‌మహీంద్రా	629.20	1.99
జెఅండ్‌కెబ్యాంకు	70.75	1.95
గ్లాస్కో	2485.00	1.88
జిందాల్‌స్టీల్	259.65	3.78
క్రిసిల్	1969.00	1.52
భెల్	94.70	1.50
కోరమండల్	556.20	1.49
ఐటిసి	279.25	1.43
బయోకాన్	605.35	1.36

మార్కెట్ నష్టాలు (బిఎస్‌ఇ)

టైటాన్	803.50	-2.27
ఎల్‌అండ్‌టి	1362.75	-3.65
బజాజ్‌ఆటో	3174.00	-2.12
బ్రిటానియా	4631.50	-2.11
ప్రెస్టీజ్	302.05	-3.36
హాత్‌వే	36.00	-2.04
ఎసిసి	1643.85	-1.93
ఒఎన్‌జిసి	188.85	-1.87
ఎస్‌బ్యాంకు	344.10	-1.69
ఎంఎంటిసి	54.60	-2.50
గ్రాసిమ్	1102.00	-2.51

వెన్‌కాబ్ ధరలు

Mobile No. 9849219870

(రూ. కిలోకు) (Rs. Per Kg)

ఫామ్‌గేట్	(Farmgate)	70
డ్రెస్స్‌డ్	(Dressed)	92
విత్ స్కిన్	(with skin)	133
స్కిన్‌లెస్	(Skinless)	152

గుడ్ల ధరలు

Ph:040-23234068

నెక్ రేట్లు (6 - 2 - 2018) NECC RATES

వందకు, రూ.లలో	Rs.per	100 eggs
హైదరాబాద్	402	Hyderabad
(రిటైల్ ధర రూ.4.60		(Retail Price Rs.4.60)
విజయవాడ	412	Vijayawada
గోదావరి	412	Godavari
విశాఖపట్నం	412	Visakha
వరంగల్	404	Warangal
చిత్తూరు	398	Chittoor
చెన్నై	405	Chennai
ముంబయి	447	Mumbai
న్యూఢిల్లీ	425	New Delhi
కోల్‌కతా	464	Kolkata
బెంగళూరు	408	Bangalore
నమక్కల్	390	Namakkal

బులియన్ ధరలు

	5 న ముగింపు	క్రితం ముగింపు
ఢిల్లీ		
24 క్యారెట్లు (10గ్రా)99.9	30910	30860
22 క్యారెట్లు (10గ్రా)99.5	29030	28980
వెండి .999 (కేజీ)	42476	42459
ముంబయి		
24 క్యారెట్లు (10గ్రా)99.9	30890	30830
22 క్యారెట్లు (10గ్రా)99.5	29010	28950
వెండి .999 (కేజీ)	42465	42452
చెన్నయ్		
24 క్యారెట్లు10(గ్రా)	30930	30880
22 క్యారెట్లు	29050	28900
వెండి బార్ (కేజీ)	42477	42466
హైదరాబాద్		
24 క్యారెట్లు (10గ్రా)	30940	30840
22 క్యారెట్లు (10గ్రా)	29060	28960
వెండి (కేజీ)	42490	42470
విజయవాడ		
24 క్యారెట్లు (10గ్రా)99.9	30930	30880
22 క్యారెట్లు (10గ్రా)99.5	29050	28900
వెండి .999 (కేజీ)	42476	42459
విశాఖపట్నం		
24 క్యారెట్లు10(గ్రా)	30930	30880
22 క్యారెట్లు	29050	28900
వెండి బార్ (కేజీ)	42476	42459

మండుతున్న పెట్రోల్, డీజిల్ ధరలు!

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 5: పెట్రోల్, డీజిల్ ధరలు రికార్డుల మోత మోగిస్తూనే ఉన్నాయి. బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నుంచి గరిష్టస్థాయిల్లో ఈ ధరలు సోమవారం నమోదయ్యాయి. సోమవారం లీటరు పెట్రోల్ ధర 15పైసలు, లీటరు డీజిల్ ధర 7పైసలు పెరిగింది. దీంతో ముంబైలో మరోసారి రూ.80మార్కును పెట్రోల్ ధర అధిగమించి, రూ.81.17గా నమోదవుతోంది. డీజిల్ రూ.68.30గా ఉంది. ముంబైలో స్థానిక పన్ను, వ్యాట్‌రేట్లు అత్యధికంగా ఉండటంతో, అక్కడ ధరలు మోత మోగుతున్నాయి. ఇక ఢిల్లీలో 2014మార్చి నుంచి అత్యంత గరిష్టస్థాయిలోకి పెట్రోల్ ధర పెరిగింది. లీటరు పెట్రోల్ ధర ఢిల్లీలో రూ.73.31గా, డీజిల్ ధర రూ.64.14గా రికార్డయ్యాయి. డిసెంబరు మధ్య నుంచి లీటరు పెట్రోల్‌ధర కనీసం రూ.4, డీజిల్ ధర రూ.5.77 మేర పెరిగాయి. పెట్రోల్, డీజిల్ ధరలు భారీగా పెరుగుతుండటంతో, ఆర్థిక మంత్రి అరుణ్‌జైట్లీ బడ్జెట్‌లో వీటిపై రెండు రూపాయల ఎక్సైజ్ డ్యూటీ తగ్గించారు. కానీ స్థానిక పన్నుల్లో ఎలాంటి మార్పు లేకపోవడంతో, ధరలు పైకి ఎగుస్తూనే ఉన్నాయి. రెండు రూపాయల మేర ఎక్సైజ్ డ్యూటీని తగ్గించిన ప్రభుత్వం, కొత్తగా పెట్రోల్, డీజిల్‌పై లీటరుకు 8 రూపాయల రోడ్డు, మౌలిక



సదుపాయాల సెస్‌ను విధిస్తున్నట్లు తెలిపింది. మరోవైపు దేశీయంగా పెట్రోల్, డీజిల్ ధరల పెరుగుదలకు ప్రధాన కారణమైన అంతర్జాతీయ ఆయిల్ ధరలు ప్రస్తుతం తగ్గుతున్నాయి. కానీ దేశీయంగా మాత్రం ఆ ప్రభావం కనబడుటలేదు.

మార్కెట్లకు తప్పని నష్టాలు

ఆర్‌బిఐ సమీక్షపైనే ఇన్వెస్టర్ల గురి

ముంబయి,ఫిబ్రవరి 5: స్టాక్ మార్కెట్లు వారం ప్రారంభంలోనే నష్టాలపాలయ్యాయి. బిఎస్‌ఇ సెన్సెక్స్ నిఫ్టీ రెండూ కూడా నష్టాల్లోనే ముగిసాయి. సెన్సెక్స్ 309.50 పాయింట్లు నష్టపోయి 34,757.16 పాయింట్లవద్ద స్థిరపడితే నిఫ్టీ 50సూచి68.50పాయింట్లు క్షీణించి 10,692.55 పాయింట్లకు చేరింది. ఆసియా మార్కెట్లు, అమెరికా వాల్‌స్ట్రీట్ ధోరణులకు అనుగుణంగా భారత్ మార్కెట్లలో ట్రేడింగ్ జరిగింది. రిజర్వు బ్యాంకు వడ్డీరేట్లపై వచ్చేవారం మరింత నిఘా పెంచుతుందన్న అంచనాలు కూడా అమ్మకాలకు కీలకం అయ్యాయి. ప్రభుత్వం తన ఆర్థికలోటు లక్ష్యం 3.3శాతానికి పెంచడం రానున్న ఏడాది 3.5శాతానికి సైతం పెరుగుతుందన్న అంచనాలు ఇన్వెస్టర్లను కలవరానికి గురిచేసాయి. గ్రామీణప్రాంతాలు, హెల్త్‌కేర్‌రంగానికి ఎక్కువ ప్రాధాన్యతనిచ్చిన ప్రభుత్వం స్టాక్‌మార్కెట్ల ఇన్వెస్టర్లపై పదిశాతం ఎల్‌టిసిజి విధించడాన్ని జీర్ణించుకోలేకపోతున్నారు. ఇన్వెస్టర్లు ఆర్‌బిఐ ఈ నెల 7వ తేదీ నిర్వహించనున్న ద్వైమాసిక సమీక్షపై కూడా దృష్టిపెట్టారు. అంతకుముందు శుక్రవారం నిఫ్టీ, సెన్సెక్స్ రెండూ కూడా 15నెలల నాటి కనిష్టస్థాయిని నమోదుచేసాయి. రెండుశాతం చొప్పున నష్టపోయాయి. తాజాగా సోమవారం పరిస్థితులు కూడా అందుకు దగ్గరగానే ఉన్నాయి. ప్రపంచ కేంద్ర బ్యాంకులు తమతమ విధివిధానాలను మరింత కఠినతరం చేయనున్నట్లు అంచనాలు వెలువడ్డాయి. గతవారం చివరిరోజు అమెరికా ఉపాధి గణాంకాలను విడుదలచేసింది. ఎనిమిదిన్నరేళ్ల గరిష్ఠస్థాయికి గణాంకాలు చేరాయని అంచనా. అంతేకాకుండా ద్రవ్యోల్బణం పెరుగుతుందని అంచనా వేసింది. దీనివల్ల ఫెడ్‌రిజర్వు కొంతమేర వడ్డీరేట్లు పెంచుతుందన్న అంచనాలున్నాయి. అమెరికా బాండ్ల రాబ



డులు లేదా వడ్డీరేట్లు వంటివికూడా వేగంగా పెరిగాయి. ఫెడ్ పాలసీ ఆంక్షలు పెరుగు తాయన్న అంచనాలే ఇందుకు కీలకం. వర్ధమాన మార్కెట్లు ప్రత్యేకించి భారత్ వంటి వాటికి కమోడిటీ ధరలపరంగా ఒత్తిడి పెరుగుతుంది. శుక్రవారం డౌజోన్స్ 2.54శాతం, ఎస్‌అండ్‌పి 500 2.12 శాతం, నాస్‌డాక్ 1.96 శాతం చొప్పున దిగజారాయి. గడచిన 20నెలల్లో కనిష్టస్థాయిని డౌసూచి నమోదుచేసింది. ఆర్థిక మంత్రి అరుణ్‌జైట్లీ సోమవారం ప్రపంచ మార్కెట్ల ప్రతికూల ధోరణుల కారణంగా కొంత దిగజారినట్లు అభిప్రాయపడ్డారు. బడ్జెట్‌లేదా ఎల్‌టిసిజి వల్ల కాదని ప్రపంచ మార్కెట్ ధోరణులేనని జైట్లీ వెల్లడించారు. బిఎస్‌ఇ విభాగసూచీలు బ్యాంకింగ్‌మెటల్, ఇన్‌ఫ్రా, సేవలు, కేపిటల్ గూడ్స్ వంటివి అమ్మకాల ఒత్తిళ్లకు లోనయ్యాయి. టాప్ నష్టాలసంస్థల్లోనిఫ్టీ 50సూచీ పరంగా హెచ్‌డిఎఫ్‌సి, ఎల్‌అండ్‌టి, ఇండస్ ఇండ్‌బ్యాంకు, అదానిపోర్టులు, కోటక్ మహీంద్ర బ్యాంకు, ఒఎన్‌జిసి, ఇండియాబుల్స్ హౌసింగ్ ఫైనాన్స్ వంటివి 2.4శాతంచొప్పున దిగజారాయి. సోమవారం ఆసియా మార్కెట్లుసైతం ఏడాదికనిష్టస్థాయికి దిగజారాయి. ఆసియా పసిఫిక్‌షేర్లు జపాన్ బైట మార్కెట్లలో 1.9శాతంగా ఉన్నాయి. జపాన్‌నిక్కీ 2.3శాతం మునిగింది. ఆస్ట్రేలియా ప్రధాన సూచీ కూడా 1.3శాతం, చైనా బ్లూచిప్ కంపెనీలు 0.7శాతం దిగజారాయి. ఇక రానున్న ఆర్‌బిఐ సమీక్షపై కూడామార్కెట్లు స్పందిస్తున్నాయి. ఈనెల 7వ తేదీ ఆర్‌బిఐ సమీక్ష నిర్ణయాలపై ఇన్వెస్టర్లు క్కువ దృష్టిపెట్టారు. 18నెలల గరిష్టానికి డిసెంబరునెలలో పెరగడంతో ఆర్‌బిఐ అంచనాలు 4శాతానికిసైతం పెరిగాయి. ఆర్‌బిఐఇందుకు సంబంధించి రేట్లు పెంచకపోవచ్చని తేలింది. 2019 ఆర్థిక సంవత్సరంలో మరింత అంచనాలు పెరుగుతున్నాయని సీనియర్ ఆర్థికవేత్త కోటక్ సంస్థ నుంచి సువోదీప్ రక్షిత్ వెల్లడించారు. ఏంజెల్‌బ్రోకింగ్ ప్రతినిధి సమీత్ చవాన్ మాట్లాడుతూ మార్కెట్ ధోరణులు మరింత నీరసిస్తాయని ట్రేడర్లు రిస్క్ చేసేందుకు ముందుకు రాకపోవచ్చని అన్నారు.

నంబర్‌వన్‌గా దుబాయి ఎయిర్‌పోర్టు

దుబాయి, ఫిబ్రవరి 5: అంతర్జాతీయ ప్రయాణాల పరంగా ప్రపంచంలోనే అత్యంత రద్దీఅయిన విమానాశ్రయంగా దుబాయి ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టు మరోసారి నంబర్‌వన్‌గా నిలిచిందవి. 2017లో ఈ విమానాశ్రయంలో 88.2మిలియన్ల మంది ప్రయాణికులు తమ అంతర్జాతీయ ప్రయాణాలను సాగించారు. ఈ మేరకు ఎయిర్‌పోర్టు ఓ ప్రకటనలో తెలిపింది. ఈ జాబితాలోవరుసగా నాలుగేళ్లుగా దుబాయి ఎయిర్‌పోర్టు తొలిస్థానంలో నిలవడం విశేషం. తొలిసారిగా 2014లో లండన్ హీత్రో ఎయిర్‌పోర్టును అధిగమించి దుబాయి ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్టు తొలిర్యాంకు దక్కించుకుంది. 2016లో 83.6 మిలియన్ల మంది ప్రయాణికులు ఈఎయిర్ పోర్టు ద్వారా తమ అంతర్జాతీయ ప్రయాణాలను సాగించారు. ఈ ఏడాది ఆ సంఖ్య 90.3 మిలియన్లకు చేరే అవకాశముందని ఎయిర్‌పోర్టు సిఇఒ పాల్ గ్రిఫిత్ అన్నారు. ఇక దేశీయ, అంతర్జాతీయ ప్రయాణాలు కలిపి జార్జియాలోని హార్ట్స్‌ఫీల్డ్- జాక్సన్ అట్లాంటా



ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టు ప్రపంచంలోనే అత్యంత రద్దీ అయిన విమానాశ్రయంగా నిలిచింది.

ఇన్వెస్టర్లను నిరాశపరిచిన టాటామోటార్స్

ముంబై, ఫిబ్రవరి 5: ప్రముఖ వాహన తయారీ సంస్థ టాటామోటార్స్ మూడవ త్రైమాసిక ఫలితాల్లో నీరసపడింది. ఎనలిస్టుల అంచనాలను అధిగమించలేక ఇన్వెస్టర్లను నిరాశపరిచింది. నికర లాభాలు రూ.1215కోట్లను సాధించింది. అయితే సుమారు రూ.3,040కోట్ల లాభాలను సాధించనుందని ఎనలిస్టులు అంచనావేశారు. వైడ్ మార్జిన్లు, జాగ్వార్ లాండ్ రోవర్ బలహీనమైన అమ్మకాలు ఫలితాలను దెబ్బతీసినట్లు అంచనా. అయితే దేశీయవ్యాపారంలో ఆరోగ్యకరమైన పనితీరును నివేదించింది. ముఖ్యంగా కమర్షియల్ వాహనాలు సెగ్మెంట్‌లో బలమైన ప్రదర్శన ద్వారా కన్సాలిడేటెడ్ రెవెన్యూ 16శాతం పెరిగి రూ.74,156 కోట్లకు పెరిగింది. గత ఏడాది ఇదే సమయంలో 63,933కోట్ల రూపాయలు. డిసెంబరు 2017తో ముగిసిన త్రైమాసికంలో ఆపరేటింగ్ మార్జిన్లు 57.8శాతం పెరిగి రూ.16,101.6కోట్లకు పెరిగింది.



ఇబిఐటిడిఎ వృద్ధిరేటు 77శాతం క్షీణించి రూ.1,383కోట్లు. ఏకీకృత ఆపరేటింగ్‌లాభం 80 శాతం వృద్ధితో రూ.8,671కోట్లుగా నమోదైంది.

మార్కెట్‌కు వచ్చేస్తున్న నోకియా 7ప్లస్

ముంబై, ఫిబ్రవరి 5: నోకియాకు చెందిన మరో స్మార్ట్ ఫోన్ నోకియా 7ప్లస్ ఇండియాలో త్వరలో లాంచ్ కానుంది. ఆండ్రాయిడ్ ఫ్యామిలీలోని కొత్త స్మార్ట్ ఫోన్‌ను బార్సిలోనాలో జరగనున్న మొబైల్ వరల్డ్ కాంగ్రెస్ 2018లోహెచ్‌ఎండి గ్లోబల్ పరిచయం చేయనుంది. ముఖ్యంగా నోకియా9, నోకియా 1తో



పాటు నోకియా 7ప్లస్‌ను కూడా అందుబాటులోకి తీసుకురానుందన్న అంచనాలు భారీగా నెలకొన్నాయి. ముఖ్యంగా బెజెల్ లెస్ డిస్‌ప్లేతో పాటు, కెమెరాపరంగా కూడా కార్ల్ జీస్ లెన్సెస్‌ను అమర్చినట్లు తెలుస్తోంది. కాగా ఫిబ్రవరి 25 నుంచి వరల్డ్ కాంగ్రెస్ 2018లో నోకియా1, నోకియా8 2018, నోకియా 9 స్మార్ట్‌ఫోన్లను లాంచ్ చేస్తున్నట్లు ఇప్పటికే హెచ్‌ఎండిగ్లోబల్ అధికారికంగా ప్రకటించిన సంగతి తెలిసిందే. తాజా అంచనాల ప్రకారం ఈ స్మార్ట్‌ఫోన్ ఫీచర్లు ఇలా ఉండనున్నాయి. ఈడివైస్‌కు సంబంధించిన ఫోటోలు, ఫీచర్లు ఆన్‌లైన్‌లో చక్కర్లు కొడుతున్నాయి. 6 అంగుళాల ఫుల్ హెచ్‌డి డిస్‌ప్లే, విత్ గొరిల్లా గ్లాస్ ప్రొటెక్షన్, 2160,1080 పిక్సెల్ రిజల్యూషన్, క్వాల్కం స్నాప్‌డ్రాగెన్ 600 ప్రాసెసర్, ఆండ్రాయిడ్ ఓరియో8.0, 4జిబిర్యామ్, 64జిబిస్టోరేజ్, 12-13ఎంపి డబుల్‌రియల్ కెమెరా, 16ఎంపి సెల్ఫీ కెమెరావిత్ టెట్రాసెల్ టెక్నాలజీకలిగి ఉన్నాయి.

మార్కెట్లోకి రెడ్‌మి బిగ్5



ముంబై, ఫిబ్రవరి 5: చైనీస్ ప్రముఖ స్మార్ట్ ఫోన్ కంపెనీ షావోమి, తన 2018తొలి ప్రొడక్ట్‌ను భారత్‌లో లాంచ్ చేయబోతుంది. దీని కోసం కంపెనీ బిగ్5 లోగోతో ఆహ్వానాలు కూడా పంపుతోంది. ఈ ఆహ్వాన పత్రికల మేరకు షావోమి తన లేటెస్ట్ బడ్జెట్ స్మార్ట్‌ఫోన్ రెడ్‌మి 5నే భారత్‌లో లాంచ్‌చేస్తుందని టెక్ వర్గాలు చెబుతున్నాయి. ఫిబ్రవరి 14న ఈ లాంచింగ్ ఈవెంట్ జరగబోతోంది. ఈ ఈవెంట్‌లోనే రెడ్‌మి 5ప్లస్ కూడా వస్తుందో లేదో ఇంకా స్పష్టత లేదు. 2జిబిర్యామ్, 16జిబి స్టోరేజ్, 3జిబిర్యామ్, 32జిబి స్టోరేజ్, 4జిబిర్యామ్, 32జిబి స్టోరేజ్ వేరియంట్లలో ఈ ఫోన్ లాంచింగ్‌కు సిద్ధమైందని తెలుస్తోంది. చైనాలో ఈ స్మార్ట్‌ఫోన్‌ను గత డిసెంబరులోనే లాంచ్ చేశారు. బ్లాక్, గోల్డ్, లైట్‌బ్లూ, రోజ్‌గోల్డ్‌రంగుల వేరియంటలలో అక్కడ మార్కెట్‌లోకి వచ్చింది. రెడ్‌మి5తో పాటు రెడ్‌మి4 5ప్లస్‌ను కూడా చైనాలో లాంచ్ చేశారు. రెడ్‌మి 5 ధర అక్కడ 799సిఎన్‌వై నుంచి అంటే రూ.8,100గా ప్రారంభం కాగా, రెడ్‌మి 5ప్లస్ స్మార్ట్‌ఫోన్ సిఎన్‌వై 999 అంటే రూ.10,200నుంచి ప్రారంభమైంది. కానీ భారత్‌లో ఈ ఫోన్ ధర ఏ మేర ఉంటుందో ఇంకా తెలియలేదు.

3నెలల గరిష్టానికి సేవలరంగం వృద్ధి

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 5: భారత్ సేవలరంగం వృద్ధి జనవరిలో గణనీయంగా పెరిగింది. మూడునెలల గరిష్టస్థాయికి చేరినట్లు నిక్కీ సేవలరంగసూచి వ్యక్తంచేసింది. డిసెంబరునెల నుంచి కార్యకలాపాల పరంగాను, ఉపాధికొలువులపరంగాను పెరుగుతున్నప్పటికీ దీర్ఘకాలిక సర్వే సగటును చూస్తే క్షీణిస్తున్నట్లు తేలింది. సీజన్‌వారీగా వస్తున్న నిక్కీ బిజినెస్ కార్యకలాపాల సూచి 51.7పాయింట్లు నమోదయింది. అదే డిసెంబరులో 50.9 పాయింట్లు మాత్రమే ఉంది. నవంబరులో ఈ సూచి 48.5 పాయింట్లవద్దనేనిలిచింది. సేవలరంగ సూచీపరంగా చూస్తే భారత్‌లో ఈ రంగం జనవరినెలలో వృద్ధిని సాధించిందని అంచనా. జూన్ 2017నుంచి కూడా క్రమేపీ పెరుగుతూ వస్తోంది. డిమాండ్ పరిస్థితులు భారీగా మెరుగుపడినట్లు ఐహెచ్‌ఎస్ మార్కిట్ ఆర్థికవేత్త ఆష్నా దోధియా వెల్లడించారు. కొత్త వ్యాపారాలు కూడా పెరిగాయని, దీనివల్ల మానవవనరుల వినియోగం పెరిగిందని, వరుసగా ఐదోనెలలో జనవరిలో కూడా పెరిగిందని ఐహెచ్‌ఎస్ ఉటంకించింది.



గత సెప్టెంబరు నుంచి ఉపాధికొలువుల సృష్టి శరవేగంగా పెరుగుతూ వచ్చింది. ధరలపరంగా చూస్తే దోధియా తన విశ్లేషణలో ఉత్పత్తి వ్యయ ద్రవ్యోల్బణం సేవలరంగంలో తక్కువగానే ఉంది. ఆరున్నరనెలలుగా భారత్‌లో సేవలరంగంలో ఉపాధి సృష్టి పెరుగుతుననట్లు తేల్చింది. అయితే సంస్థలు చెల్లింపులపరంగా సతమతం అయ్యాయి. జిఎస్‌టి అమలు కూడా బిజినెస్‌లకు ఆటంకం కలిగించింది. ఉత్పత్తిరంగంతో పోలిస్తే సేవలరంగం కొంత వెనుకబడే ఉందని దోధియా వెల్లడించారు. సేవలరంగ కంపెనీలు భారత్‌లో రానున్న 12నెలల కాలంలో వృద్ధిని సాధించగలమని యాజమాన్యాలు ఆశాభావంతో ఉన్నాయి. ఇక ఉత్పత్తిరంగ వృద్ధి డిసెంబరులో 60నెలల గరిష్టానికి చేరింది. నిక్కీ కాంపోజిట్ ఉత్పత్తిసూచి 52.5 పాయింట్లుగా జనవరిలో నమోదయితే డిసెంబరులో 53 పాయింట్లకు చేరింది. ప్రైవేటురంగ పరిస్థితుల కారణంగా స్వల్పంగా తగ్గుదల ఉన్నప్పటికీ రానున్న కాలంలో మరింత వృద్ధి ఉంటుందని నిక్కీ అంచనావేసింది.

ప్రజలమేధస్సును హైజాక్ చేస్తున్నాయ్..!

శాన్‌ఫ్రాన్సిస్కో, ఫిబ్రవరి 5: ఫేస్‌బుక్, ట్విట్టర్, ఇన్‌స్టాగ్రామ్, గూగుల్ వంటి టెక్నాలజీ వేదికలు ప్రజల మెదళ్లను హైజాక్ చేస్తూ సొమ్ము చేసుకుంటున్నామని ఆయా కంపెనీల్లో తమ కెరీర్ ప్రారంభంలో పనిచేసిన టెక్నోక్రాట్లు వాపోయారు. వీరంతా సెంటర్ ఫర్ హ్యూమన్ టెక్నాలజీ ఓ వేదికను ఏర్పాటు చేసుకున్నారు. ప్రపంచం అబ్బురపడే ఉత్పత్తులను ఈ దిగ్గజం టెక్ కంపెనీలు రూపొందించినా క్రమంగా ఇవి మనల్ని వాటికి బానిసలుగా మార్చేశాయని, ఈ కంపెనీలు మన మానసిక ఆరోగ్యాన్ని సామాజిక సంబంధాలను, ప్రజాస్వామ్యాన్నీ దెబ్బతీస్తున్నాయని



సెంటర్ ఫర్ హ్యూమన్ టెక్నాలజీ ఆందోలన వ్యక్తం చేసింది. టెక్నాలజీ ఫ్లాట్‌ఫాంలపై విపరీత వ్యామోహానికి వ్యతిరేకంగా ది ట్రూత్ అబౌట్ టెక్ పేరిట ఒక మీడియా సహకారంతో కార్యక్రమాలు చేపట్టాలని ఈ సంస్థ నిర్ణయించినట్లు ది న్యూయార్క్స్ టైమ్స్ కథనం పేర్కొంది. ఇక ఇటీవల దావోస్ సదస్సులో గూగుల్, ఫేస్‌బుక్ వంటి టెక్నాలజీ కంపెనీల ఏకస్వామ్యాన్ని బిలియనీర్ ఇన్వెస్టర్ జార్జ్ సొరోస్ ప్రశ్నించారు. వినూత్న ప్రయోగాలకు గూగుల్, ఫేస్‌బుక్ అవరోధంగా ఉన్నాయని, ఇవి సమాజానికి చేటుగా పరిణమించాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజలు ఎలా ఆలోచించాలి, ప్రవర్తించాలనే విషయాలపై వారికి తెలియకుండానే సామాజిక మీడియాసంస్థలు ప్రభావితం చేస్తున్నాయని ఈ సందర్భంగా సొరోస్ వ్యాఖ్యానించారు.

కాల్గేట్ నికర లాభం రూ.170.65 కోట్లు

న్యూఢిల్లీ,ఫిబ్రవరి 5: ఎఫ్‌ఎంసిజి మేజర్ కంపెనీ కాల్గేట్ పామోలివ్ ఇండియా 3వ త్రైమాసికంలో నికరలాభాలు 33.50శాతం పెంచుకున్నది. నికర లాభం 170.65కోట్ల రూపాయలుగా వెల్లడించింది. అమ్మకాలు పెరగడమే లాభాలకు కారణమని అంచనా. కంపెనీ నికరలాభాలు అంతకుముందు ఏడాది ఇదేకాలంలో కంపెనీ 127.82 కోట్ల నికర లాభం ప్రకటించింది. మొత్తం రాబడులు రూ.1042.36 కోట్లుగా ప్రకటించింది. అంతకుముందు ఏడాది ఇదే కాలంలో 1002.12 కోట్లుగా ఉన్నాయి. జిఎస్‌టి అమలువల్ల వచ్చిన ప్రభావం మినహాయిస్తే నికర విక్రయాలు సైతం గత ఏడాది కంటే 19శాతంపెరిగాయి. సంఖ్యాపరంగా కూడా 12శాతం పెరిగినట్లు కంపెనీ వెల్లడించింది. కాల్గేట్ పామోలివ్ మొత్తం వ్యయాలు 790.47 కోట్లుగా ఉన్నాయి. అంతకుముందు ఏడాది 811.33 కోట్లుగా



ఉన్నట్లు ప్రకటించింది. గత ఏడాది కంటే 2.57శాతం తగ్గింది. కాల్గేట్ పామోలివ్ ఇండియా షేర్లు 0.53 శాతం పెరిగి రూ.1120.95 వద్ద ట్రేడయ్యాయి.

టివిఎస్ నుంచి ఎన్‌టార్క్ కొత్త స్కూటర్



చెన్నై,ఫిబ్రవరి 5: టివిఎస్‌మోటార్స్ కొత్తగా 125సిసి స్కూటర్ టివిఎస్ ఎన్‌టార్క్‌ను విడుదలచేసింది. కంపెనీ పోర్టుఫోలియోలో కొత్త స్కూటర్ బ్రాండ్ వీగో, జూపిటర్, స్కూటీ స్థాయిలోనే ఈ బ్రాండ్ ఉంటుందని అంచనా. కొత్త వాహనా మహిళలు, పురుషులు ఇద్దరికీ అనువుగా ఉంటుందని, జెన్‌జడ్ ఉత్పత్తిగా తీసుకువచ్చినట్లు వెల్లడించింది. గ్రాఫైట్ కలర్‌తో ఉన్న ఈ మొద టి వాహనం ఆటో ఎక్స్‌పో 2014లో విడు దల చేసింది. హోండా గ్రేజియా, సుజుకి 125 యాక్సెస్‌లకు పోటీగా నిలుస్తుందని అంచనా. ఆధునిక ఫీచర్లు డిజిటల్‌ఇన్‌స్ట్రుమెంట్ క్లస్టర్, స్మార్ట్‌ఫోన్ కనెక్టివిటీతో వస్తోంది. స్కూటర్ ఇపుడు మార్కెట్‌లో ఉన్న కొత్త మోడళ్లను సవాల్ చేస్తుందని కంపెనీ ప్రకటించింది.

ఐషర్ నుంచి కొత్త విద్యుత్ బస్సులు

న్యూఢిల్లీ,ఫిబ్రవరి 5: ఐషర్‌ట్రక్కులు బస్సుల విభాగం కొత్తగా ఉద్గారాలు లేని స్మార్ట్ ఎలక్ట్రిక్ బస్సులను మార్కెట్‌కు విడుదలచేసింది. భారత్‌లో పెరుగుతున్న డిమాండ్‌కు అనుగుణంగా విద్యుత్ స్మార్ట్ బస్సులను ఉత్పత్తిచేస్తోంది. విఇ కమర్షియల్ వాహనాలగ్రూప్ వీటిని తెచ్చింది. దేశీయంగానే విద్యుత్ టెక్నాలజీని అమలుచేసింది. రెవెలో టెక్నాలజీతో స్కైలైన్‌ప్రొ బస్సులను మార్కెట్‌కు తెస్తోంది. కంపెనీ ఇండోర్‌లో అత్యాధునిక ఐషర్ స్కైలైన్ ఉత్పత్తి కేంద్రంలోనే వీటిని తయారుచేస్తోంది. కొత్త బస్సులు స్కైలైన్‌ప్రొరెంజి కేటగిరీకి అదనపు ఆకర్షణగా నిలుస్తాయని అంచనా వేస్తోంది. కంపెనీ ఎండి సిఇఒ వినోద్ అగర్వాల్ మాట్లాడుతూ రవాణారంగంలో వస్తున్న విప్లవాత్మకమార్పుల దృష్ట్యా భారత్‌కు విద్యుత్‌బస్సులు, ట్రక్కుల అవసరం మరింత పెరిగిందన్నారు. టెక్నాలజీ ఆధునీకరణ ఉత్పత్తులను ముందుకు తీసుకువచ్చే లక్ష్యంతో వాణిజ్యవాహనరంగంలో స్మార్ట్ విద్యుత్ స్కైలైన్ బస్సులను మార్కెట్‌కు తెస్తున్నామని వివరించారు.

వార్త, హైదరాబాద్, మంగళవారం, ఫిబ్రవరి 6, 2018

ఎస్సీ, ఎస్టీ అత్యాచార కేసులు సత్వరమే పరిష్కరించండి

11 రాష్ట్రాలకు కేంద్రం ఆదేశాలు



న్యూఢిల్లీ, ఫిబ్రవరి 5: ఎస్సీ, ఎస్టీ అత్యాచార నిరోధక చట్టంపరిధిలో నమోదైన కేసులను సత్వరమే పరిష్కరించి ఆయా కుటుంబాలకు న్యాయం చేయాలని కేంద్ర ప్రభుత్వం 11 రాష్ట్రాలకు ఆదేశాలు జారీచేసింది. దళితులు గిరిజనులపై జరిగిన అత్యాచారాలకు సంబంధించి నమోదైన కేసుల్లో నాలుగు రాష్ట్రాలోనే 87శాతం నుంచి 95శాతం కేసులు పెండింగ్‌లో ఉన్నట్లు తేలింది. సార్వత్రిక ఎన్నికలు, రానున్న అసెంబ్లీ ఎన్నికలకోసం ముందస్తు వ్యూహాన్ని బిజెపి అధికార రాష్ట్రాలు ఖరారు చేస్తున్నాయి. బిజెపి ఆధ్వర్యంలోని ఎన్‌డిఎ ప్రభుత్వం కూడా 11 రాష్ట్రాల్లోని పేరుకునిపోయిన కేసులను సత్వరమే విచారణ పూర్తిచేయాలని, దళితుల్లో నెలకొన్న నిరాశా, నిస్పృహలను పారద్రోలాలని కోరింది. 11 రాష్ట్రాల్లో ఆరు రాష్ట్రాలు సార్వత్రిక ఎన్నికలతోపాటే ఎన్నికలకు వస్తున్నాయి. ఎస్సీ, ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం పరిధిలో ఎక్కువ పెండింగ్ కేసులున్న రాష్ట్రాల్లో మహారాష్ట్ర, మధ్యప్రదేశ్; రాజస్థాన్‌లలో ఎక్కువ ఉన్నాయి. ఒడిశాతోపాటు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలుకూడా ఈ 11 రాష్ట్రాల జాబితాలో ఉన్నాయి. ఈ రాష్ట్రాలు తక్షణమే ఛార్జిషీటులు దాఖలుచేసి విచారణ వేగవంతం చేయాలని, అంతేకాకుండా ప్రత్యేక కోర్టులు ఏర్పాటు చేయాలని కోరారు. రెండు నెలల్లోపే ఈ కేసులను పరిష్కరించాలని, సాధ్యమైనంత సత్వరమే తీర్పులు వెలువడేటట్లు రాష్ట్రాలపరంగా పెండింగ్ లేకుండా చూడాలని ఆదేశించింది. కేంద్ర సామాజిక న్యాయం సాధికారత మంత్రిత్వశాఖ ఈ విధానానికి నోడల్ మంత్రిత్వశాఖగా వ్యవహరిస్తోంది. ఎస్సీ, ఎస్టీల అభ్యున్నతికి ఈ రాష్ట్రాల్లో నోడల్ ఏజెన్సీగా ఉన్న మంత్రిత్వశాఖ ఇటీవలే రాష్ట్రాల్లో పేరుకుపోతున్న అత్యాచార కేసులపై ఆందోళన వ్యక్తం చేసింది. అలాగే కేసుల్లో అధిక శాతం కొట్టివేతకు గురవుతుండటంపై కూడా మంత్రిత్వశాఖ అధికారులు తీవ్రంగా పరిగణిస్తున్నారు. 2014-16 మధ్య కాలంలో బీహార్‌లో 95శాతం, గుజరాత్‌లో 92 శాతం, మహారాష్ట్రలో 86.3శాతం, రాజస్థాన్‌లో 87.2శాతం, కర్నాటకలో 87.2శాతం పెండింగ్‌లో ఉన్నాయి. శిక్షలుపడిన వాటిలో కూడా గుజరాత్‌లో 3.5 శాతం, ఆంధ్రప్రదేశ్‌లో 4.2 శాతం, కర్నాటకలో 3.3 శాతం, ఒడిశాలో 3.9శాతం చొప్పున ఉన్నాయి. అఖిల భారత సగటు 26.6 శాతం మాత్రమే ఉందని తేలింది. జాతీయ క్రైమ్ రికార్డుల బ్యూరో గణాంకాలను పరిశీలించినట్లయితే బిజెపి అధికారంలోని మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, గుజరాత్ రాష్ట్రాల్లో దళితులపై దాడులు జరిగిన కేసుల్లో ఎక్కువ నమోదయ్యాయి. గుజరాత్ అసెంబ్లీలో బిజెపి స్థానాలు తగ్గడం, ఇటీవలి ఉప ఎన్నికల్లో రాజస్థాన్‌లోని రెండు ఎంపి స్థానాలు చేజారడం, ఒక అసెంబ్లీస్థానం కూడా ఓటమి పాలవడంపై బిజెపి దృష్టిసారించింది. కులాల ఆధారంగా విభజన రాకూడదని పార్టీ యోచిస్తోంది. గుజరాత్‌లోని ఉనా సంఘటనతో జిగ్నేష్ మేవానీ ఒక్కసారిగా రాజకీయంగా ఎదిగేందుకు దోహదం చేసిందని, ఈ సంఘటనాధారంగానే జిగ్నేష్ దళితుల ప్రతినిధిగా ముద్రపడ్డారని పార్టీ భావిస్తోంది. పార్టీకి వ్యతిరేకంగా దళితుల సంఘటనలను ప్రేరేపిస్తూ ఈ నేతలకు తావీయకూడదని చూస్తున్నారు. సికర్, అజ్మేర్, ఉదయ్‌పూర్‌లలో కూడా జరిగిన సంఘటనలు బిజెపిపై వ్యతిరేక ప్రభావానికి దారితీసాయని పార్టీపరంగా అంతర్మథనం జరుగుతోంది. కేంద్రం మంత్రి థావర్‌చంద్ గెహ్లాట్ 11 రాష్ట్రాల ప్రతినిధులతో ఇటీవలే సమావేశమై వెంటనే న్యాయం జరిగేటట్లు చూడాలని ఆదేశించారు. ఈ కులాల్లో అసమ్మతి పెరగకముందే చర్యలు తీసుకోవాలని సూచించారు. కొందరు ఎస్సీ, ఎస్టీ కేసులను తమ ప్రయోజనాలకు వాడుకుంటున్నారని దీనివల్ల వారిని వేర్పాటువాదులుగా తయారుచేస్తున్నారని, కుల వివక్షను ఎగదోస్తున్నారని మంత్రి పేర్కొన్నారు. ఇలాంటి సమస్యలు అందరికీ హానికరమేనని తిరిగి పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించారు.

దేవాలయాల్లో ప్రసాదాలకు నాణ్యతాప్రమాణాలుండాలి

ఎఫ్ఎస్ఎస్ఎఐ ఆదేశాలు జారీ



న్యూఢిల్లీ, ఫిబ్రవరి 5: ఆధ్యాత్మికకేంద్రాలు, దైవ ప్రార్థనా మందిరాల్లో భక్తులకు అందించే ప్రసాదం నాణ్యతాప్రమాణాలతో ఉండేటట్లుచూడాలని కేంద్ర ఆహారప్రమాణాల నియంత్రణా సంస్థ (ఎఫ్ఎస్ఎస్ఎఐ) అన్ని రాష్ట్రాలను కోరింది. అందించే ప్రసాదాలు పూర్తి ఆరోగ్యకరంగా ఉండేటట్లు చూడాలని కోరింది. తమిళనాడులోని మీనాక్షి దేవాలయం, గుజరాత్‌లోని సోమ్‌నాథ్ దేవాలయాల ప్రతినిధులను ఆహార ప్రమాణాలు పాటించేందుకు ఎఫ్ఎస్ఎస్ఎఐ వద్దకు శిక్షణకు పంపించాయి. భక్తులకు అందించే ప్రసాద్ పూర్తి ఆరోగ్యకరంగా ఉండేటట్లు ఉన్నత ప్రమాణాలు పాటించాలని ఆదేవించింది. సుమారుప్రతిరోజూ 30 కోట్ల మంది ఆధ్యాత్మిక కేంద్రాలను దేశంలో సందర్శించుకుంటూ పునీతులవుతుంటారు. ఆయా దైవమందిరాల్లో భక్తులకు అందించే ఆహారం లేదా ప్రసాదం అలాగే గురుద్వారాల్లో అందించే లంగర్‌లను పూర్తి ఉన్నతప్రమాణాలతో తయారుచేయాలని కోరింది. దైవమందిరాలు, మసీదులు, చర్చిలు, గురుద్వారాల్లో పంపిణీ అయ్యే ఆహార పదార్థాలకు ఎఫ్ఎస్ఎస్శ్రీఐనుంచి లైసెన్సులు తీసుకోవాల్సి ఉంటుంది. ఈ కేంద్రాల్లో ఎఫ్ఎస్ఎస్ఎఐ ప్రమాణాలను ఖచ్చితంగా పాటించాల్సి ఉంటుంది. ఇందుకోసం అన్ని రాష్ట్రాల్లో భోగ్‌ప్రాజెక్టును ప్రారంభించాలని రాష్ట్రాలు, కేంద్ర పాలితప్రాంతాలో ంల సైతం ఇందుకు ఒక నోడల్ అధికారినినియమించాలనిసంస్థ సిఇఒ పవన్ అగర్వాల్ వెల్లడించారు. ఇందుకు సంబంధించిన ఉత్తర్వులు గతనెల 20వ తేదీనే జారీచేసామన్నారు. దేవుని ఆశీస్సులతో అందే ప్రసాద్ లేదా భోగ్ లేదా లంగర్ ఏదైనాసరే పౌష్టికాహార ప్రమాణాలకు అనుగుణంగా ఉండాలని ఇందుకోసం ప్రసాదాలు అందించే సిబ్బందికి శిక్షణకూడా ఇచ్చినట్లు వెల్లడించారు. తమిళనాడులోని మీనాక్షి దేవాలయం, గుజరాత్‌లోని సోమ్‌నాథ్ దేవాలయాలు ఇప్పటికే ఎస్ఎస్ఎస్ఎఐ నాణ్యతాప్రమాణాలు, ఆరోగ్యకర ప్రమాణాలపై శిక్షణకు సిబ్బందిని పంపించాయి. దీనివల్ల దేవాయాల్లో అందించే ఆహార పదార్థాలు, ప్రసాదాలు సైతం మంచి ఆరోగ్యకరంగాను,పోషక విలువలుండేటట్లు చర్యలు తీసుకున్నట్లవుతుందని సంస్థ సిఇఒ పవన్ అగర్వాల్ వెల్లడించారు.

యుపి ఎన్‌కౌంటర్లపై రాజ్యసభలో నిరసన

కాంగ్రెస్, ఆప్, సమాజ్‌వాదీ సభ్యుల నినాదాలు



ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 5: ఉత్తరప్రదేశ్‌లో పోలీసుల ఆధ్వర్యంలో అధికారంలోని బిజెపి ఎన్‌కౌంటర్లను కొనసాగిస్తోందంటూ సమాజ్‌వాదిపార్టీ రాజ్యసభలో పెద్ద ఎత్తున నిరసన ప్రకటించింది. అంతేకాకుండా ఆమ్ ఆద్మీపార్టీ, కాంగ్రెస్‌పార్టీకి చెందిన సభ్యులు పలు అంశాలపై వెల్‌లోనికి దూసుకురావడం ఆపై నినాదాలుచేయడంతో తప్పనిపరిస్థితుల్లో రాజ్యసభ ఛైర్మన్ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు సభను మధ్యాహ్నం రెండు గంటల వరకూ వాయిదా వేసారు. సభా కార్యకలాపాలు ఉదయం 11 గంటలకు ప్రారంభం కాగానే చర్చకు వచ్చే పత్రాలను సభలో ప్రస్తావించారు. జీరో వర్‌లో సభ్యులు ప్రజాప్రయోజనాలున్న అంశాలను ప్రస్తావించాల్సి ఉండగా ప్రశ్నోత్తరాల్లో కూడా ఎంపిలు ప్రభుత్వాన్ని పలు ప్రశ్నలు వేయాల్సి ఉంది. ప్రభుత్వ విధానాలపై అడిగే ప్రశ్నోత్తరాలన్నీ సహజంగా మధ్యాహ్న సమయంలో వస్తాయి. ఆప్ ఆద్మీపార్టీ సభ్యులు కూడా వాణిజ్య సంస్థలకు సీలింగ్ విధించడాన్ని నిరసన వ్యక్తం చేసింది. కాంగ్రెస్ సభ్యుడు రామచంద్రరావు కూడా వెల్‌లోనికి వచ్చి ఆంధ్రప్రదేశ్‌కు న్యాయంచేయాలని నినాదాలు చేసారు. కేంద్ర బడ్జెట్‌లోసైతం తమ రాష్ట్రానికి అన్యాయం జరిగిందని రాసిన ప్లకార్డును పట్టుకుని నిలుచున్నారు. సమాజ్‌వాది పార్టీకి చెందిన నరేష్ అగర్వాల్ మాట్లాడుతూ రూల్ 267 కింద మొత్తం కార్యక్రమాలను వాయిదా వేయాలని బోగస్ ఎన్‌కౌంటర్లపై చర్చించాలని పట్టుబట్టగా వెంకయ్యనాయుడు ఈ ప్రతిపాదనను తిరస్కరించారు. మరొక నోటీస్‌ద్వారా ఈ అంశాన్ని ప్రస్తావించాలని కోరారు. నిరసన తెలుపుతునన ఎస్‌పి, ఆప్, కాంగ్రెస్ సభ్యులనుద్దేశించి ఒక దశలో తాను ఈవిధంగా సభను కొనసాగించాలని కోరుకోవడం లేదని సభ్యులు వెంటనే తమ తమ స్థానాలకు వెళ్లాలని కోరారు. జీరో అవర్‌పై ఎన్‌కౌంటర్ చేయవద్దని ఆయన వ్యాఖ్యానించగానే సభ్యులు నినాదాలు చేసారు. ఇది సరైన పద్ధతి కాదని ఈ నినాదాలు రికార్డుల్లోకి రావని నాయుడు స్పష్టంచేశారు. అలాగే లోక్‌సభలో కూడా నిరసన కార్యక్రమాలు కొనసాగాయి. బిజెపి సభ్యుడు హుకుమ్‌సింగ్ మృతికి సంతాపసూచకంగా నివాళులర్పించి అనంతరం శనివారానికి వాయిదా వేసారు. లోక్‌సభ సమావేశం కాగానే ముగ్గురు కొత్త సభ్యులు కాంగ్రెస్‌నుంచి రాజస్థాన్‌కు చెందిన కరణ్‌సింగ్ యాదవ్, రఘుశర్మ, పశ్చిమ బెంగాల్ నుంచి టిఎంసి సభ్యులు సజ్దా అహ్మద్‌లు ప్రమాణ స్వీకారం చేసారు. యాదవ్ అల్వార్ నుంచి ఎన్నికకాగా శర్మ అహ్మద్‌లు అజ్మీర్, ఉలుబేరియా నియోజకవర్గాల నుంచి ఎన్నికయ్యారు. సభ్యులు ప్రమాణ స్వీకారం చేసిన వెంటనే సుమిత్రా మహాజన్ సంతాప తీర్మానం ప్రవేశపెట్టారు. ఉత్తరప్రదేశ్‌లోని కైరానా నియోజకవర్గం నుంచి సింగ్ ప్రాతినిధ్యం వహిస్తున్నారు. జలవనరుల స్థాయీ సంఘానికి 79 ఏళ్ల సింగ్ ఛైర్మన్‌గా వ్యవహరిస్తున్నారు. లోక్‌సభ సాధారణ ప్రయోజనాల కమిటీకిసైతం ఛైర్మన్‌గా ఉన్నారు. పద్య కవితలు, శాస్త్రీయ అవగాహన మెండుగా ఉన్న సింగ్ తన జీవితకాలంలో ఎన్నో వ్యాసాలు రాసారని లోక్‌సభ ప్రస్తుతించింది. కొద్ది నిమిషాల పాటు మౌనం వహించిన సభ అనంతరం వాయిదా పడింది.

నిరుద్యోగంకంటే చాయ్, పకోడాలు అమ్మితే తప్పేంటి?


రాజ్యసభలో కాంగ్రెస్ పై అమిత్‌షా విసుర్లు



రాజ్యసభలో మాట్లాడుతున్న బిజెపి జాతీయ అధ్యక్షుడు అమిత్‌షా

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 5: నిరుద్యోగంతో కునారిల్లడం కంటే చాయ్‌పకోడాలు అమ్ముకుని స్వయం ఉపాధి సాధించుకోవడంలో తప్పేముందని బిజెపి జాతీయ అధ్యక్షుడు ఎంపి అమిత్‌షా ప్రతిపక్ష విమర్శలను తిప్పికొట్టారు. కాంగ్రెస్ పార్టీప్రభుత్వ ఆర్థికవిధానాలపై చేసిన విమర్శలకు ఆయన ఘాటైన సమాధానం ఇచ్చారు. బడ్జెట్‌పైజ రిగినచర్చకు ముందు ఆయన సుమారు గంటసేపు ప్రభుత్వ విధివిధానాలను, చేపట్టిన పథకాలను జాబితా చదివారు. తన ప్రసంగాన్ని అడ్డుకుంటున్నవారే మరో ఆరేళ్లపాటు తన ప్రసంగాలు వినాల్సి ఉంటుందని చమత్కరించారు. రాజ్యసభలో ప్రధాని మోడీ అమిత్‌షా పక్కనే కూర్చున్నారు. నాలుగేళ్ల అధికారంలోనే చరిత్రాత్మక నిర్ణయాలు తీసుకున్నామని, కాంగ్రెస్ 55 ఏళ్లపాలనలో నిరుద్యోగం పెంచి పోషించిందని, నేటి నిరుద్యోగ సమస్యకు బాధ్యత ఆ పార్టీది కాదా అని ఆరోపించారు. రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే ప్రసంగంలో ఆయనప్రభుత్వ పథకాలను సైతం ఏకరువు పెడుతూ కాంగ్రెస్ విసిరిన ఛలోక్తులపై కూడా ఘాటుగా స్పందించారు. రాహుల్ గాంధీ జిఎస్‌టిని గబ్బర్‌సింగ్ ట్యాక్స్‌గా అభివర్ణించడాన్ని ఆయన తప్పుపట్టారు. అంటే దేశాన్ని దోపిడీ చేస్తున్నట్లా? అని ఆయన ప్రశ్నించారు. అలాగే కేంద్ర మాజీ మంత్రి పి.చిదంబరం ఇటీవలి టివి ఇంటర్వ్యూలో నిరుద్యోగంపై ఘాటుగా స్పందించారు. చాయ్‌పకోడాలు అమ్ముకోవడం కూడా ఉపాధికల్పనగానే భావిస్తే బిచ్చమెత్తుకోవడాన్ని కూడా ఉపాధికల్పనగానే భావించాలన్నారు. చాయ్ పకోడా అమ్మకాలతోనే స్వయంసమృద్ధి సాధిస్తున్నారని, స్వయంసమృద్ధితో జీవిస్తున్నారని, వీరిని యాచకులతో పోలుస్తారా అని ఆయన ప్రశ్నించారు. చాయ్‌వాలా కుమారుడేనేడు దేశానికి ప్రధాన మంత్రి అయ్యారని ఆయన గుర్తుచేసారు. కేంద్ర మాజీ మంత్రి ఒక టివి ఇంటర్వ్యూలో మాట్లాడుతూ చాయ్‌పకోడాలు అమ్ముకోవడంకూడా ఉద్యోగమేనా అని చెపుతు నిరుద్యోగానికి కారణం కాంగ్రెస్ అన్న బిజెపి వ్యాఖ్యలను ఖండించారు. దేశంలో నిరుద్యోగసమస్య ఉన్న మాట నిజమేనని నేను కాదనడంలేదని, అయితే 55ఏళ్ల కాంగ్రెస్ పాలననుంచి తెచ్చినదే ఈఘనత అని అమిత్‌షా రాజ్యసభలో దుయ్యబట్టారు. నిరుద్యోగ సమస్యపై తాము ఆరేళ్లనుంచే పనిచేస్తున్నామని, బహుశా ఏడు, ఎనిమిదేళ్లు అయినా సరే నిరుద్యోగసమస్యకు పరిష్కారం తీసుకువస్తామన్నారు. ఈదేశాన్ని పాలించేందుకు తమకు ఎనిమిదేళ్ల అవకాశం కూడా లభించిందని అన్నారు. ఇలాంటి పెద్ద సమస్య ఎనిమిదేళ్లలో పరిష్కారం కానేకాదని అమిత్‌షా వెల్లడించారు. పరోక్షపన్నులరంగంలో జిఎస్‌టి అనేది భారీ సంస్కరణ అని ప్రధాని మోడీ నాయకత్వంలో పన్నులరంగంలో తెచ్చిన కీలక సంస్కరణలుగా అమిత్‌షా అభివర్ణించారు. జిఎస్‌టి అమలును మరింతగా విజయవంతంచేసేందుకు అన్ని రాజకీయ పార్టీలు కలిసిరావాలని అమిత్‌షా పేర్కొన్నారు.

హర్యానాలో మాజీ సిఎం హుడా జనక్రాంతి యాత్ర



భూపీందర్‌సింగ్ హుడా

ఛండీఘర్, ఫిబ్రవరి 5: మనేసార్ భూకుంభకోణంలో తన పేరును సిబిఐప్రస్తావించినప్పటికీ ఏమాత్రం వెరవకుండా హర్యాణా మాజీ ముఖ్యమంత్రి భూపీందర్‌సింగ్ హుడా తన శక్తిని నిరూపించుకునేందుకు రథయాత్రను ప్రారంభిస్తున్నారు. ఈ యాత్రకు ఆయన జనక్రాంతి యాత్రగా పేరుపెట్టారు. ఈనెల 25వ తేదీనుంచి పల్వాల్ జిల్లాలోని హోడల్‌నుంచి ఈ యాత్రను ప్రారంభించనున్నారు. హర్యానా పార్టీలో ఉన్న లుకలుకలతోపాటు కాంగ్రెస్ నేతలపై బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న సిబిఐ నీతికి వ్యతిరేకంగా ఈ యాత్ర ఉంటుందన్నది పరిశీలకుల అంచనా. మొదటిదశ యాత్రను నిర్వహించేముందు జాట్‌కులస్తుల్లో శక్తివంతమైన నేతగా ఉన్న హుడా 17 మంది సిట్టింగ్ కాంగ్రెస్ ఎమ్మెల్లో 13 మందితో సుమారు నాలుగు గంటలపాటు చర్చలు జరిపారు. ఢిల్లీలోని ఆయన నివాసంలోనే ఈ విస్తృతసమావేశంజరిగింది. వంద మందికి పైగా ప్రముఖ కాంగ్రెస్ నాయకులు, మాజీ ఎమ్మెల్యేలు, ఎంపిలు 2014 లోక్‌సభలో పోటీచేసిన కాంగ్రెస్ నాయకులు, అసెంబ్లీ ఎన్నికల నేతలు వంటి వారు తమ సమావేశానికి హాజరై మద్దతునిచ్చినట్లు హుడా వెల్లడించారు. రాష్ట్ర మాజీ కాగ్రెస్ అధ్యక్షులు ఫూల్‌చంద్ ములానా, ధరమ్‌పాల్ మాలిక్, రోహతక్ లోక్‌సభ ఎంపి దీపిందర్‌సింగ్ హుడా రాజ్యసభ ఎంపి షాదిలాల్ బాత్రాలు కూడా సమావేశంలో పాల్గొన్నారు. ప్రస్తుత ప్రభుత్వాన్ని రాష్ట్రంలో గద్దెదించి రాష్ట్రాన్ని ప్రగతిపథంలోనికి తీసుకెళ్లేందుకు ఈ యాత్ర నిర్దేశించినట్లు తెలిపారు. హుడా వెనుకంజ వేసేదిలేదని, తనయాత్రను అడ్డుకునేవారే లేరని అన్నారు. సిబిఐ ఛార్జిషీటుపై హుడా స్పందిస్తూ ఇలాంటి కేసులు తననేమీ చేయలేవని ఇలాంటి కేసులు బనాయించి రాజకీయంగా పెద్ద తప్పులు చేస్తున్నారని ఆయన పేర్కొన్నారు. అందరు క్రియాశీలక కాంగ్రెస్ సభ్యులు 25వ తేదీ హోడల్‌కు రావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలోనే తన మొదటి దశ, రెండోదశ యాత్రకు సంబంధించి తుదిరూపం ఇవ్వడం జరుగుతుందని అన్నారు. మొదటిదశ యాత్ర నాలుగురోజులపాటు కొనసాగుతుందని, రెండోదశ యాత్రను రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్ తేదీలను నిర్ణయించిన తర్వాత బడ్జెట్ సమావేశాలకు అనుగుణంగా యాత్ర కొనసాగుతుందని అన్నారు. హుడా తనయాత్రను మొత్తంగా ప్రస్తుత సిఎం మనోహర్ లాల్‌ఖట్టర్ ఆధ్వర్యంలోని బిజెపిపైనే దృష్టికేంద్రీకరించి నడుపుతారని అంచనా. అంతేకాకుండా ప్రజల్లో తనకు ఉన్న పరపతిని కూడా హుడా ఈయాత్రద్వారా చాటిచెరప్పాలని నిర్ణయించుకున్నట్లుతెలుస్తోంది. హర్యానా కాంగ్రెస్‌లో లుకలుకలు ఎక్కువగా ఉన్నాయి. పార్టీ ఛీఫ్‌కోసం అనేకమంది పోటీపడిన పరిణామాలు గతంలో ఉన్నాయి. అయితే సిబిఐ ఛార్జిషీటుతో ప్రస్తుత అధ్యక్షుడు తన్‌వర్ స్థానంలో హుడా అవకాశాలను దెబ్బతీసాయని భావించాలి. రెండు పర్యాయాలు ముఖ్యమంత్రిగాపనిచేసిన హుడాకు ఈ రథయాత్ర తాజా పొలిటికల్‌గేమ్ అని పరిశీలకులు చెపుతున్నారు. జాట్‌కులస్తుల్లో పటిష్టమైన శక్తివంతమైన నేతగా ఎదిగిన హుడా తన ప్రత్యర్థులను ఈ యాత్రతో పక్కకు నెట్టేస్తారని అంచనా. వచ్చే ఏడాదే హర్యానా రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలకు వస్తున్న తరుణంలో ఈ యాత్ర రాజకీయంగా హుడాకు కలిసి వస్తుందని పార్టీపరంగా ఆయన బేస్ పెరుగుతుందని నిపుణులు అంచనాలు వేస్తున్నారు.

రమణ్‌సింగ్ ఎక్కడ పోటీచేస్తే.. అక్కడ నామినేషన్ వేస్తా

మాజీ ముఖ్యమంత్రి అజిత్‌జోగి



జనతా కాంగ్రెస్ ఛత్తీస్‌ఘర్ అధినేత అజిత్‌జోగి

రాయ్‌పూర్, ఫిబ్రవరి 5: ఛత్తీస్‌ఘర్ అసెంబ్లీ ఎన్నికల్లో ప్రస్తుత ముఖ్యమంత్రి రమణ్‌సింగ్‌కు వ్యతిరేకంగా పోటీచేస్తామని జనతా కాంగ్రెస్ ఛత్తీస్‌ఘర్ అధినేత అజిత్‌జోగి వెల్లడించారు. స్థానిక హిందూ డైలీకి ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన మాట్లాడుతూ ప్రస్తుత ముఖ్యమంత్రి రమణ్‌సింగ్‌పై పోటీచేస్తానని స్పష్టంచేసారు. 90 అసెంబ్లీ స్థానాలకు తమపార్టీ పోటీచేస్తుందని, అధికార బిజెపిని ఓడించేందుకే శక్తివంచన లేకుండా కృషిచేస్తామని వెల్లడించారు. రమణ్‌సింగ్ సొంత నియోజకవర్గం రాజ్‌నందన్‌గాంవ్‌లో ఈనెల 11వ తేదీ జరిగే ర్యాలీలోనే తన అభ్యర్థిత్వాన్ని ప్రకటిస్తానని వెల్లడించారు. ప్రస్తుత ముఖ్యమంత్రి ఏస్థానంనుంచి పోటీచేస్తారో అక్కడినుంచే తానుకూడా నామినేషన్ వేస్తానని అజిత్‌జోగి ప్రకటించారు. తనను రాజకీయంగా హత్యచేసేందుకు రమణ్‌సింగ్ వేసిన కుయుక్తులన్నింటినీ ఎదుర్కొన్నానని 14ఏళ్ల రమణ్‌సింగ్ పాలనలో తనపైఎన్నో కుట్రలుచేసారన్నారు. అయితే కాంగ్రెస్ పార్టీతో ఎలాంటి పొత్తులు ఉండవని, సొంతంగానే ఒంటరిగా పోటీ చేస్తుందని అన్నారు. 2016 జూన్‌నెలలో జోగి జనతా కాంగ్రెస్ ఛత్తీస్‌ఘర్ పార్టీని స్థాపించారు. కాంగ్రెస్ పార్టీ నుంచి రాజీనామా చేసిన తర్వాత ఆయన ఈ నిర్ణయాన్ని ప్రకటించారు. తన కుమారుణ్ణి ఆరేళ్లపాటు కాంగ్రెస్ పార్టీ బహిష్కరించిన నేపథ్యంలో ఆయన రాజీనామా చేసారు. ఛత్తీస్‌ఘర్‌లో జరిగిన ఉప ఎన్నికల్లో బిజెపి గెలిచేందుకువీలుగా తన తనయుడు వ్యవహరించారన్న అభియోగాలపై కాంగ్రెస్ పార్టీ ఆయన్ను ఆరేళ్లపాటు బహిష్కరించింది. అలాగే బిజెపి దాఖలుచేసిన గిరిజన హోదా కేసులో కూడా గత ఏడాది కాలంగా జోగి చిక్కులు ఎదుర్కొంటున్నారు. ఛత్తీస్‌ఘర్ హైకోర్టు ఉత్తర్వుల ఆధారంగా రాష్ట్ర ప్రభుత్వం ఒక ఉన్నతస్థాయి కమిటీని ఏర్పాటుచేసి పరిశీలనకు నియమించింది. ఈ కమిటీ తన నివేదికను జూన్ నెలలో అందచేసింది. ఈ నివేదికలోనే జోగి గిరిజనుడు కానేకాదని స్పష్టంచేసింది. రాష్ట్ర హైకోర్టు రాష్ట్ర ప్రభుత్వాన్ని ఒక కమిటీ ఏర్పాటు చేసి విచారించాలని సూచించింది. బిజెపి ఎంపి నంద్‌కుమార్ సాయి మాజీ ముఖ్యమంత్రి జోగి నకిలీ పత్రాలతో ఎస్‌టి హోదాను తెచ్చుకున్నారని రిట్‌పిటిషన్ దాఖలు చేసారు. గతవారంలో కోర్టు రాష్ట్ర ప్రభుత్వాన్ని మరోసారి కమిటీని నియమించాలని ఆదేశించి జోగికి కొంత ఊరటనిచ్చింది. అయితే బిజెపి మాత్రం జోగి ఎన్నికల్లో పోటీ చేయడాన్ని ఖాతరుచేయడంలేదు. జోగి మాట్లాడేముందు ఆలోచించుకోవాలని సూచించింది. కాంగ్రెస్ అధ్యక్షుడు భూపేష్ భాగేల్‌పై పోటీచేస్తానని గతంలోప్రకటించారని, ఇపుడు ఛత్తీస్‌ఘర్ ముఖ్యమంత్రిపై పోటీచేస్తానని చెపుతున్నారని ఎక్కడెక్కడ పోటీచేస్తారో ముందుగానే ఆలోచించుకుని పనిచేయాలని బిజెపి అధికార ప్రతినిధి సచ్చిదానంద్ ఉపాసనే వెల్లడించారు. ప్రజలు మూడేళ్లపాటు జోగి ప్రభుత్వాన్ని గమనించారని, జోగిగురించిప్రజలకు ఎరుకేనని బిజెపి నేత పేర్కొన్నారు. అంతేకాకుండా రానున్న ఎన్నికలకోసం జోగి నిధులను సమీకరిస్తున్నట్లు కూడా వినవచ్చింది. ఇందుకోసం తన మద్దతుదారులకు విందులు ఇస్తున్నట్లు బిజెపి ఆరోపిస్తోంది. రాయ్‌పూర్‌లో గడచిన నెలరోజుల్లోనే ఇలాంటి విందులు రెండుజరిగాయి. ఈనెల 11వ తేదీ మరోసారి రాజ్‌నందన్‌గాంవ్‌లో ఈతరహా విందు ఏర్పాటుచేస్తున్నట్లు పార్టీ శ్రేణులే పేర్కొంటున్నారు.

లాలూప్రసాద్‌ను కలిసిన శరద్ యాదవ్



జెడియు అధ్యక్షుడు శరద్ యాదవ్

రాంచి, ఫిబ్రవరి 5: దాణా కుంభకోణంలో జైలుశిక్ష అనుభవిస్తున్న ఆర్‌జెడిఅధినేత లాలూప్రసాద్ యాదవ్‌ను జెడియు అధ్యక్షుడు శరద్ యాదవ్, జార్ఖండ్ మాజీ ముఖ్యమంంత్రి బాబూలాల్ మరాండి కలుసుకున్నారు. జార్ఖండ్‌లోని బిర్సా ముండా జైలులో ఉన్న లాలూను కలిసి ఆయన ఆరోగ్యంపై వాకబు చేసారు. జార్ఖండ్ వికాస్ మోర్చా ప్రజా తాంత్రిక్ ఎమ్మెల్యే ప్రదీప్ యాదవ్ కూడా వీరివెంట ఉన్నారు. నితీష్‌కుమార్‌తో తెగతెంపులు చేసుకున్న తర్వాత శరద్ యాదవ్ తన సొంత కుంపటిని కొనసాగిస్తూ మొదటిసారిగా ఆదివారం రాత్రి జార్ఖండ్‌కు వచ్చి బాబూలాల్ మరాం డిని కలుసుకున్నారు. వచ్చే 2019 సార్వత్రిక ఎన్నికలకుగాను ఎన్‌డిఎ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రతిపక్షాలను ఐక్యంచేసే అంశంపై ఇరువురి మధ్య చర్చలు జరిగాయి. కేంద్రం 2014లో ఇచ్చిన హామీలు నిలబెట్టుకోవడంలో ఘోరంగా విఫలమైం దని, విభజన రాజకీయాలతో సమస్యలు సృష్టిస్తు న్నదని ఆరోపించారు. ఆర్‌జెడి అధినేతతో ఇరు వురు నేతలు 45 నిమిషాలపాటు చర్చించారని బిర్సా ముండా జైలు సూపరింటెండెంట్ అశోక్ చౌదరి వెల్లడించారు. వీరి భేటీ అనంతరం కూడా ఎలాంటి వ్యాఖ్యలు చేయలేదు. దేవ్‌ఘర్ ట్రెజరీ నుంచి 1991, 1994 సంవత్సరాల్లో అక్రమ మార్గాల్లో ప్రభుత్వ నిధులు విత్‌డ్రా కావడంపై లాలూ ప్రసాద్‌ప్రమేయం ఉందన్న ఆరోపణలపై సిబిఐ ఆయన్ను అరెస్టు చేసింది. రాంచి జైలులో ఉన్నత శ్రేణి సెల్‌లో ఆయన్ను ఉంచారు. ఆయన కుమారులు తేజస్వి యాదవ్, తేజ్ ప్రతాప్ యాదవ్‌లు కూడా జార్ఖండ్ ముక్తి మోర్చా తాత్కాలిక అధ్యక్షుడు, జార్ఖండ్ ప్రతిపక్ష నాయకుడు హేమంత్ సోరెన్‌ను రాంచిలో కలుసుకుని చర్చించారు. తేజస్వి మాట్లాడుతూ ఆయనతో కలిసి చర్చించిన తర్వాత ఆర్‌జెడి జార్ఖండ్‌లో బిజెపికి వ్యతిరేకంగా ఒక సమైక్యశక్తిని ఏర్పాటు చేస్తుందని, వచ్చే 2019 సార్వత్రిక అసెంబ్లీ ఎన్ని కలకు బిజెపికి గుణపాఠం చెప్పేందుకు ఈ కూటమి పనిచేస్తుందని అన్నారు.

కంది కొనుగోలు ఉపకేంద్రాల ఎత్తివేత

ముందస్తు సమాచారం లేక రైతుల పాట్లు
బషీరాబాద్ సెంటర్‌ను సందర్శించిన మంత్రి

తాండూరు, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త: లక్ష్మానికి మించి కందులు కొనుగోళ్లు చేపట్టడంతో ఎలాంటి ముందస్తు సమాచారం లేకుండా ప్రభుత్వం ఉప కేంద్రాలను ఎత్తివేసింది. రెండు వారాల క్రితమే ప్రారంభమైన కంది కొనుగోలు ఉప కేంద్రాలను ఆదివారం రాత్రి మూసివేశారు. ఈ సమాచారం తెలియక రైతులు పలు చోట్ల ఆందోళన చేపట్టారు. వికారాబాద్ జిల్లా పెద్దేముల్, బషీరాబాద్, లక్ష్మీ నారాయణపూర్ తదితర కేంద్రాల్లో సోమవారం రైతులు ఆందోళనకు దిగారు. పెద్దేముల్‌లో కాంగ్రెస్ నాయకులు ధర్నాకు ఉపక్రమించారు. పార్టీ ఇన్చార్జ్ యం.రమేష్ మహరాజ్ నాయకత్వంలో రైతులు, నాయకులు రోడ్డుపై బైఠాయించి ధర్నా చేపట్టారు. ఉప కేంద్రాన్ని కొనసాగించి రైతులకు మేలు చేయాలని మార్క్‌ఫెడ్ మేనేజింగ్ డైరెక్టర్‌కు ఫోన్ చేసి విజ్ఞప్తి చేశారు. అందుకు సానుకూలంగా స్పందించిన ఎం.డి. కంది ఉపకేంద్రాలను కొనసాగిస్తామని హామీ ఇవ్వడంతో ధర్నా విరమించారు. కానీ సాయంత్రం సదరు ఉన్నతాధికారి కాంగ్రెస్ నాయకులకు ఫోన్ చేసి ఎత్తి వేసిన కేంద్రాలు తెరిచే అవకాశాలు లేవని తేల్చి చెప్పారు. ఈ నిర్ణయంపై కాంగ్రెస్ ఇన్చార్జ్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ఉప కేంద్రాలు కొనసాగించాలని డిమాండ్ చేశారు. మంగళవారం రైతులు చేపట్టే ఆందోళనకు మద్దతుగా నిలుస్తామని స్పష్టం చేశారు. ఇలా ఉండగా ఉప కేంద్రాలు ఎత్తేశారన్న సమాచారం తెలుసుకున్న మంత్రి పి.మహేందర్‌రెడ్డి బషీరాబాద్ కందుల కొనుగోలు కేంద్రాన్ని సందర్శించారు. మంత్రి రాగానే పెద్ద ఎత్తున రైతులు తమ గోడు వినిపించారు. మార్కెటింగ్‌శాఖ మంత్రి టి.హరీష్‌రావుతో వర్తించి పునఃప్రారంభించేలా చర్యలు తీసుకుంటామని మహేందర్‌రెడ్డి హామీ ఇచ్చారు. ఐదారు రోజులుగా కేంద్రం వద్ద పడిగాపులు కాస్తున్నామని రైతులు వాపోయారు. ఎప్పటికప్పుడు తూకం వేసినా ఇంకా 20 వేల బస్తాల నిల్వలు ఉన్నాయి. ప్రభుత్వం రాత్రికి రాత్రే సబ్ సెంటర్ల మూసివేత నిర్ణయంతో రైతులు విచారం వ్యక్తం చేశారు. ప్రస్తుతం జిల్లాలో తాండూరు, వికారాబాద్, పరిగి, ధారూరు, మర్పల్లిలో కొనుగోలు కేంద్రాలను కొనసాగిస్తామని మార్క్‌ఫెడ్ జిల్లా మేనేజరు జ్యోతి, డిసిఎంఎస్ జిల్లా బిజినెస్ మేనేజరు శివారెడ్డి తెలిపారు. కోటపల్లి, పెద్దేముల్, బషీరాబాద్, లక్ష్మీ నారాయణపూర్, కులకచర్ల తదితర ఉప కేంద్రాలను మూసివేశామని ప్రకటించారు. ఆయా ప్రాంత రైతులు సమీప కొనుగోలు కేంద్రాలకు సరకు తీసుకురావాలని సూచించారు. కేవలం 12 రోజుల కిందటే సబ్ సెంటర్లను మంత్రి ప్రారంభించారు. రోజూ వేల సంఖ్యలో కందుల బస్తాలు తీసుకువస్తున్నారు. ఇంకా రైతుల వద్ద పెద్ద మొత్తంలో కందులు నిల్వలు ఉన్నాయి. వ్యవసాయ మార్కెట్ యార్డుల్లో వ్యాపారులు కనీస మద్దతు ధర కూడా ఇవ్వనందున ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలపై ఆశలు పెటుకున్నారు. వికారాబాద్, పరిగి, తాండూరు కేంద్రాల్లో ఎక్కువ మంది సిబ్బందిని ఏర్పాటు చేసి రైతుల సరకు సకాలంలో తూకం వేయాలని ప్రభుత్వం ఆదేశించారు. రాష్ట్ర వ్యాప్తంగా పలు చోట్ల కందుల కొనుగోళ్ళలో జరిగినట్లు ఆరోపణలు రావడం, పలువురిపై పట్టుబడటంతో ప్రభుత్వం సీరియస్‌గా తీసుకుంది. జనగామ, నారాయణపేట, మహబూబ్‌నగర్, ఉమ్మడిరంగారెడ్డి ప్రాంతాల్లో పలు అక్రమాలు జరిగినట్లు ప్రభుత్వ దృష్టికి వచ్చింది. దాంతో మార్కెటింగ్‌శాఖ కమిషనరేట్ నుంచి ప్రత్యేక నిఘా బృందాలను నియమించి పర్యవేక్షణకు పంపించారు.

అందులో భాగంగా సోమవారం ఇద్దరు అధికారుల బృందం తాండూరు కొనుగోలు కేంద్రాన్ని సందర్శించింది. రైతుల జాబితా, సరకు స్టాకు వివరాలపై ఆరాతీశారు. కొంతమంది రైతుల ఫోన నెంబర్లకు ఫోన్ చేసి ఎన్ని ఎకరాలలో కంది పంట వేశారని, సరకు ఎక్కడ విక్రయించారని ప్రశ్నించారు. దాంతో నిఘా అధికారుల బృందం సంతృప్తి వ్యక్తం చేసింది.



బషీరాబాద్ సెంటర్‌లో కందుల బస్తాల లాట్లతో నింపిన రైతులు

బడ్జెట్‌పై కెసిఆర్ మాట్లాడరేం?

మాజీ ఎంపి పొన్నం ప్రభాకర్

హైదరాబాద్, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు తీవ్రంగా అన్యాయం జరిగిందని నిధుల కేటాయింపులలో హామీల అమలులో రాష్ట్రానికి తీవ్ర అన్యాయం జరుగుతుంటే ముఖ్యమంత్రి కెసిఆర్ ఎందుకు స్పందించడం లేదని మాజీ ఎంపి పొన్నం ప్రభాకర్ విమర్శించారు. సోమవారం గాంధీభవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ టిఆర్ఎస్, బిజెపిలు తోడుదొంగలుగా వ్యవహరిస్తున్నారని అన్నారు. తెలంగాణకు బడ్జెట్‌లో ఒక్క పైసా రాకున్నా ఒక్కమాట మాట్లాడడం లేదని, విభజన చట్టంలో ఇచ్చిన హామీలు అమలు కాకున్నా కెసిఆర్ పిల్లలాగా మోడీకి భయపడుతూ ఫామ్‌హౌజ్‌లో కునుకు తీస్తున్నారని విమర్శించారు. కేంద్ర బడ్జెట్‌లో వ్యవసాయానికి 11లక్షల కోట్ల రూపాయలు ఇచ్చినట్లు చెప్పుకుంటున్న వాస్తవానికి రైతులకు ఒరిగిందేమీ లేదన్నారు. ప్రధాన పంటలకు మద్దతు ధర విషయంలోనూ అన్యాయం జరిగిందని, సాగు, వ్యవసాయ మండలి సిఫారసులను పక్కన పెట్టి మద్దతు ధర ప్రకటించిందన్నారు. ఇది రైతాంగాన్ని తీవ్రంగా మోసం చేసే ప్రక్రియగా అభివర్ణించారు. దేశ వ్యాప్తగా 10వేల మంది రైతులు ఆత్మహత్యలు చేసుకుంటే తెలంగాణలో 3400మంది ఆత్మహత్యలు చేసుకున్నారని అయినా ప్రభుత్వం నుంచి ఆత్మహత్యల నివారణకు తీసుకున్న చర్యలు లేవని విమర్శించారు. తెలంగాణకు అన్యాయం జరిగితే మోడపై యుద్ధం చేస్తానన్న కెసిఆర్ ఇత అన్యాయం జరుగుతుంటే ఎందుకు మౌనంగా ఉన్నారని ప్రశ్నించారు. తెలంగాణకు అన్యాయం జరిగితే జంతర్ మంతర్ వద్ద ధర్నా చేస్తానన్న కెసిఆర్ బిజెపి విషయంలో ఎందుకు ఒత్తిడి తేవడం లేదన్నారు. దేశంలో 12కోట్ల మంది నిరుద్యోగులు ఉద్యోగాల కోసం పడిగాపులు కాస్తున్నారని, మోడీ అనాలోచిత నోట్ల రద్దుతో దేశంలో మరో 50లక్షల మంది ఉద్యోగులు నిరుద్యోగులయ్యారని, మరికొందరు ఉపాధిని కోల్పోయారని విమర్శించారు. విభజన చట్టంలో ప్రకటించిన ఏ ఒక్క హామీలు అమలు చేయకున ఆన సిఎం మౌనంగా దద్దమ్మలా ఎందుకు ఉన్నారని అన్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలో తెలంగాణ ఎంపిలు ఎంత పౌరుషం చూపారని, తమని స్ఫూర్తిగా తీసుకుని తెలంగాణ ఎంపిలు నిధుల కోసం కేంద్ర ప్రభుత్వంపై ఉద్యమించాలని డిమాండ్ చేశారు. తెలంగాణ ఎంపిలు ఇంత మంది ఉండి ఒక్క పైసా సాధించక ఏం చేస్తున్నారని, దమ్ముంటే రాజీనామా చేసి ప్రభుత్వాన్ని నిలదీయాలని అన్నారు. సాగునీటి ప్రాజెక్టులు రాకున్నా ప్రత్యేక నిధులు రాకున్నా విభజన చట్టం హామీలు అమలు చేయకున్నా టిఆర్ఎస్ ఏం చేస్తుందని ప్రశ్నించారు. కెసిఆర్‌పై సిబిఐ కేసు లున్నాయనే నరేంద్రమోడీకి భయపడుతున్నారని వస్తున్న ప్రచారానికి కెసిఆర్ వైఖరి బలం చేకూర్చుతుందన్నారు. ఎలాంటి లోపాయకారి ఒప్పందం లేకపోతే బిజెపి పాలనపై ఉద్యమించాలని డిమాండ్ చేశారు. గతంలో కెసిఆర్ చేసిన అవినీతి వల్లే తెలంగాణ ప్రయోజనాలను ఫణంగా పెటారని పొన్నం ఆరోపించారు.

పురాతన పంచలోహ విగ్రహాలపై అంతరాష్ట్ర దొంగల గురి

దేశ వ్యాప్తంగా మారుమూల ప్రాంతాలలో పర్యాటకులుగా సందర్శన
లోకల్ నేరగాళ్లతో మిలాఖత్,వీలు చిక్కినపుడు విగ్రహాల చోరీ

హైదరాబాద్, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త: దేశ వ్యాప్తంగా మారుమూల ప్రాంతాలలో గల పురాతన దేవాలయాల్లో వున్న శతాబ్దాల నాటి ఖరీదైన పంచలోహ విగ్రహాల ను అంతరాష్ట్ర దొంగల ముఠాలు వరుసగా చోరీ చేస్తుండడం పోలీసులకు సవాల్‌గా మారింది. ఒక్క తెలంగాణ, ఎపియే కాకుండా అనేక రాష్ట్రాల్లో ఈ నేరగాళ్లు పంచ లోహ విగ్రహాలను పక్కా పథకంతో చోరీ చేస్తూ విదేశాలకు అమ్ము తున్న ఘటనలు ఎక్కు వవుతున్నాయి. విదేశాల్లో పురాతన పంచలోహ విగ్రహాలకు భారీ డిమాండ్ వుండడంతో అంతరాష్ట్ర ముఠాలు అదేపనిగా ఈ విగ్రహాలను తస్కరిస్తున్న ఉదంతాలు అంతకంతకూ పెరిగి పోతున్నాయి. మారుమూల ప్రాంతాలలో గల పాతకాలం నాటి దేవాలయాలకు పెద్దగా భద్రత లేకపోవడం, లోకల్ నేరగాళ్లు అంతరాష్ట్ర ముఠాల దొంగలతో చేతులు కలుపుతుండడం కూడా పంచ లోహ విగ్రహాల చోరీలకు ఊ తం కల్పిస్తున్నాయి. ఈ తరహా నేరాలపై పోలీసులు ఉక్కుపాదం మో పుతూ పలువురిని అరెస్టు చేస్తూ పురాతన విగ్ర హాలను స్వాధీనం చేసుకుంటున్నా నేరగాళ్ల ఆగడా లు మాత్రం ఆగడం లేదు. పంచలోహ విగ్రహాలు. రాచరికం,జమీందార్లహయాంలో వందల సంఖ్యలో వున్న దేవాలయాల్లో ఎక్కువగా వుండేవి. అప్పట్లో దాదాపు ప్రతీ దేవాలయంలో పురాతన పంచలోహ విగ్రహాలు వుండేవనడంలో ఎలాంటి అతిశయోక్తి కాదు. అప్పట్లో వున్న దేవాలయాలకు పాలకుల అండదండలు, ఆదరణ దండిగా వుండడంతో అ వి ఓ వెలుగు వెలిగేవి. అయితే రాచరికం అంతరించడం, జమీందార్ల శకం ముగియడంతో వారి హయాంలో వెలిగిపోయిన దేవాలయాలు క్రమేపి ఆదరణ కోల్పోయి ఏదో మొక్కుబడిగా ఆయా గ్రామాలలోని దేవాలయాల కమిటీల ఏలు బడిలో వుంటున్నాయి. ఇందులో అనేక దే వా లయాలు దేవాదాయ శాఖ ఆధీనంలో వున్నా చాలా వరకు దేవాలయాలు ఇప్పటికీ ప్రైవేటు వ్యక్తుల ఆధీనంలోనే వుండడం గమనార్హం. ఇందులో చాలా వరకు దేవాలయాలు పట్టణ ప్రాంతాలకు దగ్గరగా వుండే గ్రామాల లోనే వుండడం మరో విశేషం. హైదరాబాద్ వరకే వస్తే శివార్లలోని అనేక గ్రామాలలో పదుల సంఖ్యలో పురాతన దేవాలయాలు వున్నాయి. ఈ దేవాలయాలన్నీ ఎత్తయిన కటడాలతో చూపరులను ఇట్టే ఆకర్షించే విధంగా వుండడం గమనార్హం. ఈ దేవాలయాల్లోనే అతి పురాతన పంచలోహ విగ్రహాలు వున్నాయి. అయితే ఈ దేవాలయాలకు ఎలాంటి భద్రతలేక పోవడం చెప్పుకోదగ్గ అంశం. ఉదయం, సాయంత్రం వేళల్లో పూజారులు వచ్చి స్వామి వార్లకు, అమ్మ వార్లకు పూజలు చేయడం, ఇక్కడకు వచ్చే భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించడం వరకే వారి విధి. ఉగాది, శ్రీరామ నవమి,దసరా,దీపావళివంటి పండగల సమయాల్లో జరిగే వేడుకలు మాత్రం ఘనంగా జరుగుతుంటా యి. మిగతా సమయాల్లో దేవాలయా దరిదాపుల్లోకి ప్రజల అలజడి పెద్దగా వుండదు. ఇక కొన్ని దేవాలయాల్లో పూజారులు వుండేందుకు వసతి సౌకర్యాలు వుండగా ఇంకొన్నింటిలో ఈ తరహా వసతులు లేవు. ఈ కారణంగా చాలా దేవాలయాలను పూజారులు సాయంత్రం వేళ తాళాలు వేస్తున్నారు. సరిగ్గా ఈ అంశం దొంగలకు కలిసి వస్తోందని చెప్పాలి. ఈ క్రమంలోనే స్థానిక నేరగాళ్లతో మిలాఖత్ అయి తాళాలు వేసిన దేవాలయాల నుంచి పురాతన పంచలోహ విగ్రహా లను కాజ ేస్తున్నారు. దేవాలయాల నుంచి విగ్రహాలను కాజేసే ముందు దొంగలు, పర్యాటకలుగా, భక్తులుగా అక్క డకి వస్తారు. దేవాలయాల్లో పూజలు కూడా చేస్తారు. ఇదే సమయంలో దేవాలయాల చరిత్రను తెలుసుకుంటారు. భద్రత గురించి వాకబు చేస్తారు. దేవాలయాలు వుండే ప్రాంతం నుంచి పోలీసు స్టేషన్లు ఎంత దూరంలో వున్నాయనే విషయాన్ని ఆరా తీస్తారు. అనంతరం పలుమార్లు రెక్కీ నిర్వహించి రాత్రి వేళల్లో తాళాలు పగులగొట్టి విగ్రహాలను తస్కరిస్తారు. విగ్రహాల చోరీ తరువాత వాటిని భద్రంగా తమకు నమ్మకంగా వుండే ఏజెంట్ల వద్ద దాచి పెడతారు.

దేవాలయాల సందర్శన, విగ్రహాల చోరీ సందర్భంలో అంతరాష్ట్ర దొంగలు బస్సులు లేదా కార్లలో ప్రయాణిస్తారు. కార్లలో ప్రయాణించే సమయంలో సిసి కెమెరాల్లో చిక్కే వీలుండడంతో కార్లకు దొంగ నంబర్ ప్లేట్లను అమరుస్తారు. ఇదే సమయంలో తమ ముఖాలు కనిపించకుండా వుండేందుకు చిత్ర విచిత్ర వేషాలు ధరిస్తారు. ఇక విగ్రహాల చోరీ తరువాత వాటిని విదేశాలకు తరలించడం అతి పెద్ద కార్యక్రమం అని చెప్పాలి. మొదట విదేశాల్లో వీటిని కొనే వారి కోసం వాకబు చేస్తారు. వారి వివరాలను తెలుసు కుంటా రు. తమ వద్ద వున్న విగ్రహాల ఫోటోలను వాట్సాప్ ద్వారా పంపి వీలైనంత ఎక్కువగా డబ్బు లు రాబట్టేలా చూస్తారు. ఇదే సమయంలో మధ్య వర్తులతో సంప్రదింపులు జరుపుతారు. అనంతరం డీల్ కుదరగానే విగ్రహాలను మధ్య వ ర్తులకు అప్పగించి డబ్బులు తీసుకుంటారు. ఇలా ఇప్పటి వరకు దేశంలోని అనేక రాష్ట్రాలలోని వేలాది పురాతన దేవాలయాల నుంచి వేల సంఖ్యలోని పురాతన పంచ లోహ విగ్రహాలను అంతరాష్ట్ర దొంగలు దొంగిలించారని పోలీసుల గణాంకాలు చెబుతున్నాయి.

అమెరికా, బ్రిటన్, జర్మనీ దేశాలలోని ప్రభుత్వ మ్యూజియంలలో ఇండియాలోని పలు ప్రాంతాలలోని దేవాలయాల్లో చోరీకి గురైన పంచ లోహ విగ్రహాలు వుండడం ఇందుకు ఉదాహరణగా చెప్పాలి. విదేశాలలోని మ్యూజియంలలో వున్న పంచలోహ విగ్రహాలలో ఎక్కువగా గణపతి, సీతాదేవి సమేత శ్రీరాముడు, రుక్మిణి, సత్యభామ సమేత శ్రీకృష్ణుడు, శివ పార్వతుల విగ్రహాలు, అమ్మ వారి విగ్రహాలు ఎక్కువగా వున్నాయి. తమిళనాడుకు చెందిన కొన్ని దేవాలయాల్లో చోరీకి గురైన పంచ లోహ విగ్రహాలు జర్మనీ దేశంలో దొంగల వద్ద పట్టుబడగా అక్కడి మ్యూజియంలో వుండడంతో వాటిని ఇక్కడకు రప్పించేందుకు ఆ రాష్ట్రం పదేళ్లుగా న్యాయస్థానంలో పోరాడుతోంది. ఇందులో నటరాజ విగ్రహం ముఖ్యమైనదిగా తేలింది.

కోట్లాది రూపాయలు చేతులు మారుతున్నాయి. పంచలోహ విగ్రహాల చోరీల క్రమంలో అంతరాష్ట్ర దొంగలు కోట్లాది రూపాయలను ఆర్జిస్తున్నారు. వందల సంఖ్యలో వున్న అంతరాష్ట్ర దొంగల మధ్య మంచి సమ న్వయం వుందని పోలీసుల విచారణలో తేలిన మరో అంశం. కేవలం కొన్ని సందర్భాలలో మాత్రమే ఈ నేరగాళ్లు పట్టుబడుతున్నారు. ఆదివారం నాడు సిటీ పోలీసుల కు పట్టుబడ్డ అంతరాష్ట్ర పంచలోహ విగ్రహాల దొంగలు కర్నాటకలోని బీదర్‌కు చెందిన షేక్ హైదర్, షేక్ అజీజ్‌లు సుమారు ఐదేళ్లుగా ఈ తరహా నేరాల్లో ఆరితేరారని పోలీసుల విచారణలో తేలింది. వీరు ఇప్పటి వరకు మహారాష్ట్ర, తెలంగాణలలో పురాతన దేవాలయాల్లో ఖరీదైన పంచలోహ విగ్రహాలను చోరీచేశారు. తెలంగాణలోని కామారెడ్డిలోని మా రుమూల గ్రామంలో గల వేణుగోపాలస్వామి దేవాలయం నుంచి వేణుగోపాల స్వామి, రుక్మిణి దేవి, సత్యభామ దేవి విగ్రహాలను నెల రోజుల క్రితమే చోరీ చేశారు. వీటి విలువ అంతర్జాతీయ మార్కెట్లో మూడు కోట్ల రూపాయలు. 600 ఏళ్ల నాటి ఈ విగ్రహాలు ఎన్నో తరాలుగా ఆ ప్రాంతంలోని దేవాలయం లో వుంటూ ప్రజల పూజలు అందుకుంటున్నాయి.


ఈ విషయాన్ని తెలుసుకున్న హైదర్, అజీజ్‌లు పక్కా వ్యూ హంతో ఈ విగ్రహాలను కాజేశారు. అయితే వీరి కదలిక లపై నిఘా వుంచిన పోలీసులు ఇద్దరిని అంత కు మించిన వ్యూహంతో పట్టుకుని విగ్రహాలను స్వా ధీనం చేసుకున్నారు. కాగా దేవాలయాల్లో భద్రత లేక పోవడం వల్లే వి గ్రహాల చోరీ జరుగుతుందని ఆయా ప్రాంతాల ప్రజలు అంటున్నారు. పోలీసు శాఖ ఏర్పాటు చేస్తున్న సిసి కెమెరాలను పంచలోహ విగ్రహాలున్న అన్ని దేవాలయాలలో అమర్చి వాటిని సమీప పోలీసు స్టేషన్లలో అనుసంధానం చే యా లని వారు కోరు తున్నారు. ఇదే సమయంలో ఈ దేవాలయాల వద్ద పోలీసు గస్తీ నిర్వహించాలని వారు కోరు తున్నారు.

పోలీసు నిఘా వుందని తెలిస్తే దొంగలు దేవాలయాల వైపు వచ్చే అవ కాశాలు వుండవని ప్రజలు బావిస్తున్నారు.

భర్తపై దాడి, తుపాకీతో వచ్చి కాపాడిన భార్య

చెన్నై, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త: తన కళ్లముందే భర్తను కొడుతూ ఉంటే తట్టుకోలేకపోయింది ఆ భార్య. 'నా భర్త మీదే చెయ్యి వేస్తారా' అంటూ తుపాకీ తీసి దాడి చేస్తున్నవారిపై గురిపెట్టింది. సినిమాను తలపించే ఈ ఘటన ఉత్తరప్రదేశ్ రాజధాని లఖ్‌నవూలో జరిగింది. లఖ్‌నవూలోని కాకోరి ప్రాంతానికి చెందిన అబిద్ అలీ వృత్తిపరంగా జర్నలిస్టు. సోమవారం ఉదయం అలీ తన ఇంటిముందు నిల్చుని మరో వ్యక్తితో మాట్లాడుతున్నాడు. ఇంతలో అక్క డికి వచ్చిన నలుగురు వ్యక్తులు అలీపై దాడి చే యడం ప్రారంభించారు. అందు లోని ఓ వ్యక్తి పరు గెత్తుకుని వెళ్లి రాడ్ తీ సుకొచ్చి మరీ అలీని కొట్టాడు. అలీ అరుపులు విన్న అతడి భార్య వెంటనే ఇంటి నుంచి బయటకు పరుగెత్తుకుంటూ వచ్చింది. మా మూలుగా కాదు. చేతిలో తుపాకీతో వచ్చి. దుండ గులపైకి గురి పెట్టింది. వారిని భయపెట్టేందుకు కొన్ని రౌండ్లు కాల్పులు కూడా జరిపింది. దీంతో భయ పడిపోయిన ఆ దుండ గులు అక్కడి నుంచి పారి పోయారు. ఈ ఘటనంతా అక్కడి సీసీటీవీల్లో రికార్డయింది. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు తెలిపారు. అయితే అలీపై ఎవరు దాడి చేశారన్నది మాత్రం ఇంకా తెలి యరా లేదు. కాగా..అలీ భార్య వృత్తిపరంగా లాయర్ అని తెలుస్తోంది.

చైనా పాకిస్థాన్ కారిడార్‌పై భారత్ దాడులు



భారత్ దాడులకు పాల్పడవచ్చని పాకిస్థాన్ చెబుతున్న చైనా-పాక్ ఆర్థిక కారిడార్‌లోని ఒక ప్రాంతం

ఇస్లామాబాద్, ఫిబ్రవరి 5: చైనాపాకిస్తాన్ ఆర్థిక కారిడార్‌లో ఏర్పాటుచేయనున్న ప్రాజెక్టులను లక్ష్యంగాచేసుకుని భారత్ దాడులుచేసే అవకాశం ఉందని పాకిస్తాన్ అంతర్గత వ్యవహారాల చెపుతున్నట్లుగా పాక్ మీడియా వార్తాకథనాలను ప్రచురించింది. కారకోరమ్ హైవేపై ఉన్న ప్రాజెక్టులపై దాడులుచేసేందుకు భారత్ వ్యూహరచనచేస్తోందని పాకిస్తాన్‌కు చెందిన డాన్ దినపత్రిక ఉటంకించింది. ఇటీవల సరిహద్దుల్లో బరితెగించి కాల్పులకు పాకిస్తాన్ తెగబడుతున్నందున భారత్ ప్రతీకారంగా ఈ ప్రాజెక్టులపై దాడులుచేసే ప్రమాదం ఉందని పాక్ మీడియా అభూతకల్పనలతో కథనాలు ప్రచు రించింది. అంతేకాకుండా అంతర్గత వ్యవహారాల మంత్రిత్వశాఖ గిల్‌గిట్ బాల్టిస్తాన్ అంతర్గత వ్యవహారాలశాఖకుసైతం తెలియజేసినట్లు ఆ పత్రిక వ్యాసంలో వివరించింది. ఎలాంటి అనుచిత సంఘటనలు చోటుచేసుకోకుండా చైనా పాకిస్తాన్ ఆర్థిక కారిడార్‌ప్రాంతంలో గట్టి రక్షణ వల యం ఏర్పాటు చేయాలని సూచించింది.

అంతర్గత మంత్రిత్వశాఖ మార్గదర్శకాలను అందుకున్న తర్వాత ప్రాదేశిక ప్రభుత్వం సిపిఇసి రూటులో రక్షణను పెంచింది. మరో రెండు డజన్ల బ్రిడ్జిలను ఈరూట్‌లోనే ని ర్మించనున్నందున రక్షణ మరింతపెంచినట్లు డాన్ పత్రిక ఉటంకించింది. గిల్‌గిట్ బాల్టిస్టన్ హోంకార్యదర్శి జావద్ అక్రమ్, పోలీస్ ఇన్‌స్పెక్టర్ జనరల్ సాబిర్ అహ్మద్ ఇతర పోలీస్ అధికారులు, ఇంటి లిజెన్స్ అధికారులు శనివారం దీ నిపై దైమర్ జిల్లాను సందర్శించి రక్షణ ఏర్పాట్లను పరిశీ లించారు. అక్కడేజరిగిన సమావేశంలో ఐజిపి సాబిర్ అహ్మద్ మాట్లాడుతూ కారకోరమ్ హైవేపై నిర్మించ తలపెట్టిన సిపిఇసి రూట్ బ్రిడ్జిలు అ త్యంత సమస్యాత్మకమైనవిగా ప్రకటించారు. వి దేశీ యుల పర్యటనలను నిశితంగాపరిశీలిస్తామని, వారి దస్త్రాలను సైతం క్షుణ్ణంగా తని ఖీచేస్తా మన్నారు. అనుమానితులను వెంటనే అదుపులోనికి తీసు కుంటామని, చైనా పాకిస్తాన్ ఆర్థిక కారిడార్ పరంగా పాకిస్తాన్ వెంబడి భారీప్రాజెక్టులు నిర్మా ణం అవుతున్నాయి. భారత్‌పరంగా ఈప్రాజెక్టుపై అభ్యంతరాలు లేవదీసింది. ఈప్రాజెక్టు పాక్ ఆ క్రమిత కాశ్మీర్‌గుండా వెళుతున్నదని భారత్ తన అభ్యంతరాలను పాకిస్తాన్,చైనాలకుతెలియజేసింది.

మామాట మీరు విననపుడు మేం మీమాట వినం : సుప్రీం న్యాయమూర్తి

సిబిఐ జడ్జి లోయా మృతిపై పిల్ విచారణలో గందరగోళం
న్యాయవాది దావే, సుప్రీం జడ్జి చంద్రచూడ్‌ల మధ్య హాట్ టాక్



న్యూఢిల్లీ,ఫిబ్రవరి5, ప్రభాతవార్త సిబిఐ న్యాయమూర్తి లోయా మృతి కేసులో సోమవారం సుప్రీం కోర్టులో న్యాయమూర్తి చంద్రచూడ్ సీనియర్ న్యాయవాది దుష్యంత్ దావేల మధ్య మాటా మాటా పెరిగి కోర్టు హాలులో కొద్దిసేపు వాక్‌యుద్ధ వాతావరణం నెలకొంది. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి దీపక్‌మిశ్రా, న్యాయమూర్తులు ఖన్విల్కర్, చంద్రచూడ్‌లతో కూడిన ధర్మాసనం లోయా మృతిపై దాఖలైన పిల్‌ను సోమవారం ఉదయం విచారణను చేపట్టింది. పిటిషనర్ల తరపున న్యాయవాదులు ధర్మాసనానికి కేసు వివరాలను తెలిపేందుకు ఆతురతతో ఒకరిపై ఒకరు ఆరోపణలను చేసుకుంటూ విమర్శలకు దిగారు. న్యాయవాదులు పల్లవ్ సిసోడియా, దుష్యంత్ దవేల మధ్య విమర్శలు ప్రతి విమర్శలతో మాటల యుద్ధమే జరిగింది. న్యాయవ్యవస్థ ఈ కేసులో ఎలా వ్యవహరించాలన్న విషయంలో ఇద్దరిమధ్యా మాటలు దారి తప్పాయి. లోయాకేసులో కోర్టులలో సరైన వాదోపవాదాలు జరగలేదని, నిజాన్ని తొక్కిపెట్టారని, న్యాయవ్యవస్థ తన బాధ్యతను అధికారాన్ని సరిగా వినియోగించుకోలేదని పల్లవ్ అన్నారు. వారిద్దరినీ శాంత పరచేందుకు న్యాయమూర్తి చంద్రచూడ్ ప్రయత్నించారు. కోర్టు హాలును ఫిష్ మార్కెట్‌ను చేసారని ఆగ్రహం వ్యక్తం చేసారు. బోంబే హైకోర్టు న్యాయవాదుల సంఘం తరపున వాదనలు వినిపిస్తున్న దుష్యంత్ దావే న్యాయవ్యవస్థపై, సుప్రీం జడ్జిలపై విమర్శలు చేసారు. లోయా కేసులో జడ్జీలు సరిగా వ్యవవహరించలేదని అన్నారు. న్యాయసూత్రాలకు లోబడి ఎవ్వరి ఒత్తిడికీ లొంగకుండా జడ్జిలు వ్యవహరించాలని అన్నారు. న్యాయమూర్తి చంద్రచూడ్ ఆయనతో మాట్లడే ప్రయత్నం చేస్తున్నప్పుడు దావే తాను ఏమీ విననని దురుసుగా సమాధానం చెప్పారు. దీంతో న్యాయమూర్తి చంద్రచూడ్ ఆయనపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ జడ్జి మాట్లాడుతున్నప్పుడు వినాలి అన్న కనీస మర్యాదను కోర్టు హాలులో పాటించకుండా ఏమీ తెలియని జూనియర్ల ప్రవర్తిస్తున్నారని కఠినంగా అన్నారు. జడ్జిలు కేసులను ఎలా విచారించాలో సలహాలు ఇవ్వకూడదని అన్నారు. న్యాయ సూత్రాలు, రాజ్యాంగ నియమాలకు లోబడే న్యాయమూర్తులు వర్తిస్తారని ఆగ్రహంగా చెప్పారు. కోర్టు హాలులో ఇంత గందరగోళ వాతావరణం ఏర్పడినా ప్రధాన న్యాయమూర్తి దీపక్‌మిశ్ర, న్యా యమూర్తి ఖన్విల్కర్‌లు మౌనంగా గమ నించారు. మరో పిటీషనర్ తరపున వాదనలు వినిపిస్తున్న సీనియర్ న్యాయవాది వి.గిరి కోర్టుకు సవర్పించిన వ్రాతపూర్వక వాదనలను అనుసరించి లోయా మృతి కేసులో పలువురి నిందితులపై తిరిగి విచారణ చేపట్టాలని ధర్మాసనానికి విజ్ఞప్తి చేసారు. తదుపరి విచారణలు ఈ నెల 9న జరుగనున్నాయి.

మీసాభారతి కేసులో సిబిఐకోర్టు ఉత్తర్వుల వాయిదా



మీసా భారతి

న్యూఢిల్లీ,ఫిబ్రవరి 5: లలూప్రసాద్ కుమార్తె మీసా భారతి, ఆమె భర్త మనీలాండరింగ్‌కు పాల్ప డినట్లు సిబిఐ దాఖలుచేసిన ఛార్జిషీటుపై తన ఉత్త ర్వులను ఈనెల 8వ తేదీకి వాయిదావేసింది. సిబిఐ ప్రత్యేక న్యాయమూర్తి ఎన్‌కె మల్‌హోత్రా ఇడి కౌన్సెల్ దాఖలుచేసిన దస్త్రాలను పరిశీలించిన త ర్వాత ఉత్తర్వులను ఈనెల ఎనిమిదవ తేదీకి వా యిదా వేస్తున్నట్లువెల్లడించారు. ఏజెన్సీ సిబిఐ అందచేసిన నివేదిక తన తుదినివేదిక సాక్ష్యాలకు మద్దతుగా ఉందన్న వాదనపై తన ఉత్తర్వులు వెల్ల డించాల్సి ఉంది. గతఏడాది డిసెంబరు 23వ తేదీ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ మీసా భారతి ఆమె భర్త శైలేష్‌కుమార్‌లపై తుదినివేదికను న్యాయవాది నితేష్ రాణాద్వారా కోర్టుకు అందచేసింది. ఇడి అంతకుముందు ఢిల్లీ ఫామ్‌హౌస్‌ను మనీ లాండరింగ్‌కేసుకు సంబంధించి అటాచ్‌మెంట్ ఉత్తర్వులు జారీచేసింది.

దక్షిణ ఢిల్లీలోని బిజ్వాసన్ ప్రాంతంలో ఈ ఫామ్‌హౌస్ ఉంది. ఈ హౌస్‌ను మిషాలి ప్యాకర్స్ అండ్‌ప్రింటర్స్ పేరిట ఉన్నట్లు ఇడి వెల్లడించింది. రూ.1.2కోట్ల సొమ్ముతో ఈ ఫామ్‌హౌస్‌ను కొనుగోలుచేసినట్లు వెల్లడించింది. గత ఏడాదిజులైలోనే ఇడి అధికారులు ఫామ్ హౌస్‌తోపాటు ఇతర కేంద్రాల్లో కూడా దాడులుచేసారు. సురేంద్రకుమార్‌జైన్, వీరేంద్రజైన్ ఇతరుల నివాసాలపై దాడులుచేసి వీరంతా అనేక కోట్ల రూపాయలు డొల్ల కంపెనీలసాయంతో మనీ లాండరింగ్‌కు పాల్పడినట్లు అభియోగాలు మోపింది. జైన్‌సోదరులు ప్రస్తుతం బెయిల్‌పై ఉన్నారు. అంతేకాకుండా ఇడి ఛార్టెడ్ అకౌంటెంట్ రాజేష్ అగర్వాల్‌ను సైతం అరెస్టుచేసింది. జైన్ సోదరులకు మధ్యవర్తిత్వం నెరపి రూ.90లక్షల రూపాయలు అడ్వాన్సుగా ఇచ్చారని మిశాలి ప్యాకర్స్‌లో ప్రీమియం షేర్లకు పెట్టుబడులు పెట్టేందుకు ఒప్పించినట్లు ఇడి అభి యోగాలు మోపింది. గతంలోనే ఈ సంస్థకు భారతి, ఆమె భర్త డైరెక్టర్లుగా నిలిచారు. కంపెనీ మిషాలి ప్యా కర్స్ అండ్‌ప్రింటర్స్‌ను 25 తుగ్లక్‌రోడ్డు న్యూఢిల్లీ చిరునామాతో రిజిష్టరుచేసినట్లు తేలింది. 2009-10లో ఈ సంస్థ ఫామ్ నెం.26, పాలమ్ ఫామ్స్, విపిఒ బిజ్వాసన్ న్యూఢిల్లీ పేరిట బద లాయించారు. ఈ కేసులో మీసాభారతి, ఆమె భర్త వాంగ్మూలాలను ఏజెన్సీ నమోదుచేసింది. జైన్ సోదరులు అగర్వాల్, లాలూ పుత్రిక, అల్లుడు 1.2 కోట్ల మనీలాండరింగ్‌లో కీలక పాత్ర పోషించి నట్లు ఇడి అభియోగపత్రాలను కోర్టుకు నివే దించింది.

దక్షిణ కాశ్మీర్‌లో సైనిక శిబిరాలపై మిలిటెంట్ల దాడి

శిబిరాలపై గ్రైనేడ్లు విసిరిన ఉగ్రవాదులు
ఎదురు దాడి చేసిన భారత సైన్యం
పాణ,ఆస్థినష్టం సంభవించలేదన్న అధికారులు

న్యూఢిల్లీ,ఫిబ్రవరి5,ప్రభాతవార్తదక్షిణ కాశ్మీర్‌లోని కాకపోరా ప్రాంతంలో సైనిక శిబిరాలపై శిబిరాలపై మిలిటెంట్లు సోమవారం సాయంత్రం దాడి చేసారు. అయితే భారత సైన్యం, సిఆర్‌పిఎఫ్‌కు చెందిన మెరుపు దళం(క్విక్ రెస్పాన్స్ టీం) ఎదురు దాడి చేసారు. ఈ ఘటనలో ఇంత వరకూ భారత్‌కు ఎలాంటి నష్టం వాటిల్లినట్లు వార్తలు అందలేదు. సోమవారం సాయంత్రం కాకపోరా ప్రాంతంలో ఉన్న సైనిక శిబిరాలు, శక్షణా శిబిరాలపై మిలిటెంట్లు అకస్మాత్తుగా లోడెడ్ గ్రైనేడ్లను విసిరినట్లు తెలుస్తోంది. అయితే వెంటనే సైన్యం స్పందించి వాటిని నిర్వీర్యం చేయటంతోపాటు ఎదురు దాడికి దిగింది. కాశ్మీర్ లోయలో సైన్యం, కాశ్మీర్ పోలీసులు సంయుక్తంగా తనిఖీలు ముమ్మురం చేసారు. ఉగ్రవాదుల ఏరివేత కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నారు.



దక్షిణ కాశ్మీర్‌లోని కాకపోరా ప్రాంతంలో మిలిటెంట్లపై ఎదురు దాడి చేస్తున్న సైనికుడు

తెలంగాణ జీవనాడి కాళేశ్వరం

కావటి వెంకట్ యాదవ్/హైదరాబాద్

హైదరాబాద్, ఫిబ్రవరి 5 ప్రభాతవార్తతెలంగాణ జీవనాడి...కాళేశ్వరం ప్రాజెక్టు పనులు శరవేగంగా సాగు తున్నాయి.. దేశమే అబ్బురపడేలా ఈ ప్రాజెక్టు పనులు జరుగుతున్నాయి. లక్ష్మీపూర్ టన్నెల్, సర్జ్‌పూల్ ఓ మహాద్భుతంగా చెప వ్వచ్చును. దేశంలోనే గొప్ప ప్రాజెక్టుగా ఇది సరికొత్త చరిత్రను సృష్టిస్తోంది. కేసిఆర్ సంక ల్పం.. హరీష్ రావుల శ్రమలకు తగు ఫలితమిది. ఈ ప్రాజెక్టు పనులను హైదరాబాద్ నుంచి వెళ్లిన సీనియర్ జర్నలిస్టుల బృందం తాజాగా పరిశీలించింది. ప్రతిష్టాత్మక కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా నీటి నడక ప్రారంభమయ్యే మేడిగడ్డ నిజంగా ఓ జీవగడ్డ. దీని సమీపంలోని ప్రాణహిత నీటిని గోదావరిలోకి మళ్లించేందుకు కన్నెపల్లి వద్ద మేడిగడ్డ పంప్‌హౌజ్ నిర్మిస్తుండగా మేడిగడ్డ వద్ద 16.17 టిఎంపిల నీటి సామర్థ్యంతో గోదావరి నదిపై బ్యారేజీ నిర్మిస్తున్నారు. 85 గేట్లు ఉండే మేడిగడ్డ బ్యారేజీ పనులు ఇప్పటికే 50 శాతం పూర్తయ్యాయి. వచ్చే జూన్ నాటికి పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. అక్కడ పనులు జరుగుతున్న తీరును పరిశీలిస్తే...నిర్ణీత గడువులోగానే మేడిగడ్డ పనులు పూర్తవుతాయన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. మేడి గడ్డ రిజర్వాయర్ నుంచి రోజుకు 2 టిఎంసిల చొప్పున అన్నారం బ్యారేజీ లిఫ్ట్ చేస్తారు. ఇందుకోసం అన్నారం వద్ద గోదావరి నదిపై 10 టిఎంసిల సామర్థ్యంతో బ్యారేజీ నిర్మాణం జరుగుతున్నది. అన్నారం బ్యారేజీ 66 గేట్లతో నిర్మాణం జరుగుతోంది. ఈబ్యారేజీ పనులు ఇప్పటికే 50% పూర్తయ్యాయి. జూన్ నాటికి పనలు పూర్తవుతాయని సంబంధిత అధికారులు తెలిపారు. సుందిళ్ల వద్ద 8 టిఎంసిల సామర్థ్యంతో చేపట్టిన బ్యారేజీ పనులు శరవేగంతో సాగుతున్నాయి. 74 గేట్లతో నిర్మితమవుతున్న ఈబ్యారేజీ పనులు ఇప్పటికే 50 శాతం పూర్తయ్యాయి. జూన్ నాటికి మొత్తం పనులు పూర్తవుతాయని అధికారులు ధీమాగా చెప్పారు. రేయింబవళ్లు పనులు జరుగుతున్న తీరును బట్టి పనులు గడువులోగా పూర్తయ్యే అవకాశముంది. అన్నారం బ్యారేజీ నుంచి సుందిళ్ల బ్యారేజీకి నీటిని విడుదల చేస్తారు. సుందిళ్ల నుంచి ఎల్లంపల్లి రిజర్వాయర్‌కు నీటిని విడుదల చేస్తారు. ఎల్లంపల్లి రిజర్వాయర్



సామర్థ్యం 20,175 టిఎంసిలు. ఎల్లంపల్లి నుంచి మేడారం రిజర్వాయర్‌కు రోజూ 2 టిఎంసిల నీటిని విడుదల చేస్తారు. ఇందుకోసం 9534 కి.మీ. పొడవున చేపట్టిన టన్నెల్ నిర్మాణం, 4 కి.మీ. పొడవున ఓపెన్ కాల్వల తవ్వకం పనులు దాదాపు పూర్తికావచ్చాయి. మేడారం రిజర్వాయర్ నుంచి లక్ష్మీపూర్-స్టేజ్-8కు నీరు చేరుతుంది. ఇందుకోసం 15 కి.మీ. పొడవున టన్నెల్ నిర్మాణం, 1.95 కి.మీ. పొడవున ఓపెన్ కాల్వ తవ్వకం చేప ట్టారు. లక్ష్మీపూర్ స్టేజ్-8 పనులు జూన్ నాటికి పూర్తవుతాయని ఇరిగేషన్ అధికారులు చెప్పారు. స్టేజ్-8 నుంచి ఎస్సారెస్పీ వరద కాల్వ ద్వారా మిడ్‌మానేరుకు చేరుతాయి. కాగా ఉమ్మడి పాల కులు తెలంగాణపై ఎంతగా పగపట్టి ఇరిగేషన్ నిర్లక్ష్యం చేశారో చెప్పడానికి మిడ్‌మానేర్ ప్రాజెక్టు నిలువెతత్తు నిర్లక్ష్యం. ప్రాజెక్టు పరిధిలోని రైతులు, జర్నలిస్టుల బృందంతో మాట్లాడుతూ ఎప్పుడో 1980లో మిడ్‌మానేరుకు అప్పటి కాంగ్రెస్ పాలకులు శంకుస్థాపన చేసి పోయారని, ముక్కుబడిగ పనులు చేసి చేతులు దులుపుకున్నారని చెప్పారు. 1999లో మళ్లీ చంద్రబాబునాయుడు సిఎంగా అయిన తర్వాత ఆయన ఈప్రాజెక్టులను నిర్లక్ష్యం చేస్తున్నారనీ అప్పటి కాంగ్రెస్ నేత డా.వైఎస్. రాజశేఖర్‌రెడ్డి పదేపదే విమర్శలు గుప్పించారు. అంతేకాకుండా ఆయన మిడ్‌మానేరు శిలాఫలకం వద్ద మొక్కలు కూడా నాటారని ఎల్లారెడ్డి అనే రైతు గుర్తుచేశారు. ఈనేపథ్యంలో చంద్రబాబు మరోమార మిడ్‌మానేరుకు శంకుస్థాపన చేసి శిలాఫలకం వేశారని వారు గుర్త చేశారు. అయితే 2004లో వైఎస్ సిఎం అయిన తర్వాత మరో మారు ఇక్కడ శిలాఫలకం వేసినా..పనులు మాత్రం ఎక్కడ వేసిన గొంగళి అన్నవిధంగా మారాయి. టిఆర్ఎస్ ప్రభుత్వం వచ్చిన వెంటనే మిడ్‌మానేర్ పనులు శరవేగంతో సాగుతున్నాయి. మిడ్‌మానేరు పనులు జరుగుతున్న తీరు ఎంతో సంతోషంగా మాట్లాడిన రైతు ఎల్లారెడ్డిని, నువ్వు టిఆర్ఎస్‌కు చెందినవాడికి కాబట్టి ఇంత ఆనందంగ ఉన్నావా? అని విలేకరులు ప్రశ్నించగా..తాను టిఆర్ఎస్ పార్టీకి చెందినవాడిని కాదని..బిజెపిలో ముఖ్య నాయకుడినని చెప్పారు. 25.875 టిఎంసిల సామర్థ్యం గల మిడ్‌మానేరుకు 26 గేట్లు బిగించే పనులు దాదాపు పూర్తి కావచ్చాయి. మిడ్‌మానేరు నుంచి అనంతగిరి రిజర్వాయర్‌కు నీటిని విడుదల చేశారు. ఇందుకోసం అనంతగిరి వద్ద 3.5 టిఎంసిల సామర్థ్యం కలిగిన రిజర్వాయర్‌న నిర్మిస్తున్నారు. అనంతగిరి నుంచి రంగనాయకసాగర్‌కు నీటిని తరలించడానికి టెన్నల్, సర్జ్‌పూల్ నిర్మాణాలు శరవేగంతో సాగుతున్నాయి. ఈపనులు కూడా వచ్చే జూన్ నాటికి పూర్త చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఇరిగేషన్.. టూరిజం కేంద్రంగా రంగనాయక్‌సాగర్..! రాష్ట్ర భారీ నీటి పారుదల శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు ప్రత్యేక శ్రద్ద పెట్టిన మరో ప్రాజెక్టుగా రంగనాయకసాగర్‌ను చెప్పుకోవచ్చు. 3 టిఎంసిల నీటి సామర్థ్యంతో నిర్మిస్తున్న ఈరిజర్వాయర్ మధ్యలో ప్రకృతి ప్రసాదించిన విశాలమైన పల్లెగుట్ట ఉంది. ఈగుట్టపై ఇప్పటికే ఇరిగేషన్ శాఖ ఆధ్వర్యంలో అద్భుతమైన అతిథిగృహాన్ని నిర్మిస్తున్నారు. ఒకట్రెండు నెలల్లో ఈగెస్ట్‌హౌజ్ అత్యాధునిక సాంకే తికతతో సుందరంగా ముస్తాబు కానుంది. ఈగెస్ట్ హౌజ్ వెనుకనే ఇరిగేషన్ శాఖ భవనాలను నిర్మిస్తున్నారు. అప్రోచ్ బండ్..దీనికి అండర్ టన్నెల్‌స కూడా నిర్మిస్తున్నారు. ఈపలెగుట్టకు అతి సమీ పంలోని చంద్లాపూర్ వద్ద పెద్ద కొండపై రంగనాయకస్వామి వారి ఆలయం ఉంది. ఈప్రాజెక్టు పూర్తయి 3 టిఎంసిల నీటిని నిల్వచేస్తే పల్లెగుట్ట చుట్టూ నీళ్లు ఉంటాయి. నీళ్ల మధ్య అతిథిగృహం, ఇరిగేషన్ కార్యా లయాల తోపాటు సమీపంలోనే రంగనాయకస్వామి ఆలయం ఉండటం వల్ల టూరిజం కూడా అద్భుతంగా అభివృద్ధి జరుగు తుందన్న అభి ప్రాయం వ్యక్తమైంది. ఇప్పటికే పర్యాటక శాఖాధికారులు రంగనాయక సాగర్ ప్రా జెక్టు ప్రాంతాన్ని సందర్శించి అద్భుతమైన టూరిస్ట్ స్పాట్‌గా అభివృద్ధి చేయడానికి అన్నీ సానుకూల పరిస్థితులు ఉన్నాయని చెప్పారు. ఈ ప్రాజెక్టులో బోటింగ్ చేయడానికి కూడా అవకాశంఉంది.టన్నెల్..సర్జ్‌పూర్ మహాద్భుతం. .లక్ష్మీపూర్ స్టేజ్- 8లో చేపట్టి నిర్మాణం దాదాపు పూర్తయ్యే దశకు సొరంగం చేరింది. సొరంగంలో అత్యాధునిక టె క్నాలజీతో నిర్మించిన సర్జ్‌పూల్ ఒక మహాద్భుతంగా అవిష్కతమ్యాయి. మేడారం ప్రాజెక్టు నుంచి స్టేజ్-8కు నీటిని చేర్చే ఈటన్నెల్‌ను 15 కి.మీ. పొడవున నిర్మిస్తున్నారు. టన్నెల్, సర్జ్‌పూల్ నిర్మాణం ప్రపంచమే అబ్బురపడేలా ఉంది. ఇలాంటి ప్రతిష్టాత్మకమైన టన్నెల్ దేశంలోనే ఎక్కడా లేదని ఇంజినీర్లు చెప్పారు. స్విజ్జర్లాండ్, ఇంగ్లండ్ దేశాల మధ్యలో ఉన్న టన్నెట్ పెద్దదని, లక్ష్మీపూర్ టన్నెల్ ఆసియాలోనే అతిపెద్ద టన్నెల్ అని ఇంజినీర్లు పేర్కొన్నారు. ఎలాంటి నిర్లక్ష్యం లేకుండా నాణ్యతా ప్రమాణాలను నూటికి నూరు శాతం పాటిస్తూ అత్యాధునిక సాంకేతికతను మేళవించి నిర్మిస్తున్న టన్నెల్, సర్జ్‌పూల్‌ను చూడటానికి రెండుకళ్లు చాలవు. అక్కడి నిర్మాణం తీరు, టెక్నాలజీని చూసి అసలు మనం ఇక్కడే ఉన్నామా? లేక అమెరికా లాంటి అగ్రదేశంలో ఉన్నామా? అనే భావన కలుగుతుంది. భూమికి 140 మీటర్ల లోతు నిర్మించిన ఈటన్నెల్‌లోకి దిగిన వారంతా కొత్త అనుభూతిని పొందారు.

అత్యంత ఆధునిక ఇంజినీరింగ్‌కు ఈ టన్నెల్..సర్జ్‌పూల్ నిలువెత్తు సాక్ష్యంగా చరిత్రకు ఎక్కనుంది.

శ్రీకాకుళంలో ఉద్రిక్తత

ప్రభాతవార్త, శ్రీకాకుళంతమను షెడ్యూల్డు తెగల జాబితాలో చేర్చాలంటూ మత్స్యకారులు రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన ఆందోళన శ్రీకాకుళంలో తీవ్ర ఉద్రిక్తత పరిస్థితులను సృష్టించింది. కలెక్టరేట్ వద్ద గత 57 రోజులుగా తమను ఎస్టీ జాబితాలో చేర్చాలని డిమాండ్ చేస్తూ మత్స్యకార సంఘాలు ఆందోళన చేస్తున్నాయి. సోమవారం ఈ శిబిరంపై మత్స్యకారులను ఎస్టీ జాబితాలో చేర్చరాదంటూ డిమాండ్ చస్తున్న గిరిజన ఆదివాసీలు మత్స్యకార శిబిరంపై దాడి చేశారు. మత్స్యకారులు, బోయ, బొంతు ఒరియాలను ఎస్టీ జాబితాలో చేర్చరాదని గిరిజన ఐక్య వేదిక డిమాండ్ చేస్తోంది. ఇంత కాలం ప్రశాంతంగా సాగిన ఇరువర్గాల ఆందోళన కార్యక్రమాలు ప్రశాంతంగా సాగాయి. సోమవారం తమ డిమాండ్ల సాధన కోసం గిరిజనులు శ్రీకాకుళంలో పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. అనంతరం వారు కలెక్టరేట్ వద్దకు చేరుకున్నారు. ఇరువర్గాల మధ్య వాదోపవాదాలు చోటు చేసుకున్నాయి.



నెలల తరబడి చెత్తలో మగ్గిన మెటీరియల్

గ్యాస్ పైపులైన్లలో భారీ అవినీతి

జెవి రత్నం / పివి నరసింహారావు
(ఖమ్మం, భద్రాద్రి జిల్లాలు)

తూర్పుగోదావరి జిల్లా సామర్లకోట - కాకినాడ నగరాల మధ్యన ఇటీవల నిర్మించిన అండర్ గ్రౌండ్ గ్యాస్ పైప్‌లైన్ నిర్మాణం అత్యంత ప్రమాదకర పరిస్థితుల్లో ఉన్నట్లు ప్రభాతవార్త పరిశీలనలో వెలుగుచూసింది. కాకినాడ లేయింగ్ పేరుతో ఇంటింటికీ వంటగ్యాస్ (సిటీగ్యాస్ డిస్ట్రిబ్యూషన్-సిజిడి) కనెక్షన్లకోసం నడిపించిన ఈ లైన్.., అవినీతిలో కూరుకుపోయినట్లు ఈ గ్యాస్ పైప్‌లైన్ల విభాగాలకు చెందిన వర్గాల నుంచే వినిపిస్తున్నది. వినిపించడమేకాదు ఈ లైన్ నిర్మించిన తీరు తెన్నులను గమనిస్తే కొందరు అవినీతి అధికారులు రూ.కోట్ల ప్రజాధనాన్ని లంచాలు, కమీషన్ల రూపంలో దండుకోవడమే కాకుండా, ప్రజలకు సమాజానికి భద్రత కల్పించవలసిన యంత్రాంగమే, కనీస భద్రతా ప్రమాణాలు పాటించకుండా అండం గ్రౌండ్ గ్యాస్‌లైన్ల నిర్మాణాన్ని తూతూమంత్రంగా పూర్తిచేసి చేతులు దులుపుకున్నట్లు స్పష్టమవుతున్నది. రూ.కోట్ల ప్రజాధనం లూఠీయే కాకుండా, రక్షణ విషయంలో గ్యారంటీ లేని ఈ కుంభకోణం పూర్వాపరాలిలా ఉన్నాయి

ప్రాజెక్టు సమగ్ర వివరాలు :

19.10.2010 తేదీన రూ. 17కోట్ల 42లక్షల 63వేల 410ల నిధులతో అండర్‌గ్రౌండ్ స్టీల్ పైప్‌లైన్ నెట్‌వర్క్ అండ్ అసోసియేటెడ్ వర్క్ ఇన్ కాకినాడ పేరుతో టెండర్‌ఖరారైంది. ప్రాజెక్ట్ లెయింగ్ అండ్ కన్‌స్ట్రక్షన్‌లో 10 అంగుళాల స్టీల్ పైపులు 46 కిలోమీటర్లు, 6అంగుళా లవి 19కిలోమీటర్లు, 4అంగుళాల నిడి విగల పైపులతో 10కిలోమీటర్ల మేర ఈ టెండర్‌లో అండర్‌గ్రౌండ్ లైన్లను కాంట్రాక్టరు పూర్తిచేయాల్సి ఉన్నది. ఇవన్నీ స్టీల్‌పైపులే. భాగ్యనగర్‌గ్యాస్‌లిమిటెడ్స్ (బిజిఎల్) వారి వాకలపూడి లైట్‌హౌస్ నుంచి (బిజిఎల్ మదర్ స్టేషన్) ఈ గ్యాస్ సామర్లకోట గుండా కాకినాడ నగరానికి సరఫరా అవ్వాల్సి ఉంటుంది. ఇంటింటికీ వెళ్ళాల్సిన ఈ డొమెస్టిక్ గ్యాస్‌ని మీడియం డెనిసిటీ పాలియేతిన్ (ఎండిపిఈ) అంటారు. కాకినాడ నగరంలోని దాదాపు పాతికలక్షల నివాస గృహాలకు తొలిదశలో వంట గ్యాస్ కనెక్షన్లు ఇవ్వడానికి ఈ పథకాన్ని ఉద్దేశించారు.

ఈ ప్రాజెక్టు అవినీతితో భ్రష్టుపట్టింది :

సముద్రం ఒడ్డున ఉన్న వాకలపూడి బిజిఎల్ మదర్‌స్టేషన్ నుంచి ఈ వంటగ్యాస్ అండర్ గ్రౌండ్ పైపులైన్లగుండా కాకినాడ నగరానికి చేరుకోవాలి. ఇది నిరంతరం సాగుతుంది. పైగా ఏ మంచినీళ్ళ పైపులో అయితే వాటిని ఎలా వేసినా ఫర్వాలేదు. కానీ ఇది హైలీఎక్స్‌ప్లోజివ్స్ క్యాటగిరిలోకి వచ్చేగ్యాస్. దీని సరఫరా విష యంలో దీనికి సంబంధించిన పైపులైన్ల నిర్మాణంలో అత్యంత కట్టుదిట్టమైన భద్రతా ప్రమా ణాలు పాటిస్తారు. అవెన్ని అంగుళాల డయా పైపులైనా సరే వాటిపై రక్షణ కోసం “3ఎల్‌పిజి” కోటింగ్ ఇవ్వాల్సి ఉంటుంది. దీనివల్ల ఎట్టి పరిస్థితుల్లోనూ లీకేజీలు రావన్న మాట. ఇది చాలా పటిష్ఠమైన కోటింగ్‌గా చెబు తారు నిపుణులు. ఈ పైపులన్నీ కూడా విదేశాల నుంచి దిగుమతి అవుతాయి. మనదేశంలో వీటి ఉత్పత్తి లేదు. నౌకలద్వారా వీటిని అత్యంత డబ్బు వెచ్చించి మరీ తెప్పించుకుంటారు. ఈపైపులను చాలా అపురూపంగా చూసుకోవాల్సి ఉంటుంది. కానీ ఏళ్ల తరబడి వీటిని సామర్లకోట -కాకినాడల మధ్యన చెత్తకుప్పల్లోను, డ్రైనేజ్ వాటర్ లోను, చాలా నిర్లక్ష్యంగా పారవేశారు. అనేకచోట్ల వాటిమీదున్న ఎల్‌పిజి కోటింగ్ పోయి, తు ప్పుపట్టి, ఒకరంగా అగ్నిప్రమాదంలో కాలిపోతే ఎలా మెలికలు తిరిగిపోతాయో ఆ విధంగా పాడైపోయాయి. ఇదే ప్రమాదమను కుంటే పైపులమధ్యన జాయింటింగ్ విషయంలో ఇంకా నిర్లక్ష్యంగా వ్యవహరించారు. నిజానికి పైపులను అతికించేందుకు చాలా భద్రతా ప్రమాణాలు పాటించాలి. కనీసం మూడుపొరల వెల్డింగ్ అయ్యాక వాటిని ప్రత్యేక నిపుణులు ఎక్స్‌రే తీస్తారు. ఆ ఎక్స్‌రేలో ఎక్కడ ఏమాత్రం వెంట్రుకవాసి లోపమున్నా, దాన్ని తక్షణం సరిచేస్తేనే తప్ప పైపులను భూమిలో పాతడానికి అనుమతి ఉండదు. పైగా ఈపైపులు పొలాల్లో బురదలో ఉన్నాసరే ఎక్స్‌రే ప్లాంటులు స్పాట్‌కి వెళ్ళి సునిశితంగా పరీక్షలు జరపాలి. అంతేతప్ప ర్యాండమ్‌గా ఎక్కడిదో ఏదో ఒక జాయింట్ ముక్కను కత్తిరించుకువెళ్ళి, ఎక్స్‌రేప్లాంట్ ఎక్కడో ఉంటే అక్కడ పరీక్షలు జరిపి, మొక్కుబడి రిపోర్టులు ఇవ్వడానికి ఏమాత్రం వీలులేదు. అలా చేస్తే పైపుల జాయింటింగ్ అనేది లోపభూయిష్టంగా ఉంటుంది. దీనికా రణంగా గ్యాస్ లీక్‌లు సంభవిస్తాయి. అందుకనే పైపుల జాయింటింగ్‌లో చాలా శ్రద్ధవహిస్తారు. కానీ ఈ ప్రాజెక్టు నిర్మాణంలో కనీస నియమాలు కూడా పాటించకుండా, పైపుల జాయింట్లు ఎంత దారుణంగా చేశారో, వాటిని ఎంత నిర్లక్ష్యంగా గాలికి, ఎండకి, వానకి, మురుగునీటికి వదిలేశారో, మనకు ప్రత్యక్షంగా కనిపిస్తున్నది. అంతేకాదు పైప్‌యార్డ్స్‌లో పాటించాల్సిన కనీస నియ మాలను కూడాపట్టించుకోలేదు. పెద్ద సంఖ్య లో స్టాకుపెట్టే పైపులను ఎలాపడితే అలా లాట్లుగా పేర్చకూడదు. వాటిమధ్యన ఇసుక బస్తాలు అమర్చి, ఒక పైపుకూ మరో పైపుకూ ఏ మాత్రం రాపిడితగలకుండా కంటికిరెప్పలా వాటిని కాపాడాలి. ఇందుకు ప్రత్యేక ప్లాట్‌ఫాంని నిర్మించాలి. కానీ కాకినాడ వద్ద మాధవపట్నం పైపయార్డ్‌లో ఇవేమీలేకుండా నేలమీద పడే శారు. ఇవి వర్షాలకు కూడా మునిగితున్నాయని స్థానికులు చెబుతున్నారు.

నిర్మాణంలో తీవ్ర జాప్యం : పట్టించుకోని ప్రభుత్వం

ఇదిలా ఉంటే బిజిఎల్, సంబంధిత కాంట్రాక్టర్‌కి ఇచ్చిన వర్క్‌ఆర్డరులో 19.10.2010 తేదీనుంచి టెండర్ షెడ్యూల్ ప్రకారం 11 మాసాలపాటు మెకానికల్ పనులు, మరో నెల పాటు కమీషనింగ్ (అంటే పైపులను భూమిలో కప్పెట్టడం) పూర్తి చేయాలని నిర్దేశించారు. కానీ ఇటీవలి కాలం దాకా ఈ పనులు పూర్తికాలేదు. అంటే దాదాపు ఏడేళ్ళపాటు సాగుతూనే ఉన్నాయి. కాంట్రాక్టర్ నుంచి ఎదురైన కొన్ని కారణాల వల్ల పనుల్లో తీవ్ర జాప్యం జరిగింది. ఇది అత్యవసర సర్వీస్‌లు కాబట్టి ఏదేని కాంట్రాక్టర్ ఇలా సకాలంలో పనులు చేయకుండా మొండికేస్తే, తక్షణం రీకాల్ చేసే అధికారం కంపెనీలకున్నది. కానీ ఈవిషయంలో కూడా నియమాలను తుంగలో తొక్కేసి,పనుల్లో ఆలస్యానికి అందరూ కారకులయ్యారు. దీనివల్ల ఏళ్లతరబడి రూ.కోట్లు పోసి విదేశాలనుంచి తెప్పించుకున్న అమూల్యమైన పైపులన్నీ సర్వనాశనమయ్యాయి. మళ్ళీ కొత్తవి తెప్పించుకోలేరు కాబట్టి, ఈ నాశనమైన సరుకునే వినియోగించేసి మమ అనిపించారు. ఈ విషయంలో కొందరు ఉన్నతాధికారులకు రూ.కోట్ల ముడుపులు అందినట్లు, అందుకనే వారు శిథిలమైన పైపులను కూడా కళ్ళుమూసు కుని అనుమతించినట్లు తీవ్రస్థాయిలో ఆరోపణలున్నాయి. నేలమీద ఉన్నప్పుడు అవన్నీ ఎంత శిథిలావస్తకు చేరుకున్నాయో మనం ప్రత్యక్షంగా చూస్తున్నాం.

ఇప్పుడవే భూమిలో ఉండి వంటగ్యాస్‌ని సరఫరాచేస్తున్నాయి. కొన్ని ప్రైవేటు కంపెనీల్లో పనిచేసే టెక్నిషియన్లకు లక్షల రూపాయల ఫీజులిచ్చి గప్‌చుప్‌గా ఈ లీకులను సరి చేసు కుంటున్నారని అంటున్నారు. సామర్ల కోట నుంచి కాకినాడకు వెళ్ళేమార్గంలో భూమిలో పాతి పెట్టబడిన పైపులను తవ్వితీస్తే, ఈ అవినీతి భాగోతం కళ్ళ ముందు కనిపిస్తుంది.

తక్షణం ఈ కుంభకోణంమీద విచారణ జరిపి, భూమిలోఉన్న పైపులను తొలగించి, మళ్లీ కొత్తగా లైన్ వేయాలని ఈప్రాంత సామాన్య ప్రజలంతా కోరుతున్నారు.

అరాచకంతో అల్లాడుతున్న మాల్దీవులు

గందరగోళంగా రాజకీయ సమీకరణాలు

మాలె(మాల్దీవులు),ఫిబ్రవరి5,ప్రభాతవార్త మాల్దీవులలో సంక్షోభం మరింతి ముదురుతోంది. నలువైపులా సముద్ర జలాలలతో అత్యంత రమణీయమైన ప్రకృతి అందాలతో టూరిస్టులను ఆహ్లాదపరచే మాల్దీవులు... గత కొద్దికాలంగా రాజ్యాంగ, రాజకీయ సంక్షోభాలతో కొట్టుమిట్టా డుతోంది. 15 రోజుల పాటు దేశంలో అత్యవసర పరి స్థితిని అక్కడి ప్రభుత్వం సోమవారం సా యంత్రం ప్రకటించింది. పదేళ్ల క్రితం రాజరిక పాలను రద్దుచేసుకొని అధ్యక్ష తరహా ప్రజా స్వామ్యాన్ని ఎన్నుకున్న మాల్దీవులలో ఇంత పెద్ద సంక్షోభం రావటం ఇదే మొదటిసారి. గత కొద్ది కాలంగా అధ్యక్షుడు, ప్రభుత్వ అధికారులు, పోలీసులు, ప్రతిపక్షం మధ్య సంక్షోభం తలెత్తింది. ఆధ్యక్షుడు యమెన్‌కు వ్యవతిరేకంగా ఉన్న ప్రతిపక్ష పార్టీ నాయకులను అధ్యక్షుడు ప్రమేయంతో పోలీసులు అరెస్టులు చేసి జైళ్లలో ఉంచుతున్నారు. వారిపై అక్రమ కేసులను బనా యించి రాజకీయ ఖైదీలుగా మార్చుతున్నారు. దీంతో ప్రతిపక్ష పార్టీల నాయకులు కొందరు దేశం నుండి వెళ్లిపోయి ఇతర దేశాలలో తలదాచుకుంటున్నారు. అయితే గత గురువారం నాడు మాల్దీవుల సుప్రీంకోర్టు అక్రమంగా అరెస్టు చేసిన రాజకీయ నాయకులను వదిలిపెట్టాలని, జైళ్లనుండి విడుదల చేయాలని ఉత్తర్వులు ఇచ్చింది. వారందరూ అధ్యక్షుడు యమెన్‌కు వ్యవతిరేకుల కావటంతో అధ్యక్షుడి ప్రమేయంతో పోలీసులు వారిని విడుదల చేయటం ఆలస్యం చేస్తున్నారని ప్రతిపక్ష సభ్యులు ఆరో పిసున్నారు. 85 సభ్యులున్న మాల్దీవుల పార్లమెంటులో అధ్యక్షుడు యమెన్ పార్టీకు 45మంది సభ్యుల బలం ఉంది. అయితే తాజా పరిణామాల వల్ల ప్రతిపక్ష పార్టీలు తన సొంత పార్టీ అభ్యర్థులను మభ్యపెట్టి ప్రభుత్వాన్ని కూల దోస్తారన్న భయంతో అధ్యక్షుడు కావాలనే రాజ కీయ ఖైదీలను విడుదల చేయటం లేదనే ఆరో పణలు ఉన్నాయి. వీటన్నిటి నడుమ స్పష్టమైన ఉత్తర్వులు ఇచ్చినా ప్రభుత్వం స్పందిచకపోవటం సు ప్రీం కోర్టు ధిక్కార నేరం కింద అధ్యక్షుడిని పదవినుండి తొలగించవచ్చన్న పుకార్లు చెలరేగాయి. ఈనేపథ్యంలో రాజ్యాంగాన్ని రాజ్యాంగ విలువలను హక్కులను రక్షించాలని ఆందోళనలు చేస్తూ ప్రతిపక్షపార్టీలు ఆదివారం పార్లమెంటులోకి చొచ్చుకొని పోయారు. వారిని అడ్డుకొనేందుకు అధ్యక్షుడు పోలీసులను, సైన్యాన్ని ఆదవావారం రంగంలోకి దింపగా సైన్యం పార్లమెంటును స్వాధీన పరచుకుంది. అయితే అధ్యక్షుడి ఒంటెద్దు పోకడను వ్యవతిరేకిస్తున్న ప్రతిపక్షాలు అధ్యక్షుడిని,ప్రభుత్వాన్ని తొలగించటానికి వ్యతిరేకిస్తున్నాయి. ఒకవేళ సుప్రీంకోర్టు కోర్టు ధిక్కార నేరం కింద అధ్యక్షుడిని పదవీచు త్యుడిని చేస్తే రాజ్యాంగ పరిరక్షణకోసం ఉద్యమం చేస్తామని కొన్ని పార్టీలు ప్రకటించాయి. మరోపక్క ప్రభుత్వ అధికారులోనూ పోలీసులలోనూ అధ్యక్షుడిని వ్యతిరేకించే వారి సంఖ్య పెరుగుతోంది. దీంతో రాజకీయ సమీకరణాలు, రాజ్యాంగ హక్కులు ,ప్రజాస్వామ్య పరిస్థితి గందరగోళంగా మారాయి. మాల్దీవుల ఆర్థికరంగం ఎక్కువగా టూరిజం మీదనే ఆధారపడింది. కొద్ది వారాలుగా దేశంలో అనిశ్చిత పరిస్థితి నెలకొనటంతో టూరిజం పరిశ్రమ ఆదాయం భారీగా పడిపోయింది. దీనికి తోడు అక్కడ భారీ ప్రాజెక్టులలో చైనా, సౌదీ అరేబియాలు పెట్టుబడులు పెట్టటంతో భారీ నష్టం సంభవించ వచ్చని ఆందోళన చెందుతున్నట్లు స్థానిక మీడియా పేర్కొంది. సామరస్య పూరితంగా రాజ్యాంగ, రాజకీయ సంక్షోభాన్ని పరిష్కరించేందుకు చైనా మధ్య వర్తిత్వాన్ని నెరపేందుకు ఆసక్తి కనబరుస్తోందని వార్తలు వస్తున్నాయి. అయితే అక్కడి సుప్రీంకోర్టు ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందన్న దానిమీదే సమస్య పరిష్కరం ఆధారపడి ఉందని విశ్లేషకులు అంటున్నారు. ఈ నేపథ్యంలో సోమవారం ప్రభుత్వం 15 రోజుల పాటు దేశంలో అత్యవసర పరిస్థితిని ప్రకటించటంతో ఇప్పట్లో మాల్దీవుల సమస్యకు తెర పడే సూచనలు లేవని పరిశీలకులు భావిస్తున్నారు.

ఇప్పటికే దేశ ఆర్థిక స్థితి చితికి పోయిన స్థాయికి చేరిందని ఈ సంక్షోభం త్వరగా సమసిపోవాలని మాల్దీవుల ప్రజలు కోరుకుంటున్నారు.



అంగడి సరుకుగా సర్కారీ కొలువులు, ఎంట్రెన్స్‌ల ప్రశ్నా పత్రాలు

ఢిల్లీ కేంద్రంగా పదేళ్లకు పైగా కొనసాగుతున్న గోల్‌మాల్

మురళీధర్ అమర్‌నాథ్/హైదరాబాద్

దేశ వ్యాప్తంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఉద్యోగాలకు వున్న డిమాండ్ సంగతి తెలిసిందే. అటెండర్ ఉద్యోగం నుంచి ఆఫీసర్ ఉద్యోగం వరకు దేనికి నోటిఫికేషన్ వెలువడ్డా వందల పోస్టులకు లక్షల సంఖ్యలో దరఖాస్తులు వస్తుండడం విది తమే. ఇదే సమయంలో వైద్య, ఇంజనీరింగ్ పరీక్షలకు సంబంధించిన ఎంట్రెన్స్ పరీక్షల్లో సీట్ల భర్తీ కోసం వెలువడే నోటిఫికేషన్‌కు వున్న డిమాండ్ అంతా ఇంతా కాదు. సరిగ్గా ఈ డిమాండ్‌ను ఉత్తరప్రదేశ్ రాష్ట్రానికి చెందిన శివ బహదూర్ సింగ్ అలియాస్ ఎస్‌బి సింగ్ అనే నేరగాడు సొమ్ము చేసుకుంటూ కోట్లాది రూపాయలను సంపాదించిన వైనం పోలీసు విభాగాలతో పాటు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిఘా విభాగాల వైఫల్యాని కి పరాకాష్టగా చెప్పాలి. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత జరిగిన ఎంసెట్ 2 స్కాం సహా దేశ వ్యాప్తంగా అనేక రాష్ట్రాలు, కేంద్ర ప్రభుత్వ విభాగాలు నిర్వహించిన పరీక్షల ప్రశ్నా పత్రాలను ముందుగానే లీక్ చేసిన కేటుగాడు ఈ ఎస్‌బి సింగ్. ఈ గోల్ మాల్ వ్యవహారం అంతా దేశ రాజధాని ఢిల్లీ కేంద్రంగా జరగడం ఒక ఎత్తయితే దశాబ్ద కాలానికి పైగా జరుగుతున్న ఈ అక్రమాల వ్యవహారాలను అటు ఆయా రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల పరీక్షా నిర్వహణా సంస్థలు, ఇటు పోలీసు వర్గాలు పట్టించు కోకపోవడం పెద్ద వెలితిగా చెప్పాలి. తెలంగాణ ఎంసెట్ 2 పేపర్ లీకేజి కారణంగా ఎస్‌బి సింగ్ పట్టుబడగా అతని ముఠా వ్యవహారాలో అనేక మంది అధికారులు, పరీక్షల నిర్వహణా సంస్థల పెద్దలు వుండడం పెను సంచలనంగా చెప్పాలి. ఎంసెట్ 2 స్కాంలో జెఎన్‌టియుకు చెందిన కొందరు అధికారులు ఎస్‌బి సింగ్‌తో మిలాఖత్ అయినట్లుగా ఈ కేసును విచారిస్తున్న సిఐడికి పక్కా ఆధారాలు లభించాయని తెలిసింది. దీనికి సంబంధించి త్వరలోనే సదరు అధికారులు అరెస్టయ్యే వీలుం దని సమాచారం.ఒకప్పుడు ఏదైనా ముఖ్యమైన పరీక్షలకు సంబంధించిన ప్రశ్నా పత్రాలు లీక్ అయితే అదో సంచలన వార్త. దీనిపై వెంటనే పోలీసు శాఖతో సంబంధిత విభాగం అధికారులు విచారణ చేసి నిందితులను పట్టుకునేందుకు అహర్నిషలు శ్రమించే వారు. ఈ వ్యవహారం అంతా రెండు మూడు నెలలోనే ముగిసేది. అయితే కొన్నేళ్లుగా దేశ వ్యాప్తంగా అనేక ముఖ్యమైన పరీక్షలకు సంబంధించిన ప్రశ్నా పత్రాలు ముందుగా వెల్లడవుతున్న వైనం అనేక రాష్ట్రాలతో పాటు కేంద్ర ప్రభుత్వ విభాగాలను కలవ రపరుస్తున్నాయి. ఇందులో ఆయా రాష్ట్రాలు నిర్వహించే వైద్య, ఇంజనీరింగ్ ఎంట్రెన్స్ పరీక్షలకు సంబంధించిన ప్రశ్నా పత్రాలతో పాటు పిజి వైద్య పరీక్షల పత్రాలు ఎక్కువగా వుంటున్నాయి. దీంతో పాటు ఆయా రాష్ట్రాలు పలు విభాగాలలో కొలువుల భర్తీకి నిర్వ హించే పరీక్షల పత్రాలు కూడా ముందుగానే లీక్ అవుతున్నాయి. ఇ దంతా ఒక ఎత్తయితే కేంద్ర ప్రభుత్వం పలు విభాగాల్లో నిర్వహించే భర్తీల ప్రశ్నా పత్రాలు కూడా ముందుగానే వెల్లడవుతుండడం మరో సంచలనంగా చెప్పాలి. ఇందులో సిఆర్‌పిఎఫ్, రైల్వేకు సంబంధించిన కానిస్టేబుల్ పోస్టులు, పలు విభాగాల్లో అధికారులు, కింది స్థాయి ఉద్యోగుల మిని స్టీరియల్ పోస్టులు ముఖ్యంగా చెప్పాలి. దీంతో పాటు రక్షణ విభాగంలోని మిలటరీ, వైమానిక, నావిక దళంలోని కింది స్థాయిలో గల అధికారులు, సిబ్బంది పోస్టుల ఉద్యోగాల భర్తీకి కూడా పరీక్షలు నిర్వహిస్తున్నారు. ఈ పోస్టులకు సంబంధించి దేశ వ్యాప్తంగా పరీక్షలు నిర్వహిస్తుండగా సరిగ్గా పరీక్షలకు ఒక రోజు లేదా రెండు రోజుల ముందు ప్రశ్నా పత్రాలు లీక్ అవుతున్నాయి. గడచిన 13 ఏళ్లుగా ఎస్‌బి సింగ్ తన అనుచరులతో కలిసి దేశ వ్యాప్తంగా అనేక రాష్ట్రాల్లో అటు ఉద్యోగాల భర్తీతో పాటు ఇటు విద్యా విభాగానికి సంబం ధించిన ప్రశ్నా పత్రాలను లీక్ చేస్తూ ఓవైపు కోట్లాది రూపాయలను సంపాదిస్తూ మరోవైపు లక్షలాది మంది నిరుద్యోగుల జీవితాలతో చెలగాటమాడుతున్నా ఏ రాష్ట్రం కానీ, కేంద్ర నిఘా విభాగాలు కానీ పసిగట్టక పోవడం అతిపెద్ద మైనస్ పాయింట్‌గా చెప్పాలి. తన గోల్‌మాల్ వ్యవహారాలు సాఫీగా సాగేందుకుగానూ ఎస్‌బి సింగ్ పలు రాష్ట్రాల్లో తన అనుచరులను ఏర్పాటు చేసుకుని బలమైన నెట్ వర్క్‌ను సృష్టించుకున్నాడు. ఇతని నెట్ వర్క్ పోలీసులను సైతం ఆశ్చర్య పరుస్తోంది. ఇప్పటి వరకు పంజాబ్, ఢిల్లీ, రాజస్తాన్, ఉమ్మడి ఎపి, తమిళ నాడు, కర్నాటక రాష్ట్రాల్లో జరిగిన పలు పరీక్షలు, ఉద్యోగాల భర్తీలకు సంబంధించిన ప్రశ్నా పత్రాలను ఎస్‌బి సింగ్ తన అనుచరులచేత ముందుగానే బయటకు తెచ్చి లీక్ చేశాడు. ఇదే సమయంలో కేంద్ర ప్రభుత్వానికి సంబంధించి రైల్వే, సిఆర్‌పిఎఫ్, మిలటరీ విభాగాల పరీక్షల పత్రాలను కూడా లీక్ చేయడం సంచలనం రేపింది. తెలంగాణ ఎంసెట్ 2 స్కాం వెలుగు చూసిన సమయంలో ఎస్‌బి సింగ్ పేరు గురించి ఎవరికి తెలియదు. అయితే ఈ కేసులో ఒక్కొక్క నిందితుడు దొరికిన సమయంలో ఒక్కో రకం కొత్త విషయాలు వెలుగు చూడడంతో పాటు మరో కొత్త నిందితుడు పట్టుబడుతుండడంతో చివరగఎస్‌బి సింగ్ పేరు బయటపడింది. ఇతన్ని ఓ చోటా నేరగాడుగానే సిఐడి భావించినా విచారణలో ఇతను పెద్ద అనకొండకు మించిన బడా కొండగా తేలడంతో అధికారులు షాక్ తిన్నారు. ఏకంగా ప్రింటింగ్ ప్రెస్ నుంచే ప్రశ్నా పత్రాల సేకరణ...పరీక్షల నిర్వాహకులకు భారీ ముడుపులు ఇది ఎస్‌బి సింగ్ స్టైల్ ఇదిలావుండగా ప్రశ్నా పత్రాల లీకేజిలో ఎస్‌బి సింగ్ స్టైల్ వేరుగా వుండడం గమనార్హం. చాలా మంది పరీక్షలు నిర్వహించే సంస్థల నుంచి లేదా వాటిని తయారు చేసే అధికారులు లేదా విద్యావేత్తల నుంచి ప్రశ్నా పత్రాలను సేకరించడం చాలా కాలంగా జరుగుతుండగా ఎస్‌బి సింగ్ దీనికి భిన్నంగా ప్రశ్నా పత్రాలను ముద్రించే ఢిల్లీలోని ప్రింటింగ్ ప్రెస్‌ల నుంచే వాటిని సేకరించసాగాడు. దేశ వ్యాప్తంగా ఏ ఏ రాష్ట్రాలు, ఏ ఏ కేంద్ర ప్రభుత్వ విభాగాలు ఏఏ పరీక్షలు నిర్వ హిస్తున్నాయి...? వాటికున్న డిమాండ్ ఏ పాటిది...? ఈ పరీక్షల ప్రశ్నా పత్రాలు లీక్ చేస్తే ఎంత మేరకు గిట్టుబాటు అవుతుంది...? అనే అంశాలను ముందుగానే బేరీజు వేసుకున్న తరు వాత ఎస్‌బి సింగ్ ప్రశ్నా పత్రాల లీక్‌కు నడుం బిగిస్తాడు. ముందుగా ప్రశ్నా పత్రాలు ముద్రించే ప్రింటింగ్ ప్రెస్‌ల చిరునామాలు కనుగొని, అక్కడి సిబ్బందిని ప్రలోభపరుచుకుని వాటిని సేకరిస్తాడు. అనంతరం వాటిని తనకు నమ్మకంగా వుండే వారికి అమ్మి సొమ్ముచేసుకుంటాడు. ఒకవేళ ప్రింటింగ్ ప్రెస్ సిబ్బంది తన మాటలు వి నకుంటే పరీక్షల నిర్వాహకులతోనే బేరాలు సాగిస్తాడు. ఈ క్రమంలోనే తెలంగాణ ఎంసెట్ 2 ప్రశ్నా పత్రాన్ని ఎస్‌బి సింగ్ లీక్ చేసినట్లుగా సిఐడి తేల్చింది. సిఐడి అధి కారుల అంచనా ప్రకారం ఈ స్కాంలో ఎస్‌బి సింగ్ పది కోట్ల రూపాయలకు పైగానే సంపాదించి వుంటాడు. ఈ క్రమంలో ఎంసెట్ 2 పరీక్షలు నిర్వహించిన జెఎన్ టియు అధికారుల్లో కొందరికి ఎస్‌బి సింగ్ దండిగానే ముడుపులు ఇచ్చినట్లు సిఐడి అధికారుల విచారణలో తేలినట్లు తెలిసింది. ఎస్‌బి సింగ్ నుంచి నజరానాలు అందుకున్న తరువాతే జెఎన్‌టియు అధికారులు ప్రశ్నా పత్రాలు ఎక్కడ ముద్రిస్తున్నారన్న విషయాన్ని చెప్పి వుంటారని సిఐడి అధికారులు విశ్వ సిసున్నారు. ఎంసెట్ పరీక్షల తో పాటు ఉమ్మడి ఎపిలో జరిగిన అనేక పరీక్షల ప్రశ్నా పత్రాలు ఢిల్లీలోనే ముద్రిస్తుండడం ఎస్‌బి సింగ్‌కు బాగా కలిసి వచ్చిందని సిఐడి అధికారులు భావిస్తున్నారు. ఒ క్క ఎంసెట్ 2 పరీక్ష స్కాంలోనే ఎస్‌బి సింగ్ ఇంత సంపాదించివుంటే గడచిన 12 ఏళ్లుగా జరిగిన పరీక్షా పత్రాల స్కాంలలో ఎంత మేరకు సంపాదించి వుంటాడనే దానిపై సిఐడి అధికారులు ఆరా తీస్తున్నారు.

పరీక్షల నిర్వహణకు సంబంధించిన ప్రశ్నా పత్రాలను పగడ్బంధీగా తయారు చేస్తున్న ఆయా రాష్ట్రాలు, కేంద్ర ప్రభుత్వ సంస్థలు ఇదే సమయంలో వాటిని ముద్రించే సంస్థల వద్ద వున్న భద్రతను గమనించడంలో విఫలవమడంతోనే ఎస్‌బి సింగ్ ఇన్నేళ్లుగా అరాచాకం సాగించ గలిగాడని సిఐ డి అధికారులు భావి స్తున్నారు.

ఈ కేసుకు సంబంధించి త్వరలో ఛార్జి షీటు దాఖలు చేయాల్సి వుండడంతో ఈలోపు అన్ని విషయాలను వెలికితీసే యోచనలో సిఐడి అధికారులు నిమగ్నమయ్యారు.

సమస్యలతో సంగీత సహవాసం

బోడుప్పల్, ఫిబ్రవరి 5 (ప్రభాతవార్త): తన భర్త ఇంటి ముందు 50 రోజులకు పైగా దర్నా చేసి కోర్టు ఆదేశాలతో ఇంట్లోకి వెళ్లిన సంగీతకు సమస్యలు వెంటాడుతూనే ఉన్నాయి. బోడుప్పల్‌లోని పులకండ్ల శ్రీనివాస్‌రెడ్డి ఇంటి ముందు గత నవంబరు నుండి దీక్ష చేసి కోర్టు ఆదేశాలతో సంగీత తన రెండేళ్ల కూతురుతో ఇంట్లోకి ప్రవేశించిన విషయం తెలిసిందే. అప్పటి నుండి ఇంట్లోని ఒక గదిలో తన కూతురుతోపాటు సంగీత ఉంటుంది. అత్తింటి వారి నుండి సహకారం లేకపోగా సమస్యలు ఎదురవుతూనే ఉన్నాయని ఆమె పేర్కొంటున్నారు. ఇటీవల కోర్టు పనులు, ఇతర పనుల కోసం ఆమె అత్తవారింటి నుండి రెండు, మూడు రోజుల పాటు బయటికి వెళ్లింది. ఇదే అదనుగా భావించిన ఆమె అత్తవారింటి వారు ఇంటికి తాళం వేసుకొని బయటికి వెళ్లారు. సంగీత తిరిగి వచ్చే సరికి ఇంటికి తాళం ఉంది. దీంతో ఖంగుతిన్న సంగీత తిరిగి ఇంటిముందు దీక్షకు దిగింది. విషయం మీడియా, మహిళా సంఘాల దృష్టికి వెళ్లడంతో తిరిగి ఇంట్లోకి అనుమతించారు. అప్పటి నుండి తనకు సమస్యలు ఎదురువుతూనే ఉన్నాయని ఆమె ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తనకు న్యాయం కావాలని, తనకు కుటుంబం కావాలని ఆమె కోరుతున్నారు.

మావోయిస్టుల బంద్ హింసాత్మకం

తెలంగాణ-ఛత్తీస్‌గఢ్ సరిహద్దుల్లో భయంభయం

రైలు పట్టాల తొలగింపు...6బోగీల పల్టీ

తెలంగాణలో బిఎస్ఎన్ఎల్ టవర్ పేల్చివేత

భద్రాద్రికొత్తగూడెం, ప్రభాతవార్తప్రతినిధి: తెలంగాణ -ఛత్తీస్‌గఢ్ దండకారణ్యంలో మావోయిస్టులు సోమవారం పలు విధ్వంసాలకు పాల్పడ్డారు. ఆపరేషన్ ప్రహార్-2, భూసేకరణ బిల్లులను నిలిపివేయాలని, ఆదివాసీలు, దళితులపై దాడులు విరమించుకోవాలని డిమాండ్ చేస్తూ మావోయిస్టు కేంద్ర కమిటీ తెలంగాణ-ఛత్తీస్‌గఢ్ దండకారణ్యం బంద్‌కు పిలుపునిచ్చిన సంగతి పాఠకులకు విదితమే. సోమవారం అర్థరాత్రి దాటాక తెలంగాణలోని భద్రాచలం డివిజన్‌కు ఆనుకుని ఉన్న జయశంకర్‌భూపాల్‌పల్లి జిల్లా వెంకటాపురం మండలం ఎదిర గ్రామంలోని బీఎస్ఎన్ఎల్ టవర్‌ను పేల్చివేశారు. సాయుధ నక్సల్స్ ఎదిరకు చేరుకుని అక్కడే టవర్‌ను చుట్టుముట్టారు. బాంబులు పెట్టి టవర్‌ను పేల్చివేసి, డీజిల్‌తో వస్తువులను తగులబెట్టారు. ఇటీవల పినపాక మండలం భూపతిరావుపేట గ్రామంలో ఇసుక ర్యాంపుపై కూడా దాడి చేసేందుకు ఇదే మార్గంలో మావోయిస్టులు వెళ్లడం విశేషం. చర్ల మండలంలోని కలివేరు వద్ద సీఆర్‌పీఎస్ బెటాలియన్‌ను లక్ష్యంగా చేసుకుని ఎదురుగా ఉన్న గుట్టపై బాంబు పేల్చి వారిని కవ్వించే ప్రయత్నం చేశారు. దీంతో సోమవారం గ్రామస్థులను పిలిపించి వివరాలు సేకరించారు. ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలోని బీజాపూర్, సుక్మా, నారాయణ్‌పూర్, దంతెవాడ జిల్లాల్లో మావోయిస్టుల బంద్ ప్రభావం తీవ్రంగా ఉంది. బీజాపూర్ జిల్లాలోని ఆవుపల్లి-ముర్దొండ గ్రామాల మధ్య మావోయిస్టులు కరపత్రాలు వదిలారు. సభలు నిర్వహించారు. ఇదే జిల్లాలోని నెల్సానార్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని ఫుల్‌గట్టా ప్రాంతంలో రోడ్డు నిర్మాణం పనులు చేపడుతున్న వాహనాలను దహనం చేశారు. వాటర్ ట్యాంకర్‌తో పాటు రెండు క్రషర్ మిక్సర్లను తగులబెట్టారు. దంతెవాడ జిల్లా ఫర్సాపాల్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని ఫర్సాపాల్-కొడోలీ మార్గంలో చెట్లు నరికి, రోడ్లు తవ్వారు. ఇదే జిల్లాలోని కిరండోల్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని బచేలీ-బాంసీ మార్గంలో రైలు పట్టాలను తొలగించారు. దీంతో 6 రైలు బోగీలు పల్టీకొట్టాయి. పెనుప్రమాదం తప్పింది. వెంటనే రైల్వే సిబ్బంది రంగంలోకి దిగి పట్టాలకు మరమ్మత్తులు చేశారు. నారాయణ్‌పూర్ జిల్లాలోని ఆరోచా గ్రామ శివారులో రోడ్ల పనుల్లో ఉన్న వాహనాలకు మావోయిస్టులు నిప్పుపెట్టారు. కాగా బీజాపూర్, సుక్మా, దంతెవాడ జిల్లాల్లో రోడ్డు నిర్మాణ పనులను నిలిపివేశారు. వాహనాలను సురక్షిత ప్రాంతాలకు తరలించారు. దంతెవాడ జిల్లా కిరండోల్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని ఎన్ఎండీసీకి చెందిన పంప్‌హౌస్‌లో పనిచేస్తున్న హారోలీ గ్రామానికి చెందిన నలుగురిని మావోయిస్టులు కిడ్నాప్ చేశారు. తర్వాత వారిని వదిలేశారు. ఎన్‌హెచ్-30 మార్గంలోని సుక్మా, దంతెవాడ, బీజాపూర్, రాయ్‌పూర్, జగదల్‌పూర్ ప్రాంతాలకు బస్సు సర్వీసులను నిలిపివేశారు. దీంతో సుక్మా జిల్లా కుంట వద్ద బస్సులను భారీ సంఖ్యలో నిలిపివేశారు. ప్రయాణీకులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. క్షణక్షణం భయంభయంగా ఛత్తీస్‌గఢ్-తెలంగాణ సరిహద్దుల్లోని గ్రామాలు వణికిపోయాయి. మరోవైపు రెండు రాష్ట్రాల సరిహద్దుల్లో ప్రత్యేక పోలీసు బలగాలు కూంబింగ్ ఆపరేషన్లు నిర్వహిస్తుండటంతో ఏ క్షణాన ఏమి జరుగుతుందోనన్న ఆందోళన గిరిజన పల్లెల్లో కన్పిస్తోంది. ఇటీవల మావోయిస్టు పార్టీలో అంతర్గత మార్పులు, చేర్పులు చోటు చేసుకున్న వేళ నూతన కమిటీ దూకుడుగా వ్యవహరిస్తున్నట్లు తెలుస్తోంది. వెటరన్ కామ్రేడ్స్ తీర్మానాన్ని ఆమోదించి వయసు మళ్లిన నేతలను తప్పించినట్లుగా సమాచారం. ఈ క్రమంలోనే మావోయిస్టు కేంద్ర కమిటీ కార్యదర్శిగా నంబాల కేశవరావును నియమించినట్లుగా సమాచారం.



సోమవారం బచేలీలో రైలు పట్టాలు తొలగించడంతో బోగీలు పట్టాలు తప్పిన దృశ్యం

సహాకరించిన స్థానికులను విస్మరించవద్దు!

శివరాత్రి దరజాడాపై భిన్నాభిప్రాయాలు

శాసనసభ్యుడు బొజ్జల గోపాలకృష్ణారెడ్డి

శ్రీకాళహస్తి,ఫిబ్రవరి 5 ప్రభాతవార్త: 'శ్రీకాళహస్తీశ్వరుడు నేడు కోటీశ్వరుడు అయ్యాడు. బ్యాంకుల్లో కోట్లు డిపాజిట్లున్నాయి. పసిడి కాంతులతో తులతూగుతున్నాడంటే అది ఒక నాడు ఆలయానికి ధూప,దీప,నైవేద్యాలకు లేకుండా అలమటిస్తున్న రోజుల్లో సమకూర్చి స్థానికులను నేడు మహాశివరాత్రి ఉత్సవాలని, వేకువ జామున వచ్చే దర్శనాల్లో ఆంక్షలు విధించటం తగదని ఆలయ ఆవరణలోని సమావేశ భవనంలో నిర్వహించిన సమావేశంలో రాజకీయ నాయకులు, వివిధ శాఖల అధికారుల సమావేశంలో అభిప్రాయపడ్డారు. శాసనసభ్యుడు బొజ్జల గోపాలకృష్ణారెడ్డి ముఖ్యఅతిధిగా విచ్చేసిన సమావేశంలో శివరాత్రి ఏర్పాట్లుకు సంబంధించి ఆలయ ఇఒ డి.భ్రమరాంబ వివరించారు.ఈ సందర్భంగా అన్ని రాజకీయ పార్టీల నాయకులు ఏకాభిప్రాయంగా మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా స్థానికుల్ని నిర్లక్ష్యం చేయటం ఆంక్షలు విధించటం తగదన్నారు.

రూ.100 అందరి ఏకాభిప్రాయం: చెంచయ్యనాయుడు

మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో అత్యంత ప్రాధాన్యత సంతరించుకున్న లింగోద్భవం, అలాగే స్థానికులకు జారి చేసే టిక్కెట్లును రూ.100కే జారి చేయాలన్నది అందరి ఏకాభిప్రాయం అని వివరించారు.రథోత్సవం సందర్భంగా మజ్జిగ, మంచి నీటిని దేవస్థానమే సరఫరా చేయాలని సూచించారు.

బడ్జెట్ మిగుల్చుకున్నామనే గొప్పలకు వెళ్ళ వద్దు: అరవిందరెడ్డి

బిజెపి నాయకులు అరవిందరెడ్డి మాట్లాడుతూ శివరాత్రికి బడ్జెట్ ఎంత అని ప్రశ్నించారు. ఇంత సేపుగా చర్చిస్తున్నాము. బడ్జెట్ ఎంత? గత ఏడాది బడ్జెట్ ఎంత? ఎంత ఖర్చుపెట్టారు.అధికారులు అనుమతులు పొంది అంత ఖర్చుపెట్టకుండా మిగుల బెట్టుకున్నామని తక్కువ ఖర్చుతో నిర్వహించామని ఉన్నతాధికారుల మెప్పు పొందుతారు.అది ఒక అధికారికే వస్తుంది.

హిందూత్వం ఉట్టి పడేలా: సుబ్రమణ్యం రెడ్డి

మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలంటే రాష్ట్రంలోనే కాదు. దేశంలో కూడా ఎంతో గుర్తింపు ఉందని అలాంటి ఉత్సవాల్ని హిందుత్వం ఉట్టిపడేలా చేయాలన్నారు. నాలుగుమాడావీధుల్లో ఓం కార జెండాలు రెప రెపలాడించాలన్నారు. కొన్ని గోపురాలపై చినిగిన జెండాలు దర్శనమిస్తున్నాయని వివరించారు. లక్ష్యల మంది భక్తులు వస్తారు కాబట్టి బాత్‌రూంలు అధికం చేయాలన్నారు. మొబైల్ బాత్‌రూంలను ఏర్పాటు చేయాలన్నారు.

రథోత్సవంలో కాసారాల ఇబ్బంది: ఆర్కాటు ముత్తు

రథోత్సవంలో విద్యుత్ కాసారాలతో ఎంతో ఇబ్బంది, ప్రమాదం పొంచి ఉందని కరసేవకులు ఆర్కాట్ ముత్తు అన్నారు. అలా కాకుండా కేబుల్ విధానం ఏర్పాటు చేసుకుంటే బాగుంటుందని సూచించారు.ఈ అంశంపై సుదీర్ఘంగా చర్చ జరిగింది. విద్యుత్ శాఖాధికారి రూ.11.5కోట్లతో ప్రతిపాదనలుపంపామని సమాధానం చెప్పారు.

అధికారుల సూచనలు:

సమావేశంలో కమిషనర్ రమేష్‌బాబు మాట్లాడుతూ సిబ్బందిని సన్నధం చేసామన్నారు.పారిశుధ్యంకు సంబంధించి ప్రత్యేకంగా శానిటేషన్‌కు 50 మందిని నియమించుకున్నామన్నారు. ఉదయం 5 నుంచి రాత్రి పదిగంటల వరకు వారు విధి నిర్వహణలో ఉంటారన్నారు. ఫాగింగ్‌కు తమ వద్ద మూడు యంత్రాలున్నాయని మరో రెండు దేవస్థానం అందిస్తే బాగుంటుందన్నారు. పార్కింగ్‌ల వద్ద మొబైల్ మరుగుదొడ్డు ఏర్పాటుచేయాలని అభిప్రాయపడ్డారు. తహశీల్దార్ సుబ్రమణ్యం మాట్లాడుతూ బాల్యవివాహాల కట్టడికి అందరు సహాకరించాలన్నారు.డివైయస్‌పి వెంకటకిషోర్ మాట్లాడుతూ ఆలయ ప్రధాన ద్వారం వద్ద పోలీసుల బందోబస్తు ఉంటుందన్నారు.దేవస్థానం సిబ్బంది సహాకరించాలన్నారు.



సోమవారం శ్రీకాళహస్తీలో మాట్లాడుతున్న శాసనసభ్యుడు బొజ్జల గోపాలకృష్ణారెడ్డి

టిటిడిలో అన్యమతస్థులపై రగడ

ఇఒ సింఘాల్ హెచ్చరికలు అమలు జరిగేనా?

అన్యమతస్తుల విచారణపై ఒత్తిళ్లు


టిటిడి వసతి గృహాల్లో నివాసులపై విచారణ

అమరావతి,ఫిబ్రవరి5,ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి : హిందూధర్మం ప్రకారం టిటిడిలో హిందూవులే అధికారులు,సిబ్బబది పనిచేయాల్సి ఉండగా అందుకు భిన్నంగా అన్యమతస్థులు తమ మతం కోసం పనిచేసే వారిని తొలగించే ప్రక్రియలో భాగంగా అన్యమత స్థులను తొలగించడంలో సంబంధిత ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాల్సి ఉండగా ఈఓ సింఘాల్ హెచ్చరికలతో రగడ మొదలైంది.సింఘాల్ ఈ రాష్ట్రేతర అధికారి అయినా ఆయన భక్తిశ్రద్దలతో హిందూ ధర్మాన్ని కాపాడుతూ అన్యమతస్థులపై చర్యలకు శ్రీకారం చుట్టిన వివిధ వర్గాలవారి ఒత్తిళ్ళతో తలొగ్గినట్లు తెలిసింది.అయితే టిటిడీలో ఓవైపు చాపకింద నీరుగా అన్యమతప్రచారం జరుగుతుంటే మరోవైపు కట్టుబొట్టులేకుండా కొనసాగుతున్న అన్యమతస్థ ఉద్యోగులను సాగనంపటంలో దేవస్థానం ఎందుకు వెనుకంజ వేస్తోందని హిందుమతస్థులు, పీఠాధిపతులు శ్రీ వేంకటేశ్వరుని భక్తులు ప్రశ్నిస్తున్నారు. రాజకీయ అండదండలతో వారు కొనసాగుతున్నారనేది బలంగా వినిపిస్తోంది.స్వామివారి సేవలో తరించాల్సిన పలువురు అధికారులు,సిబ్బంది చర్చికి వెళ్ళడం,ఏకంగా కొంతమంది అధికారులు చర్చిలకు టిటిడీ వాహనాల్లో వెళ్ళడంపై కలకలం రేపింది.వాస్తవంగా టిటిడీ విద్యాసంస్థలైన బాలసదనం,జూనియర్ కళాశాల,డిగ్రీ కళాశాలల్లో అన్యమతస్థులు పనిచేయవచ్చు అయితే టిటిడీలో తిరుమల తిరుచానూరు,శ్రీనివాసమంగాపురం దేవాలయాల్లో అన్యమత ప్రచారం చేసే అధికారులు,సిబ్బంది పనిచేయరాదు.నిబంధనలకు వ్యతిరేకంగా పలువరు అధికారులు,సిబ్బంది ఉద్యోగంలో చేరి అన్యమత ప్రచారం చేస్తున్నట్లు టిటిడిలో 50మందిని గుర్తించి నెలరోజుల క్రితం 44మందిని హిందూయేతర మతస్థులను గుర్తించి వారిని సాగనంపడానికి ఈఓ సింఘాల్ నోటీసులు ఇచ్చారు. వారిలో డిప్యూటీ ఈవో స్నేహలత చర్చికి టిటిడీ వాహనాన్ని తీసుకెళ్ళడంపై పెద్ద దుమారం లేసింది.సంబంధిత అధకారుల దర్యాప్తులో ఆ వ్యవహారం వాస్తవమని తెలింది. అయితే కొన్ని నాస్థిక సంఘాలు ఖండించారు.దీంతో టిటిడీ అధికారులు వారి ఒత్తిళ్ళతో టిటిడీ అధికారులే ఉదాసీన వైఖరి బట్టబయలైంది.అయితే ఈఓ చర్యలకు సర్వసిద్దం చేసినా రాజకీయ,ఉభయ కమ్యూనిస్టు నేతల ఒత్తిళ్ళతో తలొగ్గినట్లు తెలిసింది.కలియుగ ప్రత్యక్ష దైవంగా వెలుగొందుతున్న టిటిడీలో దొడలు పడిన ఆరునెలలకు కుక్కలు మొరిగినట్లు అనే చందంగా అన్యమతస్థ అధికారులు,ఉద్యోగులు విధుల్లో కొనసాగుతూ వివిధ మార్గాల్లో అన్యమతస్థులకు సహకరిస్తున్నట్లు రుజువైంది.ఈ పరిస్థితుల్లో టిటిడీ ఈఓ బదిలీ అయినప్పుడల్లా కొత్త ఈఓకు సవాల్‌గా మారింది.ప్రస్తుత ఈఓ సింఘాల్ మాత్రం అన్యమతస్థులను సాగనంపే దిశలో అడుగులువేస్తున్నారు.ఈఓకు సంబంధిత అధికారులు,సిబ్బంది సహకరించకుండా రెచ్చగొడుతున్నట్లు తెలిసింది.

సమస్యలపై నిరంతర పోరాటం

అమరావతి బొప్పరాజు

విజయవాడ సిటీ, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలపై వారికి న్యాయం జరిగేవరకు అవిశ్రాంతంగా నిరంతర పోరాటం కొనసాగిస్తామని ఏపి జెఎసి అమరావతి బొప్పరాజు వెంకటేశ్వర్లు అన్నారు. సోమవారం జెఎసి రాష్ట్ర ప్రధాన కార్యాలయంలో ఏపిజెఎసి అమరావతి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సభలో ఆయన మాట్లాడుతూ ఉద్యోగుల పాలిట శాపంగా పరిణమించిన సిపిఎస్ విధానాన్ని వెంటనే విడనాడాలని, పాత పెన్షన్ విధానం పునరుద్దరించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా తమ పోరాటానికి న్యాయపరంగా, ప్రభుత్వ పరంగా సహకరించినందుకు తెలంగాణా స్టేట్ పవర్ యుటిలిటీస్ రిటైర్డ్ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ కో చైర్మన్ కె బాబూ రావు, సభ్యులు డబ్ల్యు రమేష్ బాబు, జి వాసుదేవరావులు బొప్పరాజ్జును ఘనంగా సత్కరించారు.



సోమవారం బొప్పరాజును సన్మానిస్తున్న దృశ్యం

జమిలి ఎన్నికలు రాజ్యాంగ విరుద్ధం

సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యుడు ప్రకాష్‌కరత్

నల్లగొండ - ప్రభాతవార్త : జమిలి ఎన్నికలు రాజ్యాంగ విరుద్ధమని, అన్ని పార్టీలు దీనిని వ్యతిరేకిస్తున్నాయని సిపిఎం పొలిట్ బ్యూరో సభ్యులు ప్రకాష్‌కారత్ అన్నారు. సిపిఎం రాష్ట్ర మహాసభల సందర్భంగా సోమవారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జెమిలి ఎన్నికల ప్రతిపాదనను వెంటనే ఉపసంహరించుకోవాలని అన్నారు. అప్రజాస్వామికంగా తీసుకున్న నిర్ణయాన్ని తమ పార్టీ పూర్తిగా వ్యతిరేకిస్తుందని స్పష్టం చేశారు. బిజెపిని ఓడించడానికి వచ్చే ఎన్నికల్లో ఎలా ముందుకు సాగాలో ఎన్నికల సమయంలో నిర్ణయిస్తామని అన్నారు. మోదీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత 9సార్లు పెట్రోల్, డిజిల్ ధరలను పెంచారని విమర్శించారు. బడ్జెట్‌లో సెస్ తగ్గింపు వల్ల కేవలం రూ.2 తగ్గిందని అన్నారు. నిధుల కేటా యింపు లేకుండా బడ్జెట్‌లో పెద్దపెద్ద ప్రకటనలు చేశారని వివరించారు.సరైన నిధులు కేటా యించకుండా రైతులకు కనీసం మద్దతు ధర ఎలా కల్పిస్తారని ప్రశ్నించారు. ప్రజారోగ్యానికి రూ.2వేల కోట్లు కేటాయించి ఏ రకంగా ధీమా కల్పిస్తారని రూ.లక్షకోట్లు కావాలని ఆరోగ్య నిపుణులు చెప్పన్నారని అన్నారు.

భక్తులతో పోటెత్తిన అశ్వత్థం

అధిక సంఖ్యలో తిరుణాలకు హాజరు

పెద్దవప్పూరు(తాడిపత్రి), అనంతపురం జిల్లా ,ఫిబ్రవరి 5 ప్రభాతవార్త : అనంతపురం జిల్లా పెద్దపప్పూరు మండలంలోని చిన్నపప్పూరు సమీపంలో పెన్నానది తీరాన వెలసిన శ్రీఅశ్వత్థనారాయణ స్వామి, శ్రీచక్రభీమలింగేశ్వరస్వామి ఆలయాలు భక్తులతో పోటెత్తాయి. మాఘమాసం మూడవ ఆది వారం తిరుణాల సందర్భంగా భక్తుల రద్దీతో అశ్వత్థం జనసంద్రంగా మారింది. లక్షలాది మంది భక్తులు శనివారం అర్ధరాత్రి నుండే వచ్చి స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి తమ మొక్కులు తీర్చుకున్నారు. ఆదివారం ఉదయం పెన్నానది, కోనేరు, స్నానఘట్టాలలో భక్తులు స్నానాలు చేసి శ్రీఅశ్వత్థనారాయణస్వామి, శ్రీభీమ లింగేశ్వరస్వామి స్వామివారిని దర్శించుకున్నారు.భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఆలయ ఇఒ చంద్రమౌళి, ఉత్సవ కమిటీ చైర్మన్ నాగిరెడ్డి, సిబ్బంది పర్యవేక్షించారు. జిల్లా నుండే కాకుండా ఇతర రాష్ట్రాల నుండి పెద్దఎత్తున భక్తులు తరలిరావడంతో అశ్వత్థం భక్తుల రద్దీతో పోటెత్తింది.

మత్స్యకారులకు అండగా ఉంటా

జనసేన అధినేత పవన్

హైదరాబాద్, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త: మత్స్య కారులకు అండగా ఉంటానని జనసేన పార్టీ అధినేత పవన్‌కళ్యాణ్ అన్నారు. ఏపీ నుం డి వచ్చిన మత్స్యకార సంఘాల ప్రతినిధులతో సోమవారం హైదరాబాద్‌ని కార్యాలయంలో సమావేశమైన ఆయన ఈ సందర్బంగా మాట్లాడుతూ మత్స్యకారులను ఎస్టీలుగా గుర్తించాల్సిన అవసరం ఉందన్నారు. ఎన్నికల మేని ఫేస్టోల్లో పేర్కొన్న వాటిని అమలు చేయాలని డిమాండ్ చేశారు. మత్స్యకారులను ఎస్టీ జాబితాలో చేర్చాల్సిన వారేనని వ్యాఖ్యానించారు. దీనిపై ఒక కమిటీని వేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. మత్స్యకారుల సమస్యలను పార్టీల కతీతంగా పరిష్కరించడంలో జనసేన పోరాటం చేస్తుందని చెప్పారు. మత్స్యకారుల సమస్యలు తమకు తెలుసునని వాటిని ప్రభుత్వం దృష్టికి తీసు కెళతానని స్పష్టం చేశారు. ఈనెల 21వ తేదీన శ్రీకాకుళంలో తాను పర్యటిం చనున్నట్లు వెల్లడించారు.

8న వామపక్షాల బంద్‌కు వైఎస్సార్సీ మద్దతు

హైదరాబాద్, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త: రాష్ట్రానికి ప్రత్యేక హోదా, పోలవరం ప్రాజెక్టు, దుగ్గరాజపట్నం, విశాఖ రైల్వేజోన్, కడప స్టీల్ ఫ్యాక్టరీతోసహా విభజన చట్టం ప్రకారం రాష్ట్రానికి రావాల్సిన అన్ని అంశాలపై తీవ్రపోరాటం చేస్తుందని వైఎస్సార్సీ ప్రకటించింది. నాలుగు సంవత్సరాలుగా అలుపెరగని పోరాటం చేస్తోందని, అందులో భాగంగా ఈ అంశాల మీద ఏ పార్టీ ఎలాంటి ఆందోళన కార్యక్రమానికి పిలుపునిచ్చినా మద్దతునిస్తున్నామని ప్రకటించింది.

తెలంగాణ కాంగ్రెస్‌లో పెరిగిన దూకుడు

≫ వ్యాఖ్యానించారు.

సాధారణ ఎన్నికలకు మరింత సమయం ఉన్నప్పటికీ ప్రధాన ప్రతిపక్షమైన కాంగ్రెస్ విపక్షాల మధ్య ఐక్యత సాధించేందుకు ప్రయత్నిస్తున్నది.స్వంత పార్టీలో సమైక్యత సాధించుకుంటూనే కలిసి వచ్చే అన్ని పార్టీలను కలుపుకొని వచ్చే ఎన్నికల్లో టిఆర్ఎస్‌కు గట్టిపోటీ ఇవ్వాలనే లక్ష్యంతో కార్యాచరణను రూపొందించుకుంటున్నది. ఈ నేపథ్యంలోనే తెలంగాణ కాంగ్రెస్ నేతల్లో ఇటీవలి కాలంలో పెరిగిన దూకుడు స్పష్టంగా కనిపిస్తున్నది. ఈ మేరకు కాంగ్రెస్ నేతలు టిఆర్ఎస్ నేతలు చేస్తున్న సవాళ్లను అదే స్థాయిలో ప్రతిసవాళ్లచేస్తూ పార్టీ పట్ల ప్రజల్లో విశ్వాసం మరింత పెరిగేలా వ్యవహరిస్తున్నారు. తాజాగా రాష్ట్ర మంత్రి కెటి రామారావు చేసిన సవాల్‌నుకూడా పిసిసి అధ్యక్షుడు ఉత్తం స్వీకరించడంతోపాటు ప్రతిసవాల్ చేశారు. అంతకు ముందు రేవంత్ రెడ్డిపై సవాల్ చేసిన ఎంపి బాల్కసుమన్ తర్వాతి దశలో రేవంత్‌ప్రతిసవాల్ చేయడంతో ఇది కూడా రాజకీయంగా అధిక ప్రాధాన్యతను సంతరించుకుంది. పైగా రేవంత్ అనేక విషయాలను ప్రస్తావిస్తూ టిఆర్ఎస్‌ను ఇరుకునపెట్టే ప్రయత్నాలు చేస్తున్నారు.అయితే రేవంత్‌కు క్రెడిబిలిటీ లేదని, ఓటుకు నోటు కేసులోలో నిందితుడు అంటూ బాల్క సుమన్ తదితరులు ఈ సవాల్ నుంచి దూరంగా వెళ్లారు. విద్యుత్ విషయంపై రేవంత్ తప్పుడు విషయాలు మాట్లాడుతున్నారని, దీనిపై బహిరంగ చర్చకు రావాలని, ఆధారాలు చూపకుంటు హైదరాబాద్ నడిబొడ్డున అబిడ్స్‌లో ముక్కు నేలకు రాయాని టిఆర్ఎస్ ఎంపి సుమన్ సవాల్ చేసిన విషయం తెలిసిందే. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్న సమయంలోనే విద్యుత్ ప్రాజెక్టుల నిర్మాణం చేపట్టామని, వాటి ద్వారానే నేడు మిగులు విద్యుత్ సాధ్యమైందని రేవంత్ తదితరులు ప్రస్తావిస్తున్నారు. ఉత్పాదక సామర్థ్యం పెరిగిన దాఖలాలు చూపుతున్న టిఆర్ఎస్ ప్రభుత్వ గణాంకాలు తప్పనేది కాంగ్రెస్‌వాదన. కేవలం సోలార్ పవర్ పెరుగుతున్నట్లుగా ప్రభుత్వం లెక్కలు చెబుతున్నా, ఇందులో ప్రభుత్వ పరంగా చేసింది ఏమి ఉందదని ఇది పూర్తిగా ప్రైవేట్ వ్యక్తులు లేదా సంస్థలు తమ ఆర్థిక వనరులతో విద్యుత్‌ను ఉత్పత్తి చేస్తున్నాయని, కేవలం ఒప్పందం మాత్రమే చేసుకున్న ప్రభుత్వం అంతా తామే చేస్తున్నట్లుగా చెప్పుకోవడంపై కాంగ్రెస్ విమర్శలు చేస్తున్నది. పైగా సోలార్ విద్యుత్ ఉత్పత్తి వ్యయం గణనీయంగా తగ్గిందని, కాంగ్రెస్ హయాంలో ఈ వ్యయం అత్యధికంగా ఉండటంతో సోలార్ పవర్‌కు అధిక ప్రోత్సాహం లభించలేదనేది కాంగ్రెస్ వాదన. సోలార్ విద్యుత్‌కు వినియోగించే ప్యానెల్స్ తదితర సామాగ్రి రేట్లు అంతర్జాతీయంగా చౌకగా లభిస్తున్నాయని, దీంతో ఔత్సాహికులు ముందుకు వస్తున్నారని, పైగా విద్యుత్ కొనుగోలు రేటు కూడా తగ్గుతున్నదని, వాస్తవాలు ఇలా ఉండగా అంతా టిఆర్ఎస్ ప్రభుత్వం చేసిందని చెప్పుకోవడంలో ఔచిత్యం ఏమిటని ప్రతిపక్ష పార్టీ ప్రశ్నిస్తున్నది. విద్యుత్ కొనుగోలు చేస్తూ అది కూడా ప్రగతి అని చెప్పుకోవడం టిఆర్ఎస్ దివాలాకోరుతనానికి నిదర్శనమని, దేశ వ్యాప్తంగా ఇటీవలి కాలంలో విద్యుత్ తక్కువ రేటుకే ఎంతంటే అంత కొనుగోలు చేసుకోవడానికి అవకాశాలు మెరుగయ్యానేది కాంగ్రెస్ వాదన. కాంగ్రెస్ అధికారంలో ఉన్న సమయంలో అత్యవసర సమయాల్లో పంటలను కాపాడుకునేందుకు 10,13, రూపాయల రేటుకు మించి కూడా యూనిట్ విద్యుత్‌ను కొనుగోలు చేసిన విషయాన్ని ఆ పార్టీ గుర్తు చేస్తున్నది.టిఆర్ఎస్ ప్రభుత్వం విద్యుత్ రంగంలో ఈ మూడున్నర సంవత్సరాల్లో గణనీయమై కృషి చేసి ఉంటే, తాను ప్రతిపాదించి,నిర్మాణాలు ప్రారంభించిన విద్యుత్ ఉత్పత్తి ప్రాజెక్టులు అధికంగా ఉంటే చర్చకు ప్రభుత్వం ఎందుకు వెనుకంజ వేసిందని కాంగ్రెస్ నేతలు వాదిస్తున్నారు. తమ హయాంలో ప్రారంభమైన ప్రాజెక్టులే పూర్తి చేయాల్సి ఉందని, టిఆర్ఎస్ ప్రతిపాదించినవి ఇంకా ప్రాథమిక దశలో ఉండటంతో బహిరంగ చర్చకు సవాల్ చేసి తోకముడిచారనేది ప్రధాన ప్రతిపక్ష పార్టీ ఆరోపణ.అయితే తర్వాతి పరిణామాలతో టిఆర్ఎస్ కూడా ఈ విషయంపై వచ్చే శాసనసభ బడ్జెట్ సమావేశాల్లో చర్చకు తీసుకువచ్చి కాంగ్రెస్‌పై ధ్వజమెత్తే అవకాశాలున్నాయి.

తెలంగాణలో సవాళ్ల రాజకీయాలు

తెలంగాణలో వచ్చే ఎన్నికల జయాపజయాల గురించి టిఆర్ఎస్, కాంగ్రెస్ సవాళ్ల రాజకీయాలు కూడా ఆసక్తికరంగా మారుతున్నాయి. ఈ నేపథ్యంలో ప్రభుత్వ వైఫల్యాలను ఒక్కటొక్కటిగా ప్రస్తావిస్తూ ఇటీవలి కాలంలో పిసిసి అధ్యక్షుడు ఉత్తం తీవ్ర స్థాయిలో విమర్శలు పెంచారు. వచ్చే ఎన్నికల్లో పార్టీ విజయావకాశాలను ప్రస్తావిస్తూ తన పార్టీ చేసిన సర్వేలను ఉదహరిస్తున్నారు. దక్షిణ తెలంగాణలో కాంగ్రెస్ అత్యధిక అసెంబ్లీ సట్లు గెలుకుంటుందని, ఉత్తర తెలంగాణలో సగం,సగం సీట్లు టిఆర్ఎస్, కాంగ్రెస్‌కు వస్తాయని దీంతో 2019 ఎన్నికల్లో కాంగ్రెస్ మెజారిటీ సాధించి, తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడటం ఖాయమని ఉత్తం ధీమాగా మాట్లాడుతున్నారు. దీంతో టిఆర్ఎస్‌లో కీలకపాత్ర వహిస్తున్న మంత్రి కెటిఆర్ ఇటీవల మహబూబ్ నగర్ జిల్లాలో ఒక బహిరంగ సభలో మాట్లాడుతూ ఉత్తంపై సంచలన సవాల్ చేశారు. వచ్చే ఎన్నికల్లో తిరిగి ప్రజలు టిఆర్ఎస్‌కు పట్టం కడతారనే గట్టి నమ్మకం తనకుందని, ఒకవేళ తమ పార్టీ ఓటమి పాలైతే తాను రాజకీయాల నుంచి తప్పుకుంటానని, ఇదే విధంగా ఉత్తం కూడా రాజకీయాల నుంచి తప్పుకుంటారా అని గట్టి సవాల్‌ను విసిరారు. ఇందుకు ఉత్తం కూడా అదే స్థాయిలో స్పందిస్తూ తాను కెటిఆర్‌ను గుర్తించనని, అయితే ఆయన తన తండ్రి కెసిఆర్ ఛాయ కింద ఉన్న కొడుకు కావడంతో వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఒక్క కేటిఆర్ కాదు చంద్రశేఖర రావు, కవిత, హరీష్ రావులు కూడా రాజకీయాల నుంచి తప్పుకోవాలని ప్రతిసవాల్ చేసి తన దూకుడును ప్రదర్శించారు. తనతోపాటు తన భార్య కూడా శాసనసభ్యురాలు కాబట్టి, వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ మెజారిటీ అసెంబ్లీ సీట్లు సాధించనట్లయితే తమ కుటుంబం మొత్తం రాజకీయాల నుంచి తప్పుకుంటుందని ఉత్తం ప్రకటించారు. కానీ ఈ ప్రతిసవాల్‌కు తిరిగి కేటిఆర్ నుంచి ఎలాంటి స్పందన రాలేదు. అయితే గతంలో గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ ఎన్నిక సమయంలో కేటిఆర్ నగరంలో అంతా తానై ప్రకటించినట్లుగా దాదాపు వంద కార్పొరేటర్ల విజయానికి విజయవంతంగా కృషి చేశారు. కాగా వచ్చే ఎన్నికల్లో టిఆర్ఎస్100 అసెంబ్లీ సీట్లు గెలుచుకుంటుందని దాదాపు టిఆర్ఎస్ సీనియర్ నేతలందరూ చెబుతున్నారు. కెసిఆర్ చేసిన సర్వేను పలువురుప్రస్తావిస్తున్నారు.

సవాళ్ల రాజకీయాలు ఎలా ఉన్నప్పటికీ ప్రభుత్వ వైఫల్యాలుగా టిఆర్ఎస్ ఎన్నికల వాగ్దానాల్లో ఇప్పటివరకు అమలు కాని అంశాను కాంగ్రెస్ నేతలు ప్రధానంగా ప్రస్తావిస్తున్నారు. ముఖ్యంగా రెండు పడకల ఇళ్ల నిర్మాణం నత్తనడకగా సాగుతుండటం కేవలం ఎంపిక చేసిన నియోజక వర్గాల్లో అది కూడా కొద్ది సంఖ్యలోనే ఇళ్ల నిర్మాణాలు సాగుతుండటాన్ని కాంగ్రెస్ కీలక అంశంగా ముందుకు తెస్తున్నది. బలహీన వర్గాలకు మూడు ఎకరాల సాగు భూమి అందిస్తామనే టిఆర్ఎస్ వాగ్దానం మరింత నత్తనడకగా సాగుతున్న విషయం బహిరంగ రహస్యమే. సాగు భూమి కొనుగో చేసి అయినా ఎస్సీ,ఎస్టీలకు అందించాలని ప్రతిపాదించినా ఈ మేరకు జరిగే వ్యయ,ప్రయాసాలు ప్రధాన అడ్డంకిగా ఉన్నాయి. పైగా ఆశించిన మేరకు భూములు లభించని పరిస్థిఇ కనిపిస్తున్నది. ఇటీవలి కాలంలో సాగుభూమి రేట్లు పెరిగిపోయి, అర్హులైన ఎస్సీలందరికి భూములు ఇచ్చి, సాగుకు అవసరమైన విద్యుత్ మోటర్లు కల్పించాలంటే బడ్జెట్‌పై అధిక భారమే పడుతుంది. ఇక కెజి టు పిజి వరకు ఉచిత విద్య అంటూ ఉన్నవారికి, లేని వారికి అందరికీ ఒకే విద్యా సంస్థలో విద్య అంటూ చెప్పిన విషయం అమలు దాదాపు అసాధ్యంగానే కనిపిస్తున్నది. రెసిడెన్షి యల్ స్కూళ్ల సంఖ్య పెంచుతూ ఈ నిర్ణయం వల్లనే అందరికీ ఉచిత విద్య అందిస్తామని ప్రభుత్వ పరంగా వివరణ ఇస్తున్నారు. నిరుద్యోగ సమస్య వంటి ఇంకా అమలు కాని వాగ్దానాలను కాంగ్రెస్ నేతలు ప్రస్తావిస్తూ టిఆర్ఎస్ ప్రభుత్వంపై విమర్శల దాడి పెంచుతూ వచ్చే ఎన్నికలకు పార్టీ పరంగా కాంగ్రెస్ నేతలు తమ క్యాడర్‌ను సమాయత్తం చేసుకుంటున్నారు. తెలంగాణలో దాదాపు రెండు కోట్ల మంది మహిళలున్నా, వారికి ఎలాంటి ప్రాతినిధ్యం లేకుండా పోయిందని, మంత్రివర్గంలో మహిళ ఒక్కరూ లేకపోవడం టిఆర్ఎస్ ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమని వనపర్తిలో సోమవారం మరోసారి ఉత్తం ధ్వజమెత్తారు.



సోమవారం తిరుమలలో ఏర్పాటుచేసిన మావేశంలో మట్లాడుతున్న టిటిడి ఇఒ ఎకెసింఘాల్

నెలాఖరులోపు తిరుమలలో సిసికెమెరాలు

టిటిడి ఇఒ ఎకెసింఘాల్

తిరుపతి,ఫిబ్రవరి 5ప్రభాతవార్త: కలియుగవైకుంఠం తిరుమల భద్రతలోభాగంగా భక్తులకు,శ్రీవారి ఆలయరక్షణకు పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నామని, తిరుమలలో ప్రస్తుతం జరుగుతున్న మొదటిదశ సిసికెమెరాల ఏర్పాటు ఈనెలాఖరులోపు పూర్తిచేయాలని టిటిడి ఇవో అనిల్ కుమార్‌సింఘాల్ అధికారులను ఆదేశించారు. తిరుమలలోని వైకుంఠం 1,2క్యూకాంప్లెక్స్‌లలో భక్తుల సౌకర్యార్థం ఫెడస్టల్ ఫ్యాన్లుస్థానంలో శబ్దంలేని వేగంగా గాలివీచే ఫ్యాన్లను అమర్చాలని సూచించారు. సోమవారం తిరుపతిలోని టిటిడి పరిపాలనాభవనంలోని సమావేశమందిరంలో తిరుమల జెఇవో కెఎస్ శ్రీనివాసరాజుతో కలసి సీనియర్అధికారులతో సమావేశం నిర్వహించారుసింఘాల్ మాట్లాడుతూ ఎఫ్ఎంఎస్ కాల్‌సెంటర్‌కు భక్తుల నుంచి వస్తున్న ఫిర్యాదులను పరిష్కరించి మరింత బలోపేతంచేయాలని నిర్దేశంచేశారు. వైకుంఠం క్యూలైన్లలో ఇరుకుగావున్న ప్రాంతాలను గుర్తించి భక్తులకు ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టాలని ఆదేశించారు.టిటిడిలో అన్నివిభాగాల్లో ఈ-ఆఫీసు విధానం అమలవుతోందని, ఆడిట్ విభాగంలోనూ త్వరగా అమలుచేయాలని ఇవో ఆదేశించారు.

శ్రీవారి దర్శనానికి 6గంటలు

తిరుమల,ఫిబ్రవరి 5 ప్రభాతవార్తప్రతినిధి: వరుస సెలవులు అనంతరం ఏడుకొండల్లో భక్తులు సోమవారం సాయంత్రానికి పెరిగారు. శ్రీవారి దర్శనం కోసం భక్తులు తిరుమలకొండకు చేరుకున్నారు. పెరిగిన భక్తుల రద్దీతో సోమవారం సాయంత్రానికి వైకుంఠం-2లో 17కంపార్టుమెంట్లునిండి దర్శనానికి 6గంటలు సమయం నిరీక్షించాల్సి వస్తోంది. సాయంత్రం 6గంటలవరకు సుమారు 46,223వేలమంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. భక్తులు సమర్పించిన హుండీ కానుకల్లో 2.44కోట్లు రూపాయలు ఆదాయం వచ్చింది.



వార్త, హైదరాబాద్,మంగళవారం, ఫిబ్రవరి6, 2018

పగడాల రెమ్మల వెనుక పరిణామాల గుట్టు

ఎర్ర సముద్రం జలాల్లో నెలకొన్న అద్భుతమైన పగడాల రెమ్మలు భూతాపానికి తట్టుకుని మనుగడ సాగించడంపై శాస్త్రవేత్తలు అధ్యయనం ప్రారంభిం చారు. ఈ పగడాల రెమ్మలు ఎరుపు, నారింజ, ఆకుపచ్చని రంగుల్లో కనువిందు కలిగించడం అధ్యయన బృందానికి ఆశ్చర్యం కలిగించింది. వీటిలో కొన్ని 8 మీటర్ల పొడవునా నీళ్లలో అడుగున ఉన్నాయి. ఇదే తెగకు చెందిన పగడాల రెమ్మలు ఉత్తర ఎర్ర సముద్రంలో అంతటా విస్తరించి ఉన్నాయి. ఇవి అత్యధిక ఉష్ణోగ్రత మార్పులకు కూడా తట్టుకుని మనుగడ సాగిస్తున్నాయి. ఈ ఉష్ణోగ్రతలో, సముద్ర జలాల ఆమ్లీకరణకు ఇవి కూడా రాను రాను ఉనికిని కోల్పోయే పరిస్థితి ఏర్పడింది. ఇటీవల గత కొద్ది సంవత్సరాలుగా భూతాపం ఫలితంగా పగడాల రెమ్మలు తమ సహజమైన రంగులు కోల్పోయి వెల వెల పోతున్నాయి. అత్యధిక ఉష్ణోగ్రతకు సాగేగుణం కలిగిన పగడాలరెమ్మలు అంతరించే స్థితిలో ఉన్నాయని పరిశోధకులు చెప్పారు. ప్రపంచం మొత్తంలో ఈ పగడాలరెమ్మలు రంగువెలసి అంతరించే స్థితిలో ఉన్న ఉత్తర ఎర్రసముద్రంలో ఎయిలట్ జలసంధి లేదా ఆక్వబాలో మాత్రం అవి గట్టిగానే ఉన్నాయి. దక్షిణ ఇజ్రాయెల్ లోని రిసార్టు సిటీ ఎయిలట్ లో మెరైన్ సైన్సెస్ ఇంటర్ యూనివర్శిటీ ఈ పగడాల రెమ్మలపై పరిశోధనలు సాగిస్తోంది. ఎర్రసముద్ర తీరంలో డజన్ల కొద్దీ అక్వారియాలలో స్థానిక పగడాల రెమ్మల నమూనాలను భద్రపర్చి పరిశోధనలు సాగిస్తున్నారు. గాజు కంటైనర్‌లో రోబో తన చెయ్యిని చాపి వాటి కొలతలను తీసుకుని డేటాలో నమోదు చేస్తోంది. అత్యధిక ఉష్ణోగ్రతల్లో ఈ రెమ్మలను సుదీర్ఘకాలం ఉంచి పరిశీలిస్తున్నట్టు పరిశోధకులు తెలిపారు. వేసవి ఉష్ణోగ్రతలే కాకుండా నమూనా ఆధారంగా కల్పించిన ఉష్ణోగ్రతల ప్రభావాన్ని వాటిపై పరిశీలించి చూశాం. దాన్నిబట్టి శతాబ్దకాలం అంతాన్ని అంచనా వేస్తామని వారు చెప్పారు. అయినా అవి రంగు వెలసి పోయే ప్రభావానికి గురికాలేదని అన్నారు. ఎయిలట్ జలసంధి లో ఉండే పగడాలరెమ్మలు అత్యధిక ఉష్ణోగ్రతకు వీడ్కోలు పలుకుతున్నాయి. హిందూ మహాసముద్రం నుంచి నెమ్మదిగా ప్రయాణం సాగిస్తున్నాయి. సాగుతున్నాయి. గత 6వేల సంవత్సలుగా అవి అత్యధిక ఉష్ణోగ్రత జలాలు ఎక్కడ ఉన్నాయో ఎంపిక చేసుకుని ప్రయాణించడం కొనసాగుతోంది. ఏవైతే ఆ అత్యధిక



వేడి జలాలను తట్టుకుని వాటి మీదుగా ప్రయాణం సాగించగలవో అవే ఉత్తర ఎర్రసముద్రంలోని ఎయిలట్ జలసంధికి చేరుకోగలుగుతున్నాయి. ఈ ప్రపంచంలో మూడు అత్యధిక అత్యధిక ఉష్ణోగ్రత సంవత్సరాలుగా ఈ అద్భుత కాలంలో శాస్త్రవేత్తలు గుర్తించారు. ఈ సందర్భంగా కర్బన ఉద్గారాలు ఎక్కువగా విడుదల అవడం జరిగిందని గ్రహించారు. సముద్రాలు కూడా మానవుల నుంచి వచ్చే కార్బన్ ఉద్గారాల్లో మూడోవంతు గ్రహిస్తాయి. ఫలితంగా ఆమ్లీకరణ ఎక్కువై పగడాలరెమ్మలకు హాని కలిగిస్తుంటాయి. ప్రపంచంలో కెల్లా పగడాల రెమ్మలు భారీగా విస్తరించిన ఆస్ట్రేలియా లోని పగడాలరెమ్మలు ఇటీవల కాలంలో భారీగా రంగు వెలసి పోయి అంతరించే స్థితికి చేరుకున్నాయి. ఎరువులు, క్రిమిసంహారక మందులు, వాయు కాలుష్యం పగడాలరెమ్మల వినాశనానికి దారి తీస్తున్నాయి. వాస్తవానికి పగడాల రెమ్మలు వర్షపాతంతో సమానమని శాస్త్రవేత్తలు భావిస్తున్నారు. ఇవి ఎక్కువగా ఆల్గే మొక్కలతో పరాన్నజీవులుగా

> ప్రపంచంలో మూడు అత్యధిక అత్యధిక ఉష్ణోగ్రత సంవత్సరాలుగా ఈ అద్భుత కాలంలో శాస్త్రవేత్తలు గుర్తించారు. ఈ సందర్భంగా కర్బన ఉద్గారాలు ఎక్కువగా విడుదల అవడం జరిగిందని గ్రహించారు. సముద్రాలు కూడా మానవుల నుంచి వచ్చే కార్బన్ ఉద్గారాల్లో మూడోవంతు గ్రహిస్తాయి.

బతుకుతుంటాయి. పగడాల రెమ్మలు, ఆల్గే పరస్పరం పోషించుకుంటుంటాయి. కిరణజన్య సంయోగ క్రియ ద్వారా ఆల్గే పోషకాహారాన్ని పగడాల రెమ్మలకు దాదాపు 90 శాతం అందించడం విశేషం. వృక్షాల వల్ల కలుషితాల వల్ల ఆల్గే నశిస్తే పగడాల రెమ్మలకు పోషకాహారం కరువై అవి క్రమంగా క్షీణించే పరిస్థితి ఏర్పడుతుంది. అటువంటి క్లిష్టపరిస్థితిలో పగడాల రెమ్మలు తమ సహజ వర్ణాన్ని కోల్పోయి తెల్ల బారిపోతాయి.

అయితే ఎయిలట్ ఆక్వాబా జలసంధి లోని పగడాల రెమ్మలు అత్యధిక ఉష్ణోగ్రతలను తట్టుకుని మనుగడ సాగిస్తున్నాయి. కానీ ఇతర చిక్కులు వీటిని వెంటాడుతున్నాయి. ముఖ్యంగా ఎరువులు, క్రిమిసంహారక మందులు, వమురు కాలుష్యం, ఈ పగడాల రెమ్మలకు విపరీత హాని కలిగిస్తున్నాయి. పరోక్షంగా వీటి జీవన కాలాన్ని హరించివేస్తున్నాయి. ఎయిలట్ జలసంధిలో వేవల చెరువుల నిర్మించడం, వాటి నుంచి అనేక వ్యర్థాలు సముద్రజలాల్లో పేరుకు పోవడం పగడాల రెమ్మకు ప్రాణాంతకంగా మారింది. సంబంధిత దేశాలు ఎర్రసముద్రం లోని పగడాల రెమ్మలను కాపాడుకోడానికి తక్షణ చర్యలు చేపట్టడం ఎంతైనా అవసరం.

-వార్త రీసెర్చ్ డెస్క్

అక్కడ.. కలిస్తేనే ఫైళ్లకు కదలిక

కోట్లకు పడగలెత్తుతున్న అధికారులు
కమిషనర్ ఆదేశించినా పట్టించుకోరు
అధికారులదే రాజ్యం

హైదరాబాద్, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త: హైదరాబాద్ మహానగరాభివృద్ధి సంస్థ(హెచ్ఎండిఎ)లో ప్రణాళికా విభాగం అవినీతి కంపు కొడుతున్నది. దీంతో కొందరు అధికారులు కోట్లకు పరుగులెత్తుతున్నారు. దీనికి సాక్ష్యంగా గత యేడాది ప్లానింగ్ అధికారి నాగేశ్వరరావు ఇంటిపై దాడి చేసినప్పుడు లభించిన అక్రమ ఆస్తుల చిట్టా చూసి ఏసిబి అధికారులే ఖంగుతిన్నారు. ఎందుకంటే ప్లానింగ్ అధికారి స్థాయిలో పనిచేస్తున ఈ అధికారి ఇంట్లో అరకిలో బంగారం, వెండి ఆభరణాలు, నగదు, 45 ఎకరాలు భూమికి సంబంధించిన పత్రాలు దొరికాయి... వీటి విలువ సుమారు రూ.50 కోట్లకు పైగా ఉంటుందని అంచనా వేశారు. తాజాగా ఎసిబి రెండోసారి ప్లానింగ్ డైరక్టర్ పురుషోత్తంరెడ్డి ఇళ్లపై దాడి చేసింది. ఈయనకు సంబంధించిన ఆస్తులను లెక్కిస్తే రూ.100కోట్లకు పైగా ఉంటుందని అంచనాలు వేస్తున్నారు. అవినీతికి నిలయంగా మారిన హెచ్ఎండిఎ ప్లానింగ్ విభాగంలో ఏసిబి అధికారులు దాడులు నిర్వహించిన ప్రతిసారీ కోట్లకు కోట్లు బయపడుతున్నాయి. అయితే వారికి ఉన్నత స్థాయిలో అండదండలు పుష్కలంగా ఉండటంతో భయం-భక్తీలేకుండా శాఖనే సొమ్ము చేసుకోవడానికి వినియోగింకుంటున్నారు. ఒకసారి అవినీతి కేసులో రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుబడిన అధికారి తిరిగి అదే శాఖలో ఉండి, కోట్ల రూపాయల స్వాహా చేస్తున్నా పాలనా యంత్రాంగం ప్రేక్షక పాత్ర వహించడమే ఇందుకు ఉదాహరణగా చెబుతున్నారు. ఆఫ్‌లైన్ విధానం నుంచి ఆన్‌లైన్‌లో విధానం ప్రారంభించిన అవినీతి మాత్రం తగ్గడం లేదు.

హైదరాబాద్ మహానగరాభివృద్ధి సంస్థలో లేఅవుట్‌లకు అనుమతి కావాలంటే కాసులు కురిపించాల్సిందే. లేదంటే ఆ ఫైల్ ఒక్క అడుగు ముందుకు సాగదు. కింది స్థాయి నుంచి ఉన్నత స్థానాల వరకు అధికారుల చేతులు తడపాల్సిందేనని బాధితులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఎంత చిన్న లే అవుట్ అయినా అనుమతి పొందాలంటే ఖచ్చితంగా నాలుగు నుంచి ఆరు నెలల సమయం పడుతుంది. అధికారులను ప్రసన్నం చేసుకోకపోతే సంవత్సరాలు పట్టినా ఆశ్చర్యం కలిగించకమానదు. ఎందుకంటే ఇక్కడ అవినీతికి అలవాటు పడిన వారు తమ డ్యూటీని ఎప్పుడో విస్మరించారు. హెచ్ఎండిఎ పరిధిలో ఒకటి కాదు రెండు కాదు వందల లే అవుట్లు అనుమతి లేకుండా అమ్మకాలు జరుగుతున్నాయి. దీనికి ప్రధాన కారణం అవినీతి పేరుకుపోవడమే. అనుమతి తీసుకుందామని అన్ని రకాలు డాక్యుమెంట్లను తీసుకుని వస్తే, మామూళ్లు ఇవ్వకపోతే ఏడిపించుకుని తిరుగుతుంటారని లేఅవుట్‌ల నిర్వాహకులు అంటున్నారు. ప్రతి లే అవుట్‌కు రేటు విధించి తీసుకుంటారు. లేదంటే ఫైళ్లు గల్లంతు చేస్తారు. దీంతో కార్యాలయం చుట్టూ తిరగలేక అనుమతి లేకుండానే అమ్మకాలు చేస్తున్నారు. దీంతో పాటు చిన్నచిన్న అనుమతులకు కూడా ప్రజలను తిప్పించుకుంటున్నారు. ఈ విషయంలో ప్రజలు పడుతున్న ఇబ్బందులు అన్నిఇన్నీ కావు. లేఅవుట్ కోసం సంబంధించిన డాక్యుమెంట్లను అన్ని అందజేసినప్పటికీ ఏదో ఒక డాక్యుమెంట్‌లేదంటూ, వివిధ రకాల కారణాలు చెప్తూ కార్యాలయం చుట్టూ తింపుకుంటున్నారు. ఈ కారణంగా అధికారుల వద్ద వందల సంఖ్యలో ఫైళ్లు పెండింగ్‌లో ఉంటున్నాయి. ఫైలు ఒక్కొక్క సెక్షన్ నుంచి కదలాలంటే కాసులు ఇవ్వాల్సిందేనని ఈ విషయంలో ఏ లేఅవుట్ దారుడిని అడిగినా ఇట్టే సమాధానం చెప్తారు. కాసులు అందజేయడంలో ఏమాత్రం నిర్లక్ష్యం చేసినా ఫైళ్లకు కాళ్లు వచ్చి ఫైళ్లు కనిపించకుండా పోతుంటాయి. మామూళ్లు ఇవ్వని చాలా మంది ఫైళ్లు ఇప్పటి వరకు ఎన్నో పెండింగ్‌లో ఉన్నాయి. వీటిలో పదుల సంఖ్యలో కనిపించకుండా పోయాయి. గతంలో ఎంతో మంది కమిషనర్‌లు ఆదేశాలు జారీ చేసినప్పటికీ ఆయన ఆదేశాలను పట్టించుకున్న దాఖలాలు ఏమాత్రం కనిపించడం లేదు.

దరఖాస్తు దారుడు అన్ని సక్రమంగా అందజేసినప్పటికీ మీ లేఅవుట్‌లో శిఖం భూమి, వాటర్‌బాడిలు ఉన్నట్లు అనుమానంగా ఉందని, గుగుల్‌లో చూస్తే మీ లేఅవుట్ అలా కనిపిస్తుందని, దీనికి సంబంధించి ఇరిగేషన్ నుంచి అనుమతి లేఖ తీసుకుని రావాలంటూ దరఖాస్తు దారుడిని ఆదేశిస్తారు. సదరు దరఖాస్తు దారుడు ఇరిగేషన్ నుంచి లేఖ తీసుకుని వచ్చినప్పటికీ సదరు అధికారి సంతృప్తి చెందడు. కానీ నేను ఓ సారి తనిఖీ చేస్తాను. అయితే ప్రస్తుతం బిజీగా ఉన్నారు. రెండు మూడు రోజులు ఆగి రావాలంటూ ఆదేశాలు. అయితే సదరు అధికారి డిమాండ్‌కు అనుగుణంగా పనిచేస్తే అప్పటికప్పుడు సంతకం చేసి పంపిస్తున్నారు. ఇలా అధికారులు లే అవుట్ దారుల నుంచి వసూళ్లు చేస్తుంటే, రికార్డు సెక్షన్ వాళ్లు తాము ఏమీ తక్కువ కాదంటారు. రికార్డు సెక్షన్ ఫైళ్లు రాగానే వాటిని కనిపించకుండా చేస్తున్నారు.

హెచ్ఎండిఎకు ఒకరు కాదు ఇద్దరు కాదు ప్రతి రోజు కనీసం పదుల సంఖ్యలో లే అవుట్‌ల అనుమతి కోసం హెచ్ఎండిఎ కార్యాలయానికి వచ్చి వెళ్తుంటారు. తమకు లేఅవుట్‌కు సంబంధించిన అనుమతి ఈ రోజైనా వస్తుందా, అధికారులు ఒకే చెప్తారా అంటూ వచ్చి పోతున్నారు. ఉన్నతాధికారులకు పరిస్థితి వివరించినప్పటికీ ఫలితం లేకుండా పోయింది. మరోవైపు అధికారుల అవినీతి, నిర్లక్ష్యం కారణంగా కోట్లాది రూపాయల హెచ్ఎండిఎ ఖజానాకు గండిపడుతుంది. పది ఎకరాల నుంచి 200 ఎకరాల మేర లే అవుట్‌లు చేస్తున్నారు. వీటితో కొన్నింటిక మాత్రమే అనుమతులు వస్తున్నాయి. మిగిలినవన్ని పెండింగ్‌లో ఉంటున్నాయి. అధికారుల మాత్రం తమకు కాసులిస్తే తప్ప లే అవుట్‌లకు అనుమతి ఇవ్వమంటున్నారు.

స్కూల్ హెడ్‌మాస్టర్‌పై విద్యార్థి కత్తితో దాడి

-తమిళనాడులో వెల్లూర్ జిల్లాలోని తిరుపత్తూర్‌లో ఘటన
-తీవ్ర గాయాలతో హెడ్‌మాస్టర్ పరిస్థితి విషమం



తిరుపత్తూర్(తమిళనాడు),ఫిబ్రవరి5,ప్రభాతవార్త: తరగతి గదిలో ఒంటరిగా ఎందుకు కూర్చొన్నారు అని అడిగినందుకు గాను తమిళనాడులోని వెల్లూరు జిల్లాలోని తిరుపత్తూర్‌లోని ఒక స్కూల్ ప్రధానోపాధ్యయుడిపై దాడి జరిగింది. పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం... తిరుపత్తూర్‌లోని ప్రభుత్వ సహకారంతో నడుస్తున్న రామకృష్ణ సెకండరీ స్కూల్‌లో సోమవారం మధ్యాహ్నం ఒంటి గంట ప్రాంత ంలో స్కూల్ హెడ్ మాస్టర్ బాబు(52) రౌండ్స్ చేస్తున్నారు. రెండవ అంతస్తులోని తరగతి గదిలో ఇద్దరు 11వ తరగతి విద్యార్థులు ఒంటరిగా ఉండటాన్ని ఆయన గమనించారు. వారి దగ్గరకు వెళ్లి ప్రశించారు. దీంతో ఆగ్రహానికి లోనైన ఒక విద్యార్థి హెడ్‌మాస్టర్‌పై కత్తితో దాడి చేసి పరార్ ఆయ్యాడు. బాబుకు చెవి,పొత్తి కడుపులో తీవ్ర గాయాలయ్యాయి. స్కూల్ స్టాఫ్ ఆయనను వెంటనే ఆసుపత్రికి తరలించారు. మరింత మెరుగైన వైద్యం కోసం వెల్లూరు ఆసుపత్రికి తరలించినట్లు పోలీసులు తెలిపారు.

అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చిన కెసిఆర్

మాజీ ఎమ్మెల్సీకనుకుల జనార్ధన్‌రెడ్డి

హైదరాబాద్, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త: అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చిన కెసిఆర్ ఏ ఒక్క హామీ నెరవేర్చకుండా మోసం చేశారని మాజీ ఎమ్మెల్సీ,కాంగ్రెస్ సేవాదళ్ చైర్మన్ కనుకుల జనార్ధన్‌రెడ్డి విమర్శించారు. సోమవారం గాంధీభవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ డబుల్ బెడ్‌రూమ్‌లు ఇస్తామని మోసం చేశారని, 2018నాటికి రెండు లక్షల 75వేల ఇళ్లు ఇస్తామని హామీ ఇచ్చిన కెసిఆర్ ఎందుకు పనులు వేగం చేయలేపోతున్నారని విమర్శించారు. కెసిఆర్ మాటలు నమ్మి జనం ఓట్లు వేసి గెలిపిస్తే ప్రజలను నిలువునా ముంచారని అన్నారు. ఇప్పటి వరకు రాష్ట్రంలో కేవలం 4వేల ఇళ్లను మాత్రమే నిర్మించారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో లక్షలాది మందికి ఇందిరమ్మ ఇళ్లను నిర్మించి ఇచ్చామన్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వం డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల కోసం మూడేళ్లలో మూడు వందల కోట్లు కూడా ఖర్చు చేయలేదన్నారు. సిఎం సచివాలయం రాక ఏడాదవుతుందని ఇంత దుర్మార్గపు పాలన చేసిన చరిత్ర ఎవరికీ లేదన్నారు. కెసిఆర్ పాలనలో చిత్తశుద్ధి లేదని, ప్రతి దానికి కాంగ్రెస్ పార్టీ అడ్డుపడుతుందని తప్పుంచుకుంటున్న కెసిఆర్ రాజకీయాలను పక్కన పెట్టి రాష్ట్ర అభివృద్ధిపై ప్రజాసేవపై దృష్టి సారించాలని అన్నారు.

తండాల అభివృద్ధి కోసం పోరాటం: మాజీ ఎంపి రవీంద్రనాయక్

హైదరాబాద్, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త: గిరిజనుల మధ్య చిచ్చుపెట్టి రాజకీయంగా పబ్బం గడుపుకుంటున్న సిఎం కెసిఆర్‌పై పోరాటం చేయడాని సన్నద్ధమవుతున్నట్లు మాజీ ఎంపి రవీంద్రనాయక్ చెప్పారు. సోమవారం గాంధీభవన్‌లో గాంధీట్రస్ట్ సభ్యులు సూర్యానాయక్‌తో కలిసి ఆయన మీడియాతో మాట్లాడుతూ ఆదిలాబాద్‌లో గిరిజనుల మధ్య జరిగిన చిచ్చు రాష్ట్ర వ్యాప్తంగా పాకిందన్నారు. గిరిజనుల మధ్య చిచ్చు పెట్టి కెసిఆర్ రాజకీయ ప్రయోజనం పొందుతుంటే టిఆర్ఎస్ నాయకులు కెసిఆర్‌కు పాలాభిషేకాలు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. గిరిజనులకు అన్యాయం చేసిన గిరిజనుల దేవతల వద్ద మొక్కులు చెల్లించుకుంటున్నారని ఎద్దేవా చేశారు. ప్రాజెక్టుల పేరుతో వేల కోట్ల రూపాయలు దోచుకుంటున్న కెసిఆర్ గిరిజనులపై మొసలి కన్నీరు కారుస్తున్నారని విమర్శించారు. గిరిజనులను మోసం చేస్తుంటే గిరిజన ప్రజాప్రతినిధులు కెసిఆర్‌కు వత్తాసు పలుకుతూ పాలాభిషేకాలు చేస్తున్నారని ఎద్దేవా చేశారు. త్వరలో రాష్ట్ర వ్యాప్తంగా గిరిజన తండాల్లో పర్యటించి సమస్యలపై పోరాటాలు చేస్తామని రవీంద్రనాయక్ హెచ్చరించారు.

ఆభరణాలను పాలిష్ చేస్తామంటూ మోసానికి పాల్పడుతున్న ఇద్దరు అరెస్టు: నాలుగున్నర తులాల బంగారం స్వాధీనం

సైబరాబాద్ ప్రతినిధి, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త: బంగారు ఆభరణాలకు పాలిష్ చేస్తామంటూ మహిళల దృష్టి మరల్చి ఆభరణాలను దొంగలిస్తున్న ఇద్దరు వ్యక్తులను మీర్‌పేట్ పోలీసులు అరెస్టుచేశారు. ఈ మేరకు సోమవారం ఎల్‌బినగర్ డిసిపి కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో డిసిపి తఫ్‌సీర్‌ఇక్‌బాల్ వివరాలు వెల్లడించారు. యూసుఫ్‌గూడకు చెందిన పి.నాగరాజు(54), బోరబండకు చెందిన పి.ప్రభాకర్(24) ఇద్దరు దగ్గరి బంధువులు. వృత్తిరీత్య కంసాలి అయిన నాగరాజు తన వ్యాపారం సరిగా సాగకపోవడంతో దొడ్డిదారిలో డబ్బులు సంపాదించాలను కున్నాడు. ఇందు లో భాగంగా తన బంధువు ప్రభాకర్‌తో కలిసి బం గారు ఆభరణాలకు మెరుగుపెట్టే నెపంతో వారి దృష్టి మళ్లించి ఆభరణాలలోని కొంత బంగారాన్ని కాజేయడం వృత్తిగా పెట్టుకున్నారు. ఈదే తరహాలో వీరు గత కొన్నేళ్లుగా నగరంలోని వివిధ ప్రాంతాల్లో నేరాలకు పాల్పడుతూ తప్పించుకుతిరుగుతున్నారు.

విశ్వసనీయ సమాచారం మేరకు సోమవారం వీరిని అరెస్టుచేసిన మీర్‌పేట్ పోలీసులు వారివద్ద రూ.1.35లక్షల విలువైన నాలుగున్నర తులాల బంగారాన్ని స్వాధీనం చేసుకొని రిమాండుకు తరలించారు.

పశువుల దొంగల అరెస్టు, రూ.2.60లక్షలు స్వాధీనం

సైబరాబాద్ ప్రతినిధి, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త: నగర శివారులోని గ్రామీణ ప్రాంతాల్లో రైతులకు చెందిన పశువులను దొంగలిస్తూ అమాయకులైన రైతులకు అంటగడుతున్న ముఠాను రాచకొండ పోలీసులు అరెస్టుచేసి రిమాండుకు తరలించారు. ఈమేరకు సోమవారం ఎల్‌బినగర్ డిసిపి కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో డిసిపి తఫ్‌సీర్‌ఇక్‌బాల్ వివరాలు వెల్లడించారు. నాగర్ కరూనల్ జిల్లా కోడూరుకు చెందిన డి.నవీన్‌కుమార్ (36) ఉపాధికోసం నగరానికి వలసవచ్చి దిల్‌షుక్‌నగర్‌లో హాస్టల్ నిర్వహించుకునేవాడు. వ్యాపారంలో నష్టాలు రావడంతో చివరకు ఈజీమనీకోసం పశువులను దొంగలించే పని ప్రారంభించారు. గతంలో గేదెలషెడ్డు వేసుకొని పాలవ్యాపారం నిర్వహించిన ఇతను అదే అనుభవంగా పశువులను దొంగలించి ఇతర ప్రాంతాల్లోని అమాయక రైతులకు అంటగడుతూ సొమ్ము చేసుకుంటున్నాడు. ఇతను అడ్డగుట్టకు చెందిన ఆలేటి వెంకటేశ్(23), యూసుఫ్‌గూడకు చెందిన పి.రవీందర్(29), షాబాద్‌కు చెందిన బి.రాములు, ఎన్.రామచం ద్రయ్య, ఇబ్రహీంపట్నంకు చెందిన ముడావత్‌మంగ, నాగర్‌కర్నూలుకు చెందిన డి.భాస్కర్‌గౌడ్‌లతో కలిసి పశువులను దొంగలించే పనిని వృత్తిగా చేసుకొని అమాయక రైతులకు వాటిని విక్రయిస్తున్నారు. వీరు ముఖ్యంగా కందు కూరు, ఆదిబట్ల, మహేశ్వరం, ఇబ్రహీం పట్నం, శంషాబాద్, షాద్‌నగర్, చిట్యాల పోలీస్‌స్టేషన్ల పరిధిలోని వ్యవసాయ బావులవద్ద కట్టేసివుంచిన పశువులను దొంగలిస్తూ ఇతర ప్రాంతాల్లో విక్రయిస్తున్నారు. విశ్వసనీయ సమాచారం మేరకు వీరిని అదుపులోకి తీసుకున్న ఇబ్రహీంపట్నం పోలీసులు వారివద్ద నుంచి రూ.2.60లక్షల నగదు, ఒక గేదె, ఆవు, ఆటోను స్వాధీనం చేసుకున్నారు. ఈమేరకు వారిని సోమవారం రిమాండుకు తరలించారు.

15వేలు పైగా జనాభా ఉన్న గ్రామాలను పురపాలికలుగా మారుస్తాం

పురపాలక శాఖ మంత్రి కె.తారకరామారావు
రెండు సంవత్సరాల వరకు పన్నులు ఉండవు
ఎంపిలు, ఎమ్మెల్యేలు, ఎంఎల్‌సిలు, కలెక్టర్‌లతో సమావేశం
ఒఆర్ఆర్ లోపల ఉన్న గ్రామాలను పురపాలికలుగా మార్చే అవకాశం

హైదరాబాద్, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త: ఔటర్ రింగ్ రోడ్డు లోపల ఉన్న గ్రామాలను పురపాలికలుగా మార్చేందుకు ఉన్న అవకాశాలను పరిశీలిస్తున్నామని పురపాలక శాఖమంత్రి కె.తారకరామారావు అన్నారు. సోమవారం సచివాలయంలో పురపాలక, పంచాయితీరాజ్ శాఖ అధికారులతో సమావేశం నిర్వహించారు. రాజేంద్రనగర్, ఇబ్రహింపట్నం, కుత్బుల్లాపూర్, మహేశ్వరం, సంగారెడ్డి నియోజకవర్గాల ఎంపిలు, ఎమ్మెల్యేలు, ఎంఎల్‌సిలు, రంగారెడ్డి, సంగారెడ్డి, మేడ్చేల్ జిల్లాల కలెక్టర్‌లతో సమావేశం నిర్వహించారు. 15వేలకు మించి జనాభా ఉన్న పంచాయితీలను ఖచ్చితంగా నగర పంచాయితీలు, మున్సిపాలిటీలుగా మార్చాలని ప్రభుత్వం నిర్ణయిం తీసుకుందని మంత్రి ఎమ్మెల్యేలకు తెలిపారు. వాటి ఏర్పాటు చేయడం కోసం పరిసర ప్రాంతాలకు కలపడంపైన ప్రధానంగా ఈ సమావేశంలో చర్చించారు. కొత్త పురపాలికల ఏరాటు వల్ల కలిగే ప్రయోజనాలను ప్రజలకు వివరించారు. పురపాలకలును ఏర్పాటు చేసిన తరువాత కనీసం రెండు సంవత్సరాల పాటు పన్నుల పెంపు ఉండబోదన్నారు. దీంతో పాటు నూతన పురపాలక సంస్థలకు నిధులను సైతం అందిస్తామన్నారు. ప్రభుత్వం నగరంలోని పలు ప్రాంతాల్లో పెద్ద ఎత్తున చేపడుతున్న డబుల్ బెడ్ రూం ఇళ్ల నిర్మాణం ద్వారా రాబోయే జనాభాను సైతం ఈ ప్రక్రియలో పరిగణలోకి తీసుకోవాలన్నారు. ప్రస్తుతం ఔటర్ రింగ్‌రోడ్డు లోపల ఉన్న 167గ్రామాలు ఉన్నాయని, వాటి భౌగోళిక పరిస్థితులను బట్టి కొత్త పురపాలక సంస్థలుగా ఏర్పాటు చేయడం, ఇతర పురపాలికల్లో విలీనం చేయడం చేస్తామన్నారు. అధికారుల నివేదికలతో పాటు స్థానికంగా ఉన్న పరిస్థితులకు అనుగుణంగా స్థానిక ప్రజాప్రతినిధులు కలిసి కొత్త పురపాలికలు ప్రతిపాదనలు ఇవ్వాలన్నారు. ఈ మేరకు స్థానిక ఎంఎల్ఏలతో కలిసి పనిచేయాలని కలెక్టర్‌లను మంత్రి ఆదేశించారు. అమీన్‌పూర్, బొల్లారం, కొంపల్లి, పుప్పాలగూడ, ప్రగతినగర్, కొల్లూర్, తెల్లాపూర్, తుర్కయంజాల్‌తో పాటు మరికొన్న మున్సిపాలిటీలను ఏర్పాటు చేయడంపై ఈ సమావేశంలో చర్చించారు.

అన్ని రాష్ట్రాల కంటే తెలంగాణలోనే సాగునీటికి పెద్దపీట

పభాతవార్త ప్రధాన ప్రతినిధి,హైదరాబాద్,ఫిబ్రవరి5: బడ్జెట్ కేటాయింపుల సందర్భంగా సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణానికి ఇచ్చినంత ప్రాధాన్యత దేశంలోని ఏ ఇతర రాష్ట్రం ఇవ్వడం లేదని అధికార వర్గాలు చెబుతున్నాయి. సాగునీటి ప్రాజెక్టుల కారణంగా వ్యవసాయ రంగం బలోపేతమై రాష్ట్ర ఆర్థిక ప్రగతి అనూహ్యంగా పెరుగుతుందని కెసిఆర్ సర్కార్ భావి స్తోంది. 2016లో వచ్చిన అసోచామ్ సర్వే మొదలు, తాజాగా 2017-18 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి దేశంలోని 19 రాష్ట్రాల బడ్జెట్‌పై అధ్యయనం చేసిన పిఆర్ఎస్ లెజిస్లేటీవ్ రీసెర్చ్ అధ్యయనంలో కూడా ఇదే అంశం వెల్లడైందని పేర్కొంది. సాగునీటి రంగానికి 18శాతం కేటాయింపులతో తెలంగాణ ప్రథమ స్థానంలో నిలిచిందని వెల్లడించింది. ఏటా రూ.25వేల కోట్ల కేటాయింపులు చేస్తామని ప్రకటించిన సిఎం కెసిఆర్ తదను గుణంగా నిధులు మంజూరు చేస్తున్న విషయం తెలిసిందే. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో సాగునీటి రంగానికి నామమాత్రపు ప్రాధాన్యత ఇచ్చారని, తెలంగాణ ప్రాజెక్టులకు అరకొర కేటాయింపులే ఉండేవని అధికారులు పేర్కొంటున్నారు. ఇప్పుడు పరిస్థితులు మారిపోయాయి. నీటిపారుదల ప్రాజెక్టుల నిర్మాణం, నిర్వహణ కోసం అత్యధిక బడ్జెట్ కేటాయింపుల్లో దేశంలోని ఏ రాష్ట్రమూ తెలంగాణకు దరిదాపుల్లో కూడా లేదు. ఈ నేపథ్యంలో భారతదేశ సాగునీటి రంగంపై ప్రత్యేకంగా అధ్యయనం చేసిన అసోచామ్ తెలంగాణ సాగునీటి రంగానికి ఇస్తున్న ప్రధాన్యాన్ని 2016 ఏప్రిల్‌లో ప్రపంచానికి తెలియజేసింది. దేశంలోని వివిధ రాష్ట్రాలు సాగునీటి రంగానికి కేటాయించిన నిధుల శాతం వివరించింది. 2014-15 ఆర్థిక సంవత్సరంలో దేశ వ్యాప్తంగా అన్ని రాష్ట్రాలు సుమారు 5.5 లక్షల కోట్లు పెట్టుబడులు పెడితే అందులో 11.6శాతం తెలంగాణ వాటా ఉంది. సాగునీటి రంగానికి అత్యధికంగా నిధులు కేటాయించిన మొదటి ఐదు రాష్ట్రాల్లో తెలంగాణ 11.6శాతం, ఆంధ్రప్రదేశ్ 10.4శాతం, మహారాష్ట్ర 9.4శాతం, కర్ణాటక 9.4శాతం, మధ్యప్రదేశ్ 5.8శాతంగా ఉన్నాయి. ఇక 2017-18 సంవత్సరానికి సంబంధించి మొదటి ఐదు రాష్ట్రాల కేటాయింపులు ఈ విధంగా ఉన్నాయి. మొత్తం రాష్ట్ర బడ్జెట్‌లో 17.6 శాతం నిధులు కేటాయించి తెలంగాణ మొదటి స్థానంలో ఉంది. తర్వాత స్థానాల్లో ఏపి 8.9శాతం, ఒడిశా 8.8శాతం, కర్ణాటక 8.6శాతం, మధ్యప్రదేశ్ 6.1శాతంగా ఉన్నాయి.

బిసి బిల్లు కై 7 నుంచి భారీ బహిరంగ సభలు

బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు, ఆర్.కృష్ణయ్య

సైఫాబాద్, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త: పార్లమెంట్‌లో బిసి బిల్లును ప్రవేశపెట్టి చట్ట సభలలో 50 శాతం రిజర్వేషన్‌లు కల్పించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ తెలుగు రాష్ట్రాలలో, కర్ణాటకలో భారీ బహిరంగ సభలు నిర్వహిస్తున్నామని జాతీయ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు, ఎమ్మెల్యే ఆర్.కృష్ణయ్య తెలిపారు. ఈ నెల 7వ తేదీన కరీంనగర్ జిల్లా మంథనిలో, 9వ తేదీన పరిగిలో, 21న తిరుపతిలో, 25న విజయవాడలో, 29న కర్ణాటక రాష్ట్రంలోని బీదర్‌లో బిసిల భారీ బహిరంగ సభలు జరుగుతాయని ఆయన వివరించారు. స్వాతంత్ర్యం వచ్చిన తరువాత రాజ్యాంగం అమలులోకి విచ్చినప్పుడే బిసిలకు చట్టసభలలో రిజర్వేషన్‌లు పెట్టవలసిన అవశ్యకతను రాజ్యాంగ రచయితులు గుర్తించి ఉండవలసి ఉందని, కాని చేయకపోవడం వల్ల బిసిలకు అన్యాయం జరిగిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. చట్ట సభలలో రిజర్వేషన్‌ల సాధన కోసం రెండున్నర దశాబ్ధాలకుపైగా తమ సంఘం ఆనేక పోరాటాలు నిర్వహించిందని, పార్లమెంట్ ముట్టడి కార్యక్రమాన్ని ఆనేక సార్లు చేపట్టిందని, రాష్ట్రపతులు, ప్రధానులు, కేంద్ర మంత్రులు, పార్లమెంట్ సభ్యులు, అన్ని రాజకీయ పార్టీల అధ్యక్షులకు విజ్ఞప్తి చేయడం జరిగిందని సోమవారం నాడిక్కడ పత్రికలకు విడుదల చేసిన ఒక ప్రకటనలో ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల పార్లమెంట్‌లో రాజ్యసభ సభ్యుడు విజయ సాయి రెడ్డి బిసిలకు అసెంబ్లీ-పార్లమెంట్ ఎన్నికల్లో బిసలకు 50 శాతం రిజర్వేషన్‌లో కల్పించాలని ప్రవేశ పెట్టిన బిల్లుకు అన్ని రాజకీయ పార్టీలు మద్దతు పలకాలని ఆయన విజ్ఞప్తి చేశారు. పార్లమెంట్‌లో ఉన్న వివిధ పార్టీల సభ్యులు పార్టీలకు అతీతంగా బిల్లుపై కేంద్ర ప్రభుత్వంపై వత్తిడి తీసుకురావాలని ఆయన కోరారు.

నేడు కలెక్టర్ కార్యాలయాల ముందు ధర్నాలు-దీక్షలు

చట్టసభలలో రిజర్వేషన్‌లు కల్పించాలని, కళాశాల విద్యార్థులకు పూర్తి ఫీజుల రీయంబర్స్‌మెంట్ ఇవ్వాలని డిమాండ్ చేస్తూ మంగళవారం తెలంగాణలోని అన్ని జిల్లాల కలెక్టర్ కార్యాలయాల ఎదుట ధర్నాలు-దీక్షలు చేపట్టాలని ఆర్.కృష్ణయ్య పిలుపునిచ్చారు.

పవర్‌గ్రిడ్ కార్పొరేషన్ 9నెలల నికర లాభం రూ.6,234కోట్లు


మొత్తం లాభంలో 16శాతం వృద్ధి రూ.22,667కోట్లు

హైదరాబాద్, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త: భారత ప్రభుత్వరంగ సంస్థ పవర్‌గ్రిడ్ కార్పొరేషన్ గత 9నెలకు గానూ రూ.6,234కోట్ల నికర లాభం సాధించింది. గత 2017 డిసెంబరు మాసాంతానికి గత ఏడాది కంటే 11శాతం వృద్ధితో రూ.6,234కోట్ల నికర లాభం సాధించింది. 2016-17 ఆర్థిక సంవత్సరంతో పోలిస్తే 16శాతం వృద్ధి సాధించి మొత్తం రూ.22667కోట్ల లాభాన్ని ఆర్జించింది. థర్డ్ క్వార్టర్‌లో గత 2017అక్టోబరు నుంచి డిసెంబరు వరకు పన్ను మినహాయింపుతో మొత్తం లాభం రూ.7785కోట్లు ఆదాయంగా ప్రకటించారు. ప్రతి వాటాకు రూ.2.22పైసల డెవిడెంట్ ప్రకటించారు. షేర్ విలువ పది రూపాయలుగా కంపెనీ వెల్లడించింది. ఔరంగబాద్ 765కెవి స్టేషన్, అజ్మీర్, చత్తీస్‌ఘడ్ 765కెవి స్టేషన్, ఔరంగాబాద్ బోస్సార్ 400కెవి. కలాకుడుస్, పగ్గే కుడుస్, ట్రాన్స్‌మీషన్ లైన్ల ద్వారా ఆదాయం అధిక మొత్తం జమ అయింది. గత ఏడాది ఏప్రిల్ డిసెంబర్ మధ్యలో పెట్టుబడి వ్యయంగా 17906కోట్లు వచ్చిందిచంది.

హైదరాబాద్ శివార్లలో రెచ్చిపోతున్న

భూకబ్జాదారులు!

చెరువు బఫర్ జోన్‌లో అక్రమ లేఅవుట్లు : కాసుల వేటలో అధికారులు



రంగారెడ్డి జిల్లా తుర్కయంజాల్ రెవెన్యూ పరిధిలో ప్రభుత్వ భూమి ఆక్రమించి అక్రమ లేఅవుట్ చేస్తున్న దృశ్యం, తుర్కయంజాల్ పంచాయితీ పరిధిలో మాస్టర్ ప్లాన్‌లో లేఅవుట్ చేసిన సర్వేనెంబర్లు బఫర్ జోన్‌లో ఉన్నట్లు చూపిస్తున్న దృశ్యం. చెరువు బఫర్ జోన్‌లో అక్రమంగా లేఅవుట్ చేసి విక్రయానికి సిద్ధంగా ఉంచిన దృశ్యం.

సోలిపురం రజనీకాంత్‌రెడ్డి/మలక్‌పేట జోన్ ప్రతినిధి

హైదరాబాద్ శివారులో రియల్ ఎస్టేట్ వ్యాపారులు రెచ్చిపోతున్నారు. శివారు ప్రాంతంలో భూముల ధరలకు రెక్కల రావడంతో రియల్ వ్యాపారులు దీనిని ఆసరాగా చేసుకుని ప్రభుత్వ భూములు ఆక్రమించి ప్లాట్లు చేసి విక్రయాలు చేస్తున్నారు. ప్రభుత్వ అధికారులు ఎన్ని చర్యలు తీసుకుంటున్నా కబ్జాదారుల ఆగడాలు మరింత పెరిగిపోతున్నాయి. దీనిపై వివరాలు ఇలా ఉన్నాయి. నగర శివారులోని రంగారెడ్డి జిల్లా అబ్దులాపూర్‌మెట్ మండలం తుర్కయంజాల్ గ్రామ పంచాయితీ రెవెన్యూ పరిధిలోని మాసాబ్ చెరువు సమీపంలో సర్వేనెం.165,166, 167లో బఫర్ జోన్‌లో స్థలాలు ఉన్నాయి. వీటి పక్కనే సర్వే నెం.165లో సుమారు ఒక ఎకరా ప్రభుత్వ భూమి కలుపుకుని పక్కనే ఉన్న చెరువు ఎఫ్‌టిఎల్ స్థలంతోపాటు, బఫర్ జోన్‌లో ప్రైవేటు స్థలాలు కొనుగోలు చేసి సుమారు 5.20 గుంటల స్థలంలో అక్రమంగా లేఅవుట్ చేస్తున్నారు. నగరం చుట్టు ప్రక్కల ప్రాంతాల్లో లేఅవుట్లు చేయాలంటే హెచ్‌ఎండిఎ నుంచి అనుమతి తీసుకోవాల్సి ఉంటుంది. అయితే దీనిని కాదని కొందరు భూకబ్జాదారులు తుర్కయంజాల్ మాసాబ్ చెరువు పరిధిలోని బఫర్ జోన్‌లో ఆక్రమ లేఅవుట్ చేసున్నారు. దీనిపై గ్రామ పంచాయితీ అధికారులతోపాటు, రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులు సైతం పట్టించుకోకపోవడంపై పలు అనుమానాలు వ్యక్తం అవుతన్నాయి. చెరువు బఫర్ జోన్ పరిధిలో ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా లేఅవుట్ చేస్తున్నా అధికారులు, పాలకులు పట్టించుకోకపోవడంపై పలుఅనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. తుర్కయంజాల్ పరిధిలో ప్రస్తుతం ఒక ఎకరా స్థలం విలువ సుమారు రూ.6 నుంచి 8కోట్ల వరకు ఉంది. అయితే ప్రస్తుతం కబ్జాదారులు చేస్తున్న స్థలం సుమారు 30 నుంచి 40కోట్ల వరకు ఉండవచ్చని స్థానికులు పేర్కొంటున్నారు. దీనిపై జిల్లా కలెక్టర్‌కు సైతం ఫిర్యాదు చేసినట్లు సమాచారం. అయితే స్థానింగా ఉంటున్న అధికారులు ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం వెనుక భారీ ఎత్తున చేతులు మారినట్లు ఆరోపణలు వస్తు న్నాయి. ప్రభుత్వ భూములు కాపాడాల్సిన అధికారులే దీనిపై చూసీ చూడనట్లు వ్యవహరించడంతో కబ్జాదారుల ఆగడాలు మితి మీరిపోతున్నాయి. అయితే వీటిని కొనుగోలు చేసిన అమాయకులు మోసపోతుండడంతో అధికారులు ముందుగా స్పందించి తగు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. అనుమతి లేకుండా పట్టపగలే ఎఫ్‌టిఎల్ స్థలాలతోపాటు, బఫర్ జోన్‌లో లే అవుట్ చేస్తున్నా అధికారులు స్పందించకపో వడంపై పలు విమర్శలు వస్తున్నాయి. భూకబ్జా దారులపై ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తున్న ప్పటికి కాసుల కోసం ఆశపడి కొందరు వీటిని ప్రోత్స హిస్తున్నారనే విమర్శలు ఉన్నాయి. కష్టపడి సంపాదించినా సొమ్ముతో ప్లాట్లు కొన్న అమాయకులు కబ్జాదారుల వలలో పడి మోసపోతున్నారు. ఉన్నతాధికారులు ఇప్పటికైనా స్పందించి తుర్కయంజాల్ మాసాబ్ చెరువు ఎఫ్‌టి ఎల్‌తోపాటు బఫర్ జోన్‌లో అక్రమంగా చేస్తున్న లేవుట్ యజమానులపై తగు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.



స్కూల్‌ను సీజ్ చేస్తున్న విద్యాశాఖ సిబ్బంది

సెయింట్స్ జూడ్స్ క్రియేటివ్ స్కూల్‌ను

సీజ్ చేసిన విద్యాశాఖాధికారులు

హైదరాబాద్ (తార్నాక), ఫిబ్రవరి 5 ప్రభాతవార్త: తార్నాక విజపురి కాలనీలో ఉన్న సేయింట్స్ జూడ్స్ క్రియేటీవ్ స్కూల్(ప్రీ-ప్రైమరీ పాఠశాలను విద్యాశఖ అధికారులు సీజ్ చేశారు. కొన్ని సంవత్సరాలుగా ఎలాంటి అనుమతులు లేకుండా ఈ పాఠశాలను నిర్వహిస్తున్నట్లు అధికారులు పేర్కొన్నారు. తనిఖీ చేపట్టిన అధికారులు సదరు స్కూల్‌కు ఎలాంటి అనుమతులు లేవని యాజమాన్యం వద్ద ఎలాంటి డాక్యుమెంట్లు లేవని తేల్చారు. ఈ సంఘటనకు సంబంధించి వివరాలిలా ఉన్నాయి. తార్నాక విజయపురి కాలనీలో ఓ మహిళ సేయింట్ జూడ్స్ క్రియేటీవ్ స్కూల్ ప్లే గ్రౌండ్ టూ5 డేకేర్ అండ్ పోస్ట్ స్కూల్ పేరుతో ఓ ఇంటిని అద్దెకు తీసుకొని నిర్వహిస్తున్నారు. ఈ పాఠశాలలో సుమారు 60 మంది మేరకు విద్యార్థులు చదువుతున్నారు. డే కేర్ పేరుతో మరో 40 మంది వరకు విద్యార్థులు ఉన్నారు. కొన్ని సంవత్సరాల నుంచి ఎలాంటి అనుమతులు లేకుండానే నిబంధనలకు విరుద్దంగా నిర్వహిస్తున్నారు. దీంతో సమాచారం అందుకున్న మారెడ్‌పల్లి మండల డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ అఫ్ స్కూల్స్ (ఐఒఎస్) ప్రసన్న తన సిబ్బంది రవి, పవన్‌తో కలిసి ఆకస్మికంగా తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీల్లో భాగంగా అమె రికార్డులను పరిశీలించగా పాఠశాలకు ఎలాంటి అనుమతులు లేవని తేలింది. ముఖ్యంగా పాఠశాలకు సంభందించిన విద్యాశఖ నుంచి ఎలాంటి అనుమతులు లేవు, ఫైర్‌సేఫ్టీ సర్టిఫికెట్, ట్రాఫిక్ నుంచి నో అబ్జక్షన్ సర్టిఫికెట్లు లేవని గుర్తించారు. అలాగే చిన్న పిల్లలు చదువుకునే పాఠశాలలో వారికి సరపడా ప్లేగ్రౌండ్ లేకపోవడం గదులన్నీ చీకటిగా ఉండటం పరిసరాలు అపరిశుభ్రంగా ఉండటం వంటి సమస్యలను అధికారులు గుర్తించారు. తమ వద్ద అన్ని సర్టిఫికెట్లు ఉన్నాయని స్కూల్ సిబ్బంది కొద్దిసేపు బుకాయించేందుకు ప్రయత్నించారు. పలువురికి ఫోన్లు చేసి హడావుడి చేశారు. అధికారులు పత్రాలను చూపించాలని అడగడంతో మాట మార్చి తమ వద్ద లాయర్ల పిల్లలు, జడ్జీల పిల్లలు, పోలీసు అధికారుల పిల్లలు చదువుతున్నారంటూ అధికారులను సైతం బెదిరించే ప్రయత్నం చేసి పోలీసులకు సైతం ఫోన్ చేసి తప్పుడు సమాచారం ఇచ్చారు. అలాగే మీరు విద్యాశఖ అధికారులు అవునో కాదో మాకు మీ గుర్తింపు కార్డులను చూపించాలని వారిని కూడ సెల్‌ఫోన్లో ఫోటోలు, వీడియోలు తీసి దురుసుగా ప్రవర్తించారని అధికారిని ప్రసన్న అవేదన వ్యక్తం చేశారు. ఇదిలా ఉండగా స్కూల్ నిర్వాహకులు సదరు పాఠశాలకు సంవత్సరాల తరబడి అద్దె కూడ చెల్లించడంలేదని అధిరాలు తేల్చారు.



అనుమతి లేని స్కూల్ భవనం

పాఠశాలకు ఎలాంటి అనుమతులు లేకనే సీజ్ చేశాం: ఐఒఎస్ ప్రసన్న

విజయపురి కాలనీ సేయింట్స్ జూడ్స్ క్రియేటీవ్ స్కూల్‌కు ఎంటా అనుమతులు లేకపోవడంతోనే సీజ్ చేయడం జరిగిందని మండల డిప్యూటీ ఇన్స్‌పెక్టర్ అఫ్ స్కూల్స్ ప్రసన్న పేర్కొన్నారు. పలు మార్లు ఈ స్కూల్లో తనిఖీలు చేసి నోటీసులు అందించినా వారు తిరస్కరించారని, అనుమతి తీసుకోవాలని చెప్పినా వారు పట్టించుకోలేదన్నారు. గత ఏడాదిన్నర సమయం వారికి ఇచ్చినా స్కూల సిబ్బంది పట్టించుకోలేదన్నారు. పాఠశాల నిర్వాహకురాలు అతియా బేగం ఇవేమి పట్టించుకోకుండా తమపై దురుసుగా ప్రవర్థించారని అమె పేర్కొన్నారు. ప్రస్తుతం పిల్లల చదువులకు ఎలాంటి అటంకం కలుగకుండా ప్రత్యామ్నాయం చూస్తామన్నారు. పిల్లల పేరెంట్స్ కూడ ఇలాంటి స్కూల్స్‌పై తగిన జాగ్రతలు తీసుకోవాని గుర్పింపులేని స్కూళ్లకు పిల్లలను పంపించవద్దని సూచించారు.

డబుల్ బెడ్ ఇళ్లలో 2శాతం బ్రాహ్మణులకు కేటాయించాలి

బ్రాహ్మణ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వెన్నంపల్లి

హైదరాబాద్, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త : తెలంగాణ ప్రభుత్వం పేదలకు అందిస్తున్న డబుల్ బెడ్‌రూం ఇళ్ల పథకంలో 2 శాతం బ్రాహ్మణులకు కేటాయించాలని తెలంగాణ బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు వెన్నంపల్లి జగన్మోహనశర్మ డిమాండ్ చేశారు. కడు పేదరికంతో కొట్టుమిట్టాడుతున్న బ్రాహ్మణులకు మిగతా సామాజిక వర్గాలతో సమానంగా సంక్షేమ, అభివృద్ధి పథకాలు అమలు చేయాలని కోరారు. రెండో సారి తెలంగాణ బ్రాహ్మణ సేవా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడిగా ఏక్రగీవంగా ఎన్నికైన అనంతరం ఆయన ఇక్కడ నిర్వహించిన మీడియా ప్రతినిధుల సమావేశంలో మాట్లాడారు. సీఎం కేసీఆర్ బ్రాహ్మణ సామాజిక వర్గం అభివృద్ధి కోసం పలు సంక్షేమ, అభివృద్ధి పథకాలను అమలు చేయడం హర్షణీయమని పేర్కొన్నారు. బ్రాహ్మణ సంక్షేమ పరిషత్తు ఆధ్వర్యంలో రాష్ట్రంలోని 31 జిల్లాలలో బ్రాహ్మణ భవనాలను నిర్మించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. తెలంగాణ రాష్ట్రంలో లక్షలాది మంది బ్రాహ్మణులు సొంత ఇళ్లు లేక అద్దె ఇళ్లలో నివసిస్తూ ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారనీ, ప్రభుత్వం వెంటనే నిరుపేద బ్రాహ్మణులు అందిరికీ డబుల్ బెడ్‌రూం ఇళ్లను కేటాయించి ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలోని బ్రాహ్మణ సామాజిక వర్గం ప్రయో జనాల కోసం శక్తివంచన లేకుండా కృషి చేస్తానని చెప్పారు. బ్రాహ్మణ సామాజిక వర్గం మొత్తం ఏకతాటిపైకి రావాలనీ, అప్పుడే ప్రభుత్వాలు మన అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలపై దృష్టి సారిస్తాయని పేర్కొన్నారు. బ్రాహ్మణులు ముఖ్యంగా ఆర్థికంగా అభివృద్ధి సాధించాలనీ, అప్పుడే ఎవరినైనా శాసించే శక్తి వస్తుందని అభిప్రాయ పడ్డారు. సమాజంలోని అత్యధిక వర్గాల వారు ఇప్పటికీ బ్రాహ్మణులను చిన్నచూపు చూస్తున్నారనీ, ఆ పరిస్థితిలో మార్పు రావాలని పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో అన్ని పార్టీలూ బ్రాహ్మణ సామాజిక వర్గాన్ని కేవలం ఓట్లు వేసే ఓటర్లుగా మాత్రమే పరిగణిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. బ్రాహ్మణులు రాజకీ యంగా కూడా ఎదగాలనీ, అప్పుడు మన సమా జం అన్ని విధాలుగా త్వరగా అభివృద్ధి చెందు తుందని అభిప్రాయపడ్డారు. బ్రాహ్మణులను చిన్నచూపు చూసే పరిస్థితిలో మార్పు రావాలనీ అందుకోసం బ్రాహ్మణ సమాజం కోసం ఐక్యంగా నిలవాలని సూచించారు. కాగా, తెలంగాణ బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్య ప్రధాన కార్యదర్శిగా నాగేశ్వర సిద్ధాంతి, కోశాధికారిగా విజయసారథాచార్యులు ఏకగ్రీవంగా ఎన్నికైన వారిని సమాఖ్య ప్రతినిధులు అభినందించారు.



సమావేశంలో ప్రసంగిస్తున్న బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు వెన్నంపల్లి జగన్మోహనశర్మ

విత్తనోత్పత్తిలో లోటుపాట్లను అధిగమించండి: పార్థసారధి

హైదరాబాద్ ఫిబ్రవరి 5, ప్రభాతవార్త: విత్తనోత్పత్తిలో ఉన్న సమస్యలు, లోటుపాట్లను చక్కదిద్ది, పరిష్కారం దిశగా కృషి చేయాలని వ్యవసాయ శాఖ కార్యదర్శి సి.పార్థసారధి సూచించారు. విత్తనోత్పత్తికి పునాది లాంటి మూల విత్తనమైన బ్రీడరు సీడ్ సరఫరా సక్రమంగా జరగాలన్నారు. సచివాలయంలో విత్తన సరఫరాపై సోమవారం ఉన్నతస్థాయి సమావేశం జరిగింది. ఇందులో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ వెయ్యి క్వింటాళ్ల సోయాబీన్ బ్రీడరు విత్తనోత్పత్తి ఆదిలాబాద్, మూథోల్, రుద్రూర్ వ్యవసాయ పరిశోధన స్థానాల్లో చేపట్టామన్నారు. గతంలో శనగ బ్రీడరు విత్తనాలను ఇతర రాష్ట్రాల నుండి తెచ్చుకునేవాళ్లమని తెలిపారు. ఇకపై 500 క్వింటాళ్ల శనగ బ్రీడరు విత్తనోత్పత్తిని రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం చేపట్టాని ఆదేశించారు. అదేవిధంగా 4000 క్వింటాళ్ల వేరుశనగ బ్రీడరు విత్తనోత్పత్తిని పాలెం వ్యవసాయ పరిశోధన స్థానంలో చేపట్టాలని నిర్ణయించినట్లు వెల్లడించారు. సోయాబీన్‌లో బాసర, శనగలో ఎన్‌బిఇజి-3, ఎబిఇజి-47, వేరుశనగలోకే-0, టిఏజి-24 లాంటి కొత్త రకాలను ప్రోత్సహించాలని చెప్పారు. ఈ సమావేశంలో జాతీయ నూనెగింజన పరిశోధనా స్థానం డైరక్టర్ డాక్టర్ విష్ణువర్ధన్‌రెడ్డి, వ్యవసాయ శాఖ కమిషనర్ డాక్టర్ ఎం జగన్మోహన్ తదితరులు పాల్గొన్నారు.



సోమవారం వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న వ్యవసాయశాఖ కార్యదర్శి పార్థసారధి

సేద్యానికి అనువైన భూముల లెక్కలు తేల్చండి

భూ ప్రక్షాళన ద్వారా పొందుపర్చిన భూముల వివరాల ఆధారంగా గ్రామాల వారీగా తనిఖీలు జరిపి సేద్యానికి అనువైన భూముల లెక్కలను వెంటనే తేల్చాలని పార్థసారధి అధికారులను ఆదేశించారు. సచివాలయంలో సోమవారం నిర్వహించిన వీడియోకాన్ఫరెన్స్‌లో ఆయన మాట్లాడుతూ వాటి ఆధారంగా వచ్చే వ్యవసాయ బడ్జెట్‌ను రూపొందించుతామన్నారు. అంతేకాకుండా రైతులకు అందించనున్న పెట్టుబడి పథకం కూడా ఆ సమాచారం ఆధారంగానే అందించనున్నట్లు తెలిపారు. గ్రామ రెవెన్యూ అధికారులతో భూముల సమాచారాన్ని సరిపోల్చి చూడాలన్నారు. వ్యవసాయ విస్తరణ అధికారులు, గ్రామ రెవెన్యూ అధికారులు ఉమ్మడిగా భూమి వివరాలను సరిచూసుకోవాలని తెలిపారు. జిల్లా వ్యవసాయ అధికారులు, జిల్లా రెవెన్యూ అధికారులు, జాయింట్ కలెక్టర్లు, సంప్రదింపులతో ఖచ్చితమైన డేటాను అందుబాటులోకి తేవాలని సూచించారు. పంటల సరళిని అనుసరించి రైతుల ఆదాయం రెట్టింపు అయ్యేలా ప్రణాళికలు వేసుకోవాలని చెప్పారు. వ్యవసాయ విస్తరణాధికారులు పరిధుల వారీగా, రెవెన్యూ గ్రామాలవారీగా 2017-18సంవత్సర వానాకాలం, యాసంగి పంటల విస్తీర్ణాన్ని ఉద్యాన పంటలతో కలిపి క్రోడీకరించి ఈనెల 12 వ తేదీ కల్లా పంపించాలని ఆయన ఆదేశించారు. వీటిని బట్టే బడ్జెట్‌లో వ్యవసాయ యాంత్రీకరణ కేటాయింపులు చేసేందుకు మార్గం సుగమం అవుతుందని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో వ్యవసాయ కమిషనర్ డాక్టర్ జగన్మోహన్, ఉద్యాన కమిషనర్ ఎల్ వెంకట్రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మాస్టర్ ఆరేటర్ కాంటెస్ట్-2లో

ప్రతిభతో ఆకట్టుకున్న నారాయణ విద్యార్థులు

హైదరాబాద్, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త: నారాయణ గ్రూప్ ఆఫ్ స్కూల్స్, హైద్రాబాద్ ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన మాస్టర్ ఆరేటర్ కాంటెస్ట్-2 శ్రీనగర్ కాలనీలో శ్రీసత్యసాయి నిగమాగంలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సెంట్రల్ ఎక్సైజ్ అసిస్టెంట్ కమిషనర్ పి. దిలీప్ ఐఏఎస్, హైకోర్టు అడ్వకేట్ రవిప్రసాద్, నారాయణ విద్యాసంస్థల డైరెక్టర్ కె. పునిత్ హాజరయ్యారు. ఈసందర్భంగా సెంట్రల్ ఎక్సైజ్ అసిస్టెంట్ కమిషనర్ పి. దిలీప్ మాట్లాడుతూ ఈకార్యక్రమం ద్వారా విద్యార్థులు తాము మాట్లాడే విధానంగా చాలా మార్పులు తీసుకొస్తుందని ఆశిస్తున్నట్లు తెలిపారు. ఒక అంశంపై సమగ్ర అవగాహనతోపాటు ఎటువంటి తడబాటు లేకుండా ఆకట్టుకునేల మాట్లాడటం చాలా గొప్ప విషయమన్నారు. మరో అతిథి రవిప్రసాద్ మాట్లాడుతూ ఎంతో ఆత్మవిశ్వాసం, మరెంతో ప్రతిభ ఉంటే గాని ఇలాంటి ప్రోగ్రామ్స్‌లో పాల్గొనటం సాధ్యం కాదన్నారు. విద్యార్థులందరికీ అభినందనలు తెలిపారు. నారాయణ విద్యాసంస్థల డైరెక్టర్ కె. పునిత్ మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలన్నీ నారాయణ విద్యా విధానంలో ఓ భాగమన్నారు. విద్యార్థుల్లో దాగిన ప్రతిభను వెలికి తీయడానికి సరికొత్త ప్రోగ్రామ్స్‌ను ప్రవేశపెట్టడంలోనూ నారాయణ అందరికన్నా ముందుందన్నారు. ఈ ప్రోగ్రామ్ మొత్తం 3 విభాగాల్లో జరిగిందని తెలిపారు. సబ్ జూనియర్ కేటగిరీలో మాస్టర్ జయచంద్ మొదటి బహుమతి అందుకోగా, ఆయేషా సిద్ధిక రెండవబహుమతిని, రూతు దీక్షిత్ మూడవ బహుమతిని, ఉదిత్ కుమార్ మూడవ బహుమతిని కైవసం చేసుకున్నారన్నారు. అదేవిధంగా సీనియర్ కేటగిరీలో పి. కీర్తన మొదటి బహుమతిని, విభశ్రీ రెండవ బహుమతిని, బుబన మూడవ బహుమతిని అందుకున్నారన్నారు.

ప్రతిభ చూపి బహు మతులు గెలుచుకున్న విద్యార్థులు కె. పునిత్ ప్రత్యేకంగా అభినందించారు. భవిష్యత్తులోనూ మరిన్ని విజయాలు సాధించాలని ఆకాక్షించారు.

అక్రమ కట్టడాల నియంత్రణకు

ఆధునిక పరిజ్ఞానం

వెబ్ ఆధార వ్యవస్థను ప్రారంభించిన హెచ్‌ఎండిఎ కమిషనర్ చిరంజీవులు

హైదరాబాద్, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త: హైదరాబాద్ శివారు ప్రాంతాలను అక్రమ కట్టడాలను నియంత్రించడానికి ఆధునిక సాంకేతిక విజ్ఞానాన్ని వినియోగిం చుకుంటూ పారదర్శకతను పెంచడానికి హైదరాబాద్ మహానగరాభివృద్ధి సంస్థ తయారు చేసిన ఆన్‌లైన్ వ్యవస్థ అందుబాటులోకి వచ్చింది. హెచ్‌ఎండిఎ కమిషనర్ టి.చిరంజీవులు సోమవారం ప్రారంభించారు. దీని కోసం తయారు చేసిన అనాథరైజ్డ్ కన్‌స్ట్రక్షన్ లే అవుట్స్ ఇన్‌ఫర్మేషన్ మేనేజ్‌మెంట్ విధానం పేరుతో ప్రారంభించారు. తార్నాకాలోని హెచ్‌ఎండిఎ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఒక కార్యక్రమంలో కమిషనర్ ఆన్‌లైన్ సేవలను ప్రజలకు అందు బాటులోకి తెచ్చారు. ఈ సందర్భంగా మాట్లా డుతూ హెచ్‌ఎండిఎ ద్వారా అక్రమ కట్టడాలను నియంత్రిం చడానికి ప్రత్యేక ఆరుటీంలను నియమించడం జరిగిందన్నారు. సామాన్యులు ఎవరైనా హెచ్‌ఎండిఎ పరిధిలో అక్రమ నిర్మాణాలపై వెబ్‌సైట్ ద్వారా అనాథరైజ్డ్ కన్‌స్ట్రక్షన్‌లే అవుట్స్ ఇన్‌ఫర్మేషన్ మేనేజ్‌మెంట్ విధానం సంబంధించిన సమాచారాన్ని ఫిర్యాదు చేయ వచ్చునని తెలిపారు. ఫిర్యాదు అందిన వెంటనే అక్రమ కట్టడాన్ని హెచ్‌ఎండిఎ అధికారులు తనిఖీ చేసి, నిర్మాణాలను పరిశీలించి పంచనామా కాపీని అక్కడి నుంచే ఆన్‌లైన్‌లోనే అప్‌లోడ్ చేస్తామని తెలిపారు. అక్రమ కట్టడమని తేలిన వెంటనే స్థానిక సంస్థల అధికారులతో సహా సంబంధిత విభాగంపు అధికారులను నోటీసులు పంపి చర్చలు తీసుకోవాలని సూచిస్తామని తెలిపారు. వారం పది రోజుల్లో స్థానిక సంస్థల వారు ఆయా కట్టడాలను తొలగించపోయినా, అవసరమైన చర్యలు తీసుకోనట్లయితే స్వయంగా హెచ్‌ఎండిఎ ఆ ఆక్రమ కట్టడాన్ని కూల్చడానికి చర్యలు తీసుకుంటుందన్నారు. ఆన్‌లైన్ వ్యవస్త ద్వారా ప్రజలిచ్చిన తమ ఫిర్యాదుపై ఏం చర్యలు తీసుకున్నారన్న విషయాన్ని నేరుగా పరిశీలించుకోవచ్చునన్నారు. ఫిర్యాదులకు సంబంధించి సమాచారం ఆన్‌లైన్ వ్యవస్థ ద్వారా సంబంధిత జిల్లా స్థాయి పర్యవేక్షణాధికారులు వెళ్లిపోతుందన్నారు. అంతేకాకుండా కూల్చివేసిన అ క్రమ కట్టడాలపై తరువాత కూడా నిఘా ఏర్పాటు చేయాడానికి స్థానిక సంస్థల అధికారులకు వెంటనే సమాచారం వెళ్లుందని తెలిపారు.

కూల్చివేసిన కట్టడాలపై ఎవరైనా న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తే తదుపరి కేసు విచారణ విషయాలు సైతం మానిటరింగ్ వ్యవస్థలో ఎప్పటికప్పుడు పొందపరచబడుతుందన్నారు. ఈ ఆన్‌లైన్ వ్యవస్థ పూర్తయిన తరువాత అధికారుల్లో జవాబుదారితనంతో పాటు, పారదర్శకత పెరు గుతుందని, అదేవిధంగా అక్రమ కట్టడాలని నియం త్రించడానికి పకడ్బందీగా వ్యవస్థ ఏర్పడుతుందని ఆయన అన్నారు.

ప్లకార్డులతో టిడిపి ఎంపిల మహాప్రదర్శన



సోమవారం పార్లమెంట్ భవనం ఎదుట ప్లకార్డులతో నిరసన ప్రదర్శన నిర్వహిస్తున్న టిడిపి ఎంపిలు

అమరావతి నుంచి సిఎం,ఎంపీలకు సూచనలు
రాజ్యసభ వాయిదా, తుస్సుమన్న కాంగీ ఎంపీల ఆందోళన

అమరావతి,ఫిబ్రవరి5, వార్త ప్రధానప్రతినిధి: రాష్ట్ర ప్రయోజనాల పేరిట నిధుల సాధనకోసం సోమవారం నుంచి పార్లమెంట్‌లో టిడిపి ఎంపీలు పార్లమెంట్ సమావేశంలోను,పార్లమెంట్ బయట చేపట్టిన ఆందోళనలకు టిడిపి కేంద్ర మంత్రులు వై.సుజనాచౌదరి,పి.అశోక్‌గజపతిరాజులు పత్తా లేరు.ఆదివారం అమరావతిలో సీఎం నారా చంద్రబాబునాయుడు అధ్యక్షతన పార్టీ పార్లమెంటరీ కమిటీ సమావేశంలో రాష్ట్రానికి బడ్జెట్ కేటాయింపులో మొండిచెయ్యి చూపిన దరిమిలా రాష్ట్ర వ్యాప్తంగా ప్రజల్లో ఆగ్రహం కట్టలు తెంచుకొని రావడం,సీఎం బాబు కేంద్రంపై కక్కలేక,మింగలేక ప్రజల్లోనికి బిజెపి ప్రభుత్వంపై రాష్ట్రానికి చేసిన అన్యాయాన్ని వివరించడానికి రాజ్యసభ,పార్లమెంట్‌లలో ఆందోళనకు సూచించారు.ప్రజల్లో తెదేపా ప్రభుత్వంపై వ్యతిరేక సంకేతాలు అందకమునుపే తెదేపాకి బిజెపి మిత్రపక్షమైన తమమీద నిందలేకుండా తెదేపా ఎంపీలు బాబు సూచనల ప్రకారం ఆందోళనకు దిగారు,అయితే ఆదివారం తెదేపా పార్లమెంటరీ సమావేశంలో కీలకపాత్ర వహించిన కేంద్రమంత్రి వై.సుజనాచౌదరికి కేంద్ర పెద్దలు ఏమైనా ఆంక్షలు విధించారో,హెచ్చరికలు జారీ చేశారో కాని ఆయన సోమవారం సమా వేశానికి, ఎంపీలు చేపట్టిన ఆందోళనకు గైర్హాజరు అయినట్లు వినికిడి.ఇక మరో తెదేపా కేంద్ర మంత్రి పి.అశోక్ గజపతిరాజు ఆంధ్రప్రదేశ్‌కు బడ్జెట్ కేటాయింపుల్లో అన్యాయం జరిగినా వారం రోజులుగా నోరు మెదపడం కాని, ఆదివారం తెదేపా పార్లమెంటరీ కమిటీ సమావేశానికి హాజరు కూడా కాలేదు. సోమవారం బడ్జెట్ సమావేశాలకు డుమ్మాకొట్టినట్లు ఆరోపణలున్నాయి. ఇక సోమవారం సమావేశాలు ప్రారంభం నుంచి ముఖ్యమంత్రి బాబు టిడిపిఎంపీలకు టెలీకా న్ఫరెన్స్ ద్వారా సమావేశాల్లో ఎంపీలు వ్యవ హరించే విధి,విధానాలపై దిశానిర్దేశం చేసినట్లు తెలిసింది.రాష్ట్ర ప్రయోజనాల కోసం ఎంపీలు అన్నీ సమస్యలు సాధించేవరకు పోరాటం కొనసాగించాలని ఆదేశించినట్లు వినికిడి.ఎంపీలు పార్లమెంట్ సమావేశాలు ప్రారంభంలోనే ఎంపీలు డాక్టర్ శివప్ర సాద్, గల్లా జయదేవ్,తోట నరసింహం, నిమ్మకాయల క్రిష్ణప్ప, టి.జి.వెంకటేష్, రామ్మోహన్ నాయుడు తదితరులు సభలో నిరసన వ్యక్తంచేసి అనంతరం పార్లమెంట్ ఆవరణలోని గాంధీ విగ్రహం ఎదుట ప్లేకార్డులతో విభజన చట్టాన్ని అమలు చేయాలని,ఆంధ్రప్రదేశ్‌కు న్యాయం చేయాలంటూ నినాదాలు చేశారు.తెలుగుదేశం ఎంపీలతోపాటు కేంద్ర టిడిపి మంత్రులు పి.అశోక్ గజపతిరాజు,వై.సుజనాచౌదరిలు హోంమంత్రి రాజ్‌నాథ్‌సింగ్ చాంబర్‌లోకి వెళ్లికేంద్రసంస్థలకు,పోలవరం,అమరావతినిర్మాణాలకు నిధులను బడ్జెట్ సమావేశంలోనే ప్రకటించాలని డిమాండ్ చేసినట్లు తెలిసింది. ప్రత్యేకహోదా స్థానంలో ప్రత్యేకప్యాకేజీ వెంటనే విడుదల చేయాలని విశాఖ రైల్వేజోన్‌ఏర్పాటు,లోటు బడ్జెట్‌ను కేంద్రమే భరించాలని కోరారు.దీంతో ఆయన స్పందిస్తూ ఐదుగురు టిడిపిఎంపీలతో కమిటీ వేసి బడ్జెట్‌పై సాధ్యా,సాధ్యాలను అధ్యాయనం చేసి న్యాయం చేస్తామని రాజ్‌నాథ్ హామీ ఇచ్చినట్లు తెలిసింది.

భారత్ మహిళల విజయభేరి



88 పరుగుల తేడాతో విజయం
చెలరేగిన స్మృతి మంధాన, మిథాలీ

కింబర్లీ: ఐసిసి మహిళల చాంపియన్ షిప్‌లో భాగంగా దక్షిణాఫ్రికాతో జరుగుతోన్న తొలి వన్డేలో భారత మహిళలు సైతం అదరగొట్టారు. మిథాలీ రాజ్ నేతృత్వంలోని భారత మహిళల జట్టు..తొలి వన్డేలో సఫారీలపై 88 పరుగుల తేడాతో విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్ చేసిన టీమిండియా ఓపెనర్ స్మృతి మంధాన (98బంతుల్లో 8ఫోర్లు, ఒక సిక్సర్‌తో 84 పరుగులు) చెలరేగి ఆడటంతో నిర్ణీత 50 ఓవర్లలో టీమిండియా 7వికెట్ల నష్టానికి 213 పరుగులు చేసింది. 214 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన దక్షిణాఫ్రికా జట్టు 43.2ఓవర్లలో 125 పరుగులకు ఆలౌటయ్యింది. భారత బౌలర్లలో సీనియర్ బౌలర్ ఝులన్ గోస్వామి నాలుగు వికెట్లతో కదం తొక్కగా...శిఖా పాండే మూడు, పూనమ్ యాదవ్ రెండేసి వికెట్లు తీశారు. గైక్వాడ్‌కు ఒక వికెట్ దక్కింది. దీంతో 88 పరుగుల భారీ తేడాతో టీమిండియా విజయం సాధించింది. మూడు వన్డేల సిరీస్‌లో భాగంగా సోమవారం కింబర్లీ వేదికగా జరుగుతున్న తొలి వన్డేలో టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న మిథాలీ సేనకు ఓపెనర్లు శుభారంభం అందించారు. తొలి వికెట్‌కు 55 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పారు. ఎడమచేతి వాటం ఓపెనర్ స్మృతి మంధాన (84) మరోసారి వీరోచిత బ్యాటింగ్ చేసింది. ఆమెకు పూనమ్ రౌత్ (47బంతుల్లో 2 ఫోర్లతో 19 పరుగులు) అండగా నిలిచింది. కుదురుకున్న ఈజోడీని 14.6వ బంతికి పూనమ్‌ను ఔట్ చేయడం ద్వారా ఆయబొంగ విడదీసింది. ఆ తర్వాత బ్యాటింగ్‌కు దిగిన సారథి మిథాలీ (70బంతుల్లో 2ఫోర్లతో 45 పరుగులు)తోకలిసి మంధాన అదే జోరును కొనసాగించింది. వేగంగా పరుగులు చేసింది. అయితే జట్టు స్కోరు 154 వద్ద 35.3వ బంతికి ఆమెను ఆయబొంగానే పెవిలియన్‌కు పంపించింది. మరో పరుగుకే మిథాలీ ఔటై అర్ధశతకం చేజార్చుకుంది. స్కోరు 159 వద్ద హిట్టర్ కృష్ణ మూర్తి (2) ఔట్ కావడంతో భారత్ కష్టాల్లో పడింది. వికెట్లు హర్మన్ ప్రీత్ కౌర్ (33 బంతుల్లో ఒక ఫోర్‌తో 16 పరుగులు),సుష్మ వర్మ (15 పరుగులు) నిలకడగా పరుగులు సాధించడంతో భారత్ 213 పరుగులు చేసింది. దక్షిణాఫ్రికాలో మరిజానె, ఆయ బొంగ తలో రెండు వికెట్లు తీశారు. 214 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన దక్షిణాఫ్రికా బ్యాట్స్‌వుమెన్‌లలో కెప్టెన్ వాన్ నికెర్క్ (88బంతుల్లో 2ఫోర్లతో 41 పరుగులు), మరిజన్నే కాప్ (31బంతుల్లో ఒక ఫోర్, ఒక సిక్సర్‌తో 23 పరుగులు), లారా వోల్వార్ట్ (43బంతుల్లో 2ఫోర్లతో 21 పరుగులు), లూస్ (26బంతుల్లో 2ఫోర్లతో 21 పరుగులు నాటౌట్) మినహా మిగతా బ్యాటర్లు ఎవరూ రెండంకెల స్కోరు చేయకపోవడంతో దక్షిణాఫ్రికా 43.2ఓవర్లలో 125 పరుగులకు ఆలౌటయ్యింది. టీమిండియా మహిళా బౌలర్లలో ఝులన్ గోస్వామి 4 వికెట్లు, శిఖా పాండె 3 వికెట్లు, పూనమ్ యాదవ్ 2 వికెట్లు, గైక్వాడ్ ఒక వికెట్ తీశారు.

యూసఫ్ పఠాన్‌కి మళ్లీ పిలుపు



న్యూఢిల్లీ: డోప్ టెస్టులో విఫలమై ఐదు నెలల నిషేధం ఎదుర్కొన్న భారత జట్టు ఒకప్పటి ఆల్ రౌండర్ యూసఫ్ పఠాన్ మళ్లీ మైదానంలోకి అడుగుపెట్టనున్నాడు. త్వరలో జరగనున్న విజయ హజారే ట్రోఫీ కోసం ఎంపిక చేసిన బరోడా జట్టులో పఠాన్‌కు తీసుకుంటున్నట్లు బరోడా క్రికెట్ అసోసియేషన్ సోమవారం ప్రకటించింది. కొద్ది రోజుల క్రితమే బరోడా జట్టు ఎంపిక పూర్తయినా ...యూసఫ్‌ను మాత్రం సెలెక్టర్లు ఎంపిక చేయలేదు. దీంతో నిరాశ చెందిన పఠాన్...ఢాకా ప్రీమియర్ లీగ్ ఆడేందుకు అనుమతి ఇవ్వాలని బిసిసిఐని కోరగా...బోర్డు నిరభ్యంతర పత్రం జారీ చేసింది. బిసిసిఐ నుంచి క్లియరెన్స్ రావడంతో బరోడా కూడా సానుకూలంగా స్పందిస్తూ ..జట్టులోకి తీసుకుంటున్నట్లు ప్రకటించింది. డోప్ టెస్టులో విఫలమవడంతో యూసఫ్ పఠాన్‌పై 2017, ఆగస్టు 15 నుంచి 2018 జనవరి 14 వరకు ఏ దేశవాళీ టోర్నీ ఆడకుండా బిసిసిఐ నిషేధం విధించింది. దీంతో ఇటీవల ముగిసిన సయ్యద్ ముష్తాక్ అలీ ట్రోఫీకి కూడా అతను దూరమయ్యాడు. త్వరలోనే ఐపిఎల్ జరగనుండటంతో మ్యాచ్ ప్రాక్టీస్ కావాలనే ఉద్దేశంతో ఢాకా ప్రీమియర్‌లీగ్ ఆడేందుకు పఠాన్ సిద్ధమవగా ...అతనికి బరోడాలే అవకాశం కల్పించేందుకు ముందుకు వచ్చింది. ఇటీవల జరిగిన ఐపిఎల్ 2018 ఆటగాళ్ల వేలంలో యూసఫ్ పఠాన్‌ని రూ.1.9కోట్లకి సన్‌రైజర్స్ హైదరాబాద్ ఫ్రాంఛైజీ కొనుగోలు చేసిన విషయం తెలిసిందే.

శ్రీశాంత్‌పై జీవితకాల నిషేధం కేసులో
బిసిసిఐకి సుప్రీంకోర్టు నోటీసులు

తన[illegible]ధించిన నిషేధంపై
పోరాటం ఆపని శ్రీశాంత్
సుప్రీంకు సమాధానమిస్తామన్న బిసిసిఐ



పోతుగంటి వెంకటరమణ/ స్పోర్ట్స్ ప్రతినిధి: మరోమారు టీమిండియా ఫాస్ట్ బౌలర్ శ్రీశాంత్ వార్తల్లోకు వచ్చాడు.పదేళ్ల క్రితం...పదునైన ఫాస్ట్ బౌలింగ్‌తో భారత్ జట్టులో సుస్థిర స్థానం సంపాదించుకున్న శ్రీశాంత్ కెరీర్ ఉన్నత దశలో ఉండగా...వివాదాలతో పక్కకి తప్పుకోవాల్సి వచ్చింది. ప్రతిభ ఉన్నా...ప్రత్యర్థులపైకి తరచూ గొడవలకి వెళ్తున్నాడనే అపవాదు అతని కెరీర్ ఆరంభం నుంచి ఉంది. ఐపిఎల్‌లో నోటి దురుసు కారణంగా..స్పిన్నర్ హర్భజన్ సింగ్ చేత చెంపదెబ్బలు తిన్న సంఘటనలు ఉన్నాయి. అనంతరం 2013 ఐపిఎల్‌లో స్పాట్ ఫిక్సింగ్ కారణంగా అతనిపై బిసిసిఐ జీవితకాల నిషేదం విధించింది.దీనిపై శ్రీశాంత్ పోరాటం చేశాడు. దీనిని ఎత్తివేస్తూ కేరళ సింగిల్ జడ్జి తీర్పు ఇచ్చింది. ఆతర్వాత బిసిసిఐ సింగిల్ జడ్జ్ తీర్పును సవాల్‌చేస్తూ హైకోర్టును ఆశ్రయించింది. అయితే, హైకోర్టు ధర్మాసనం బిసిసిఐ శ్రీశాంత్‌పై విధించిన నిషేధాన్ని సమర్థించింది. దీంతో శ్రీశాంత్‌కు చుక్కెదురైంది. అయినా శ్రీశాంత్ తన పోరాటం ఆపలేదు. తనపై నిషేధాన్ని హైకోర్టు తీర్పును సవాల్ చేస్తూ సుప్రీంకోర్టును ఆశ్రయించాడు. టీమిండియా పేసర్ శ్రీశాంత్‌పై విధించిన జీవితకాల నిషేధం కేసులో భారత క్రికెట్ కంట్రోల్ బోర్డు (బిసిసిఐ)కి సుప్రీంకోర్టు నోటీసులు జారీ చేసింది. తనపై విధించిన జీవితకాల నిషేధాన్ని సవాల్ చేస్తూ శ్రీశాంత్ సుప్రీంకోర్టును ఆశ్రయించిన సంగతి తెలిసిందే. ఈనేపథ్యంలో సోమవారం శ్రీశాంత్ పిటిషన్‌పై విచారణ చేపట్టిన ఛీఫ్ జస్టిస్ దీపక్ మిశ్రా, జస్టిస్ ఎఎం కన్విల్కర్, జస్టిస్ డీవై చంద్రచూడ్‌ల నేతృత్వంలోని బెంచ్ శ్రీశాంత్‌పై జీవితకాల నిషేధం విధించడంపై నాలుగు వారా ల్లో సమాధానం ఇవ్వాలని బిసిసిఐకి సుప్రీంకోర్టు సోమవారం నోటీసులు జారీ చేసింది. విచారణ అనంతరం శ్రీశాంత్ మీడియాతో మాట్లాడాడు. నేను ఎలాంటి తప్పు చేయలేదు. నాపై జీవితకాల నిషేధం సరికాదు. మళ్లీ క్రికెట్ ఆడాలన్నది నా కల. ఖచ్చితంగా నాకు న్యాయం జరుగుతుందని శ్రీశాంత్ అన్నాడు.

అసలేం జరిగింది...?

2013 ఐపిఎల్ సీజన్‌లో శ్రీశాంత్‌తో పాటు ఇద్దరు రాజస్థాన్ రాయల్స్ ఆటగాళ్లు అజిత్ చండీలా, అంకిత్ చవాన్‌లకు స్పాట్ ఫిక్సింగ్ కేసులో ఢిల్లీ పోలీసులు అరెస్టు చేశారు. ఆ తర్వాత బోర్డు శ్రీశాంత్‌పై నిషేధం విధించింది. అయితే 2015 జూలైలో ఢిల్లీ పోలీసులు ఫిక్సింగ్‌పై సరైన ఆధారాలు చూపలేకపోవడంతో అతడిపై ఉన్న అబియోగాలను కొట్టివేస్తూ ఢిల్లీలోని ట్రయల్ కోర్టు పటియాలా హౌస్‌కోర్టు నిర్ధోషిగా ప్రకటించింది.ఈ తీర్పు తర్వాత తనపై ఉన్న నిషేధాన్ని ఎత్తివేయాలని శ్రీశాంత్ బిసిసిఐని కోరినప్పటికీ బోర్డు తిరస్కరించింది. దీంతో ఆతర్వాత స్థానిక టోర్నీల్లో ఆడేందుకు శ్రీశాంత్ ప్రయత్నించినప్పటికీ, బిసిసిఐ మాత్రం తాము విధించిన నిషేధాన్ని కొనసాగిస్తూ వస్తోంది.అంతేగాకుండా స్కాట్లాండ్ క్రికెట్ లీగ్ 2017లో ఆడేందుకు చూసిన శ్రీశాంత్‌కి నిరభ్యంతర పత్రం జారీ చేయడానికి బిసిసిఐ నిరాకరించింది.

నిషేధాన్ని హైకోర్టులో సవాల్ చేసిన శ్రీశాంత్...

నిషేదంపై గత రెండేళ్లుగా బిసిసిఐతో పోరాడుతున్న శ్రీశాంత్ గత ఏడాది మార్చిలో కేరళ హైకోర్టును ఆశ్రయించాడు.కోర్టు క్లీన్‌చిట్ ఇచ్చినా బోర్డు తనను కావాలని వేధిస్తోందని పిటిషన్ వేశాడు. నిర్ధోషిగా కోర్టు ప్రకటించిన తర్వాత కూడా తనపై నిషేదాన్ని ఎత్తివేయకపోవడం రాజ్యాంగ హక్కులను కాలరాయడమేనని అతను వాదించాడు.ప్రాథమిక సమాచారంతోనే ఢిల్లీ పోలీసులు తనను అరెస్టు చేశారని...ఆ సమాచారం ఢిల్లీ కోర్టు ముందు ఉంచగా తిరస్కరించినట్లు వెలడించాడు.నిషేధం ముందు కనీసం...తన వాదనని కూడా బిసిసిఐ వినకపోవడం శోచనీయమని అప్పట్లో శ్రీశాంత్ ఆవేదన వ్యక్తం చేశాడు.దీనిపై స్పందించిన హైకోర్టు అతడు నిర్ధోషిగా తేలినా బోర్డు ఎలా నిషేధిస్తుంది..? సహజ న్యాయాన్ని తిరస్కరించడమే అవుతుందని తీరు ్ర సందర్భంగా కేరళ హైకోర్టు వ్యాఖ్యానించింది. హైకోర్టు తీర్పుతో శ్రీశాంత్‌కు ఊరట లభించింది.అయితే ఈ తీర్పుపై శ్రీశాంత్ సంతోషించాడు. త్వరలో భారత్ తరుపున క్రికెట్ ఆడుతానని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈసందర్భంగా శ్రీశాంత్ మాట్లాడుతూ గంటకు 140కి.మీ. వేగంతో బంతులేసే అవకాశం కోసం ఎదురు చూస్తున్నా. టెస్టుల్లో 100 వికెట్లు తీయాలనేది నాలక్ష్యం. ఇంకో 13 తీస్తే అది నెరవేరుతుంది. కేరళ తరుపున రంజీ ట్రోఫీ నెగ్గాలనేది నా చిరకాల వాంఛ. నా అనుభవాన్ని కేరళ ఆటగాళ్లతో పంచుకుంటా. నాకు ఆరు నెలలు సమయం ఇవ్వండి నేనేంటో చూపిస్తా అన్నాడు. నా ప్రతిభ మీద నా నమ్మకం ఉంది. తప్పకుండా పునరాగమనం చేయగలనని అని శ్రీశాంత్ ధీమా వ్యక్తం చేశాడు.కానీ అదీ జరగలేదు.

సింగిల్ జడ్జి తీర్పును హైకోర్టులో సవాల్ చేసిన బిసిసిఐ

శ్రీశాంత్‌పై నిషేధాన్ని ఎత్తివేయాలని హైకోర్టు సింగిల్ జడ్జి తీర్పును బిసిసిఐ కేరళ హైకోర్టులోనే సవాల్ చేసింది. ఇందులో భాగంగా కేరళ హైకోర్టు ఉన్నత ధర్మాసనాన్ని ఆశ్రయించింది. శ్రీశాంత్‌కు వ్యతిరేకంగా బలమైన సాక్ష్యాలు ఉన్నాయని అందుకే తాము నిషేధం విధించామని పేర్కొంటూ పిటిషన్ దాఖలు చేసింది. స్పాట్ ఫిక్సింగ్ వ్యవహారం భారత క్రికెట్‌ని కుదిపేసిందని...అలాంటి నేరానికి పాల్పడిన క్రికెటర్‌పై నిషేధం ఎత్తివేయాలనుకోవడం సమంజసం కాదంటూ వాదనలు వినిపించింది. దీంతో తాజాగా ఈ కేసును విచారించిన చీఫ్ జస్టిస్ నవనీతి ప్రసాద్ సింగ్, జస్టిస్ రాజా విజయ రాఘవన్‌లతో కూడిన డివిజన్ బెంచ్ సింగిల్ జడ్జి తీర్పును కొట్టివేసిన కేరళ హైకోర్టు గత సంవత్సరం అక్టోబర్ 17న శ్రీశాంత్ నిషేధాన్ని కొనసాగించింది. అతడిపై ఎత్తివేసినజీవితకాలనిషేధాన్ని పునరుద్ధ రించింది. అంతకుముందు బిసిసిఐ విధించిన జీవితకాల నిషేధాన్ని ఎత్తివేస్తూ కేరళ హైకోర్టు ఏకసభ్య ధర్మాసనం వెలువరించిన తీర్పును కొట్టివేస్తూ ...బిసిసిఐ నిషేధాన్ని ధర్మాసనం సమర్థించింది. రెండు రోజుల పాటు ఈ కేసుకు సంబంధించిన వాదనలు వింటున్న ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ నవీన్ ప్రసాద్‌తో కూడినధర్మాసనం...ఈ తీర్పును వెలువరించింది. మరో సారి ఈ అంశంపై జుడిషియల్ రివ్యూ చేయబో మని స్పష్టం చేసింది.

సుప్రీంకోర్టును ఆశ్రయించిన శ్రీశాంత్...

హైకోర్టు ధర్మాసనం తీర్పుతో బిసిసిఐ గానీ, ఇతర రాష్ట్రాల క్రికెట్ సంఘాలు నిర్వహించే ఏ మ్యాచ్ లోనూ శ్రీశాంత్ పాల్గొనే వీలులేకుండా పోయింది. ప్రస్తుతం శ్రీశాంత్‌కున్న ఏకైక మార్గం సుప్రీంకోర్టును ఆశ్రయించడమే కావడంతో శ్రీశాంత్ సుప్రీంకోర్టును ఆశ్రయించాడు. దీంతో సోమవారం శ్రీశాంత్ పిటిషన్‌పై విచారణ చేపట్టిన ఛీఫ్ జస్టిస్ దీపక్ మిశ్రా, జస్టిస్ ఎఎం కన్విల్కర్, జస్టిస్ డీవై చంద్రచూడ్‌ల నేతృత్వంలోని బెంచ్ శ్రీశాంత్‌పై జీవితకాల నిషేధం విధించడంపై నాలుగు వారాల్లో సమాధానం ఇవ్వాలని బిసిసిఐకి సుప్రీంకోర్టు సోమవారం నోటీసులు జారీ చేసింది.

సుప్రీంకోర్టు నోటీసులపై స్పందించిన బిసిసిఐ....

శ్రీశాంత్ జీవిత కాలం నిషేధం పొడిగిస్తుండటాన్ని ప్రశిస్తూ బిసిసిఐ సుప్రీంకోర్టు సోమవారం నోటీసులు ఇవ్వడంపై భారత క్రికెట్ నియ ంత్రణ మండలి (బిసిసిఐ) స్పందించింది. ఈ అంశంపై లీగల్ టీమ్ స్టడీ చేస్తోందని త్వరలోనే సుప్రీంకోర్టుకి సమాధానం ఇస్తామని బిసిసిఐ తాత్కాలిక అధ్యక్షుడు సికె ఖన్నా వెల్లడించారు.

సఫారీ జట్టులో గాయాల బెడద
సిరీస్‌కు దూరమైన డీకాక్



సెంచూరియన్: భారత్ చేతిలో సొంతగడ్డపై వరుసగా రెండు వన్డేల్లోనూ ఘోర పరాజయం చవిచూసిన దక్షిణాఫ్రికా జట్టుకి మరో గట్టి ఎదురు దెబ్బ తగిలింది. ఆ జట్టు సీనియర్ ఓపెనర్ (వికెట్ కీపర్) డీకాక్ గాయంతో సిరీస్ మొత్తానికి దూరమయ్యాడు. సెంచూరియన్ వేదికగా ఆదివారం జరిగిన రెండో వన్డేలో భారత ఫాస్ట్ బౌలర్ జస్ప్రీత్ బుమ్రా విసిరిన షార్ట్ పిచ్ బంతి డీకాక్ ఎడమ చేతి మణికట్టుకి బలంగా తాకింది. దీంతో నొప్పితోనే బ్యాటింగ్ కొనసాగించిన (36 బంతుల్లో 2ఫోర్లతో 20పరుగులు), వికెట్ కీపింగ్ సమయంలోనూ ఇబ్బందిగా కనిపించాడు. డీకాక్ గాయపడిన విషయాన్ని అధికారికంగా దక్షిణాఫ్రికా టీమ్ మేనేజర్ మహ్మద్ సోమవారం ప్రకటించారు. రెండో వన్డేలో బ్యాటింగ్ చేస్తున్న సమయంలో డీకాక్ ఎడమ చేతికి మణికట్టుకి గాయమైంది. అయితే...నొప్పితోనే ఆదివారం బ్యాటింగ్ కొనసాగించిన డీకాక్...చాలా అసౌకర్యంగా కనిపించాడు. దీంతో వైద్య పరీక్షలు నిర్వహించగా...గాయం తగ్గాలంటే కనీసం రెండు నుంచి నాలుగు వారాలు విశ్రాంతి ఇవ్వాలని వైద్యులు సూచించారు. కాబట్టి డీకాక్ వన్డే, టీ20 సిరీస్‌ల నుంచి తప్పిస్తున్నామని మేనేజర్ వివరించాడు. డీకాక్ స్థానంలో సెలెక్టర్లు ఎవరి పేరుని ప్రకటించలేదు. ఇప్పటికే రెగ్యులర్ కెప్టెన్ డుప్లెసిస్‌చేతి వేలం గాయం కారణంగా సిరీస్ మొత్తానికి దూరమవగా....డివిలియర్స్ కూడా తొలి మూడు వన్డేలకి దూరమైన విషయం తెలిసిందే. తాజాగా డీకాక్ కూడా అందుబాటులో లేకపోవడంతో దక్షిణాఫ్రికా జట్టులో ఆందోళన మొదలైంది. మూడ వన్డే కేప్‌టౌన్ బుధవారం జరగనుంది.

నా ఫేవరేట్ జట్టు ఇంగ్లండ్: మెక్‌గ్రాత్

సిడ్నీ: 2019లో జరిగే ఐసిసి వన్డే ప్రపంచకప్‌లో ఇంగ్లాండ్ జట్టు ఫేవరెట్‌గా ఉందని ఆస్ట్రేలియా మాజీ ఫాస్ట్ బౌలర్ గ్లెన్ మెక్‌గ్రాత్ వ్యాఖ్యానించాడు. డైలీ మెయిల్ పత్రికకు రాసిన కాలమ్‌లో ఈ మధ్య కాలంలో ఇంగ్లాండ్ వన్డే క్రికెట్‌ను చూసిన తర్వాతే తాను ఆ జట్టును టైటిల్ ఫేవరెట్‌గా చెబుతున్నానని అన్నాడు. గత రెండు సంవత్సరాలుగా వన్డే ఫార్మట్‌లో ఇంగ్లాండ్ తనదైన జైత్రయాత్ర కొనసాగుతోంది. 22 అంతర్జాతీయ వన్డేలకు గాను 19 విజయాలను సొంతం చేసుకుంది.

ఇదే తరహా ఆటను కొనసాగిస్తే మాత్రం ఇంగ్లాండ్‌ను ఎవరూ ఆపలేరు. అందులోనూ సొంతగడ్డపై జరిగే ప్రపంచకప్ కావడంతో ఇంగ్లాండ్‌ను ఓడించడం చాలా కష్టమని మెక్‌గ్రాత్ అభిప్రాయపడ్డాడు. జట్టు సాధిస్తున్న విజయాలను చూస్తుంటే మంచి అభిప్రాయం కలుగుతోంది. కెప్టెన్‌గా ఇయాన్ మోర్గాన్ చక్కటి బాధ్యతలను నిర్వహిస్తున్నాడు. జట్టు పూర్తి ఆత్మ విశ్వాసంతో ఉండటంతో పాటు స్వేచ్ఛగా ఆడేందుకు ఆటగాళ్లకు అవకాశం ఉంది. 50 ఓవర్ల క్రికెట్‌లో ఓ జట్టుకు ఉండాల్సిన దృక్పథం అదేనని మెక్‌గ్రాత్ అన్నాడు. ఇక, ఇంగ్లాండ్ బ్యాటింగ్ లైనప్‌పై మెక్‌గ్రాత్ ప్రశంసల వర్షం కురిపించాడు. ఇంగ్లాండ్ బ్యాటింగ్ లైనప్ బలంగా ఉంది. గేమ్ ప్లాన్ ్స కూడా బాగా తెలుసు. నాలుగో స్థానానికి జో రూట్ చక్కగా సరిపోయాడు. టాపార్డర్ బ్యాట్స్‌మెన్ లాగా ఆడటంతో పాటు భారీ స్కోర్లు చేసే దిశగా జట్టుని నడిపించగలడు. ఒత్తిడిని అధిగమించి ఆడటంలో అతడికి అతడే సాటని చెప్పాడు.కాగా, క్రికెట్‌కు పుట్టినిల్లు అయిన ఇంగ్లాండ్ ఇప్పటివరకు ఒక్క వన్డే ప్రపంచకప్‌ను కూడా అందుకోలేకపోయింది. ఈమెగా టైటిల్ కోసం 11 సార్లు టోర్నీలు జరగ్గా మూడు సార్లు ఫైనల్‌కు చేరిన ఇంగ్లాండ్1979, 1987, 1992 సంవత్సరాల్లో రన్నరప్‌గానే మిగిలిపోయింది. 2019లో జరిగే వన్డే ప్రపంచకప్ ఇంగ్లాండ్‌లో జరగడంతో ఆ జట్టుకు కలిసిరానుంది.

డబ్ల్యుడబ్ల్యుఇకి మరో రెజ్లర్ సౌరవ్



న్యూఢిల్లీ: భారత తరుపున డబ్ల్యుడబ్ల్యుఈలో ఆడేందుకు మరో క్రీడాకారుడు ఎంపికయ్యాడు. ఇప్పటి వరకు భారత్ నుంచి డబ్ల్యుడబ్ల్యుఈకు జిందర్ మహాల్, కవితా దేవీ, ఖలీ ఇంకొందరు ప్రముఖులు ఎంపికయ్యారు. తాజాగా మరో రెజ్లర్ సౌరవ్ గుర్జార్ ఎంపికయ్యారు. అయితే ఈ సౌరవ్ కేవలం రెజ్లరే కాదు సినీనటుడు కూడా. అయితే ఎంపిక కావడం పట్ల తన ఆనందాన్ని వ్యక్తం చేసిన సౌరవ్ ఈ ఆనందంలో తన గతాన్ని, విజయాలను పంచుకున్నాడు. జాన్ సేనా, రాక్, అండర్ టేకర్ వీళ్ల నా హీరోలు అన్నాడు. అవకాశాలు వచ్చాయి కాబట్టి యాక్టింగ్ రంగాన్ని ఎంచుకున్నాను.

రెజ్లర్ కావడమే నా జీవిత లక్ష్యం...

మధ్య ప్రదేశ్‌లని ఛంబల్‌లయా ప్రాంతానికి చెందిన సౌరవ్ గుర్జార్ కేన్, అండర్ టేకర్, రాక్‌లను చూస్తూనే పెరిగాడట. తనకు చిన్నతనం నుంచి రెజ్లర్ కావాలని ఆసక్తిగా ఉండేదట. యాక్టింగ్‌కు వెళ్లకముందు స్టేట్ బాక్సింగ్ ఛాంపియన్ షిప్ సైతం గెలుచుకున్నాడు. కాగా ఇప్పుడు డబ్ల్యుడబ్ల్యుఈలో పోటీ చేసేందుకు అర్హత సాధించడం గర్వంగా ఉందని పేర్కొన్నాడు. రెజ్లర్ కావడమే తన జీవిత లక్ష్యమన్నాడు.మా నాన్న సాధారణ రైతు. మా ఇంట్లో టివి కూడా ఉండేది కాదు.పక్కింట్లోచూస్తూరెజ్లింగ్‌ఆటనేప్రేరణగా తీసుకుని పెరిగా. రాక్, కేన్ అంటే నాకు చాలా ఇష్టం. ఎప్పుడెప్పుడూ వాళ్ల కలుస్తానా అనే ఆత్రుతగా ఉన్నా...అంటూ ఉత్సాహాన్ని ప్రదర్శిస్తున్నాడు.

బాక్సింగ్‌ను పదేళ్ల క్రితం నేర్చుకున్నా....

నా జీవితానికి హర్యానా ప్రాంతం పునాది రాయి వంటిది. పదేళ్ల క్రితం...స్కూలింగ్ అయిపోయిన వెంటనే నేను రోహతక్‌లోని మహర్షి దయానంద విశ్వ విద్యాయంలో చేరాను. అక్కడే బాక్సర్‌గా శిక్షణ తీసుకోవడం మొదలు పెట్టాను. 2006 సంవత్సరానికి హెవీ వెయిట్ విభాగంలో స్టేట్ ఛాంపియన్ నిలిచాను.

వెయిట్ లిఫ్టింగ్‌లో జ్యోతికి కాంస్యం

ఢిల్లీ,ఫిబ్రవరి 5 : ఇక్కడి ఇందిరా గాంధీ ఇండోర్ స్టేడియంలో జరుగుతున్న ఖేలో ఇండియా జాతీయ స్కూల్‌గేమ్స్ వెయిట్ లిఫ్టింగ్‌లో రాష్ట్రానికి కాంస్య పతకం లభించింది.సోమవారం జరిగిన బాలికల 44 కిలోల విభాగంలో కడప స్పోర్ట్స్ స్కూల్‌కు చెందిన బి.జ్యోతి మూడో స్థానంలో నిలిచి కాంస్య పతకాన్ని కైవసం చేసుకుంది.

వాలీబాలర్లకు అవమానం

రాష్ట్ర బాలుర వాలీబాల్ క్రీడాకారులకు అవమానం ఎదురైంది.షూ లేకుండానే బరిలోకి దిగిన రాష్ట్ర జట్టు ఢిల్లీ తో మ్యాచ్‌లో ఓటమి చవిచూసింది. షూ లేక పోవడం వల్లే ఓటమి చెందాల్సి వచ్చిందని కోచ్ కోటేశ్వర్‌రావు ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్థిక స్తోమత లేక పోవడంతో షూ కొన లేని పరస్థితి ఎదురైంది.

ఆంధ్రప్రదేశ్ పట్ల సవతి ప్రేమ

ఖేలో ఇండియా నిర్వాకులు తీరు ఏమాత్రం భాగోలేదని పలువురు అభిప్రాయపడుతున్నారు. రాష్ట్ర జట్ల వెంట వెళ్లిన అధికారులకు సరైన వసతి కల్పించడంలో ఘోరంగా విఫలమయ్యారు. అధికారికంగా ఇవ్వాల్సిన కిట్‌బ్యాగ్, బ్లేజర్స్‌ను సైతం ఇవ్వక పోవడం పట్ల తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.రాష్ట్రం పట్ల నిర్వాహకులు సవతి తల్లి ప్రేమ చూపడం విమర్శలకు తావిస్తోంది.

ఫోర్బ్స్ జాబితాలో బుమ్రా సహా నలుగురు

న్యూఢిల్లీ: ఫోర్బ్స్ ఆయా రంగాల్లో అత్యంత విలువైన వ్యక్తులుగా భావించి కొద్ది మందినే ఎంపిక చేసి వారి జాబితాను విడుదల చేస్తోంది. వారిలో ఇప్పుడు కొత్తగా ఫోర్బ్స్ ఇండియా 30 అండర్ 30 అనే జాబితాను విడుదల చేసింది. అంటే 30 ఏళ్ల వయసులోపు వాళ్ల 30పేర్ల జాబితా అది. దీనిలో నలుగురు క్రీడాకారుల పేర్లు నమోదయ్యాయి. వారు జస్ప్రిత్ బుమ్రా, హర్మన్ ప్రీత్ కౌర్, హాకీ గోల్ కీపర్ సవితా పూన్యా, షూటర్ హీనా సింధు. తన అధికారిక వెబ్‌సైట్‌లో ఈ 30మంది ఉన్న జాబితాను పొందుపరిచింది. గడిచిన రెండేళ్లలో బుమ్రా ప్రతిభ అమోఘమని కొనియాడింది. దక్షిణాఫ్రికా జట్టుతో జనవరి నెలలో జరిగిన రెండో టెస్టుకు బుమ్రా ప్రతిభ అసమానమైందని పేర్కొంది. భారత మహిళా క్రికెటర్ అయిన హర్మన్ ప్రీత్ కౌర్ గతేడాది భారత్‌కు ప్రపంచ కప్ తీసుకరావడానికి చేసిన పరుగులను పొందుపరిచింది.

అథ్లెట్లపై నిషేధం ఎత్తివేతకు నిరాకరణ

పియాంగ్ చంగ్, ఫిబ్రవరి 5 : రష్యా అథ్లెట్లపై కొనసాగుతున్న నిషేదాన్ని ఎత్తివేయాలని ఆ దేశం చేసిన అభ్యర్థనను సోమవారం ఐఒసి తోసిపుచ్చింది. డోపింగ్‌లో పట్టుబడిన 15 మంది అథ్లెట్లపై కోర్టు అర్బిట్రేషన్ స్పోర్ట్స్ (క్యాష్) కొనసాగుతున్న నేపథ్యంలో వారిపై నిషేద ఆంక్షలు తొలగించలేమని పేర్కొంది. దీంతో వింటర్ ఒలింపిక్స్‌లో పాల్గొనే 169 మంది రష్యా అథ్లెట్ల బృందంలో 15 మందికి చోటు లభించలేదు.



సోమవారం గచ్చిబౌలిలో జరిగిన టోర్నమెంట్‌లో బహూమతులు ప్రధానం చేస్తున్న నిథమ్ ఛైర్మన్ బి. వెంకటేశం, తదితరులు

చెస్ టోర్నీ విజేత అహిర్వార్ అనికేత్

హైదరాబాద్: తెలంగాణ రాష్ట్ర చెస్ సంఘం (టిఎస్‌సిఏ), నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టూరిజం అండ్ హాస్పిటాలిటీ మేనేజ్‌మెంట్ (నిథమ్) సంయుక్తంగా గచ్చిబౌలీలో నిర్వహించిన నిథమ్ ఆలిండియా ఓపెనర్ ఫిడే రేటెడ్ చెస్ టోర్నీలో మధ్య ప్రదేశ్‌కు చెందిన అహిర్వార్ అనికేత్ విజేతగా నిలిచాడు. ఈ టోర్నమెంట్‌లో అనికేత్ అగ్రస్థానం దక్కించుకోగా...పశ్చిమబెంగాల్‌కు చెదిన సుమన్ రెండో స్థానంలో, తెలంగాణకు చెందిన యశోదర్శన్ కల్మనూర్ మూడో స్థానంలో నిలిచారు. విజేతలకు వరుసగా రూ.50వేలు, రూ.40 వేలు, రూ.30వేల నగదు బహుమతులు లభించాయి. పోటీల అనంతరం జరిగిన బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమంలో నిథమ్ ఛైర్మన్ బి.వెంకటేశం విజేతలకు నగదు పురస్కారాలతో పాటు ట్రోఫీలు అందజేశారు.

యువ భారత్ సారథికి మరో నజరానా

ముంబయి: ఐసిసి అండర్ 19 ప్రపంచకప్ గెలిచిన భారత జట్టు ఆటగాళ్లకు నజరానాలు భారీగానే అందుతున్నాయి. శనివారం జరిగిన ఫైనల్లో భారత్...ఆసీస్‌పై ఘన విజయం సాధించిన సంగతి తెలిసిందే. ఆ వెంటనే బిసిసిఐ జట్టులోని ఒక్కో ఆటగాడికి రూ.30లక్షలు అందజేయనున్నట్లు ప్రకటించింది. తాజాగా అండర్ 19 జట్టుకు నాయకత్వం వహించిన పృథ్వీషాకు ముంబయి క్రికెట్ అసోసియేషన్ రూ.25లక్షల ప్రోత్సాహకాన్ని అందిస్తున్నట్లు ప్రకటించింది. ఈ విషయాన్ని ఎంసిఏ అధ్యక్షుడు ఆశిష్ ట్విట్టర్ ద్వారా వెల్లడించారు. పృథ్వీషా ముంబయికి చెందినవాడే కాకుండా...ఈ ఏడాది ఐపిఎల్ ఆటగాళ్ల వేలంలో పృథ్వీషాను రూ.1.2కోట్లకు కోల్‌కతా నైట్ రైడర్స్ సొంతం చేసుకున్న విషయం తెలిసిందే.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/18-20 Air Surcharge: Delhi : 40 Ps.